ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్రవారం, ఆగస్టు 28, 2009

తొమ్మిదవ సమావేశము, సంపుటము VII, నంబరు 1

విరోధినామ సంవత్సర బాధ్రపద శు.8

**FRIDYDAY, THE 28TH AUGUST, 2009**

**NINTH SESSION, VOLUME VII, NO.1**

**6 BHADRA, 1931 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వి. భూపాల్‌రెడ్డి<br>శ్రీ వాసిరెడ్డి వరద రామారావు<br>డా. రాయపాటి శ్రీనివాస్<br>డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీ ఎ. రాంరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## శుక్రవారం, ఆగస్టు 28, 2009

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము :

విషయము : i) వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

ii) నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు చదువకపోవడం గురించి.

2. ప్రకటనలు :

విషయము : i) 26.8.2009 న శాసనసభచే ఆమోదింపబడిన బిల్లులు శాసనపరిషత్తు చేపట్టడం గురించి.

ii) 28.8.2009 న గం. 1.00 కు గౌరవ సభ్యులకు వర్కింగ్ లంచ్ ఏర్పాటు గురించి.

3. సభా కార్యక్రమము :

విషయము : నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు చదువకపోవడం గురించి. (కొనసాగింపు)

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు :

5. స్వల్ప వ్యవధి ప్రశ్నలు :

6. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు (కొనసాగింపు) :

7. స్వల్ప వ్యవధి ప్రశ్నలు (కొనసాగింపు) :

8. ప్రభుత్వ తీర్మానము

విషయము : దళిత క్రైస్తవులకు షెడ్యూల్డు కులాల హోదా కల్పించడానికి రాజ్యాంగ సవరణ గురించి.

9. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు :

10. ప్రత్యేక ప్రస్తావనలు :

11. సమితి నివేదిక సమర్పణ :

విషయము: సభా సమక్షంలో పత్రాలను ఉంచు సమితి (2007-2009).

12. సభా కార్యక్రమము :

విషయము: ప్రోటోకాల్, సౌకర్యాలు, విశేషాధికారాలతో సహా శాసనపరిషత్తు సభ్యుల విధులు, బాధ్యతలపై జరిగిన లఘుచర్చకు ముఖ్యమంత్రి సమాధానం గురించి.

13. లఘుచర్చ :

విషయము: తిరుమల తిరుపతి దేవస్థానముల పనితీరు, యాత్రికుల సౌకర్యాల గురించి (కొనసాగింపు).

14. సభాకార్యక్రమము :

విషయము: ప్రోటోకాల్, సౌకర్యాలు, విశేషాధికారాలతో సహా శాసనపరిషత్తు సభ్యుల విధులు, బాధ్యతలపై జరిగిన లఘుచర్చకు ముఖ్యమంత్రి సమాధానం గురించి (కొనసాగింపు).

15. ప్రభుత్వబిల్లులు :

విషయములు :i) 2009, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (రెండవ సవరణ) బిల్లు.

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

ii) 2009, ఆంధ్రప్రదేశ్ విద్యా సంస్థల (ప్రవేశ క్రమబద్ధీకరణ మరియు క్యాపిటేషన్ ఫీజు నిషేధ) (సవరణ) బిల్లు.

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోందించిన విధంగా)

iii) 2009, ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల (వ్యవసాయ కమతాలపై గరిష్ట పరిమితి) (సవరణ) బిల్లు

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

iv) 2009, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘముల (తాత్కాలిక నిబంధనలు) (సవరణ) బిల్లు.

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

v) 2009, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల (సవరణ) బిల్లు.

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

vi) 2009, ఆంధ్రప్రదేశ్ జలవనరుల క్రమబద్ధీకరణ కమీషన్ బిల్లు.

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

**2009, ఆగస్టు 28వ తేది, శుక్రవారము**

**తొమ్మిదవ సమావేశపు పంతొమ్మిదవరోజు**

**(సభ ఉదయం 10 గంటలకు ప్రారంభమయింది. అధ్యక్ష స్థానంలో గౌ.ఛైర్మెన్ ఉన్నారు)**

## సభా కార్యక్రమము

### i) వాయిదా తీర్మానముల అనుమతి గురించి

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లి) : అధ్యక్షా, మేము ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం. ఆదర్శ రైతులకు సంబంధించి ఆరు వేల మందిని పైగా తీసివేయవలసిన అవసరం ఉందని చెపుతున్నారు. దాని మీద కాస్త చర్చ పెడితే విలువైన సూచనలు మేము చేస్తాము. చాలా కాలం నుండి ఆదర్శ రైతులు పనిచేస్తున్నారు. ఈ విషయం మీద చర్చిద్దామని మీ ద్వారా కోరుతున్నాను.

MR. CHAIRMAN: It is not a matter of public importance of recent occurrence. So, it is disallowed. The Adjournment Motion given notice of by Sri Puvvada Nageswara Rao Garu and others regarding the irregularities in selecting Adarsh Ryots in the State has been disallowed.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లి) : చేతి వృత్తులకు సంబంధించి సమస్యలు చాలా తీవ్రంగా ఉన్నాయి. చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నిన్న, మొన్న కల్తీ కల్లు అమ్ముతున్నారనే నెపంతో మొత్తం కల్లు దుకాణాలు మూయించే పరిస్థితి ఏర్పడటంతో అసలు వృత్తే లేకుండా చేసే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నది. అదే విధంగా రజకులు, క్షురకులకు సంబంధించి అనేక సమస్యలు ఉన్నాయి. వీళ్లకు కూడా అసలు వృత్తే లేకుండా పోతున్నది. వారు ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారు.

MR. CHAIRMAN: We have discussed it number of times. You cannot revive the discussion, which was already completed. We have gone by the Rules of this House, not by Rules of your own.

శ్రీ చేరుపల్లి సీతారాములు : చేతి వృత్తులకు సంబంధించి చర్చే జరగలేదు ఈ సెషన్‌లో.

MR. CHAIRMAN: You come in separate form, I will definitely allow.

శ్రీ చేరుపల్లి సీతారాములు : దీని మీద 311 కింద చర్చకు అనుమతించండి..

MR. CHAIRMAN: I have disallowed the Adjournment Motion Sir. The Adjournment Motion given notice of by Sri Cherupally Seetha Ramulu Garu regarding safeguarding the interests of Artisans, handloom weavers, toddy tappers, sheep rearers, washermen and barbers in the State has been disallowed.

**i) నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు చదువకపోవడం గురించి**

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం) : సార్, ఒక సబ్మిషన్. తమరు ప్రశ్నోత్తరాలకు సంబంధించి ఒక కొత్త సిస్టమ్ పెట్టారు. మంత్రులు సమాధానాలు చదవకుండా, డైరక్టుగా మెంబర్లు సప్లిమెంటరీలు అడగుమంటున్నారు టైమ్ సేవ్ చేసుకోవడానికి. అది బాగానే ఉంది. అయితే ఇక్కడ మాకు ఇచ్చిన సమాధానాలను ప్రెస్ వాళ్లకు అందించకపోవడం వల్ల వారికి తెలియడం లేదు. దాని వల్ల వారు ఫోకస్ చేయడానికి అవకాశం లేకుండా పోతున్నది. కాబట్టి మాకు సర్క్యులేట్ చేసే సమాధానాల్ని ప్రెస్ వాళ్లకు కూడా సర్క్యులేట్ చేయండి.

MR. CHAIRMAN: I will look into this matter.

ప్రకటనలు

**i) 26.8.2009 న శాసనసభచే ఆమోదింపబడిన బిల్లులు శాసనపరిషత్తు చేపట్టడం గురించి**

I am to announce to the House that I have received the following Message from the Hon'ble Speaker, Andhra Pradesh Legislative Assembly;

"In accordance with Rule 123 of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I transmit a copy in each of the following Bills as passed by the Legislative Assembly on 26th August, 2009.

1. The Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2009 (L.A. Bill No. 7 of 2009).

2. The Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee (Amendment) Bill, 2009 (L.A. Bill No. 8 of 2009).

3. The Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Amendment) Bill, 2009 (L.A. Bill No. 9 of 2009).

4. The Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2009 (L.A. Bill No. 10 of 2009).

5. The Andhra Pradesh Water Resources REgulatory Commission Bill, 2009 (L.A. Bill No. 11 of 2009).

6. The Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2009 (L.A. Bill No. 12 of 2009).

The above Bills will be taken up today and the Amendments to the above Bills will be received before 12.00 Noon today.

**ii) 28.8.2009 న గం. 1.00 కు గౌరవ సభ్యులకు వర్కింగ్ లంచ్ ఏర్పాటు గురించి**

I am to announce to the House that Working Lunch has been arranged at 1.00 P.M. today for the Hon'ble Members in the Dining Hall of Jubilee Hall. All the Members are requested to participate in the working Lunch.

శ్రీ కె. రోశయ్య (ఆర్థిక శాఖామంత్రి) : అధ్యక్షా, తమరి అనుమతి మరియు సభ్యుల అనుమతి కోరుతున్నాను. నాకు ఈరోజు అసెంబ్లీలో ఉండవలసిన రోజు. కాని ముఖ్యమంత్రిగారు ఈ సెషన్స్‌లో వారి తరఫున సమాధానాలు చెప్పేందుకు కొన్ని సబ్జెక్టులు ఎలొకేట్ చేశారు. ఇందులో కొంత కన్‌ఫ్యూజ్ వుంటోంది. అక్కడ ఇక్కడ కొన్ని ప్రశ్నలు వస్తున్నాయి....

MR. CHAIRMAN: The House is always there to accommodate you, according to your convenience.

## సభా కార్యక్రమము

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు-వాగ్రూప సమాధానాలు చదువకపోవడం గురించి (కొనసాగింపు)

SRI K. ROSAIAH: I am always grateful to the Chair and all the Members for their excellent cooperation and affection shown. ఒక మాట. దాడి వీరభద్రరావుగారితో కూడా మాట్లాడాను. ఆన్సర్స్ టేబుల్ మీద పెడుతున్నాము కాబట్టి మంత్రులు సమాధానాలు చదవనక్కర్లేదని కొత్త సిస్టమ్ పెట్టారు. కాని టెక్నికల్‌గా unless and until the answer is read out in the House, రికార్డుల్లోకి పోదు. ఒకవేళ హౌజ్‌లో చదవకుండా, బయటకు సమాధానాలు వెళ్లితే అది బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ అవుతుంది. కాబట్టి దీని విషయంలో పునరాలోచించండి.

MR. CHAIRMAN: That is why, I said, I will look into the matter. I have cautiously worded the said word.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, తమరి అనుమతితో ముందుగా అయిదవ ప్రశ్నను తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు-వాగ్రూప సమాధానాలు

## సింగరేణి కాలరీస్ కార్మికులకు వైద్య పరీక్షలు

ప్రశ్న నంబరు 175 (2849)

సర్వశ్రీ పోట్ల నాగేశ్వరరావు (ఖమ్మం), బాలసాని లక్ష్మీ నారాయణ (అసెంబ్లి), అరికెల నరసారెడ్డి (నిజామాబాద్);

గౌ. ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

(అ) సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడు అధికారులు కార్మికులకు ఫిట్‌నెస్ పరీక్ష పేరిట వైద్య పరీక్షను నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఈ వైద్య పరీక్షలను నిర్వహించడంలోనూ, ఫలితాలను వెల్లడించడంలోనూ అసాధారణ జాప్యం కారణంగా వేతనాల చెల్లింపులో జాప్యం జరుగుతున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

ముఖ్యమంత్రి తరఫున ఆర్థిక మరియు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య) :

(అ) అవునండీ
(ఆ)లేదండీ
(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ. 10.10

శ్రీ పోట్ల నాగేశ్వర రావు : అధ్యక్షా, అండర్‌గ్రౌండ్ మైన్స్‌లో దిగుతున్న సింగరేణి కార్మికులకు సరియైన ఫిట్‌నెస్ టెస్ట్‌లను చేస్తున్న మాట వాస్తవం. అయితే మైన్‌లోకి వెళ్లే అధికారులకు ఎటువంటి ఫిట్‌నెస్ లేకున్నా కూడా వారిని కూర్చోబెట్టి జీతాలు ఇచ్చే పరిస్థితి కొనసాగుతోంది. మైన్‌లోకి దిగే కార్మికులకు ఒక రకమైన ఫిట్‌నెస్ టెస్ట్ జరుగుతోంది. మైన్‌లోకి దిగే అధికారులకు అటువంటి నిబంధన వర్తించడంలేదు. ఇంకొక విషయం ఏమిటంటే, ఒక కార్మికుడిని అన్‌ఫిట్ చేస్తే, టెస్ట్‌లకు వెళ్లి రావాలంటే, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు వెళ్లి రావలసి వస్తోంది. సింగరేణి కార్మికులు హైదరాబాదుకో, వరంగల్లుకో రిఫర్ అయితే, ఆ రిపోర్టు వచ్చే వరకూ జీతాలు రావడం లేదు.

నేను ఎక్కువ సమయం తీసుకోను కాని, అధికారులకు ఒక రకమైన న్యాయం, కార్మికులకు మరొక రకమైన న్యాయమూ జరుగుతోంది. ఆపరేషన్స్ డైరక్టర్, సింగరేణి కాలరీస్ వారికి ఇప్పటికి రెండు సార్లు బైపాస్ సర్జరీ జరిగింది. ఆయన కూడా అండర్‌గ్రౌండ్‌లో పనిచేయాలి. కాని ఆయన ఆ విధంగా పనిచేయడం లేదు. ఆయనకు వర్తించని నియమాలు వర్కర్లకు మాత్రమే ఎందుకు వర్తించాలి ? ఇప్పటికే 7 సంవత్సరాలలో 300 మంది సింగరేణి కార్మికులను అన్‌ఫిట్ చేసారు. అది న్యాయబద్ధం కాదు. వారి కుటుంబాల పోషణ కూడా గడవని పరిస్థితి వుంది. కొత్తగూడెం, ఇల్లెందు, మణుగూరు ప్రాంతాలలో ఇటువంటి పరిస్థితి వుంది. మిగతా ప్రాంతాలలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. మరి నిబంధనలలో అవసరమైన మార్పులు చేసుకుని, కార్మికులకు ప్రత్యామ్నాయమైన భృతి చెల్లించే ఏర్పాట్లు చేస్తున్నారా అని అడుగుతున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ) : సర్, సింగరేణి కాలరీస్‌లో పనిచేసే కార్మికుల ఆరోగ్యం పాడు కావడానికి వారు బొగ్గు తీయడమే కారణమని అందరికీ తెలుసు. ఈ రోజు సింగరేణి సంస్థ లాభాలలో నడుస్తోంది. సింగరేణి కాలరీస్ సంస్థ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని తామే ఏర్పాటు చేసే పరిస్థితిలో వుండగా, కార్మికుల కోసం ఆ పని చేస్తుందా లేదా? రిఫరల్ ఆసుపత్రులకు పంపించడం న్యాయం కాదు. ఆ విధంగా చేస్తారా లేదా అని అడుగుతున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, సింగరేణిలో పని చేసే కార్మికులకు, అధికారులకు చాలా వ్యత్యాసం వుంది. అక్కడ ఆసుపత్రిలో మెడికల్ బోర్డు వుంది. అక్కడ పనిచేసే కార్మికులకు బోర్డు వారు అన్‌ఫిట్ అని చెబుతున్నారు. కాని అధికారులకు అటువంటి నిబంధన ఏమీ లేకుండా వారు ఎన్నిసార్లు అయినా బైపాస్ సర్జరీ చేయించుకోవచ్చు.

అధిక మొత్తంలో ఆదాయం వచ్చే మైన్స్‌లో పని చేసే కార్మికులకు అక్కడ వున్న ఆసుపత్రిలో కార్డియాలజిస్టులు కాని, లేక ఇతర సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు కాని లేరు. అక్కడ 300 నుంచి 400 పడకల ఆసుపత్రి వుంది. అది గిరిజన ప్రాంతం . ఆ హాస్పిటల్‌ను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా చేసి, అక్కడ ఆర్తోపెడిక్,

కార్డియాలజీ వంటి స్పెషలిస్టు డాక్టర్లను నియమిస్తారా అని అడుగుతున్నాను. గిరిజన ప్రాంతం కాబట్టి ప్రక్కనున్న చత్తీస్‌గడ్ నుంచి మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి కూడా పేషెంట్లు వచ్చే అవకాశం వుంది.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మొట్టమొదట మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ అనేది అక్కడ వున్న ఎంప్లాయీస్ అందరికీ వర్తిస్తుంది. మెడికల్ ఫిట్‌నెస్ అనేది ఇంతకు ముందు 5 సంవత్సరాలకు ఒకసారి వుండేది. 1955లో ఒక సెమినార్‌ను మెడికల్ డిపార్ట్‌మెంట్ వారు కండక్ట్ చేసి, రూల్స్ మార్చమని అన్నారు. 3 సంవత్సరాలకు ఒకసారి చేస్తే మంచిదని సూచించారు. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, అక్కడ వుండే వర్కర్ల వర్క్ నేచర్‌నిబట్టి వారి ఆరోగ్యం త్వరగా దెబ్బ తింటుంది. చేనేత కార్మికులకు డస్ట్, కెమికల్స్, స్మెల్ వల్ల వారి ఆరోగ్యం ఎట్లా దెబ్బ తింటుందో, ఇక్కడ వీరి ఆరోగ్యం కూడా అట్లానే దెబ్బ తింటుంది.

మెడికల్ టెస్ట్‌ను 3 సంవత్సరాలకు ఒకసారి చేయమని అన్నారు. మెడికల్ టెస్ట్ అయిన తరువాత ఒకవేళ ఎక్కడికైనా రిఫర్ చేయాల్సి వస్తే, రిఫర్ చేస్తున్నారు. ఆ విధంగా రిఫర్ చేసేటపుడు సిక్ లీవ్ 15 రోజులు వుంది కాబట్టి ఆ 15 రోజులూ ఇస్తారు, అది సరిపోకుండా వుంటే, ఇంకా కావాలంటే, ప్రత్యేకమైన లీవ్ కూడా ఇస్తారు. ఇక్కడ ట్రీట్‌మెంట్ తీసుకుని మరలా వచ్చిన తరువాత ఫిట్ అయినట్లయితే, నార్మల్‌గా డ్యూటీస్‌కు వస్తాడు. ఒకవేళ ఆ సిక్‌నెస్ ఇంకా కంటిన్యూ అవుతూ వుంటే, ఆల్టర్‌నేటివ్ జాబ్ ఇవ్వడానికి, లైట్ జాబ్ ఇవ్వడానికి అవకాశం వుంది.

వారి ఆరోగ్య పరిస్థితులు బాగా లేనపుడు, నేను రిటైర్ అవుతాను అంటే, లేక ఆల్టర్‌నేటివ్ జాబ్‌కు కూడా పనికి రాను అంటే, he will be given all the superannuation benefits as per the eligibility. His dependents will be offered Dependent Employment or monetary compensation @ Rs.6,000/- per month till his wife attains 60 years of age or Rs. 3 Lakhs lumpsum payment. The dependents, if medically fit, will be kept in the seniority list and jobs will be offered at 25% per month, in order of enrolment of seniority, as per the Memorandum of Settlement entered with the Union. If the employee is affected with major ailment, such as T.B., Cancer, Heart renal disorder, leprosy, paralysis, he will be extended help and will be given special leave for six months and during the six months' special leave, he will be eligible for 50% pay. Whenever any employee met with injury in course of employment, he will be extended treatment in the Government Hospital or referal Hospital at Hyderabad and he will be paid full wages till he becomes fit.

ఇప్పుడు ఇది అమలులో వుంది. అక్కడ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి లేదని కొందరు అడిగారు, బాగా లాభాలలో వుంది కాబట్టి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని పెట్టాలని ఇంకొందరు అడిగారు. వారికందరికీ తెలుసు. అనేక సంవత్సరాలుగా ఇబ్బందులను ఎదుర్కొని, ప్రభుత్వం తీసుకున్న కొన్ని స్టెప్స్ వల్ల, ఆ ఇబ్బందుల నుంచి గట్టెక్కి లాభాలలో నడుస్తున్నది.

అయితే అక్కడ వున్న స్ట్రెంగ్త్‌ను దృష్టిలో పెట్టుకుని సూపర్‌స్పెషాలిటీగా చేయడం కష్టం . అక్కడ మాడర్న్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేసేందుకు అవకాశం వుందా అని అడిగారు. అటువంటిది ఏమైనా వుంటే ఎగ్జామిన్ చేయమని సింగరేణి కాలరీస్ వారిని నేను కూడా కోరతాను. అక్కడ వున్న హాస్పిటల్‌ను బాగా మెయింటెయిన్ చేస్తున్నారు. ఆ ఆసుపత్రి బాగున్నదని నేను విన్నాను. ఇక డాక్టర్ల కొరత వుంటే రిక్రూట్‌మెంట్ చేయమని సింగరేణి కాలరీస్ వారిని కోరతాను. అక్కడ లేటెస్ట్ ఎక్విప్‌మెంట్, సూపర్ స్పెషాలిటీస్‌లో వున్నది కాకపోయినా,

కార్డియాలజీలో వున్న ఎకో టెస్ట్ వంటివి ఏది సాధ్యమవుతుందో చూసి, అక్కడ వున్న డాక్టర్ల ఎలిజిబిలిటీ చూసి, అటువంటివి ఏర్పాటు చేయాలని కోరతాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) : సర్, అక్కడ వున్న కార్మికులు ఇబ్బంది పడుతున్నారు, వారికి ఆరోగ్యం చెడిపోతోంది. ఆసుపత్రిలో డాక్టర్లు లేరు. మంత్రి గారు కార్మికుల సంఘం నాయకులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఆ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతారా అని మంత్రి గారిని తమరి ద్వారా అడుగుతున్నాను.

ఉ. 10. 20

శ్రీ కె. రోశయ్య: మోహన్‌రెడ్డిగారు అడిగినదానికి సమావేశం అవసరం లేదు. డాక్టర్ల కొరత ఉందన్నారు. డాక్టర్ల కొరతను భర్తీ చేయడానికి సమావేశాన్ని ఏర్పాటు చేస్తాము. అక్కడ వారు సూపర్‌స్పెషాలిటి కాకపోయినా కొంత ఇక్విప్‌మెంట్ పెట్టమని అన్నారు. దానిని పరిశీలించి ఒక ఇక్విప్‌మెంట్ కొత్త టెక్నాలజీతో తేవడమేకాదు, దానిని ఆపరేట్ చేసే పరిజ్ఞానం కావాలి. దానికిగాను ఎంత వరకూ వీలుంటే అంత వరకూ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

స్వల్పవ్యవధి ప్రశ్నలు

**ABNORMAL POWER TARIFF ON FISHERMEN IN DOWLESWARAM, EAST GODAVARI DISTRICT**

SNQ No. 180-A (26-O)

SMT. BALASHALI INDIRA (NOMINATED), SRI KANDULA LAKSHMI DURGESH PRASAD (ASSEMBLY), SRI B. CHENGAL RAYUDU (ASSEMBLY),

Will the Chief Minister be pleased to state:

a) Whether it is a fact that the TRANSCO Officials in East Godavari District are imposing abnormal tariff on the fishermen of Dowleshwaram Village; and
b) If so, the rationality behind imposing such a high tariff on the poor people who use only one bulb and one fan in their small houses?

ON BEHALF OF CHIEF MINISTER, MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS (SRI K. ROSAIAH):

a) No Sir. Abnormal Tariffs are not being imposed. The Tariffs as declared by APERC are being implemented.
b) Does not arise Sir.

శ్రీ కందుల లక్ష్మీదుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, చిన్న చిన్న నావలలో చేపలను వేటాడే మత్స్యకారుల జీవన విధానం చూస్తే వారంతా పూరిగుడెసెలలో చాలా వరకూ లో రూఫింగ్ ఇళ్లల్లో ఉంటారు. వారికి నెలకు రూ.150, రూ.200 వరకూ మాగ్జిమం పవర్ టారిఫ్ వచ్చే రోజులు ఇవి. ఈ రోజు ఒక్కొక్కరికి రూ.14,410 వరకూ వస్తు

న్నాయి. ఈ చిన్న, సన్నకారు మత్స్యకారులు రూ.14,410 ఖర్చు చేసేంత కరెంటును నెలకు వినియోగిస్తారా? ఖచ్చితంగా మానవతా దృక్పథంతో దీనిని పరిశీలించాలి. ప్రతిఒక్కరూ దాదాపుగా రూ.150, రూ.300, లేక రూ.400 వచ్చేదానిని రూ.14,410 కట్టాలంటే దారుణం. ఈ పరిస్థితిలో వారిని కాపాడకపోతే వారు దుర్భర జీవితాన్ని గడపవలసి వస్తుంది. దయచేసి ఈ విషయంలో చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: ప్రత్యేకంగా ధవళేశ్వరం ప్రాంతానికి సంబంధించిన వారు. 51 మంది అటువంటి పరిస్థితిలోనే ఉన్నారు. ఇందాక సభ్యులు చెప్పింది కరెక్ట్. చాలా లో లెవెల్‌లో బిల్లు రావలసి ఉంది. వారు ఉదయం వెళితే సాయంత్రం రాలేని పరిస్థితి ఉంది. ఏదో క్యాలికులేట్ చేసి బిల్స్ ఇచ్చారు. తరువాత యూనియన్‌వారితో మాట్లాడడం జరిగింది. 23 మంది డబ్బు కట్టారు. మ్యూచలీ అగ్రీడ్ అమౌంట్‌ని కట్టారు. ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్‌తో ఈ ఫిషర్‌మ్యాన్ ఇండివిడ్యుల్‌గా మాట్లాడుకొని అధికారులు రైజ్ చేసిన టారిఫ్ కాకుండా ఒక రీజనబుల్ టారిఫ్‌కు అంగీకరించారు. ఆ విధంగా డబ్బు కడతామని టైమ్ అడిగారు. ఫిషర్‌మెన్‌కి సంబంధించి ఇది డైరెక్ట్ రిలేటెడ్‌కాకున్నా ప్రభుత్వం, వారి దయనీయ పరిస్థితి దృష్టిలో పెట్టుకొని అనేక సదుపాయాలు ఇస్తోంది. ఫిషర్‌మెన్‌కి సంబంధించి సీ ఫిషింగ్, మెరైన్ ఫిషింగ్, చిన్న చిన్న నాటు పడవలు తీసుకుని వెళ్లేవారు ఉన్నారు. ఉదాహరణకి, సముద్ర, మెరైన్ ఫిషింగ్ వెళ్లేవారు మామూలుగా లీటర్ ఆయిల్ రూ.3 కేంద్ర ప్రభుత్వం ,మనం రూ.6, మొత్తం సబ్సిడీ రూ.9 ఇస్తున్నాము. వారికి ఇన్సూరెన్స్ ప్రీమియం 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం కడుతోంది. జనరల్‌గా ఫిషర్‌మెన్ హౌజింగ్ స్కీమ్‌లో ఇచ్చే ఇందిరమ్మ ఆవాస యోజనలో ఇచ్చేవి రూ.31,000 కాకుండా ఎక్స్‌ట్రా రూ.20,000 ఇస్తున్నాము. వారి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వేటాడి పట్టుకున్న చేపలను అముకునేదానికి ప్లాట్‌ఫార్మ్స్ కావలసిన ఏర్పాట్లు చేస్తున్నాము. ఫిషింగ్‌కి వెళ్లి తిరిగిరాని వారు ఇదివరలో 7 సంవత్సరాల వరకూ రాకపోతే అతను మరిణించినట్లు భావించేవారు.

మిస్టర్ ఛైర్మన్ : 'లా' లో కూడా ఉంది.

శ్రీ కె. రోశయ్య: ఈ మధ్య దానిలో మినహాయింపు జరిగింది. వారిపట్ల ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తోంది.

శ్రీమతి బలశాలి ఇందిర : మంత్రిగారు వివరించింది కరెక్ట్. ఎందుకంటే, మన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు మత్స్యకారుల గురించి చాలా శ్రద్ధ వహిస్తున్నారు. వారికి చాలా రకాల సౌకర్యాలు కల్పించడం జరుగుతోంది. వారు ఇచ్చే సదుపాయాలు వినియోగించుకుంటూ మత్స్యకారులు అందరూ ప్రభుత్వానికి ఎంతో నిబద్ధతతో తలవొగ్గి ఉన్నారు. ఇక్కడ జరిగింది ఏమంటే, వారందరూ ప్రభుత్వానికి ఎంత లాయల్‌గా ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ టారిఫ్ ఎక్కువ విధించడం జరిగింది. సరైన శ్రద్ధ వారి డ్యూటీలపట్ల లేకపోవడంవల్ల ఇలా జరిగింది. వీరు ఇచ్చే వివరణ ఎలా ఉందంటే, మత్స్యకారులంతా తాళాలు వేసుకొని వెళతారు, మీటర్ రీడింగ్ కుదరదనే సాకు చెబుతున్నారు. వారంతా ఫిషింగ్ కోసం వెళతారు. మగవారు మాత్రమే వెళతారు. ఆడవారు, ముసలివారు ఇళ్లలోనే ఉంటారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల టారిఫ్ ఎక్కువ పడడం జరిగింది. తమ ద్వారా ప్రభుత్వాన్ని వేడుకునేదేమంటే, మత్స్యకారులపై ఉన్న ఒత్తిడిని తగ్గించనట్లయితే చాలా వెసులుబాటవుతుంది. దయచేసి ఈ విషయాన్ని పరిశీలించి వీరిపై ఒత్తిడి తగ్గించి రక్షించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కందుల లక్ష్మీదుర్గేష్ ప్రసాద్ : ఒక చిన్న బల్బ్‌కి , ఫ్యాన్‌కి రూ.14,000 వరకూ బిల్లు అంటే నమ్మశక్యమా?

శ్రీ బి. చెంగల్‌రాయుడు: సర్వీస్ నెం: 111-55కి రూ.52,635, సర్వీస్ నెం: 4653కి ( ధవళేశ్వరం) రూ.15,304 వచ్చింది. రూ.150 నుండి రూ.200 వరకూ ఉండే ఈ టారిఫ్ వేలలో వస్తోందంటే టెన్షన్ ఉంది. అధికారులు ఊళ్లోకి రావడానికి లేదు. అధికారులు వస్తే, అక్కడ గొడవలు జరుగుతాయనేది తోటి సభ్యురాలి ఆందోళన. కాబట్టి వాటన్నింటిని రద్దు చేయాలి. ఫ్రెష్‌గా కావాలంటే మీటర్ రీడింగ్ తీసుకొని డబ్బులు కలెక్ట్ చేసే విధంగా ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బొమ్మిడి నారాయణరావు (అసెంబ్లి) : అధ్యక్షా, ప్రశ్న మత్స్యకారుల విద్యుత్ గురించి. ప్రభుత్వం మత్స్యకారులకు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలన్నీ మంత్రిగారు చెప్పడానికి ప్రయత్నం చేశారు. అసలు నెలకు రూ.100, రూ.150 కూడా కట్టలేని దౌర్భాగ్యస్థితిలో ఉన్న మత్స్యకారులకు రూ.15,000 నుండి రూ.50,000 వరకూ బిల్లు రావడం జరిగింది. ఆ విధంగా చేసిన అధికారులపై చర్య తీసుకున్నారా లేదా? ఈ మత్స్యకారుల ఆందోళనకు కారకులైన అధికారులపై ఏమి చర్య తీసుకున్నారు? ధవళేశ్వరంలో నావ ద్వారా వెళుతున్నవారికి ఆయిల్‌కి డబ్బు ఇస్తున్నామని ఇందాక చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉంది. సముద్రం ప్రక్కన ధవళేశ్వర లేదు.....

(బెల్ ....... )

అధ్యక్షా, క్రిందిస్థాయి మనుషుల కోసం చర్చ వస్తే కాస్త ఎక్కువ టైమ్ కేటాయిస్తే బాగుంటుందనేది ఆలోచించండి. మత్స్యకారులకు సంబంధించి కరెంటు విషయంలో స్పష్టంగా తీసుకుంటున్న చర్యల గురించి మంత్రిగారు వివరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : గౌరవ సభ్యులందరికి మనవిచేసేదేమంటే, ఈ సమస్య పరస్పరం మాట్లాడుకొని సర్దుబాటు చేసుకోవడం జరిగింది. ఇదివరలో 23 మంది కట్టారు. ఇంకా 28 మంది కట్టవలసి ఉంది.

ఉ. 10.30

శ్రీ బొమ్మిడి నారాయణరావు : అధ్యక్షా, బిల్లు అంత రావడానికి కారణం ఏమిటి? దాని మీద ఏమి చర్యలు తీసుకున్నారు?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నారాయణగారికీ, అటు, ఇటు ఉన్నవారంద రికి చెప్పేది ఒక్కటే. సమస్య ఏమిటంటే...

శ్రీ బొమ్మిడి నారాయణరావు : అధ్యక్షా, సమస్య గురించి నేను చెప్పలేదు. గోదావరికి అవతల ఉన్న వారు, ఇవతల ఉన్న వారి గురించి ప్రస్తావించాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను కూడా సభలో అటువైపు, ఇటువైపు కూర్చొంటారు కదా అనే ఉద్దేశంతో ప్రస్తావించాను. డిపార్ట్‌మెంట్ ఇచ్చిన సమాచారం ప్రకారం అక్కడున్న ఇళ్లన్నీ లో-లెవల్‌లో ఉండుట వల్ల మీటర్లు

పెట్టడానికి, రీడింగ్ తీసుకోవడానికి వీలు లేదు. రీడింగ్ తీసుకోవద్దని గౌరవసభ్యులు కూడా గతంలో సూచించారు. ఇది వాస్తవం కూడా. మనం చూసినా కూడా అక్కడ ఇళ్లన్నీ నేలకు ఆని ఉంటాయి. ఈ బిల్లు విషయానికి వస్తే, స్థానిక అధికారులు దీనిని రెయిజ్ చేశారు. ఈ విషయం ఆ డిపార్ట్‌మెంట్‌లోని పై అధికారులకు తెలిసిన తరువాత, రేయిజ్ చేసిన బిల్లులను రద్దు చేసి మ్యూచువల్‌గా మాట్లాడుకొని ఎవరు ఎంత కట్టాలనే దానిని ఫిక్స్ చేసుకున్నారు. ఆ విధంగా ఫిక్స్ చేసుకున్న వారిలో 23 మంది ఇప్పటికే చెల్లించారు. మిగతా 28 మంది చెల్లించడానికి అంగీకరించారు. ఇప్పుడు భయంకరమైన వేల రూపాయల బిల్లులు వచ్చాయని మిత్రులు చెంగల్ రాయుడు గారు, మిగిలిన వారు కోట్ చేసినట్లు ఏమి లేవు. సమస్య పరస్పర అవగాహనతో సర్దుబాటు అయింది. భవిష్యత్‌లో ఇటువంటివి పునరావృత్తం కాకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు ఖచ్చితంగా చెపుతానని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఎందుకు ఉత్పన్నమైంది, ఎక్కడ ఉత్పన్నమైందనే దాని గురించి కాదు మనకు కావలసింది వారికి రిడ్రసల్ కావాలి. ఆ రిడ్రసల్ అందించాం కాబట్టి వారికి ఎటువంటి ఇబ్బంది లేదు.

శ్రీమతి బలశాలి ఇందిర : అధ్యక్షా, అక్కడ సమస్య మొదలుకాగానే వాళ్లు డీఈ దగ్గరకు వెళ్లి తరువాత నా దగ్గరకు వస్తే అంత బిల్లు ఎందుకు వచ్చిందని నేను ఎస్ఈ గారికి ఫోన్ చేస్తే, వాళ్లను నా దగ్గరకు పంపించండి, రెగ్యులరైజ్ చేసి పంపిస్తానని ఎస్ఈ గారు చెప్పడం జరిగింది. వీళ్లందరూ కూడా ఎస్ఈ దగ్గరకు వెళ్లితే, రెండు, మూడు వాయిదాలలో కట్టమని సలహా ఇచ్చారట. వాళ్లు వెంటనే మరల నా దగ్గరకు వచ్చి ఏమిటమ్మా ఇది, మాకు ఇంత బిల్లు రావడం ఏమిటి? మేము ఇంత కట్టడమేమిటని నా దగ్గర బోరున గోల పెట్టారు. అప్పుడు దీని మీద స్పెషల్ మెన్షన్ ఇస్తే ఇంతవరకు జవాబు రానందున ఇప్పుడు మరల స్వల్ప వ్యవధి ప్రశ్న కింద అడిగాను. ఇది జరిగి దాదాపు నెలా పదిహేను రోజులయ్యింది. ఇప్పుడు మరల రెండవ బిల్లు కూడా అందరికి వచ్చింది. దానిలో పాత బకాయిలను కూడా కలిపి మరల కొత్త బిల్లు ఇచ్చారు. కొత్త బిలు వచ్చినందున వారందరూ ఆందోళనలో ఉన్నారు కాబట్టి ప్రభుత్వం దీని మీద చర్య తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ చైర్మన్ : (రోశయ్య గారిని ఉద్దేశించి) సర్, రిలీఫ్ కావాలని ప్రభుత్వానికి రాసిన తరువాత అక్కడ కాకపోతే సభలో రెయిజ్ చేయాలి కాని అన్ని ఇక్కడే పరిష్కారం కావాలంటే ఎలా? మీకు తెలుసు కదా. They should represent the matter to the Government and come to the House. I can understand her feeling.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, సమస్య వచ్చిన వెంటనే రియాక్ట్ అయి ఎస్ఈ గారిని కలవడం జరిగినందున గౌరవనీయరాలు సోదరీమణి ఇందిర గారిని అభినందిస్తున్నాను. అలా కలవడం వల్లనే వెంటనే వారికి రిలీఫ్ వచ్చింది. గతంలోనే, ఈ సమస్య గురించి పరస్పరం మాట్లాడుకొని వచ్చిన అంగీకారం ప్రకారం 23 మంది చెల్లించగా, మిగతా 28 మంది చెల్లించడానికి అంగీకరించారు కాని ఇంకా చెల్లించలేదు. చెల్లించవలసిన ఆ డబ్బును కూడా ఈ నెలలో సహజంగా వాళ్లకు ఎంత రెయిజ్ చేయాలో అంతవరకే రెయిజ్ చేసి కొత్త బిల్లులో కలిపి వేస్తే వాళ్లు ఆందోళన చెందాల్సిన పని లేదు. గౌరవ సభ్యురాలు కూడా పాత బకాయిలు, కొత్త బిల్లు రెండు కలిపి వచ్చిందని వాళ్లకు చెప్పండి. దీని గురించి అదనంగా ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు. అటువంటిది ఏదైనా ఉంటే మరల ఒకసారి చూడమని విద్యుత్ శాఖ అధికారులకు చెపుతానని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

మిస్టర్ చైర్మన్ : (రోశయ్య గారిని ఉద్దేశించి) సర్, ఇలాంటి విషయాలలో బయటనే ప్రయత్నం చేసి పరిష్కారం చేసుకోవాలి. బయట పరిష్కారం కాకపోతే అప్పుడు హౌస్‌కు రావాలి. ఇక్కడే అన్ని చెపుతారు.

<u>నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు (కొనసాగింపు)</u>

<u>సివిల్ సర్వీసు అభిలాశుల కోసం ప్రత్యేక డిగ్రీ కోర్సులు</u>

ప్రశ్న నం. 171 (2879)

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం)

గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) రాష్ట్రంలో ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్., లను అభిలషించే వారి కోసం ప్రత్యేక డిగ్రీ కోర్సులను ప్రారంభించడానికి ఏదైనా ప్రతిపాదన ఉందా;

ఆ) అయితే, వాటిని ఎప్పటిలోగా ప్రారంభించడమవుతుంది?

ఉన్నత విద్యా శాఖ మంత్రి (శ్రీ డి. శ్రీధర్ బాబు)ః

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడుః అధ్యక్షా, రాష్ట్రంలో 10 వ తరగతి చదివిన తరువాత విద్యార్థులకు ఐఐటీ విద్యను అందించాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ట్రిబుల్ ఐటీలను ప్రవేశపెట్టడం జరిగింది. అదే విధంగా, 10 వ తరగతి పూర్తయిన విద్యార్థి ఇంటర్మీడియట్‌లో బైపీసీ, ఎంపీసీ, సీఈసీ, హెచ్ఈసీ ఈ విధంగా అక్కడే భవిష్యత్‌లో తాను ఏమి కావాలనుకుంటాడో అంటే ఇంజనీరా, డాక్టరా, సీఏనా నిర్ణయించుకొని ఆ కోర్సును ఎన్నుకుంటున్నారు. ఐఏఎస్, ఐపీఎస్ కావడానికి యూపీపీఎస్ వారు పెట్టే పరీక్షల విషయానికి వచ్చేటప్పటికి దానిని కొంతమంది విద్యార్థులే ఉపయోగించుకుంటున్నారు . గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు తెలియకపోవడం వల్ల మన రాష్ట్రం నుండి ఎక్కువ మంది ఐఏఎస్, ఐపీఎస్ కాలేకపోతున్నారు. కాబట్టి మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరేది ఏమిటంటే, డిగ్రీ స్థాయి నుండి అన్ని సబ్జెక్టులు కలిసి ఉండేటటువంటి ఐఏఎస్, ఐపీఎస్ టెస్ట్‌కు ఉపయోగపడేలా ప్రత్యేకమైన కోర్సును ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. ముందుగానే పిల్లలను 10 వ తరగతి, ఇంటర్మీడియట్ నుండి మోటివేట్ చేసినట్లయితే, ఒక ప్రత్యేకమైన కోర్సును ప్రారంభించినట్లయితే మంచి ఫలితాలు వస్తాయని, మన రాష్ట్రం నుండి ఎక్కువ మంది సివిల్స్‌లో సెలెక్ట్ కావడానికి అవకాశం ఉంటుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఒక ఐఏఎస్ ఆఫీసర్ బయలాజికల్ సబ్జెక్ట్‌కు సంబంధించిన వ్యక్తి అయితే ఆ విషయం మీదనే అతనికి ఎక్కువ అవగాహన ఉంటుంది. మనం ఐఏఎస్ ఆఫీసర్లను అన్ని డిపార్టుమెంట్లకు ఉపయోగించుకుంటున్నాం కాబట్టి వారికి అన్ని సబ్జెక్టుల మీద అవగాహన ఉండడం అవసరం కాబట్టి ఒక కామన్ కోర్సును ప్రారంభించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, ప్రభుత్వం ఎన్నో కొత్త కొత్త పథకాలు ప్రారంభిస్తుంది. ప్రయివేట్‌లో ఎక్కువ డబ్బులు ఖర్చు అవుతున్నాయనే ఉద్దేశంతో ఈరోజు రాష్ట్ర ప్రభుత్వమే కొత్త కొత్త పథకాలు ప్రవేశపెట్టి తక్కువ

ఖర్చుతో ఎక్కువ సౌకర్యాలు కల్పిస్తోంది. ఐఏఎస్, ఐపీఎస్ పోస్టులు రాష్ట్రంలో కీలకమైనవి. వాటికి సంబంధించి కోచింగ్ ఇవ్వడానికి రావూస్ ట్యుటోరియల్, సిటీ స్టడీ సర్కిల్ మొదలైనవి ప్రయివేటు రంగంలో ఉన్నాయి. వాళ్లు ఈ కోచింగ్ కోసం ఎక్కువ డబ్బు తీసుకుంటున్నారు కాబట్టి ప్రత్యేకమైన కోర్సులు పెట్టి ఐఏఎస్, ఐపీఎస్ లను తయారుచేయడానికి ప్రభుత్వం తరపున కోచింగ్ సెంటర్లు పెడితే చాలా లాభదాయకంగా ఉంటుంది. విద్యార్థులకు, తల్లిదండ్రులకు మంచి జరుగుతోంది కాబట్టి ఇటువంటి ఆలోచన ప్రభుతాత్వనకి ఇప్పుడు కాని, భవిష్యత్ కాని ఏమైనా ఉందా అని మీ ద్వారా అడుగుతున్నాను.

SRI TIRUMALA SRINIVASULU (KURNOOL) : Sir, it is not desirable to design a special degree course for taking up Civil Services. There are compulsory subjects. What has been proposed here is not feasible. It cannot be undertaken because the candidates appearing for I.A.S. & I.P.S. Examinations can select the choice of their optional subjects out of 40-50 subjects' viz., electrical engineering and biological sciences etc. In addition, there will be General Essay, General English and General Knowledge. This particular examination is not like I.I.T., or B. Tech. The students can select their own subjects, which is common for every one.

MR. CHAIRMAN: We are not going for discussion. You are senior I.P.S. Officer and retired as Director General of Police, Karnataka.

SRI TIRUMALA SRINIVASULU: Sir, I am only trying to make it clear that it is not feasible to design special degree course for the students who are willing to appear for I.A.S. & I.P.S. Examinations.

ఉ. 10.40

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు (కృష్ణా, గుంటూరు) : అధ్యక్షా, సివిల్ సర్వీసెస్, గ్రూపు –1 సర్వీసులకు డిగ్రీస్థాయి నుండి శిక్షణనివ్వడానికి డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ సెల్స్‌ను ఏర్పాటు చెయ్యాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు) : సార్, కొన్ని పశ్చిమ దేశాలలో ఇంటర్మీడియట్ తరువాతనే ఇటువంటి సర్వీసులకు ఎగ్జామినేషన్ పెట్టి అయిదు సంవత్సరాల కోర్సులలో వాళ్లకు శిక్షణనిచ్చి నేషనల్ డిఫెన్స్ అకాడమీ పద్ధతిలో 3 సంవత్సరాలు జనరల్ ట్రైనింగ్ ఇచ్చి, రెండేళ్లు స్పెషల్ ట్రైనింగ్ ఇచ్చిన తరువాత డిగ్రీతోపాటు ఉద్యోగం ఇస్తారు. అలగ్_కమిటీ కూడా ఇటువంటి సిఫారసు చేసింది. పాలనాసంస్కరణల కమిటీ కూడా ఇటువంటి సిఫారసు చేసిందని విన్నాము. మన రాష్ట్రంలో కూడా ఇలాంటివి ప్రవేశపెడతారా? నేను నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్, ముస్సోరిలో పాఠాలు చెప్పి వచ్చాను. అక్కడ కూడా చూశాను, ఇంటెన్సివ్ ట్రైనింగ్ లేకపోవడం వల్ల ఇబ్బందిపడుతున్న మాట వాస్తవం. కమర్షియల్ టాక్స్ ఆఫీసరు ఉద్యోగానికి ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ పెడితే కష్టమవుతుంది. అందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఇంటర్మీడియట్ తరువాత స్పెషల్ డెవలప్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్ సర్వీసెస్‌ను పెట్టి ఎగ్జామ్‌పెట్టి అయిదేళ్ల ట్రైనింగ్ ఇవ్వండి. అయిదేళ్ల ట్రైనింగ్ తరువాత ఒక ఎమ్ఎస్ డిగ్రీ ఇవ్వండి. అప్పుడు వాళ్లకు ఉద్యోగం ఇవ్వండి. 22 సంవత్సరాల యువత పరిపాలనా విభాగంలోకి వస్తారు, పనిలో ఎఫిషియన్సీ పెరుగుతుంది. దీనిని పరిశీలిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ పి. సుధాకర్ రెడ్డి (మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాదు) : అధ్యక్షా, అక్షరాస్యత తక్కువ ఉన్నటువంటి బీహార్ రాష్ట్రం నుండి ఎక్కువ మంది ఐఏఎస్ అధికారులు వస్తున్నారు. నిజానికి మన రాష్ట్రం విద్యపరంగా ఎంతో ప్రాముఖ్యత గల రాష్ట్రం. కానీ, మన రాష్ట్రానికి సివిల్ సర్వీసెస్ కోచింగ్ సెంటర్లు తగినంతగా లేవు. ప్రత్యేకించి దక్షిణ ప్రాంతానికి చెందిన తిరుపతి, విశాఖపట్టణం, వరంగల్ ప్రాంతాలలో ఇటువంటి కోచింగ్ సెంటర్లు పెట్టే ప్రతిపాదన ఉన్నదా అని మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ సింగం బసవపున్నయ్య (అసెంబ్లి) : అధ్యక్షా, చట్టసభలలో ఎలా ప్రవర్తించాలో ముందే తెలియడం మంచిది. అందుకని విద్యార్థి దశలోనే వాళ్లకు సభలలో ఎలా ఉండాలి, ఛైర్మన్ గారు ఎలా ఉంటారు, సప్లిమెంటరీ అంటే ఏ విధంగా వెయ్యాలి అనే కొన్ని ఫండమెంటల్స్ తెలిసే విధంగా ఏదైనా కోర్సు ఉంటే బాగుంటుందని నా అభిప్రాయం.

మిస్టర్ ఛైర్మన్ : దీనిపై తమరు ఒక థియరీ పేపర్‌ను వ్రాస్తే బాగుంటుంది.

శ్రీ జూపూడి ప్రభాకరరావు (నామినేటెడ్) : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించినంతవరకూ యుపియస్‌సి ఫలితాలను చూసినప్పుడు మొన్న వచ్చిన ప్రిలిమినరీ ఫలితాలు గానీ, ఇంతకు ముందు ఇంటర్వ్యూ తరువాత వచ్చిన రిజల్ట్సు శాతం కొంత తక్కువగా ఉన్నది. కానీ మొత్తం భారతదేశంలో చూసుకుంటే ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువమంది పాసవుతున్నారు. ఇంతకుముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు మొత్తం 65 ఆప్షనల్ సబ్జెక్టులతో ఒక డిగ్రీకోర్సును పెట్టడం కష్టమైన విషయం. కాబట్టి ట్రైనింగ్ ఇనిస్టిట్యూషన్లయొక్క సంఖ్యను పెంచవలసిన అవసరమున్నది. గ్రామీణ ప్రాంతాలలో ఆణిముత్యాలవంటి కొంతమంది విద్యార్థులు ఉన్నారు. వాళ్లకు సరైన కోచింగ్ సౌకర్యం లేక రెండు సంవత్సరాలలో పూర్తి చేయవలసినదానికి నాలుగైదు సంవత్సరాలు పడుతున్నది. కాబట్టి ఐఏఎస్ స్టడీ సర్కిల్, ఏపిస్టడీ సర్కిల్ లాగా మరికొన్ని స్టడీ సర్కిల్స్‌ను ప్రారంభిస్తే బాగుంటుందనే నా సజెషన్‌ను తమ ద్వారా మంత్రిగారిని తెలియచేస్తున్నాను.

SRI D. SRIDHAR BABU: Public Service Commission examinations are mostly based on a common examination, wherein multi discipline, multi talented focused approach ఉండి రాష్ట్రానికి, అదేవిధంగా దేశానికి సంబంధించిన అత్యుత్తమమైన సర్వీసెస్ విషయంలో ప్రధానంగా వారిని సెలక్ట్ చేయాలని వివిధ స్టేట్ సర్వీసెస్ కమీషన్‌ను మనం యాక్ట్ ద్వారా ఎనాక్ట్ చేసి వాటిద్వారా పరీక్షలు నిర్వహించి బెస్ట్ ఆఫ్ ది టాలెంట్‌ను అట్రాక్ట్ చేసుకునే కార్యక్రమం నిమిత్తం మన రాజ్యాంగంలో శ్రీకారం చుట్టారు. దానిలో భాగంగా యుపిఎస్‌సి విషయంలో శ్రీనివాసులు గారు, మోహన్ రెడ్డిగారు తదితర సభ్యులు చెప్పిన విషయాల ప్రకారం ఈ పరీక్ష కేవలం ఒక డిసిప్లెన్‌కు సంబంధించినది కాదు. అనేక డిసిప్లెన్‌లకు సంబంధించి కేవలం సబ్జెక్ట్ వరకు పరిమితం కాకుండా ఉండేలా చూడాలి. ప్రిలిమ్స్, మెయిన్స్, తదుపరి ఇంటర్వ్యూ జరుగుతుంది. అటువంటి వ్యక్తి రాష్ట్రానికి సంబంధించిన ప్రధానమైన విషయాలపై ఆప్టిట్యూడ్‌ను టెస్ట్ చెయ్యడానికి యుపియస్‌సి ఎగ్జామ్ నిర్వహించడం జరుగుతుంది. ఐఐటిలలో కూడా మంచి తెలివితేటలున్న గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు సెలక్ట్ కావడం మనం చూస్తున్నాం. ఇందుకు సంబంధించి మన రాష్ట్ర ప్రభుత్వం ఏపి స్టడీ సర్కిల్స్‌ద్వారా ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూలకు తగిన శిక్షణనివ్వడం జరుగుతున్నది. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ విద్యార్థినీ విద్యార్థులకు ఇంకోపక్క, బీసీ విద్యార్థులకు అదేవిధంగా మైనారిటీ విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేకమైన శిక్షణ ఇవ్వడానికి ఏపీ స్టడీ సర్కిల్స్ ద్వారా, వివిధ వెల్ఫేర్ శాఖల ద్వారా శిక్షణనిస్తున్నాము. కొన్ని ప్రభుత్వ కళాశాలలో మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్స్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ట్రైనింగ్ ఇస్తున్నారు. ఈనాడు ఎకనామికల్లీ బ్యాక్వర్డ్

స్టూడెంట్స్‌కు ఏపి స్టడీ సర్కిల్ ద్వారా కోచింగ్ ఇచ్చి వారిని ఒక సరిసమానమైన లెవల్‌కు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తుంది. మరొకప్రక్క ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ఎయిడెడ్ ఇనిస్టిట్యూషన్స్‌లో జవహర్ నాలెడ్జ్ సెంటర్లు, ఇంగ్లీషు లాబరేటరీలు పెట్టడానికి ముఖ్యకారణం ఇండివిడ్యువల్ పర్సనాలిటీని డెవలప్‌చెయ్యడమే. With this they may opt to take up Public Service Commission Examination. ఈ పోటీ ప్రపంచంలో వారు ఎక్కడ నిలబడినా వారికొక అవకాశం కల్పించేందుకు గాను జవహర్ నాలెడ్జ్ సెంటర్లు, ఇంగ్లీషు లేబరేటరీలు అనే కొత్త కార్యక్రమాలను రూపొందించడం జరిగింది. This concept or the request made by the Hon'ble Members is not at all feasible.

ఉ.10.50

జాతీయ దృక్పథంతో అన్ని డిసిప్లేన్స్‌కి సంబంధించి విద్యార్థులకు అన్ని విషయాలలో పరిజ్ఞానం ఉండాలి. ఐఏఎస్, ఐపిఎస్, ఇతర సివిల్ సర్వీసెస్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అన్ని విషయాలలో it is not a specialized institution. I.A.S. and I.P.S. Officers are meant for the General Administration. It is categorically mentioned. So best of the brains - అన్ని విషయాలలో పరిజ్ఞానం ఉన్న వారినే తీసుకోవాలన్న దృక్పథంతో ఈనాడు యూపిఎస్‌సి ద్వారా నిర్వహించే ఎగ్జామినేషన్‌లో ఈ ప్రక్రియను కూడా చేపడుతున్నాము. గౌరవ సభ్యులు నాగేశ్వర్ గారు చెప్పినట్లుగా special development administrative services లో 5 సంవత్సరముల స్పెషల్ కోర్సులు పెట్టమంటున్నారు. వారికి కూడా తెలుసు జవహర్ నాలెడ్జ్ సెంటర్స్ కానీ, ఇంగ్లీషు లేబరెటరీస్ కానీ, వివిధ అంశాలపై వ్యక్తి పరిజ్ఞానం విషయంలో ఒక వ్యక్తి కేవలం కెమిస్ట్రీ సబ్జెక్టు చదివి, దానికే పరిమితం కాకుండా, ఇతర అంశాలకు సంబంధించి పరిజ్ఞానం పెంపొందించుకోవాలి. ఈనాడు మనకు ఎన్నో అవకాశాలు ఉన్నాయి. ఒక వ్యక్తికి జనరల్ నాలెడ్జ్ అవేర్‌నెస్ విషయంలో ఆ విద్యార్థికి ఉన్న సమయంలో 10 వ తరగతి తరువాత ఇంటర్ చదువుతున్నప్పుడు తాను ఐఏఎస్, ఐపిఎస్, ఇతర సివిల్ సర్వీసెస్ పరీక్షలు రాస్తాను అనుకుంటే, జనరల్ అవేర్‌నెస్‌కి అనేక ప్రక్రియల విభాగంలో లైబ్రరీలను ఉపయోగించుకోవచ్చు. He can develop his personality to compete in the examinations. అందుకోసం స్పెషలైజ్ కోర్సు అన్న అంశం లేకుండా ఏయే ప్రాంతాలలో డిగ్రీ కళాశాలలు, జవహర్ నాలెడ్జ్ సెంటర్లు, లైబ్రరీలు, ఏ.పి. స్టడీ సర్కిల్స్ ద్వారా welfare institutions లో ఏర్పాట్లు చేయడానికి తగు చర్యలు తీసుకుంటాము. ఏ.పి. స్టడీ సర్కిల్స్ ద్వారా వెల్ఫేర్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీ విద్యార్థులకు స్పెషలైజ్డ్ కోర్సులకు సంబంధించి డిగ్రీ తరువాత వీటిల్లో విస్తరింప చేయడానికి కార్యక్రమాలు చేపట్టే ఆలోచనను పరిశీలన చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**<u>ఎస్సీ / ఎస్టీల నివాస ప్రాంతాలలో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.</u>**

Q. No. 172 (2524)

MR. CHAIRMAN: Question No.172 (2524) is postponed at the request of the Member.

**<u>RECOGNITION OF PROJECTS AS NATIONAL PROJECTS</u>**

Q. No.173 (2666)

SARVASRI DADI VEERABHADRA RAO, IBRAHIM BIN ABDULLAH MASQUATI (ASSEMBLY), POGAKU YADAGIRI (ASSEMBLY),

Will the Hon'ble Minister for Major and Medium Irrigation be pleased to state:

a) The details of Projects proposed to be recognized as the National Projects in the state;
b) the response received from the Central Government thereon;
c) whether the Government has drawn up any plans to pool up financial resources and fix a time bound programme to complete the Projects under Jalayagnam; and
d) if so, the details thereof?

MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAKSHMAIAH):

| a) Proposals submitted for inclusion as National Projects: | Date of Submission |
|---|---|
| 1) Indira Sagar Polavaram Project | 15-04-2009 |
| 2) J. Chokka Rao Devadula Lift Irrigation Project | 20-07-2009 |

Contemplated for proposing as National Projects:
1) Dr. B.R.Ambedkar Pranahita Chevella Sujala Sravanthi L.I.S.
2) Sripada Sagar Yellampally Project
3) P.V. Narasimha Rao Kanthanapally Sujala Sravanthi
4) Dummugudem N.S. Tail Pond
5) Uttarandhra Sujala Sravanthi

b) The proposals already submitted by the State Government are under active consideration of Government of India.

c) Yes, sir.

d) i) The total cost of Projects sanctioned is Rs.176727 Crores. The expenditure incurred during 2004-05 to 2008-09 is Rs.41050 Crores and the balance funds required is Rs.135677 Crores.
ii) Budget from the State Plan Funds during 2009-10 (Including assistance through AIBP & National Projects) is Rs.17813 crores.

శ్రీ దాడి వీరభద్రరావు :- అధ్యక్షా, మంత్రిగారు ప్రతిపాదన గురించి చాలా స్పష్టంగా చెప్పారు. కేంద్రప్రభుత్వంతో సంప్రదించి, ప్రధానమంత్రిని, సంబంధిత మిగిలిన మంత్రులతో కలిసి ప్రాజెక్టులకు సంబంధించి చర్చించారు. ప్రభుత్వం నుంచి స్పష్టంగా ఏ ప్రాజెక్టులనైనా నేషనల్ ప్రాజెక్టుల క్రింద కన్సిడర్ చేస్తామని హామీ ఇచ్చారా? రెండవ విషయం నేషనల్ ప్రాజెక్టుల క్రింద డిక్లేర్ చేయడం కోసం రూ.5 లక్షల ఎకరాలు ఆయకట్టు కనీసం ఉండాలని, ఏమైనా నిబంధన ఉందా? అటువంటి ప్రధానమైన నిబంధనలు నేషనల్ ప్రాజెక్టులుగా టేకప్ చేయడానికి ఏమి ఉన్నాయి? ఆ నిబంధనల క్రింద మీరు ప్రతిపాదించిన ప్రాజెక్టులన్నీ కూడా క్వాలిఫై అవుతాయా? మూడవది – జలయజ్ఞం ప్రాజెక్టుల గురించి చెప్పడం జరిగింది. రూ.17,783కోట్లు కేటాయించామని చెప్పారు. ఇందులో పెండింగ్ బిల్స్‌కి, చిన్న నీటి వనరులకి, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కి సుమారు రూ.9,000కోట్లు ఖర్చు అవుతుంది. అది పోగా రమారమి రూ.9,000 కోట్లు మిగులుతున్న విషయం వాస్తవమేనా? అలా అయితే ఇందులో రోశయ్య గారు రెండు ప్రాజెక్టులైనా నేషనల్ ప్రాజెక్టులుగా వస్తాయని expect చేస్తున్నారు. మిగిలినవి ఎక్స్‌పెక్ట్ చేయడం లేదు. మిగిలిన ప్రాజెక్టులన్నీ ఐదు సంవత్సరాలలో పూర్తి చేయడానికి ఈ రకమైన అలాట్‌మెంట్ సరిపోదు. కావున దీనిని రివైజ్ చేసి, ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఏదైనా ప్రణాళిక సిద్ధం చేశారా, చేస్తే ఆ వివరాలు తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం నుంచి హామీ ఏమైనా ఉందా అని గౌరవ సభ్యులు అడిగారు. కేంద్ర ప్రభుత్వం నుంచి హామీ అంటూ ఏమీ లేదు. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల తరువాత, ఈ ప్రతిపాదనలు పంపించిన తరువాత ఇప్పటికే పోలవరం ప్రాజెక్టు the High Power Committee in the Ministry of Water Resources ఈ మధ్యనే దానిని క్లియర్ చేసి, క్యాబినెట్‌కి పంపించే దశలో ఉన్న మాట వాస్తవం. దీనివలన హామీ అవసరం లేకపోయినా, నియమ నిబంధనలకు అనుగుణంగా అత్యున్నతమైన స్థాయిలో ఈ ప్రాజెక్టు క్లియర్ అయిన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. దేవాదుల ప్రాజెక్టును నేషనల్ ప్రాజెక్టుగా తీసుకోవడానికి కొన్ని క్లారిఫికేషన్లు అడిగారు, అవి ప్రాసెస్‌లో ఉన్నాయి. త్వరలోనే ఆ ప్రతిపాదనలు పూర్తి స్థాయిలో ఉంటాయనేది సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

రెండవ అంశానికి సంబంధించి గౌరవ సభ్యులడిగిన దానికి సమాధానంగా జాతీయ ప్రాజెక్టుగా గుర్తించబడడానికి 5 లక్షల ఎకరాల ఆయకట్టు ఉండాలి, అంతే కాకుండా ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్లు ఏమైనా ఉంటే, వాటిని కూడా జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించే అవకాశం ఉంది. మరొక విషయం ఇంటర్ స్టేట్ ప్రాజెక్టుల విషయంలో ఐదు లక్షల ఎకరాలతో పాటు, విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన ప్రాజెక్టులు కూడా జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించబడడానికి అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న 7 ప్రాజెక్టులు కూడా ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం విధించిన నియమనిబంధనలకు లోబడే జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించబడే అవకాశాలున్న నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించడానికి కృషిచేస్తున్నది.

ప్రాజెక్టులకు సంబంధించిన బడ్జెటు విషయంలో ఈ సంవత్సరం రూ.17,813కోట్లు కేటాయించిన విషయాన్ని సభ దృష్టికి తీసుకువచ్చాను. ఇప్పటివరకూ రూ.4,830కోట్లు పేమెంట్లు చేయడం జరిగింది. ఇంకా రూ.2,583కోట్లు బిల్లులు పెండింగులో ఉన్నాయి. ఇది కాకుండా రూ.300 కోట్లు అదనంగా లాండ్ ఎక్విజెషన్ కోసం ప్రత్యేకంగా ఇవ్వడం జరిగింది. రూ.17,813 కోట్ల రూపాయలు తక్కువని, వచ్చే రోజులలో ఈ బడ్జెట్ ఇలాంటి కేటాయింపులతో ప్రాజెక్టులు ఏ విధంగా పూర్తి చేస్తారన్న అంశాన్ని, సభ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 2004-05 నుంచి క్రమక్రమంగా బడ్జెట్ పెంచే కార్యక్రమం చూసినట్లయితే, వచ్చే సంవత్సరం నుండి సుమారు రూ.5,000కోట్లు అయినా పెంచే అవకాశాలు పరిశీలించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. దానిని దృష్టిలో పెట్టుకుని వచ్చే నాలుగు సంవత్సరాల కాలంలో బడ్జెట్ కేటాయింపులలో కూడా జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించబడిన వాటి ద్వారా వచ్చే కేంద్ర ఆర్థిక సహాయం, అదేవిధంగా ప్రధానమంత్రి ప్రత్యేక ప్యాకేజీ క్రింద ఉన్న అదనపు సహాయం, ఏఐబిపి నుంచి వచ్చే ఆర్థిక సహాయాన్ని కూడా బడ్జెట్ కేటాయింపులలో ఇన్‌క్లూడ్ చేయబడిందనే విషయాన్ని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

جناب ابراہیم بن عبداللہ مسقطی: جناب چیرمین صاحب! میں گزشتہ کل بھی آپ کو بتلایا تھا کے میری 6 صفحہ کی تقریر پوری غارت کردی گئی۔آج میں یہ سوال ڈالنے کے باوجود اس کا جواب اردو میں نہیں دیا گیا۔آخر یہ اردو سے اتنی دشمنی کیوں ہے؟ چیف منسٹر صاحب یہاں پرموجود ہے، اس وقت میں چیف منسٹر صاحب سے گزارش کرنا چاہتا ہوں کہ آپ اردو کو دوسری سرکاری زبان تو کہہ رہے ہیں اور اردو کے ساتھ بڑی ہمدردی کرونگا کہہ رہے ہیں مگر اردو کا ایک لفظ آپ کے کونسل میں نہیں آرہاہے، آخر کیا وجہ ہے ہم کو بھی معلوم ہونا چاہئے، سوال ڈالنے کے باوجود آپ اردو میں ہم کو جواب نہیں دیتے۔پھر ہم کیسے بات کرینگیں یہاں کھڑے ہوکر؟۔

جناب صدرنشین صاحب: بیٹھیے ہم اس بارے میں بعد میں بات کرینگیں، تحقیقات کرکے ایکشن لینگیں۔

جناب ابراہیم بن عبداللہ مسقطی: نہیں صاحب آپ گزشتہ کل بھی دیکھے، پوری تقریر اردو میں غارت ہوگئ۔

ఉ. 11.00

శ్రీ పి. యాదగిరి : అధ్యక్షా, ఈ ప్రాజెక్టులను ఈ పంచవర్ష ప్రణాళికలో అంటే ఈ ఐదు సంవత్సరాలలో పూర్తి చేయగలుగుతారా? జాతీయ ప్రాజెక్టుల ప్రతిపాదనపై కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందా? ఒకవేళ కేంద్ర ప్రభుత్వం హామి ఇస్తే, ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తి చేస్తారు? హామి ఇవ్వకపోతే, ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? గతంలో కూడా వారు ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. కాబట్టి, ఈ పంచవర్ష ప్రణాళికలో అయినా ఈ ప్రాజెక్టులను పూర్తి చేస్తారా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, జాతీయ ప్రాజెక్టుల క్రింద ప్రాజెక్టులను నిర్మించే విషయంలో అన్ని పార్టీల సభ్యులు, ప్రజలు కూడా సుముఖంగానే ఉన్నారు. ముఖ్యమంత్రిగారు కూడా చొరవ తీసుకుంటారనే ఆశతో అందరూ ఉన్నారు. అవసరమయితే అన్ని పార్టీలకు చెందిన సభ్యులందర్నీ డెలిగేషన్‌గా తీసుకొని వెళ్లే ప్రతిపాదన ఏమైనా ఉందా?

శ్రీ కోమటిరెడ్డి వెంకట రెడ్డి : అవసరం లేదు....

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : ముఖ్యమంత్రిగారు సభలో ఉండగా అవసరం లేదని మంత్రిగారు సమాధానం చెపితే, You are bypassing the Chief Minister. How much respect, you are giving to the Chief Minister we can understand.

(అంతరాయం)

అధ్యక్షా, తమరు మా రెస్క్యూకి రండి. ముఖ్యమంత్రిగారు అన్ని పార్టీల డెలిగేషన్‌ను తీసుకునే ఆలోచన ఏమైనా చేస్తున్నారా? శాసనసభలో కాని, శాసనమండలిలో కాని అవసరమయితే కొన్ని ముఖ్యమైన అంశాలపై తీర్మానాలు పాస్ చేసుకుంటున్నాము. ఇంకా రెండు, మూడు రోజులు సభలు జరుగుతాయి కాబట్టి, జాతీయ ప్రాజక్టుల క్రింద తీర్మానాలు టేకప్ చేసి, అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటే, ప్రభుత్వ వాదనకు స్ట్రెంగ్త్ వచ్చినట్లు అవుతుంది. జాతీయ ప్రాజెక్టుల మీద శాసనసభలో మరియు శాసనమండలిలో కూడా తీర్మానం చేయడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందా? కేంద్రప్రభుత్వం ఇప్పటివరకు హామీ ఇవ్వలేదు. కాని, ప్రాజెక్టుల నిర్మాణంలో సహకరిస్తోందని వారు చెప్పడం జరిగింది. ప్రభుత్వానికి స్ట్రెంగ్త్ రావడం కోసం తీర్మానం తీసుకుని వస్తారా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : గౌరవ సభ్యులు యాదగిరి గారు మాట్లాడుతూ, జాతీయ ప్రాజెక్టుల విషయమై కేంద్రప్రభుత్వ హామీ లేదు కదా, హామీ ఉన్నా లేకపోయినా ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తి అవుతాయని అడిగారు. ఐదు సంవత్సరాల కాలంలో ప్రాజెక్టులు పూర్తి అవుతాయా అని కూడా వారు అడిగారు. జాతీయ ప్రాజెక్టుల విషయమై హామీ లేకపోయినా, జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించబడినా, గుర్తించ బడకపోయినా, ప్రాజెక్టులన్నింటిని 2014 సంవత్సరం నాటికి పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉంది. ముఖ్యమంత్రి గారు ఆ దిశగా కూడా చర్యలు తీసుకుంటున్నారు.

అన్ని పార్టీల డెలిగేషన్ గురించి వీరభద్రరావు గారు అడిగారు. అన్ని పార్టీల డెలిగేషన్ గురించి ఇప్పటికే ప్రధానమంత్రి గారి అపాయింట్‌మెంట్ కోసం లేఖ వ్రాశాము. దానిని పరిశీలిస్తున్నాం. బహుశా వచ్చే వారంలో ప్రధానమంత్రి గారి అపాయింట్‌మెంట్ దొరికే అవకాశం ఉందని అధికారులు తెలుపుతున్నారు. అక్రమ ప్రాజెక్టుల విషయంలో కూడా అన్ని పార్టీల డెలిగేషన్స్ అడిగాం కాబట్టి, మీరు చెప్పిన ఈ అంశాన్ని కూడా అందులో పొందుపరిచి, వారితో మాట్లాడే అవకాశం ఉందని తెలియచేస్తున్నాను. గౌరవ సభ్యులు మాట్లాడుతూ, తీర్మానం ప్రవేశపెడతారా, ప్రభుత్వ వాదన బలోపేతం అవుతుంది అని అన్నారు. తీర్మానం ప్రవేశ పెట్టడానికి మాకు ఎటువంటి ఇబ్బంది లేదు కాని, తీర్మానాలు ప్రవేశపెడితే, తీర్మానాల ద్వారా కేంద్రప్రభుత్వానికి ప్రస్తుతం ఉన్న నియమ నిబంధనలకు లోబడి లేకుండా ఉండే ప్రాజెక్టుల గురించి అడిగితే బాగుంటుంది కాని, ప్రస్తుత నియమ నిబంధనలకు లోబడే ఖచ్చితంగా మనకు కావలసిన విషయాల మీద ప్రభుత్వం ఇప్పటికే చొరవ చూపుతున్న నేపథ్యంలో, తీర్మానం అవసరం లేదని భావిస్తాను. తీర్మానాలు కేవలం మేక్ బిలీవింగ్_ యాటిట్యూడ్ కోసం, ప్రచారం కోసమే తప్పా, తీర్మా నం అవసరం లేకుండానే, ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించే కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నదే విషయాన్ని తెలియచేస్తున్నాను.

<u>కడప జిల్లా, కృష్ణాపురం గ్రామంలో వ్యవసాయ చెరువును నింపుట</u>

ప్రశ్న నెం. 174 (2711)

శ్రీ షేక్ హుస్సేన్ (నామినేటెడ్)

గౌ. చిన్న తరహా సాగునీరు, ఎత్తిపోతల సాగునీటి మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాం తెలియచేస్తారా;

(అ) కడప జిల్లా సి.కే. దిన్న మండలం, కృష్ణాపురం గ్రామం వద్ద సాగునీటి చెరువును ఎక్కువ విస్తీర్ణం మేరకు పూడ్చివేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, తత్ఫలితంగా ఈ చెరువు కింద గల 80 ఎకరాల ఆయకట్టుదారులు తమ జీవనోపాధిని కోల్పోవచ్చుననే విషయం వాస్తవమేనా;

(ఇ) అయితే, ఆ ఆయకట్టుదారులను రక్షించడానికి ప్రత్యామ్నాయంగా కె.సి. కాలువ నీటిని పంపు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

చిన్న తరహా సాగునీరు, ఎత్తిపోతల సాగునీటి మంత్రి (శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి ):

(అ) అవునండీ

(ఆ) లేదండీ

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ షేక్ హుస్సేన్ : అధ్యక్షా, కృష్ణాపురం రైల్వే స్టేషన్ ప్రక్కన ఉన్న చెరువుకు, ఒక వైపు రైల్వే లైను, మరొక వైపు గూడ్స్ షెడ్ నిర్మాణం కారణంగా మూడు వంతుల చెరువు పోతోంది. చెరువు కింద పేదలు, సన్న, చిన్నకారు రైతులు ఉన్నారు. చెరువులో నీరు వస్తే, సజ్జ, రాగి పండించుకొనే పేద రైతులు చెరువు పూడిపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. డా.వై. ఎస్. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బాంధవ ప్రభుత్వమని ప్రశంసలు అందుకుంటున్నది. ఈ చెరువును కె.సి. కెనాల్ నీటితో నింపుకునే అవకాశం ఉంది. కె.సి కెనాల్ నుండి నీరు తెచ్చుకోవడానికి ఒక కి.మీ దూరమే ఉంది. కాబట్టి చెరువు కింద సాగు చేసుకుంటున్న 25 మంది పేద రైతులకు కె.సి కెనాల్ నుండి నీరు వచ్చే విధంగా ఏర్పాటు చేస్తే, రైతులందరూ సంతోషపడతారు. రైతులకు ఆ విధమైన వెసులుబాటు కల్పించమని, తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తు న్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, ఈ చెరువుకు కె.సి కెనాల్ కేవలం రెండు కి.మీ దూరంలోనే ఉంది. ఇది నిజంగా కూడా రైల్వే అఫెక్టింగ్ ట్యాంక్. అందుకని చెరువు యొక్క సామర్థ్యాన్ని పెంచడానికి గాను రివిట్‌మెంట్‌కి దాదాపు నాలుగు లక్షల రూపాయలు ఖర్చు చేసి బాగు చేయించడం జరిగింది. ఇందులో ఎటువంటి ఎన్‌క్రోచెస్ లేవు. కాబట్టి రైతుల బ్రతుకుదెరువుకు ఎటువంటి నష్టం జరగదు. కాకపోతే, వర్షాభావం వల్ల చెరువులోకి నీరు రాకపోవడం వల్ల చెరువు నిండటం లేదు. అయితే, కె.సి కెనాల్ కింద ఇప్పటికే కడప జిల్లాలో దాదాపు 9001 ఎకరాల ఆయకట్టు అభివృద్ధిలో ఉంది. అయితే, 2008 ఖరీఫ్ సీజన్‌లో కేవలం 77,467 ఎకరాలు మాత్రమే సాగులోకి రావడం జరిగింది. దాని కిందనే గ్యాప్ ఆయకట్టు 12,534 ఎకరాలు ఉంది. కాబట్టి, కె.సి కెనాల్ కింద దాదాపు 4000 ఎకరాలకు ఇంకా సాగునీరు అందడం లేదు. కాబట్టి కె.సి కెనాల్ నుండి లిఫ్ట్ ద్వారా ఈ చెరువులోకి నీరు అందించడానికి వీలు కాదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తు న్నాను. అయినప్పటికీ, గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకునివెళ్లి, అవకాశం ఉంటే తప్పకుండా చేయడం జరుగుతుంది.

ఉ. 11.10

## రాజమండ్రి వద్ద గోదావరిపై 4వ వంతెన నిర్మాణం

ప్రశ్న నెం. 176 (2948)

శ్రీ గిడుగు రుద్రరాజు (తూర్పు గోదావరి):

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. రాజమండ్రి వద్ద గోదావరి నదిపై 4వ వంతెనను నిర్మించడానికి ఏవైనా ప్రతిపాదనలు వున్న విషయం వాస్తవమేనా;

ఆ. పాలచర్ల, కొంతమూరు, దివాన్ చెరువు తదితర గ్రామాలలో గుర్తించిన కొన్ని భూములను ఇప్పటి వరకు సేకరించని విషయం కూడా వాస్తవమేనా?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీమతి గల్లా అరుణ కుమారి) :

అ. అవునండీ.

ఆ. అవునండీ. భూసేకరణ పనులు జరుగుతున్నాయి.

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను కనెక్టు చేస్తూ, రాజమండ్రీ, కొవ్వూరుల మధ్య 4వ బ్రిడ్జిని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించి తూర్పుగోదావరి జిల్లాలో రాజానగరం, రాజమండ్రి మండలాలకు సంబంధించి సుమారు 3-4 గ్రామాలలో దివాన్‌చెరువు తదితర గ్రామాలలో ల్యాండ్ ఎక్విజిషన్‌కు సంబంధించి చాలా కాలంగా పెండింగు వుంది. రైతులకు సంబంధించి రెండు సంవత్సరాల క్రితమే నోటిఫికేషన్ ఇచ్చారు. ఆ ల్యాండును దున్నుకోడానికి కూడా లేకుండా పోయింది. ఫలసాయం రైతులు పొందలేకపోతున్నారు. ప్రభుత్వం నుంచి కాంపెన్సేషన్ వచ్చే పరిస్థితి లేదు. మీ ద్వారా మంత్రి గారిని కోరేది, కాంపెన్సేషన్ ఎప్పటిలోగా ఇస్తారు? ల్యాండ్ ఎక్విజిషన్ చేస్తున్న మాట వాస్తవమా? అయితే ఎన్ని ఎకరాల ల్యాండు ఎక్వయిర్ చేశారు? ఎంతమంది రైతులు ల్యాండు కోల్పోతున్నారు? వాళ్లకు నష్టపరిహారం టైంబౌండుగా పెట్టి ఆ టైములోపల ఇచ్చే ఆలోచన ప్రభుత్వం వద్ద ఉందా?

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, కొవ్వూరు వైపు నుంచి ఏలూరు, గుండుగొలను, కొవ్వూరు, రాజమండ్రి వైపు NH 5 ని కలుపుతూ గోదావరిపై బిల్డ్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ పద్ధతిలో డిజైన్ కన్‌స్ట్రక్షన్ ఫైనాన్స్ ఆపరేషన్ మరియు మెయిన్‌టెనెన్సు పద్ధతిలో 4.1 కిలోమీటర్ల పొడవు గల మేజర్ బ్రిడ్జిని నిర్మించే పనిని మెసర్స్ గామన్ ఇండియా, ముంబాయి వారికి అప్పగించడం జరిగింది. ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల ఏలూరు నుంచి రాజమండ్రికి 40 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ఈ బ్రిడ్జిని ప్రస్తుతం ఉన్న రైల్ కం రోడ్డు పై భాగాన నిర్మిస్తున్నారు. తేది 5-11-2008న రాజమండ్రి గోదావరి బ్రిడ్జి లిమిటెడ్‌తో అగ్రిమెంటు చేసుకోవడం జరిగింది. ఈ బ్రిడ్జి వ్యయం రూ.808.78 కోట్లు అయితే, ఇందులో కేంద్ర ప్రభుత్వం వయబిలిటీ గ్యాప్ ఫండ్ ద్వారా కేంద్ర ప్రభుత్వ గ్రాంటు రూ.118.60 కోట్లు. మిగిలినది రాష్ట్ర ప్రభుత్వం గ్రాంటుగా అందిస్తున్నది. ఈ ప్రాజెక్టుకు ఇండిపెండెంట్ ఇంజినీరుగా మెసర్స్ స్కాట్ విల్సన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌ను నియమించడం జరిగింది.

గామన్ ఇండియా లిమిటెడ్ వారు ప్రాజెక్టు నిర్మించే ప్రాంతానికి మెషినరీని, సిబ్బందిని తరలించి, మే 2009 లో పని ప్రారంభించింది. పని పురోగతిలో వుంది.

భూసేకరణ విషయానికి వస్తే 125.49 ac రాజమండ్రి వైపు 24.20 ac కొవ్వూరు వైపు రూ.20 కోట్లు డిపాజిట్ చేయడం జరిగింది. బడ్జెట్ అప్రూవ్ అయినాక రూ.56 కోట్లు రిలీజ్ చేయగలం. అదే విధంగా భూసేకరణ విషయానికి వస్తే రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 కోట్లు భూసేకరణ కోసం రెవెన్యూ శాఖ వద్ద డిపాజిట్ చేసింది. రాజమండ్రి RDO రాజమండ్రి వైపు కాతేరు గ్రామం వద్ద 21.4 ఎకరాలను సేకరించి అప్పగించారు. ఈవైపు మిగిలిన 104.25 ఎకరాలకు సంబంధించి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జారీ చేసి, ఐడిఐ విచారణ పూర్తి చేసి, డ్రాఫ్ట్ డిక్లరేషన్ ఇచ్చారు. ప్రస్తుతం ప్రిలిమినరీ వాల్యుయేషన్ దశలో ఉంది. కాతేరు, కొంతమూరు, పాలచెర్ల గ్రామాలకు సంబంధించి అక్కడి భూ యజమానులతో రెవిన్యూ అధికారులు సంప్రదింపులు చేస్తున్నారు. భూసేకరణకు సంబంధించి ప్రిలిమినరీ వాల్యుయేషన్ పని పురోగతిలో వుంది. పాలచెర్ల గ్రామ పరిధిలో 34.81 ఎకరాలను సేకరించాల్సివుండగా దివాన్‌చెరువు గ్రామ పరిధిలో 2 ఎకరాలు 10 సెంట్లు ఉంది. దీని విలువ దాదాపు రూ.30 లక్షలు ఉంటుంది. కొవ్వూరు వైపు సేకరించవలసిన 24.20 ఎకరాల భూమికి సంబంధించి కొవ్వూరు ఆర్‌డివో ఐడిఐ విచారణ పూర్తి చేయడం జరిగింది. తదుపరి చేపట్ట వలసిన పనులు పురోగతిలో వున్నాయి. ఈ ప్రాజెక్టుకు భూసేకరణకు యుటిలిటీ షిఫ్టింగ్ కోసం రూ.56 కోట్లు అవసరం. ఈ నిధులు 2009-10 సంవత్సరంలో కేటాయించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటోంది.

## <u>2008-2009 లో ప్రాథమిక పాఠశాలల మూసివేత</u>

ప్రశ్న నెం. 177 (2615)

సర్వశ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు), విటపు బాలసుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు), చుక్కా రామయ్య (నల్గొండ, వరంగల్, ఖమ్మం) :

గౌరవనీయులైన సెకండరీ విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. 2008-09 సంవత్సరంలోఅధ్యాపకుల విద్యార్థుల దామాషా పడిపోవడంతో అనేక ప్రాథమిక పాఠశాలలను మూసివేసిన విషయం వాస్తవమేనా;
ఆ. అయితే, దానికి సంబంధించి జిల్లా, మండల వారి వివరాలు ఏమిటి;
ఇ. సక్సెస్ ఉన్నత పాఠశాలల్లో స్కూలు అసిస్టెంట్లు, హెడ్ మాస్టర్ల పదవులు అప్‌గ్రేడ్ చేయడం వల్ల అనేక ఎస్‌జిబిటి పదవులు రద్దు అయిన విషయం కూడా వాస్తవమేనా;
ఈ. అయితే, సెకండరీ పాఠశాల పదవులుగా అప్‌గ్రేడ్ చేయడానికి గాను ప్రాథమిక పాఠశాల పదవులను రద్దు చేయడానికి గల కారణాలేమిటి?

సెకండరీ విద్యాశాఖ మంత్రి (శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు) :

అ. లేదండీ.
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ. అవునండీ.

ఈ. ఉన్నత పాఠశాలల్లో బోధనను పటిష్టవంతం చేయడానికి వీలుగా, అధికంగా వున్న ఎస్‌జిటి పోస్టులను తగ్గించి, స్కూలు అసిస్టెంట్లు / హెడ్ మాస్టర్లుగా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు షరా మామూలే అన్న పద్ధతిలో జవాబు చెప్పారు. వాస్తవాన్ని పరిశీలించి సరైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను. గత సంవత్సరం 30 కంటే లోపు ఉన్న పాఠశాలల్లో ఉంటే టీచర్సును సర్‌ప్లస్‌గా భావించి వారిని ట్రాన్స్‌ఫర్ చేయాలని ఉత్తర్వులు ఇచ్చారా లేదా? ఆ ప్రకారంగా దాదాపు 20 వేల పోస్టులు రద్దు అయిపోయినవి ఎలిమెంటరీ స్కూల్సులో ఉన్నాయా లేవా? హైస్కూల్సు నుంచి కిందికి ట్రాన్స్‌ఫర్ అయినవి 20 వేలు. అందువల్లనే సర్దుబాటు అయి, ఈ రోజు డిఎస్‌సిలో నియామకం చేయడానికి పోస్టుల కొరత ఏర్పడటానికి ప్రధాన కారణం ఈ టీచర్లను తగ్గించడమా కాదా? ఆ రకంగా రియాలిటీ వుంటే మీరు పాఠశాలలు మూయలేదని చెప్పడం వాస్తవానికి దగ్గరగా వుందా, వ్యతిరేకంగా వుందా మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం : అధ్యక్షా, స్కూల్సు మూసివేశారా అంటే లేదు అన్నారు. మేము ప్రశ్న మూతపడ్డాయా అని అడిగివుంటే బాగుండేదేమో. మూతవేయడానికి, మూత పడటానికి పెద్ద తేడా లేదు. వాస్తవం మాట్లాడుకుందాం. 10 లోపల విద్యార్థులు ఉండే స్కూల్సులో టీచర్సును పక్క స్కూళ్లకు ట్రాన్స్‌ఫర్ చేశారు. అందువల్ల ఎక్కువ స్కూళ్లు మూత పడ్డాయి. రేషనలైజేషన్ గాని ఏదైనా గానీయండి. టీచర్లు లేని కారణంగా స్కూల్సు మూతపడిన మాట వాస్తవం. ఇది ఒక పెద్ద సమస్య ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రైమరీ స్కూళ్లకు సంబంధించి. చిత్తూరు జిల్లాలో 305 స్కూళ్లు, నెల్లూరు జిల్లాలో 102 స్కూళ్లు మళ్లీ 10 లోపు స్కూల్సుగా తయారయ్యాయి. దీనిని దృష్టిలో వుంచుకుని ఒక గ్రామంలో అర డజను స్కూళ్లుగా విడగొట్టి మొత్తం పిల్లలను డిస్ట్రిబ్యూట్ చేసి, అన్నిటికీ రూములు కట్టి, మళ్లీ అన్ని చోట్ల 10, 20 కంటే తక్కువ అయ్యాయని ఆ స్కూళ్లను కూడా మూసి వేసే ఒక ప్రత్యేకమైన ప్రక్రియ ఆంధ్రదేశంలో నేడు వచ్చింది. నేను కోరేది, దీనిని గురించి అధ్యయనం చేయమని. ఇది చాలా సీరియస్ విషయం. మొత్తం స్కూళ్లు అన్నీ మూత పడటం ఖాయం. అన్నీ మూత పడతాయి. ఈ రోజు 5600 స్కూళ్లు మూత పడటానికి సిద్ధంగా వున్నాయి. పిల్లలు వాస్తవంగా లేరు. డిస్ట్రిబ్యూట్ కూడా అయిపోయారు. అనేక కారణాల వల్ల ఇతర స్కూల్సుకు పోతున్నారు. అందువల్ల ఒక పంచాయతీకి నిర్దిష్టంగా ఒక మంచి పాఠశాలను అన్ని హంగులతో ఏర్పాటు చేస్తే పిల్లలూ, తల్లిదండ్రులూ ముచ్చటగా అక్కడకు రావడానికి సిద్ధ పడతారు. చిన్న చిన్న స్కూల్సు పెడితే ఆ పరిస్థితి రాదు. దీని మీద మంత్రి గారు పరిశీలన చేసి, ఒక రిపోర్టు తెప్పించుకుని ఒక ప్రణాళికను ఏమైనా తయారు చేస్తారా?

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు రామిరెడ్డి గారు అడిగినట్లు 30 శాతం లోపు ఉన్న స్కూళ్లు రద్దు చేశామన్నారు, రద్దు చేయలేదండి. ఒకవేళ కొన్ని పాఠశాలలు, బాలసుబ్రహ్మణ్యం గారన్నట్లు, దూరంగా వున్న కాలనీల కొరకు కొన్ని పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇలాంటి పాఠ శాలల్లో కొన్ని కారణాల వల్ల స్ట్రెంగ్త్ తగ్గితే, ఆ పాఠశాలలకు కొందరు టీచర్లను ఎడ్జస్టు చేయడం జరిగింది గాని, క్లోజ్ చేయడం జరగ లేదు. Non functional. రద్దు చేయడం జరగలేదు. As and when స్ట్రెంగ్త్ పెరిగినపుడు మళ్లీ ఆ ఉపాధ్యాయులను అక్కడకు వేయడం జరుగుతుంది. అది రద్దు కాదు. అది ఒక సమస్య. బాల సుబ్రహ్మణ్యం గారు ఒక చక్కని సూచన చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంటు తగ్గిన మాట వాస్తవం. ఉపాధ్యాయులకు మంచి వేతనాలు ఇస్తున్నాం. ఆ విధంగా వారి నుంచి పని తీసుకోవాలి. స్ట్రెంగ్త్ పెంచే విధంగా ఉపాధ్యాయ సం

ఘాలు, ఉపాధ్యాయులు ఆలోచించాలి. ఇటు ప్రభుత్వం కూడా ఆలోచించాలి. తప్పకుండా త్వరలో ప్రభుత్వం కూడ ఒక కమిటీని వేసి, ఇటు ప్రాథమిక పాఠశాలల్ని, మాధ్యమిక పాఠశాలల యొక్క భవిష్యత్తు పెంచే విధంగా సూచనలు తీసుకోవడం జరుగుతుంది. మీ సూచనలన్నింటినీ ప్రభుత్వానికి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : ప్రకాశం జిల్లాలో ఒక స్కూలులో ...

మిస్టర్ ఛైర్మన్ : మీరు ఆ ఇన్ఫర్మేషన్ మినిస్టరు గారికి పాస్ ఆన్ చెయ్యండి.

## ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. లో ఓ.డీ. విధానం

ప్రశ్న నెం.178 (2588)

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య (నామినేటెడ్) :

గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. ఓ.డి. (ఇతర హోదాలు) పై సిబ్బందిని వినియోగించకూడదని ఎపిఎస్ఆర్టిసి జారీ చేసిన ఉత్తర్వులను సక్రమంగా అమలు చేయడమవుతున్నదా;

ఆ. ఎపిఎస్ఆర్టిసిలో ఓ.డి. పై పని చేస్తున్న కార్మికులు / ఉద్యోగుల సంఖ్య ఎంత;

ఇ. ఎపిఎస్ఆర్టిసిలో ఓ.డి. పద్ధతిని నిలిపివేయడానికి తీసుకుంటున్న చర్య ఏమిటి?

రవాణా శాఖ మంత్రి ( శ్రీ శత్రుచర్ల విజయ రామ రాజు ) :

అ. అవునండీ.

ఆ. డిజిగ్నేషన్ విధులలో పని చేస్తున్న వారు కాకుండా ప్రస్తుతం దాదాపు 425 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు.

ఇ. అసాధారణ కేసులు, కార్పొరేటు కార్యాలయం అనుమతితో కూడిన వాటికి మినహా ఉద్యోగులకు అవుట్ ఆఫ్ డిజిగ్నేషను విధులను అప్పగించరాదని యూనిటు అధికారులను ఆదేశించడమయింది. అనధికారికంగా అవుట్ ఆఫ్ డిజిగ్నేషన్ విధులలో పని చేస్తున్న ఎవరేని ఉద్యోగులకు వేతనాలను డ్రా చేయరాదని యూనిటు అధికారులకు కూడా సూచించడమయింది.

ఉ. 11.20

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, ఓ.డి.లో పనిచేస్తున్న వారి విషయంలో కార్పొరేషన్ స్ట్రిక్ట్ ఇన్‌స్ట్రక్షన్స్ అమలుపరుస్తున్నదా అంటే అవునండీ అని జవాబు రావడం చాలా సంతోషం. అయితే రెండవ ప్రశ్నకు ఇచ్చిన సమాధానంగా ఓ.డి.లో పనిచేస్తున్న వారు 425 మంది అని చెప్పారు. మరీ స్ట్రిక్ట్‌గా అమలుపరుస్తున్నప్పుడు ఈ 425 మంది ఎట్లా ఉంటారు? ఇంకొకటి అధ్యక్షా, మా లెక్క ప్రకారం 4825 మంది ఓ.డి.లో పనిచేస్తున్నారు. అది వాస్తవం. అలాగే మరొకటి అధ్యక్షా, అనధికారికంగా ఓ.డి.లో పనిచేసే వారి జీతాలు నిలుపుదల చేస్తామని

సమాధానంలో చెప్పారు. అట్లా నిలుపుదల చేశారా? చేస్తే, ఎంత మంది జీతాలు నిలుపుదల చేశారు? తర్వాత, అసాధారణ కేసుల్లో కార్పొరేషన్ అనుమతి తీసుకోవాలని అని అన్నారు. ఆ విధంగా కార్పొరేషన్ యొక్క స్పెషల్ పర్మిషన్‌ను ఎంత మందికి ఇచ్చారు? ఎవరెవరికి ఇచ్చారు?

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు : సార్, ఇప్పుడు ఈ 425 మందిని కూడా ఎందుకు తీసుకున్నామంటే, కంప్యూటీకరణ వ్యవస్థ వచ్చిన తర్వాత ఆర్టీసిలో కూడా కొన్ని పనుల్ని వేగవంతం చేయడానికి, సిబ్బందిని తగ్గించడానికి మేము కొంత మంది కండక్టర్లను తీసుకోవడం జరిగింది. కండక్టర్లను ఎందుకు తీసుకున్నామంటే, 1998-99 సంవత్సరంలో ఒక బస్సు నిర్వహణకు కావలసిన సిబ్బంది నిష్పత్తి 7.20 ఉంటే, 2009 జూన్ వచ్చే నాటికి అది 6.06 శాతానికి తగ్గింది. అలాగే ఉత్పాదకత రోజుకు 132 కి.మీ. స్థాయి నుండి 168 కి.మీ స్థాయి వరకు పెరిగింది. ఆ విధంగా ఆర్టీసీలో కంప్యూటరైజేషన్ వచ్చిన తర్వాత, కొత్తగా డేటా ఆపరేటర్స్ కానివ్వండి, కంప్యూటర్ ఆపరేటర్స్ కానివ్వండి తీసుకుంటే, అదనంగా ఖర్చు అవుతుందనే ఉద్దేశ్యంతో కంప్యూటర్ పరిజ్ఞానం కల్గిన కండక్టర్స్ ఉన్న వారినే తీసుకుని, వారికి తిరిగి ప్రత్యేక శిక్షణ ఇప్పించి, కంప్యూటర్స్ విభాగంలోనూ, ఫ్లీట్ మేయిన్‌టెనెన్స్, ఆపరేషన్స్, పర్చేజ్ అండ్ అకౌంట్స్ విభాగాల్లో తీసుకోవడం జరిగింది. అందుకే వాళ్లను ఓ.డి. కింద తీసుకోవడం జరిగింది. వేరే వాళ్లను ఎవర్నీ ఓ.డి. కింద నియమించడం జరగలేదు.

ఈ విధంగా పనిచేస్తున్న వారికి అదనంగా జీతాలు కాని, పర్క్స్ కాని ఇవ్వడం లేదు. ప్రస్తుతం వారికి వస్తున్న జీతభత్యాల మీదనే పనిచేస్తున్నారు. 361 కంప్యూటర్ ఆపరేటర్స్ ఉండగా, మిగతా వాళ్లు 64 మంది ఉన్నారు. అదే విధంగా గుండె జబ్బులు ఉన్న వారిని, ఇతర అనారోగ్య కారణాలతో విజ్ఞప్తి చేసిన వారినే తీసుకోవడం జరిగింది. దానికి కూడా సెంట్రల్ ఆఫీసు నుండి పర్మిషన్ తీసుకోవలసి ఉంటుంది. డి.ఎమ్.లు గాని, ఇతర యూనిట్ ఆఫీసర్స్ కాని అనుమతి ఇస్తే, జీతాలివ్వడం లేదు. We will take action against those Unit Officers.

## రాష్ట్రంలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది

ప్రశ్న నం. 179 (2843)

సర్వశ్రీ పువ్వాడ నాగేశ్వరరావు, జల్లి విల్సన్ (అసెంబ్లి), పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూలు):

గౌ.ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

(అ) రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలలో మొత్తం ఎంత మంది పొరుగు సేవల (అవుట్ సోర్సింగ్) సిబ్బంది పనిచేస్తున్నారు; శాఖల వారీ వాటి వివరాలేమిటి;

(ఆ) వారికి కల్పిస్తున్న సదుపాయాలేమిటి?

ముఖ్యమంత్రి తరఫున ఉన్నత విద్యా శాఖ మంత్రి (శ్రీ డి.శ్రీధర్‌బాబు) :

(అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిబ్బందిని సరఫరా చేస్తున్న ఏజెన్సీల ద్వారా, 26,936 మంది పొరుగు సేవల (అవుట్ సోర్సింగ్) ఉద్యోగులు పనిచేస్తున్నారు. శాఖల వారీగా ఉద్యోగుల వివరాల పట్టికను సభ ముందుంచడమైనది.

**ఎల్.సి.క్యూ. సంఖ్య.2843కి సమాధానమిచ్చు సందర్భంగా పట్టికను సభ ముందుంచడమైనది**

**పొరుగు సేవల ద్వారా పనిచేయు చున్న సిబ్బంది వివరములు**

| వరుస సంఖ్య | శాఖ పేరు | అవుట్ సోర్సింగులో పనిచేయు చున్న సిబ్బంది |
|---|---|---|
| 1. | వ్యవసాయ, సహకార శాఖ | 427 |
| 2. | పశుసంవర్ధక పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖ | 2,892 |
| 3. | వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ | 1,077 |
| 4. | ఆహారము పౌర సరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ | 242 |
| 5. | విద్యా శాఖ | 1,949 |
| 6. | పర్యావరణ, అటవీ శాస్త్ర సాంకేతిక శాఖ | 116 |
| 7. | ఇంధన శాఖ | 4 |
| 8. | ఆర్థిక శాఖ | 603 |
| 9. | ప్రధాన పరిపాలన శాఖ | 761 |
| 10. | ఆరోగ్య వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ | 2,965 |
| 11. | ఆంతరంగిక శాఖ | 2,068 |
| 12. | గృహ నిర్మాణ శాఖ | 6,138 |
| 13. | పరిశ్రమల, వాణిజ్య శాఖ | 299 |
| 14. | సాగునీరు మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ | 185 |
| 15. | సమాచార సాంకేతిక మరియు కమ్యూనికేషన్ శాఖ | 1,960 |
| 16. | న్యాయ శాఖ | 790 |
| 17. | శాశన సభ | 139 |
| 18. | కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు ఫ్యాక్టరీల శాఖ | 1,051 |
| 19. | పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ | 989 |
| 20. | అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ | 8 |
| 21. | ప్రణాళిక శాఖ | 31 |
| 22. | పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ | 37 |
| 23. | ప్రభుత్వ రంగ సంస్థల శాఖ | 2 |
| 24. | రెవెన్యూ శాఖ | 901 |
| 25. | సాంఘిక సంక్షేమ శాఖ | 249 |

— 2 —

| | | |
|---|---|---|
| 26. | రవాణా, రోడ్లు మరియు భవనముల శాఖ | 21 |
| 27. | మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ | 693 |
| 28. | యువజనాభివృద్ధి, పర్యావరణ, సాంస్కృతిక శాఖ | 331 |
| 29. | ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మరియు ఇన్వెస్ట్ మెంట్ శాఖ | 8 |
| | **మొత్తం** | **26,936** |

**వై.యస్.రాజశేఖర్ రెడ్డి,**
**ముఖ్య మంత్రి**

(ఆ) పొరుగు సేవల ఉద్యోగులకు ఈ క్రింది సదుపాయాలను కల్పించడమవుతున్నది.

(i) సంవత్సరానికి 15 రోజుల అవసర సెలవు లేదా వాస్తవమైన పొరుగు సేవల కాలానికి దాని దామాషాలో అవసర సెలవులు మరియు అట్టి అవసర సెలవులు వాడుకోవడం వల్ల వారి వేతనం నుండి ఎటువంటి తగ్గింపు ఉండదు.

(ii) సదరు కాల పరిమితికి వేతనం చెల్లించకుండా 120 రోజుల ప్రసూతి సెలవు

(iii) ఉద్యోగుల రాష్ట్ర బీమా మరియు ఉద్యోగుల భవిష్య నిధి.

(iv) గౌ. ముఖ్యమంత్రిగారు కూడా రెగ్యులర్ ఎంప్లాయిస్ మాదిరిగానే అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న సిబ్బందికి కూడా నెల మొదటి తారీఖునే జీతాలు చెల్లించాలని స్పెసిఫిక్‌గా ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. ఆ ప్రకారంగానే ఈ కార్యాచరణ ముందుకు నడుస్తోంది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం వినడానికి చాలా సంతోషకరంగా ఉంది. కాని ఈ ఆవరణ దాటి బయటకు వెళ్లితే, వినపడుతున్నది. ఇక్కడకు వచ్చే ముందు కూడా చాలా మంది నాకు రిప్రజెంటేషన్స్ ఇచ్చారు ఇన్‌క్లూడింగ్ అసెంబ్లీలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది. అదే విధంగా పక్కనే ఉన్న మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న వారు చెపుతున్నారు. రాష్ట్రంలో నాలుగు తక్కువగా 27 వేల మంది అవుట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్నారని మంత్రిగారు చెప్పారు. వారు చెప్పిన ఆన్సర్‌లో ప్రతి నెలా మొదటి తారీఖున జీతాలు చెల్లిస్తున్నారని చెప్పిన మాట వాస్తవం కాదు. దయచేసి వెరిఫై చేయించమంటున్నాను. ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు. అవుట్ సోర్సింగ్ సిబ్బందికి పి.ఎఫ్. సదుపాయం కూడా కల్పించడం లేదు. అట్లాగే ఇ.ఎస్.ఐ. ఇస్తున్నామని చెప్పారు. ఎక్కడా ఆ సదుపాయం కూడా కల్పించడం లేదు. ఈవేళ వాళ్లు గాలిలో దీపంలాగా పని చేయవలసిన పరిస్థితి వస్తోంది. నా దగ్గర పేపర్లు ఉన్నాయి. వాటిని మీకు పంపిస్తాను. అసెంబ్లీలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బందికి పి.ఎఫ్. చెల్లింపులో ఇబ్బందిగా ఉందని పేపర్లో కూడా వచ్చింది. రూ. 3900 లే ఇస్తున్నారు. అందులో కూడా ఏజెన్సీల కమీషన్లు కట్ చేసుకుని ఇస్తున్నారు. ఇక్కడ డ్యూటీకి రావాలంటే చాలా దూరం నుండి ప్రయాణం చేసి రావలసి వస్తోంది. అసెంబ్లీ స్టాఫ్ కానివ్వండి, ఇతరులు కానివ్వండి అవుట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న వారికి నెలకు కనీసం రూ.5 వేలు జీతం చెల్లించే విధంగా చర్యలు చేపడతారా? నేనేమి పది వేలు, ఇరవై వేల రూ.లు అడగడం లేదు. వాళ్లు ఇప్పుడు రూ.3900 లకే పనిచేస్తున్నారు. మీరు చెప్పినట్లుగా మొదటి తారీఖునే ఎవరికీ జీతాలు చెల్లించడం లేదు. ఇది వాస్తవం. లేదా ఈ విషయాన్ని పరిశీలించడానికి మీ స్వంత కమిటీని బయటకు పంపించండి అసెంబ్లీ పరిసరాలకు. వారు ఎంతో ఆవేదనకు గురవుతున్నారు. మీరు చెప్పింది సత్యదూరం కాకుండా, మీరు చెప్పినట్లుగా ఇంప్లిమెంట్ చేస్తే మంచిదే. దాని వల్ల కార్మిక వర్గాలు, ఉద్యోగులు సంతోషిస్తారు. బయట సి.ఎం.గారు చెపుతున్నారు --బోగస్ ఏజెన్సీలను తీసివేస్తామని. కాని అది కింది స్థాయిలో అమలు జరగడం లేదు. కాబట్టి ఇప్పుడు మంత్రిగారు చెప్పిన విషయాలను అమలుపరచడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న సిబ్బందిలో దాదాపు పన్నెండు, పదిహేను మంది రెగ్యులర్ పే మీద అంటే డి.ఏ. ఇతర సౌకర్యాలు పొందుతూ పనిచేస్తున్న వారు కూడా ఉన్నారు. మిగతా వాళ్లు అవుట్ సోర్సింగ్ కింద పనిచేస్తున్నారు. ఈ పన్నెండు మంది సర్వీసుల్ని రెగ్యులరైజ్ చేయడానికి అవకాశం ఉందా అని మీ ద్వారా అడుగుతున్నాను.

ఉ. 11.30

శ్రీ డి. శ్రీధర్‌బాబు : అధ్యక్షా, ఈ రోజు జిఓ 4271 ద్వారా ఏదైతే వారికి సంబంధించిన గ్రీవెన్సెస్ వున్నాయో, ఈ రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించి ఒక ఆఫీసర్‌ను, అవుట్ సోర్సింగ్ ఏజన్సీల ద్వారా వచ్చే ఎంప్లాయీస్ గ్రీవెన్సెస్‌ను తెలుసుకునేందుకు గాను, నోడల్ ఆఫీసర్‌గా నియమించాలని చెప్పడం జరిగింది. అక్కడ సెక్రటరీ లెవెల్‌లో ఈ జిఓ 4271 ద్వారా ఒక నోడల్ ఆఫీసర్‌ను కూడా పెట్టడం జరిగింది. ఇందులో వచ్చే సమస్య ఏమిటంటే, హైదరాబాదులో కాని, సెక్రటేరియట్‌లోకాని, అసెంబ్లీ, కౌన్సిల్ సెక్రటేరియట్‌లలో పనిచేసే వారి నుంచి ఎక్కడా ఒక్క రిటెన్ కంప్లయింట్ కూడా అందలేదు.

ప్రాపగండ కూడా చేస్తున్నారు. ఇపిఎఫ్ అవుట్‌సోర్సింగ్ ఏజన్సీ కట్టడం లేదో, ప్రొఫెషనల్ టాక్స్ కట్టడం లేదో, ఇఎస్ఐ కట్టడం లేదో, వీటి విషయంలో ఫస్ట్ నాటికల్లా పేమెంట్ చేయాలని ముఖ్యమంత్రి గారి ఆర్డర్‌లో వుంది. ఆ ఆర్డర్‌ను ఇంప్లిమెంట్ చేసే ప్రయత్నంలో రాష్ట్ర ప్రభుత్వం వుంది. ఆ విషయంలో స్పష్టమైన కార్యాచరణ తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఇపిఎఫ్‌కు సంబంధించి ఆ కమిషన్‌ను కూడా దృష్టిలో పెట్టుకుని, వన్ పర్సంట్ ప్రొఫెషనల్ టాక్స్‌ను కూడా దృష్టిలో పెట్టుకుని, ఆ ఏజన్సీ టెండర్ కోట్ చేయడం జరుగుతుంది. అది అమలు జరుగుతున్నదో లేదో తెలుసుకునేందుకు ఒక గ్రీవెన్స్ సెల్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

గ్రీవెన్స్ సెల్‌ను ఇంకా కూడా యాక్టివేట్ చేసి, కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ విషయంలో అన్ని రకాలైన చర్యలూ తీసుకోడానికి మా వైపు నుంచి అన్ని ప్రయత్నాలూ చేయడం జరుగుతుంది. సుబ్బారెడ్డి గారు చెప్పిన విషయానికి సంబంధించి ఈ క్వశ్చన్‌లో అది లేదు కాబట్టి దానికి సంబంధించిన వివరాలను మీరు ఇస్తే దానిని గురించి ఆలోచన చేస్తాము. కాని ఈ రోజు వరకూ కూడా గవర్నమెంటు ఎంప్లాయ్‌మెంట్ పరంగా వున్న పోస్టుకు సంబంధించిన రెగ్యులరైజేషన్‌లోనే ప్రభుత్వం ఆలోచన చేస్తుంది తప్ప, we have a grievance cell.

ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో కూడా సర్‌ప్లస్ మాన్‌పవర్ ఏ ఏ డిపార్ట్‌మెంట్స్‌లో ఎంత స్ట్రెంగ్త్ వున్నారో చూసి, సర్‌ప్లస్ మాన్ పవర్ వుంటే తీసెయ్యడమో, లేకపోతే వేరే ఫంక్షనరీ డిసిప్లయిన్స్‌ను పెట్టడానికి కాని ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వారితో ఆలోచించి మీ ప్రశ్నకు జవాబు పంపించడం జరుగుతుంది.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సర్, ఇదే ఆవరణలో, లెజిస్లేటివ్ అసెంబ్లీ ఆవరణలో, సెక్రటేరియట్ ఆవరణలో అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్‌కు సంబంధించిన కార్యక్రమాలకు సంబంధించిన పత్రికా క్లిప్పింగ్స్ వున్నాయి. మీ ఇష్టం వచ్చిన కమిటీ ద్వారా, ఇద్దరినో, ముగ్గురినో వేయండి, వారం రోజులలో తేల్చండి. లేకపోతే మా లాంటి వాళ్లం బయటకు పోతాము.

MR. CHAIRMAN: You leave the matter to the Council Chairman and to the Assembly Speaker.

SRI PUVADDA NAGESHWAR RAO: I will leave it to you Sir. Let them act.

(Interuption from Sri Jupudi Prabhakar Rao)

MR. CHAIRMAN:Mr.Jupudi Prabhakar Rao, you are not the signatory. You are deliberately bringing the House out of order. I cannot allow you. The House is out of order.

The same answer is repeating by the Officers and you are also repeating the same thing. Mr.Tippaya Swamy put your question.

**నీటి పారుదల ప్రాజెక్టులు**

ప్రశ్న నెం. 180 (2566)

సర్వశ్రీ జి. తిప్పేస్వామి (అసెంబ్లి), కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్

గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) రాష్ట్రంలో ఇప్పటి వరకూ పూర్తయిన భారీ, మధ్య తరహా సాగునీటి ప్రాజక్టులు ఎన్ని ;
(ఆ) ఈ ప్రాజక్టుల ద్వారా ఎన్ని ఎకరాలకు సాగునీటి సౌకర్యాన్ని కల్పించడం జరిగింది ;
(ఇ) ఇంకా నిర్మాణంలో వున్న ప్రాజక్టులు ఎన్ని ? వాటిని ఎప్పటిలోగా పూర్తి చేయడం జరుగుతుంది ?

గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖా మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య)

(అ) రాష్ట్రంలో ఇప్పటి వరకూ 21 భారీ, 92 మధ్య తరహా సాగునీటి ప్రాజక్టులను పూర్తి చేయడమయింది
(ఆ) పైన తెలియజేసిన పూర్తి చేసిన భారీ, మధ్య తరహా సాగునీటి ప్రాజక్టుల క్రింద 81,56,360 ఎకరాలలో కొత్త సాగునీటి సామర్థ్యాన్ని ఏర్పాటు చేయడమయింది. 1,89,379 ఎకరాలలో ఆయకట్టును స్థిరీకరించడమయింది.
(ఇ) వరదగట్లు, ఆధునికీకరణతో సహా 74 భారీ సాగునీటి ప్రాజక్టులు, మధ్య తరహా సాగునీటి ప్రాజక్టులు నిర్మాణంలో వున్నాయి. వీటిని ప్రస్తుతమున్న ఒప్పందం ప్రకారం 2009-10 నుండి 2013-14 వరకు దశల వారీగా పూర్తి చేయడమవుతుంది.

శ్రీ జి. తిప్పేస్వామి : సర్, మంత్రి గారు మాట్లాడుతూ 74 భారీ ప్రాజక్టులు నిర్మాణంలో వున్నాయని చెప్పారు. భారతదేశంలో ఇంత వరకూ ఇంత పెద్దఎత్తున ప్రాజక్టులను ఏ ప్రభుత్వమూ కూడా చేపట్టలేదు. అందుకు మన ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ఇందులో భాగంగా, హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజక్టు ద్వారా రాయలసీమకు నీరిచ్చే కార్యక్రమాన్ని ఎప్పటిలోగా పూర్తి చేస్తారని అడుగుతున్నాను. అడిషనల్ వాటర్‌గా కృష్ణా జలాలను అనంతపురం జిల్లాకు ఇస్తామని అన్నారు, ఎప్పటిలోగా ఇస్తారని అడుగుతున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : దశాబ్దాల తరబడి అభివృద్ధికి నోచుకోని మా గోదావరి డెల్టాను ఆధునికీకరించాలని ముఖ్యమంత్రి గారు ఆలోచన చేసి ప్రారంభించారు. అందుకు వారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పనులు వేగంగా జరగడంలేదనే ఒక చిన్న అపప్రధ వుంది, అందుచేత పనులను వేగిర పరిచేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు తిప్పేస్వామి గారు హంద్రీనీవా సుజల స్రవంతి గురించి అడిగారు. మొత్తం 6.11 లక్షల ఎకరాలలో కర్నూలు 80000 ఎకరాలు, అనంతపురం 3.45 లక్షల ఎకరాలు చిత్తూరు 1.40 లక్షల ఎకరాలు, కడపలో 46000 ఎకరాలతో మొదటి దశ వచ్చే సంవత్సరం అంటే 2010-2011లో పూర్తి చేయాలనే సంకల్పంతో పనులు జరుగుతున్నాయి. పూర్తి స్థాయిలో రెండో దశ కూడా గతంలో ఇచ్చిన సమాధానం మేరకు పూర్తి చేసే అవకాశాలు వున్నాయి.

అదే విధంగా దుర్గేష్ ప్రసాద్ గారు గోదావరి డెల్టా ఆధునీకీకరణ గురించి ప్రస్తావించారు. అక్కడ పనులైతే ప్రారంభమయ్యాయి. దురదృష్టమేమిటంటే, పనులకు టెండర్లు పిలిచిన నేపధ్యంలో చాలా పనులకు టెండర్లు వేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడం వల్ల తిరిగి టెండర్లను పిలిచే ప్రయత్నంలో ప్రభుత్వం వుంది. త్వరలోనే టెండర్లను పూర్తి చేసి, మిగతా పనులను పూర్తి చేస్తాము.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు (కొనసాగింపు)

S.N.Q. No. 80 బి (21 జి) :

MR. CHAIRMAN: Short Notice Questions are completed. SNQ No.1 was already answered by the Finance Minister. Second Short Notice Question was withdrawn by the Members. Now, I request the Hon'ble Chief Minister to move the Government Resolution.

## ప్రభుత్వ తీర్మానము

## దళిత క్రైస్తవులను షెడ్యూలు కులాల హోదా కల్పించడానికి రాజ్యాంగ సవరణ గురించి

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి (ముఖ్యమంత్రి) : అధ్యక్షా, గడచిన 50 సంవత్సరాలుగా, సుమారుగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ దళిత క్రైస్తవులు అడుగుతున్నారు. మాకు కూడా మిగిలిన దళితులకు ఇచ్చిన గుర్తింపు, రిజర్వేషన్ల వంటివి ఇవ్వండి, మేము క్రైస్తవులము అయినంత మాత్రాన మాకు సంబంధించిన స్టేటస్ ఏ విధంగానూ మారలేదు, అంటరానితనంలో ఏ విధమైన తేడా లేదు, మా జీవన స్థితిగతులకు సంబంధించి మిగిలిన దళితులకు మాకూ పెద్దగా తేడా లేదు కాబట్టి దళితులకు ఇస్తున్న రిజర్వేషన్ల ద్వారా వచ్చే అన్ని సౌకర్యాలు మాకూ ఇవ్వాలని వారు కోరుతున్నారు. ఇంతకు ముందు చాలాసార్లు కూడా దీనిని చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వాలు చాలా ప్రయత్నాలు చేసాయి.

ఒక్క ఉద్యోగాలలోనూ, విద్యలోనూ వాటికి సంబంధించిన రిజర్వేషన్లు తప్ప మిగిలిన ఎకనామిక్ బెనిఫిట్స్ అన్నీ కూడా దాదాపు 30 సంవత్సరాల క్రితమే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో అమలు చేసిన దానికి సంబంధించి ప్రాధమికమైన మేలు, ఇంకా రాజ్యాంగపరమైన సవరణ జరగలేదు కాబట్టి అమలు కావడంలేదు.

ఉ.11.40

అధ్యక్షా, అన్నింటికంటే ప్రధానంగా దళితుల కుల వివక్షతకి సంబంధించి ఏ ఒకరయినా వారిపట్ల కుల వివక్షతని చూపితే చట్టపరమైన రక్షణ ఉంది కానీ దళిత క్రైస్తవులకు అటువంటి రక్షణ షెడ్యూల్డ్ క్యాస్ట్అనే జాబితా

లో లేదు. వారు ఎస్.సి జాబితాలో రారు. వారు అడిగిన డిమాండ్ పరిగణనలోకి తీసుకొని ఈ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరాలని ప్రతిపాదిస్తోంది. ఇది కూడా కాకుండా సుప్రీంకోర్ట్‌లో కేసుకూడా నడుస్తోంది. దళిత క్రైస్తవులకు అలా ఇవ్వవలసిన అవసరం ఉందా లేదాఅని కేసు నడుస్తోంది. మతపరమైన తేడాలు ఉన్నంతమాత్రాన, దళితులు క్రైస్తవులయితే అంతకుముందున్న రిజర్వేషన్ పోయే ప్రమాదం ఉంది. ఇంకో మతం మారితే ఎస్.సి స్టేటస్ పోతే అది మత పరమైన డిస్క్రిమినేషన్ అవుతోందని సుప్రీం కోర్ట్‌లో కేసు ఉంది. కాబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ సభ ద్వారా ఏకగ్రీవంగా తీర్మానం చేయవలసిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వాన్ని కోరి రాజ్యాంగపరమైన సవరణ తీసుకువచ్చే ప్రయత్నం చేస్తే చాలా బాగుంటుందని వివిధ వర్గాలవారు కోరుతున్నారు. ఈ రాష్ట్రానికి సంబంధించిన రాజకీయ పార్టీల వారందరితో అసెంబ్లీలో చీఫ్‌విప్ ఇతర సభ్యులతో మాట్లాడాడం జరిగింది. అందరికి దాదాపు ఏకగ్రీవ అభిప్రాయం ఉంది. అసెంబ్లీలో మూడు రోజుల క్రితం ఒక తీర్మానం ప్రవేశపెడితే బిజెపిలో ఇద్దరు శాసనసభ్యులు, లోక్‌సత్తా ఒక శాసనసభ్యుడుతప్ప అందరూ ఏకగ్రీవంగా తీర్మానం పాస్ చేశారు. అదే విధమైన తీర్మానం కౌన్సిల్ కూడా పాస్ చేస్తే రెండూ కలిపి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలనే ఆలోచన ప్రభుత్వం చేస్తోంది.

మిస్టర్ ఛైర్మన్ ః అక్కడ తీర్మానం అయినాక, ఇక్కడా రావడం మంచి సాంప్రదాయం .

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః అందులో భాగంగా దీనిని ప్రవేశపెడుతున్నాము. క్రైస్తవులకు ఏ విధంగా వర్తిస్తుందో, అదే విధంగా ముస్లింలకూ వర్తించాలని ఇందులో భాగంగా ఉంటుంది. తమరు అనుమతిస్తే తీర్మానం ప్రవేశపెడతాను.

Sir, I beg to move;

**"That this House unanimously resolves to request the Government of India to cause an amendment to the Constitution of India, to extend Scheduled Caste Status to Dalit Christians and Muslims in India, so that they can enjoy the same equal political rights and socio-economic and educational benefits as all other Scheduled Castes."**

MR. CHAIRMAN: Motion moved.

శ్రీ కొంపల్లి యాదవ్‌రెడ్డి (అసెంబ్లి) ః అధ్యక్షా, రెజల్యూషన్‌లో ముస్లిమ్స్‌అని అన్నారు. అలా కాకుండా 'దళిత ముస్లిమ్స్'అని ఇస్తే బాగుంటుంది.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్. ముస్లిమ్స్‌అంటే అందరికి వర్తిస్తుంది. కాబట్టి దళిత ముస్లిమ్స్‌అని ఆడ్ చేస్తే బాగుంటుంది.

DR. Y.S. RAJASEKHAR REDDY: Yes, agreed.

MR. CHAIRMAN: The question is :

**"That this House unanimously resolves to request the Government of India to cause an amendment to the Constitution of India, to extend Scheduled Caste Status to Dalit Christians and Dalit Muslims in India, so that they can enjoy the same equal political rights and socio-economic and educational benefits as all other Scheduled Castes."**

(pause)

The motion was adopted and the reasolution was passed.

MR. CHAIRMAN: All the papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

A copy in each of the Audit Report of the Andhra Pradesh Infrastructure Authority for the years 2005-06, 2006-07 and 2007-08, as required under Rule 13(4) of the Andhra Pradesh Infrastructure Development Enabling (Terms and Conditions etc. of the Members of the Infrastructure Authority) Rules, 2003, along with reasons for delay.

The House is adjourned for 10 minutes for tea break.

(The House adjourned at 11.46 A.M. for tea break)

మ.12.00

(సభ తిరిగి గం. 12.06 ని.కు తిరిగి ప్రారంభమైనది. గౌరవ చైర్మెన్ అధ్యక్ష స్థానంలో వున్నారు.)

MR. CHAIRMAN: Now Special Mention.

## ప్రత్యేక ప్రస్తావనలు

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఇటీవల వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాల వల్ల వరదలు వచ్చి చనిపోయిన వాళ్లున్నారు. నల్గొండ జిల్లాలోనే పిడుగుపడి, వరదల వల్ల 4 గురు చనిపోయారు. ఈ విధంగా చనిపోయినటువంటి కుటుంబాల వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ఇళ్లు కూలిపోయిన వారున్నారు. ఆస్తులు నష్టపోయిన వారున్నారు. నష్టపోయిన వారి ఆస్తులను బేరీజు వేసి వారందరికి నష్టపరిహారం చెల్లించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో దాదాపు మూడు వందల మంది హాథీ రాం సేవాసమితి అని పూజారులున్నారు. వారు తండాలకు, గ్రామగ్రామాలకు వెళ్లి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వాళ్లు కూడా ధూప, దీప నైవేద్యాల ప్రోగ్రాం క్రింద ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం కావాలని కోరుకుంటున్న అర్జీని పరిశీలించవలసిందిగా కోరుతూ మీ ద్వారా ప్రభుత్వానికి పంపిస్తున్నాను.

MR CHAIRMAN: Now, presentation of the Committee Report by Sri Kanukula Janardhan Reddy.

<u>సమితి నివేదిక సమర్పణ</u>

<u>సభా సమక్షంలో పత్రాలను ఉంచు సమితి (2007-2009)</u>

SRI KANUKULA JANARDHAN REDDY (NOMINATED) (CHAIRMAN, COMMITTEE ON PAPERS LAID): Sir, I beg to present :

" First Report of the Committee on Papers Laid on the Table for the year 2007-09."

MR. CHAIRMAN: Committee Report presented. Now, Bills are there and discussion is also there.

<u>సభాకార్యక్రమము</u>

<u>ప్రోటోకాల్, సౌకర్యాలు, విశేషాధికారాలతో సహా శాసనపరిషత్తు సభ్యుల విధులు, బాధ్యతలపై జరిగిన లఘుచర్చకు ముఖ్యమంత్రి సమాధానం గురించి</u>

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు కాబట్టి సభ్యుల డ్యూటీస్, రెస్పాన్సిబిలిటీస్ మీద ముందుగా జవాబు ఇస్తే సరిపోతుంది. ఇంతకు ముందే సభ్యులందరి అభిప్రాయాలు చెప్పాం. ముఖ్యమంత్రి గారికి కన్వినియంట్‌గా ఉంటే ఈ రోజు పూర్తి చేయమని మీ ద్వారా కోరుతున్నాను. Through you we are requesting to take it up. ముఖ్యమంత్రి గారు ఉన్నప్పుడే చర్చ చేపట్టాలని పోయినసారి కూడా వాయిదా వేయడం జరిగింది. కాబట్టి ముఖ్యమంత్రి గారిని సమాధానం ఇవ్వమని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, సభ్యుల డ్యూటీస్, రెస్పాన్సిబిలిటీస్ మీద ముఖ్యమంత్రి గారు రిప్లయి ఇచ్చిన తరువాత మిగతా అంశాలను చేపడితే బాగుంటుంది.

శ్రీ గాదె వెంకటరెడ్డి (దేవాదాయ శాఖామంత్రి) : అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం సంబంధించినంతవరకు ఇక్కడ స్వల్ప వ్యవధి చర్చ పెట్టారు. అసెంబ్లీలో కూడా ఇదే విషయంపై చర్చ జరుగుతుంది కాబట్టి అవకాశం ఉంటే శాసనసభలో పూర్తి అయిన తరువాత వస్తాను. లేకపోతే మీ నిర్ణయానికి కట్టుబడి ఉంటాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, వెంకటరెడ్డి గారిని ఇక్కడ రిప్లయి ఇచ్చిన తరువాత అక్కడకి వెళ్లమనండి. (మైక్ లేదు)

మిస్టర్ చైర్మన్ : ఇది పెద్దల సభ కాబట్టి ముందు ఇక్కడ రిప్లయి ఇవ్వమంటున్నారనేది ముఖ్యమంత్రి గారి అభిప్రాయంగా ఉంది. ఇది నా ఉద్దేశం కాదు. ముఖ్యమంత్రి గారి ఉద్దేశంగా చెప్పాను.

(నవ్వులు)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, ఇక్కడ చర్చ జరుగుతుంది కాబట్టి ముందు ఇక్కడ రిప్లయి ఇవ్వమంటున్నాను.

మిస్టర్ చైర్మన్ ః( ముఖ్యమంత్రి గారిని ఉద్దేశించి,) అవును సార్, నిన్న ఇక్కడ చర్చ జరిగింది. It is a continuation. అది కూడా ఒక పాయింటే. Now, Higher Education Minister to reply.

మ. 12.10

శ్రీ డి. శ్రీధర్‌బాబుః అధ్యక్షా ....

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్, ముఖ్యమంత్రిగారు రిప్లై ఇస్తామన్నారు.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి ః ముందు టిటిడిమీద కానివ్వండి.

( సంబంధిత సమాచారం కొరకు శ్రీ గాదె వెంకటరెడ్డిగారు గౌరవ సభాధ్యక్షుల అనుమతి తీసుకొని సభనుండి నిష్క్రమించారు.)

## లఘుచర్చ

## తిరుమల తిరుపతి దేవస్థానముల పనితీరు, యాత్రికుల సౌకర్యాల గురించి (కొనసాగింపు)

శ్రీ పాలడుగు వెంకట్రావు (అసెంబ్లి) ః సార్, మనరాష్ట్రంలో కొత్తగా తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క ఆస్థుల విషయం చర్చకు వచ్చింది. అదేవిధంగా మిగిలిన దేవాలయాల ఆస్థుల విషయం కూడా బయటకు వచ్చింది. దీని మీద మొత్తం దేవాలయాల ఆస్థులను ఏ రకంగా కాపాడతారు, అసలు కాపాడడానికి కావలసినటువంటి చట్టం మన దగ్గర ఉందా, ఇటువంటి విషయాలకు సమాధానం చెప్పవలసిందిగా మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను. భారతదేశంలో మొదటిసారిగా శ్రీ పి. వి. నరసింహారావుగారు ఎండోమెంట్ మినిస్టరుగా ఉన్నప్పుడు ఎండోమెంట్ యాక్ట్ తీసుకురావడం జరిగింది. భువనేశ్వర్‌లో దేవాలయాలు ప్రైవేటుపరమై ఉంటాయి. అట్లాగే, కలకత్తాలోని కాళికా గుడి ఈ కోవకు చెందినదే. అసలు మన రాష్ట్రంలో కొత్త అధ్యాయం మొదలైంది, ఇందులో రెండు రకాల ఆస్థులు ఉన్నాయి. దేవాలయాలకు ఉండే నగలు వంటివి ఒకరకమైన ఆస్థులు. దూరంగా ఉండే పొలాలు, ఈనాం భూములద్వారా వచ్చే ఆస్థులు మరొకరకమైనవి. మన రాష్ట్రంలో రెండు సంవత్సరాల బడ్జెట్‌కన్నా మించినటువంటి ఆస్థులు దేవాలయాలకు ఉన్నాయి. అందుకు సంబంధించి అన్నవరం, సింహాచలం, భద్రాచలం, తిరుపతి ఏ దేవస్థానమైనా కావచ్చు. వీటి విషయాలలో సరైనటువంటి ప్రొటెక్షన్ లేదని మనం ఒక్కసారిగా అనడం భావ్యం కాదు. అనేక సంవత్సరాలనుండి వస్తున్నటువంటి ఫ్రాడ్ ఇందులో ఉంది. దానిని ఈనాడు ఏ ఒక్కరు తమ నెత్తిన వేసుకొని మేము కారణమని, మీరు కారణమని చెప్పడం సాధ్యమయ్యే మాట కాదు. నేనదేమిటంటే ఈ యాక్ట్‌ను స్ట్రెంగ్తెన్ చేయడానికి ఏమైనా వీలుంటుందా? జరిగినటువంటి తప్పులపై ఒక కమిటీ వెయ్యడమో, ఎస్‌పికి గానీ, డి.ఐ.జికి అప్పజెప్పడమో సరైనది కాదు. ఇది కొన్ని వందల వేల కోట్లకు సంబంధించిన విషయం కాబట్టి ఏడాది పట్టవచ్చు లేదా ఆరు నెలలు పట్టవచ్చు. ఇందుకు ఒక జ్యుడీషియల్ అధికారిని అపాయింట్ చేస్తే బాగుంటుందని భావిస్తున్నాను. చల్లా కొండయ్య గారి రిపోర్టు ఇంతవరకు అమలు కాలేదు. ఆస్థులు మాత్రం ప్రైవేటు వ్యక్తులవద్దనే ఉంటున్నది.

అధ్యక్షా, ప్రజలకున్నటువంటి భక్తిని మనం మిస్ యూజ్ చేస్తున్నాము. నా అనుభవంలోకి వచ్చిన ఒక ఘటన తమతో పంచుకుంటాను. ఈ దేశంలో పౌరునిగా ఉండి సిగ్గుచెందిన సంఘటన నేను చెబుతాను. నేను నా భార్య కలిసి తిరుమల వెళ్లినప్పుడు ప్రదక్షిణం చేస్తూ హుండీదగ్గరకు వచ్చినప్పుడు ఒక స్త్రీ తన మెడలో ఉన్న మంగళసూత్రం హుండీలో వేయడం, వెంటనే ఆమె భర్త ఆమెకు పసుపుతాడును కట్టడం జరిగింది. వారి భక్తిభావం చూసి నాకు ఆశ్చర్యం కలిగింది. అసలు భారతదేశం పేరు దానిని నడుపుతున్న మనం పేరు అనిపిస్తోంది. భారతదేశంలో ఉన్నటువంటి భక్తి ప్రజలకు, సంఘానికి, దేశానికి ఉపయోగపడాలి. అందుకనుగుణంగా మనం ఏమీ చెయ్యడం లేదు. ఆఖరుకి మొక్కుబడులకిందే ఈ దేశాన్ని మిగులుస్తున్నాము. ఇది ఒక్కటేకాదు, నాకు తెలిసిన సంఘటనలు చాలా ఉన్నాయి. కాబట్టి విలువగలిగిన స్థలాలు, ఆస్థులు ఏవైతే ఉన్నాయో వాటిని మనం తీసుకోవలసిన అవసరమున్నది. ప్రత్యేకించి తిరుపతికి సంబంధించి ఈ పని చెయ్యవలసిన అవసరమున్నది. కల్యాణమండపాలు వంటివాటి మెయింటెనెన్స్ మరియు మిగిలిన ఓవర్ హెడ్స్ తగ్గించుకుంటే మిగిలిన మంచిపనులు చేయడానికి అవకాశముంటుంది. ఇక్కడ ఒక సంఘటన చెబుతాను, కానీ ఎవరనేది పేరు చెప్పడం భావ్యం కాదు కనుక పేరు చెప్పను. ఒకదశలో ఈ దేవాలయాలకున్న ఆస్థిని బడ్జెట్‌లో వేస్ అండ్ మీన్స్‌లోకూడా చూపించడానికి ప్రయత్నం జరిగింది. కానీ దానికెవ్వరు ఒప్పుకోలేదు. ప్రస్తుతం మనం యాక్ట్‌లో ఏమైనా సవరణలు చేసుకోగలిగితే బాగుంటుంది. పోయిన ఆస్థుల విషయంలో ఎవరిని పాయింటవుట్ చేయడం పద్ధతి కాదు. ఎవరినైనా ఒక నీతిగల ఆఫీసరును అపాయింట్ చేసి, అందుకు కావలసిన హంగును ఇచ్చి దేవాలయాల ఆస్థులను కాపాడవలసిన అవసరమున్నదని తమద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఈనాడు ఆస్థులనే కాదు దేవుణ్ణి కూడా దొంగతనం చేసి జేబులో పెట్టుకునేవారున్నారు. నాకు తెలిసి దాదాపు పదివేల కోట్ల ఆస్థులు దేవుని పేరుమీద ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి ఎకరానికి రెండు బస్తాలు పండుతున్నట్లు చెబుతున్నారు. దీనికేమైనా అర్థం ఉన్నదా? వేలాది ఎకరాల భూమి కొద్ది మంది చేతులలో ఉంది. ఆ భూమిని పేదవారికి ఎకరం చొప్పున ఇస్తే వారు 25 బస్తాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉంటారు. అదే భూమి పెద్దల చేతులలో ఉండి పంట ఇవ్వడానికి నానా కారణాలు చెప్పి కేవలం 2,3 బస్తాలు ఇస్తున్నారు. అంటే మనం దేవాలయాలని దోచుకుంటున్నామా, దేవుణ్ణి దోచుకుంటున్నామా, సంఘాన్ని దోచుకుంటున్నామా అనేది మనం అర్థం చేసుకోవాలి. నామటుకు నేను దేవుణ్ణి అడ్డం పెట్టుకుని సంఘాన్ని దోచుకుంటున్నామని అభిప్రాయపడుతున్నాను. దేవుని భూములను పేదలకు ఎకరం అర ఎకరం చొప్పున కౌలుకు ఇవ్వడం ద్వారా వారికి ఉపయోగపడుతుంది మరియు ఆ భూమి ప్రభుత్వానికిఉంటుంది. ఈ విషయాలపై ఒక కమిటీని ఏర్పాటు చేసి కూలంకషంగా చర్చిస్తే గానీ అయ్యేటటువంటిది కాదు.

మ. 12.20

భారతదేశంలో ఒక భాగంలోనే ఎండోమెంట్ యాక్ట్ ఉంది. మిగతా భాగాలలో లేదు. మనకున్నటువంటి దేవాలయాలని రక్షించుకోవడం కోసం ఈనాడు తిరుపతిలో ఇటువంటి సంఘటన జరిగింది కాబట్టి బయటకి వచ్చింది. ఇలాంటి సంఘటనలు చాలా చోట్ల లోపల్లోపల జరుగుతూనే ఉన్నాయి. ఆ విషయాలేమీ బయటకు రావడం లేదు. అటువంటి వారిని ఎత్తిపొడవాలన్న ఉద్దేశ్యం నాకు లేదు. మొన్న భద్రాచలంలో కానీ, హాథీరాంజీ మఠంలో కానీ నేను అన్నింటిమీదా, దేవాలయాలకు సంబంధించి కామెంట్ చేయడం బాగుండదు. I am a secular man I can't do it. దేవాలయాల ఆస్థులను రక్షించవలసిన అవసరం ఉంది. చిన్న చిన్న వ్యక్తులకు పంటలు పండించుకోవడానికి దేవాలయాలకు సంబంధించిన వేలాది ఎకరాల భూమిని కనుక కేటాయించినట్లయితే సద్వినియోగమవుతుందని తెలియజేస్తున్నాను. ఎండోమెంట్ యాక్ట్ రాకముందు కొంతమంది జమిందారులు, మహారాజులు, ఆ దేవాలయాల పేర్లు పెట్టుకుని సంవత్సరాల తరబడి ట్రెడిషనల్‌గా ఉండేటటువంటి

హక్కుదారులమని ఈరోజుకి కూడా ఉన్నారు. ఒక యాక్ట్ ద్వారా వారందరికీ పర్మనెంట్ హక్కులకు హక్కుదారులమని, అంటున్నారు. కావున ఈ యాక్ట్ ద్వారా ఆ హక్కులను రద్దు చేయవలసినటువంటి అవసరం ఉంది. తాత ముత్తాతల నుండి సంక్రమిస్తున్న దేవాలయ ఆస్థులు మావి అని, అందుకు సంబంధించిన మనవళ్లు, మునిమనవళ్లు ఆ దేవాలయాల హక్కుదారులమని ఈ రోజుకి వస్తున్నారు. యాక్ట్ ద్వారా ప్రభుత్వం ఈ హక్కులన్నింటిని రద్దు చేసి, ప్రభుత్వమే దేవాలయాలకు ఆస్థులను కట్టబెట్టినట్లయితే, కోట్లాది రూపాయల ఆస్తిని రక్షించుకోవడానికి అవకాశం ఉంటుంది. పూర్వం దేవాలయాలను యుద్ధాలకు వాడుకునేవారు. ఎక్కడైనా యుద్ధం వస్తుందనుకున్నప్పుడు ఆ ప్రాంతాలలో ఉన్న దేవాలయాలలో యుద్ధ సామగ్రిని అంతా ఏర్పాటు చేసుకునేవారు. అంతేకాకుండా ఆ దేవాలయాలలోనే ఆస్థులను కూడా పెట్టుకునేవారు. మన దేశంలోని దేవాలయాల దండయాత్రలకు సంబంధించి చాలా చరిత్రలు ఉన్నాయి, వాటి గురించి నేను ఇప్పుడు మాట్లాడదల్చుకోలేదు. ఈ రోజు దేవాలయాల ఆస్థులను ఏవిధంగా కాపాడుకోవలసిన అవసరం ఉందో దాని గురించి ముఖ్యమంత్రిగారిని రిక్వెస్ట్ చేసేదేమంటే ఎవరైనా అధికారినో, డిఐజీనో, ఎస్‌పినో ఉద్దేశించి చిన్న వ్యక్తులతో జరిగే వ్యవహారం కాదు. లక్షల కోట్లకు సంబంధించిన ఫ్రాడ్ జరుగుతోంది. దీనికి సంబంధించి చల్లా కొండయ్య గారి కమిటీని ఏ విధంగా ఏర్పాటు చేశారో అదే విధంగా మరొక వ్యక్తి ద్వారా కమిటీని ఏర్పాటు చేసి ఈ విషయాలు నిగ్గు తేల్చవలసినవసరం ఉందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (అసెంబ్లి) : అధ్యక్షా, ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచినటువంటి దేవుడు వేంకటేశ్వరస్వామి. ఏ దేవాలయంలోనూ లేనటువంటి కొన్ని వేల మంది ఉద్యోగస్థులు ఈ దేవాలయం ద్వారా బ్రతుకుతున్నారు. కోట్లాది మంది భక్తులు స్వామి దర్శనానికి వస్తున్నారు. వేలాది కోట్ల రూపాయల ఆస్తి స్వామి దగ్గర ఉంది. అయితే ఈ రోజున జరుగుతున్నటువంటి పరిణామాలు అందరినీ కలవరపెడుతున్నాయి. వెంకటేశ్వరస్వామి మన రాష్ట్రానికి సంబంధించిన దేవుడే కాదు, కేవలం చిత్తూరు జిల్లాకు సంబంధించిన దేవుడే కాదు, ప్రపంచంలోని దేశ విదేశాలలోని వారు సైతం స్వామి దర్శనానికి వస్తున్నారు. మన రాష్ట్రంలోని భక్తుల వల్లనే కాకుండా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలనుంచి వచ్చే భక్తుల వల్లనే స్వామికి ఎక్కువ ఆదాయం వస్తున్నది. కావున భక్తుల యొక్క మనోభావాలు దెబ్బతినకుండా ఉండాలంటే మనము తగు చర్యలు వెంటనే తీసుకోవాలని తమ ద్వారా ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను. అధ్యక్షా, స్వామిని ఏడుకొండలవాడు అంటున్నారు, అసలు ఏడుకొండలు ఆయనకు ఉంటాయా లేదా అనేది ఈ మధ్యనే అనుమానం వచ్చింది. మొత్తానికి ఏడుకొండలు ఆ స్వామివేనని చెప్పడం వలన మేమంతా సంతృప్తి చెందుతున్నాం. ఆపద మ్రొక్కుల వాడు అన్నాము, ఆయనే ఆపదలో ఉన్నాడు. అలాగే వడ్డీ కాసులవాడు అంటున్నాము, ఆయన కుబేరునికి వడ్డీ కడుతున్నారు అంటున్నాము, కానీ ఆయన ఎవరికి ఋణపడి ఉన్నాడో అర్థం కావడం లేదు. రెండవ విషయం ఉద్యోగస్థులు. కోదండ రామస్వామి ఆలయంలో స్వామివారి ఆస్తులు తాకట్టు పెట్టారన్న పూజారి ఫోటోని చూసినప్పుడు ఎందుకో జాలి వేసింది. ఆ పూజారి ఏ పరిస్థితిలో ఆ పని చేశారో గానీ తప్పు తప్పే. తీరా విచారిస్తే అతను పూట గడవక, జీవనం లేక అప్పులపాలయ్యాడన్నారు. అంటే జీతాలు చాలక అనే అర్థం దీనిలో ఉంది. అధ్యక్షా, బోర్డు మెంబర్లలో మేనేజ్‌మెంట్ కమిటీ మెంబర్లు ఇద్దరుండేవారు. బోర్డు మెంబర్లు 11మంది ఉండేవారు. మొత్తం కలిపి 13 మంది మెంబర్లు ఉండేవారు. ఇందులో కమిటీ ఛైర్మన్ అందుబాటులో ఉన్నా లేకపోయినా మేనేజ్‌మెంట్ కమిటీ మెంబర్లకు చాలా పవర్సు ఉండేవి. నేను బోర్డు మెంబర్‌గా పనిచేశాను కాబట్టి చెప్పగలుగుతున్నాను. ఆ రోజుల్లో అందరూ ఒక్క రోజు వచ్చి, ఏదో కీచులాడుకునే పరిస్థితి లేదు. ప్రతి బోర్డు మెంబర్లలో కూడా ఇద్దరిద్దరిని తీసుకుని దానికి ఎస్టిమేట్ కమిటీ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. మనకు చట్ట సభలలో కానీ, శాసన సభలలో కానీ, లోక్‌సభలో, రాజ్య సభలోగానీ ఏ విధంగా కమిటీలు ఉన్నాయో, అదేవిధంగా తిరుపతి దేవస్థానంలో కూడా హౌస్ కమిటీలు, ఎస్టిమేట్

కమిటీలు, ఫైనాన్స్ కమిటీ, వేలంపాట కమిటీ, పిలిగ్రిమ్స్‌కు సంబంధించి వనరులు చూడడానికి కమిటీ – ఇలా రకరకాల కమిటీలు ఉండేవి. ఈ కమిటీలలో పరిపాలన సక్రమంగా జరగడానికి అవకాశం ఉంటుంది. కార్పొరేషన్‌లో ఉన్నటువంటి బోర్డు మెంబర్లందరూ ఐక్యతగా ఉండి, ఛైర్మన్‌కి సహకరించాలి. కానీ దురదృష్టం ఏమిటంటే ఛైర్మన్‌కి, కమీషనర్‌కి పడనటువంటి పరిస్థితి మున్సిపాలిటీలో ఉంటోంది. ఛైర్మన్‌కి వార్డు మెంబర్లకి పడనటువంటి పరిస్థితి ఉంటోంది. ఇదివరకు వేరే పార్టీలు అనగా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారు అధ్యక్షులైతే వేరే పార్టీవాళ్లు కౌన్సిలర్లతో గొడవలు పడేవారు. అదే తెలుగుదేశం పార్టీ వారైతే వేరే పార్టీలవారితో మున్సిపాలిటీలలో గొడవలు పడే వారు. ఈమధ్యకాలంలో ఛైర్మన్‌కి, కౌన్సిల్స్‌కి ఒకే పార్టీ నుంచి గొడవలు వచ్చే పరిస్థితి మున్సిపాలిటీలలో ఉంటోంది. ఇది ఎంతో దురదృష్టం. కానీ ఈ రోజు బోర్డు మెంబర్లలో కూడా వచ్చింది. ముఖ్యమంత్రిగారు కూడా దీనిమీద కోపం తెచ్చుకున్నారని, మందలించారని విన్నాం, చాలా సంతోషం. దేవాదాయ శాఖ మంత్రి సభలో లేరు, ముఖ్యమంత్రిగారున్నారు కావున ఆయనే సుప్రీం కాబట్టి ఆయనని కోరేదేమంటే టిటిడి బోర్డులో కీచులాడుకునే వారిని అక్కడ నుంచి తొలగించి, వెంటనే మేనేజ్‌మెంట్ కమిటీని ఏర్పాటు చెయ్యండి, కమిటీ సభ్యులకు వార్నింగ్ ఇచ్చి, సక్రమంగా నడపమని చెప్పండి. పూర్వం ఉన్న ఆచారం ప్రకారం తమిళనాడు, కర్ణాటక ప్రాంతాల నుంచి ఒక్కొక్క సభ్యుడ్ని బోర్డు మెంబర్‌గా ఏర్పాటు చేస్తున్నారు. ఎందుకంటే ఆ ప్రాంతాల తరఫు నుంచి కూడా ప్రజలు స్వామి కోసం వస్తున్నారు కావున వారికి కూడా సౌకర్యాలకు సంబంధించి న్యాయపరంగా వారికి ఇవ్వవలసినవసరం ఉంది. దయచేసి టిటిడి బోర్డులో ఈ మెంబర్ల సంఖ్యను పెంచండి. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి ఇద్దరిద్దరు సభ్యుల చొప్పున, మిగతా వారిని కూడా వేసి బోర్డు మెంబర్ల సంఖ్యను పెంచవలసిందిగా కోరుతున్నాను. బోర్డు మెంబర్లు గొడవలు పడకుండా, సంయమనంగా ఉండేవారిని, మంచి వారిని చూసి సెలెక్ట్ చెయ్యాలని కోరుతున్నాను. ఈ రోజు దేవుడు ఎంత పవిత్రమైన పేరుతో ఉన్నారో ఆ స్వామిని కష్టాలలో, ఆపదలలో ఉండకూడదు. ఆపద మ్రొక్కులవానికి ఆపద రాకూడదు. ఆ స్వామికి రక్షణ కల్పించవలసిన బాధ్యత మన మీద ఉంది. కావున ఇటువంటి అపవాదులు రావడం ప్రభుత్వానికి, పరిపాలకులకు కూడా మంచిది కాదు. ఏది ఏమైనా సెంటిమెంట్‌గా భక్తికాదు కావలసింది, వనరులు చూడవలసిన అవసరం ఉంది. భక్తి ఉందో లేదో తరువాత సంగతి, దేవుని పేరుతో మంచి పనులు జరుగుతున్నాయి కావున దీనిని సమర్థిస్తున్నామని సభలో పెద్దలు చెప్పడం జరిగింది. నిజంగా అది నిజం. స్వామి రాయలసీమ ప్రాంతంలో ఉన్నారు కావున రాయలసీమ ప్రాంతానికే ఆ నిధులు ఖర్చుపెట్టడం కాకుండా వెనకపడ్డ తెలంగాణా ప్రాంతానికి, ఆంధ్రాప్రాంతానికి, రాయలసీమ ప్రాంతాలకు కూడా ఉపయోగపడే విధంగా తగు చర్యలు తీసుకోవాలి. ఆ విధంగా అందరికీ ఉపయోగపడేలాగా సభ్యులను ఏర్పాటు చేయాలి. బోర్డు ఛైర్మన్‌ని గానీ, సభ్యులను కానీ అన్ని ప్రాంతాలవారికి సమతూకంగా ఉండేలాగా చూసి, ఇటువంటి లోటుపాట్లు జరిగినప్పుడు కఠినంగా శిక్షించవలసినవసరం ఉంది. హాథీరాంజీ మఠానికి సంబంధించి చంద్రగిరి ప్రాంతంలో ఉన్న బ్యాంకు వారు ఇక్కడ బ్యాంకులో ఆ పేరు మీద లాకరే లేదని చెపుతున్నారు. ఆ బ్యాంకులో నగలున్నాయి సభ్యులు చెబుతున్నారు. దీనిమీద అనుమానాలున్నాయి. ఈ విషయానికి సంబంధించి ఏదో ఒక పత్రిక, రెండు పత్రికలలో కాకుండా అన్ని పత్రికలలో వస్తున్నాయి. నాలుగు రోజుల క్రితం తిరుపతికి వెళ్ళినప్పుడు అక్కడ భక్తులు కూడా ఈ విషయాన్ని గురించి చెప్పడం జరిగింది. నాకు ఒక ఆలోచన వచ్చింది, ఇది అందరూ చెప్పారు. తిరుపతిలో స్వామివారి నగలు ఎన్ని ఉన్నాయి?

మ.12.30

తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించి నగలు, వజ్రాలు, వైడూర్యాలు, కెంపులు, కిరీటాలు, శంఖుచక్రాలు ఎన్ని ఉన్నాయనే విషయాన్ని తెలుసుకోవాలి. మనం పేపర్లలో చూస్తున్నాం, కొంత మంది సభ్యులు ఎన్ని నగలు

ఉన్నాయనే విషయాన్ని చెప్పగలుగుతున్నారు. అందరూ చెప్పలేరు. దేవుడి నగలను ప్రదర్శనగా పెట్టమని చెపుదామనుకున్నాం. కాని, ఇప్పుడు ఏమి అనిపిస్తోందంటే, దేవుడి నగలు ప్రదర్శనగా పెట్టకపోతేనే చిల్లర దొంగలుగా గుడిలో వారే కాజేస్తున్నారు. ఇక ప్రదర్శనగా పెడితే బందిపోట్లు, గజదొంగలు వస్తారనే భయం కూడా ఉంది. ఢిల్లీలోని నిజాం నగల్ని హైదరాబాద్ తీసుకుని వచ్చి ప్రదర్శనగా ఏర్పాటు చేద్దామనుకుంటే, ఆ నగలకు రక్షణ కల్పించలేమేమో అనే అనుమానం కూడా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చింది. అందుకే దేవుని నగలకు సరైన రక్షణ కల్పించడం కోసం, నగలన్నింటినీ కూడా ప్రదర్శనకు పెట్టి, లెక్క చూసి వాస్తవాలను తేల్చడం ఒక పద్ధతి. ప్రజలలోనూ, భక్తులలోనూ ఉన్న అపోహలను తొలగించే పద్ధతి మరొకటి. భక్తులలో ఉన్న అపారమైన నమ్మకాన్ని పోగొట్టకుండా, దేవుడి ఆస్తుల్ని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. దేవుడి ఆస్తులను కాపాడవలసిందిగా నేను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. దేవుడి సొమ్మును దేవుడే రక్షించుకోలేని పరిస్థితి ఉండకూడదు. దేవుని దయ, ఆశీస్సులు ఉన్నాయని ముఖ్యమంత్రి గారు అన్నారు. కాబట్టి దేవాదాయ మంత్రి గారు కాని, ముఖ్యమంత్రిగారు కాని దేవుని సొమ్ముకు రక్షణ కల్పించవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి ః అధ్యక్షా, రోజూ పేపర్లు చూసిన తర్వాత భక్తి లేని వారికి కూడా భక్తి వస్తోంది. దేవుడు వరమిచ్చినా, పూజారి వరమివ్వడు అనేది జగమెరిగిన సత్యం. కాని, దే వునికే దిక్కు లేదు, దేవుడే పూజారి గారూ కాపాడండి అనే పరిస్థితి రావడం చాలా బాధాకరమైనది. నిఘా సిబ్బంది 120 మంది ఉన్నారని సభ్యులు చెప్పారు. నిఘా విభాగాన్ని ఇంకా పెంచి రక్షణ కల్పించాలి. మొత్తం రాష్ట్రంలోనూ, దేశంలోనూ వెంకటేశ్వర స్వామికి సంబంధించి భూములు ఎన్ని ఉన్నాయనే వివరాలు టిటిడి దేవస్థానం దగ్గర ఉన్నాయా? కర్నాటకలో ధర్మస్థల్ అనే పుణ్యక్షేత్రం ఉంది. అక్కడ ఒక్క పది పైసలు ఖర్చు కాకుండా దేవుని దర్శనం చేసుకొని, భోజనం చేసి బయటకు రావచ్చు. కాని, తిరుపతిలో విఐపి దర్శనం, వివిఐపి దర్శనం ఉన్నాయి. ఎమ్ఎల్ఏలు అయినా, మంత్రులు అయినా ఎవరైనా దేవుడి దగ్గర అందరూ ఒకటే. కాబట్టి, వివిఐపి దర్శనాలన్నీ కూడా రద్దు చేసి, దేవుని దర్శనానికై వెళ్లే ప్రజలందరిని కూడా సామాన్య భక్తులుగా చూడాలన్నదే నా అభిప్రాయమని మనవి చేస్తున్నాను. టిటిడి లో తులాభారం అని ఒకటి ఉంది. పిల్లలు పుడితే ఒక సంవత్సరం తర్వాత పిల్లవాడు ఎన్ని కేజీలు ఉంటాడో, అన్ని కేజీల కానుకలను దేవునికి సమర్పిస్తారు. అందుకు గాను 10 పైసలు, 20 పైసలు, 25 పైసలు, 50 పైసల నాణాలను, ఒక రూపాయి నాణాలను తూకం వేస్తారు. నేను మా మనువడికి తులాభారం వేసినప్పుడు ప్రత్యక్షంగా చూశాను. అక్కడి సిబ్బంది తులాభారానికి సంబంధించి అడిగితే రశీదు ఇస్తారు తప్ప లేకపోతే ఇవ్వరు. అక్కడ కూడా రెగ్యులర్‌గా అప్పాయింట్ అయిన సిబ్బంది లేరు. అవుట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న వ్యక్తి అక్కడ ఉండి, తూకం వేసి, ఎన్ని కేజీలు ఉందో చెపుతాడు. అక్కడ రద్దీ ఎక్కువగా ఉండుట వల్ల తోసేస్తూ ఉంటారు. రోజుకు 6 లక్షల రూపాయాలు ఆదాయం సమకూరుస్తున్న ఈ విషయాన్ని చూడవలసిందిగా నేను మనవి చేస్తున్నాను. కొంతమంది బియ్యం, చెక్కర, కలకండ, పండ్లతో కూడా తులాభారం మొక్కును చెల్లించుకునేవారు ఉన్నారు. కాని, ఇప్పుడు అక్కడి సిబ్బంది, ఆ వస్తువుల తూకానికి సమానంగా డబ్బుల్ని భక్తుల్ని కట్టమని, ఆ డబ్బును వారు హుండీలో వేస్తామని చెప్పడం జరుగుతోంది. అక్కడ రోజుకు 5 నుండి 6 లక్షల రూ.ల విలువ గల వస్తువుల తులాభారం జరుగుతుంది కనుక ప్రత్యేక నిఘా పెట్టాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నేను తిరుమలకు వెళ్లినప్పుడు, వసతి గృహం గురించి అడిగితే అక్కడి సిబ్బంది ఐడెంటిటీ కార్డు చూపించమన్నారు.

(అంతరాయం)

భక్తులందరినీ ఒకే విధంగా చూడాలనేదే నా అభిప్రాయం.

తనను సత్యశోధన చేయమని శేషాద్రి గారు అంటున్నారు. శేషాద్రి గార్ని సత్యశోధన చేశారా అని తమరి ద్వారా వారిని అడుగుతున్నాను. పూజారి నుండి భగవంతుని కాపాడాలని, భగవంతుని ఆస్తుల్ని కాపాడడానికి, ప్రత్యేకమైన కమీషన్ ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? కమిటీ మెంబర్లు, టిటిడి బోర్డు ఛైర్మన్ మధ్య సరైన అవగాహన లేకపోవడం వల్ల కూడా పరిపాలన అస్తవ్యస్తంగా తయారవుతోంది. టిటిడి బోర్డు మెంబర్లను, ఛైర్మన్ ని కూర్చోపెట్టి ముఖ్యమంత్రిగారు మందలించవలసిన అవసరం ఉంది. వారి మధ్య పొరపొచ్చలు రావడం వల్ల, టిటిడి నిధులకు, విధులకు భంగం ఏర్పడే ప్రమాదం ఉంది కాబట్టి దీనిని ప్రక్షాళన చేయడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆర్. పద్మరాజు (అసెంబ్లి) : అధ్యక్షా, ఈ రోజు తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించి భక్తులకు ఏ విధమైన వసతులు కల్పించాలి మరియు అక్కడ జరుగుతున్నటు వంటి అంశాల గురించి మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. తిరుమల తిరుపతి బోర్డు ఏర్పడి ఇప్పటికి 76 సంవత్సరాలు అయ్యింది. గడచిన 2008 సంవత్సరంలో అమృతోత్సవాలు చాలా వైభవంగా జరిగాయి. వాటిని నేను కళ్లారా చూడటం జరిగింది. తిరుమల తిరుపతిలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గొప్పతనం గురించి చెప్పనక్కర్లేదు. ఆపద మొక్కుల వాడు అనే భావనతో యావత్ ప్రపంచంలో ఉన్న భక్త జనం అంతా కూడా, ఆపదలలో ఆయనను మొక్కుకోవడం, వారి అభీష్టం నెరవేరిన తర్వాత, తదనుగుణంగాభక్తులు వేసే కానుకలు కాని, వారు సమర్పించే వజ్ర వైడూర్యాలు, అనేకమైన గొప్ప ఆభరణాలు స్వామి వారికి సమర్పించుకోవడాన్ని మనం చూస్తున్నాం. స్వామివారి దేవస్థానానికి వచ్చే ఆభరణాలకు సరైన భద్రత లేదని అనిపిస్తోంది. భద్రతకు సంబంధించి పోలీసు యంత్రాంగం, సెక్యూరిటీ పెంచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఈ మధ్యకాలంలో తిరుపతిలోని కోదండ రామాలయంలో జరిగిన సంఘటన తర్వాత, భక్తులలో ఉండే మనోవేదన అర్థమవుతుంది. పూజారి ఏ పరిస్థితులలో ఆ విధంగా చేశాడు అనే అంశాన్ని పక్కన పెట్టినట్లయితే, భక్తులు సమర్పించిన ఆభరణాలు ఈ విధంగా దుర్వినియోగం అయినప్పుడు, టిటిడి వారు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారనే ప్రశ్న వేసుకున్నట్లయితే, దాని వెనుక ఎవరున్నా కూడా, వారిపై చర్య తీసుకోవాలి. ఆ విధంగా చర్య తీసుకోనట్లయితే, భవిష్యత్తులో వెంకటేశ్వర స్వామికి ఉన్నటువంటి గౌరవ ప్రతిష్టలు కూడా దెబ్బతింటాయని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఈనాడు ప్రపంచంలో ప్రఖ్యాత గాంచిన వాటికన్ సిటీ తర్వాత, తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి వస్తున్న ఆదాయం ఎక్కువగా ఉంది. దేవస్థానం వారు తీసుకున్నటువంటి మంచి కార్యక్రమాలు చూసినట్లయితే, అటు విద్యకు కాని, ఇటు వైద్యానికి సంబంధించి కాని అనేకమైన కార్యక్రమాలను చేపట్టడం ద్వారా, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చేపడుతున్న కార్యక్రమాలు కానివ్వండి, అక్కడ జరుగుతున్నటువంటి నిత్య అన్నదానం కాని, మిగిలిన కార్యక్రమాలన్నీ కూడా అందరి మన్ననలు పొందే విధంగా ఉన్నాయని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

మ.12.40

నేను ముఖ్యంగా చెప్పేది ఒకటే. తిరుపతిలో ఉన్న పరిస్థితి చూస్తే, అక్కడ జరుగుతున్న పరిపాలన విషయంలో మొత్తం మనం చూసినట్లయితే సమన్వయ లోపం ఖచ్చితంగా వుంది. స్థానికంగా వున్న పరిస్థితులు, నాయకుల యొక్క వత్తిళ్ల ప్రభావం అధికారుల మీద ఎక్కువ ఉంటోందని గమనించాలి. ముఖ్యంగా చూసినట్లయితే, డాలర్ శేషాద్రి విషయంలో రమణ కుమార్ సమర్పించిన విజిలెన్సు రిపోర్టు ఒకసారి బయటకు తీసి దానిలో భాగస్వాములైన వారందరిపైనా తగు చర్యలు తీసుకున్నట్లైతే భవిష్యత్తులో యిటువంటి పనులు జరగకుండా వుంటాయి. నిన్ననో మొన్ననో చూశాను, శేషాద్రి గారు జెమినీ టీవీకో, తేజా టీవీకో ఇంటర్వ్యూ యిచ్చారు. వారు

ఎలక్ట్రానిక్ మీడియాకు కూడా ఇంటర్వ్యూ యిచ్చే పరిస్థితి వుంటే, ఉద్యోగస్తులు కూడా ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు వాళ్ల ఒపీనియన్సు ఈ విధంగా చెప్పినట్లైతే ఇక క్రమశిక్షణ ఎక్కడ వుంటుంది? దయచేసి ఉద్యోగస్తులు ప్రభుత్వంలో వున్నవాళ్లు బాధ్యత గలిగిన వారు క్రమశిక్షణతో సంయమనం పాటిస్తే దేవుడికి వున్న గౌరవం ఇనుమడి స్తుంది కనుక ఈ విధమైన చర్యలు చేయవద్దని మనవి చేస్తున్నాను. అందుచేత తిరుమలలో ఎలక్ట్రానిక్ మీడి యాను బ్యాన్ చేసినట్లైతే ముఖ్యంగా విఐపిలు వచ్చినప్పుడు ప్రత్యేకంగా వారిని ఫోకస్ చేయడం ద్వారా, అమితా బచ్చన్, రిలయన్స్ వంటి పెద్ద వారు వచ్చినప్పుడు అవన్నీ ప్రతి రోజూ టీవీలలో చూపించడం ద్వారా అవి కొన్ని కాంట్రవర్సీస్‌ను క్రియేట్ చేసే పరిస్థితి వుంది కాబట్టి దయచేసి ఆ పవిత్రతను కాపాడే విధంగా తిరుమలలో ఎలక్ట్రా నిక్ మీడియా లేకుండా చేయాలని మనవి చేస్తూ, మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టడానికి, భద్రత కల్పించడంలో గాని, యాత్రీకులకు సౌకర్యాలు కల్పించడంలో గాని టిటిడికి ప్రముఖ స్థానం కల్పించాలని మనవి చేస్తూ సెలవు తీసు కుంటున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వర రావు : ఇటలీలో వున్న వాటికన్ సిటీ ప్రత్యేక దేశం హోదా కలిగి వుంది. దానిలో విశ్వసనీ యత కలగిన స్విట్జర్లాండ్ పోలీసులు వుంటారు. అట్లాగే ఈ దేశంలో కూడా విశ్వసనీయత కలిగిన పోలీసులను తిరుపతిలో ఏర్పాటు చేసి వీటన్నింటినీ కాపాడేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకట రెడ్డి : అధ్యక్షా, తిరుమల తిరుపతి అంటే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన దేవస్థానం. ఈ తిరు మల క్షేత్రానికి పల్లవులు, చోళులు, పాండ్యులు, విజయనగర రాజులు ఎంతో ప్రోత్సహించి దీనిని అభివృద్ధి చేశారనే మాట మీకు తెలియజేస్తున్నాను. ఈ దేవస్థానం బోర్డు 1933లో 76 సంవత్సరాల క్రితం ఏర్పడిందని పద్మరాజు గారు చెప్పారు. తర్వాత చల్లా కొండయ్య గారి కమిటీ 1951లో ఏర్పాటు చేశారు. అప్పుడున్న పరిస్థితులను బట్టి చల్లా కొండయ్య గారి రిపోర్టు ప్రకారం మనం యాక్టును ఎమెండు చేయడం జరిగింది. కొత్త ఎమెండుమెంటు యాక్టు 1987 యాక్టు 30 ఆఫ్ 70 వచ్చిందని మనవి చేస్తున్నాను. ఈ దేవస్థానానికి సంబంధించి వివరాలలోకి పోతే మొట్టమొదటి అంశం భక్తులకు సౌకర్యాలు కలగజేయాలన్నది. వారికి సౌకర్యాలు కలగజేయాలన్నదానిలో వెను కకు పోయే ప్రసక్తి లేదు. All facilities will be provided అన్న మాటను మనవి చేస్తున్నాను. రెండవది, వాళ్ల సౌకర్యాలు ఏమిటనేది మీరు ఆలోచించితే, సౌకర్యాల విషయంలో ఎన్ని కలుగజేస్తున్నామనేది చెప్పుకుంటూ పోతే చాలా పెద్ద లిస్టు అవుతుంది.

అలాగే టిటిడి అనేక రకాల ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్సు గాని, అలాగే మెడికల్ ఫెసిలిటీస్ గాని చాలా అన్ని విధాలుగా ప్రజానీకానికి సహాయం చేస్తున్న విషయం తెలియజేస్తున్నాను. అసలు మెయిన్ ఇష్యూ ఎక్కడొ చ్చిందంటే, తిరుపతి లోని ఆభరణాలు భద్రంగా వున్నాయా లేవా అనేది వచ్చినపుడు. తిరుపతి దేవస్థానానికి అను బంధంగా వున్న దేవాలయాలు 28 ఉన్నాయి. ఈ 28 దేవాలయాలలో కోదండ రామస్వామి దేవాలయం ఒకటి. ఈ దేవాలయంలో జరిగిన సంఘటన న్యూస్ పేపర్లలో రావడం, అది బయటకు రావడం జరిగింది. ఈ సంద ర్భంగా ఆ దేవాలయంలోని అర్చకుడిపై వెంటనే మేము చర్య తీసుకుని, మిస్‌ఎప్రాప్రియేషన్, బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్ మరియు he has committed theft as servant of the temple కేసులు బుక్ చేసి, వారిని రిమాండుకు కూడా పంపించడం జరిగింది. ఎక్కడైతే, తాకట్టు తీసుకున్నారో ఆ తాకట్టు నగలను కూడా వెంటనే రికవరీ చేసి, ఆ కామధేను, మరొకటి – వారిని కూడా మేము అరెస్టు చేసి రిమాండుకు పంపించడం జరిగింది. కాబట్టి, ప్రభుత్వం, టిటిడి బోర్డు వారు అందులో ముఖ్యమంత్రి గారు ఈ సందర్భంగా మనవి చేస్తున్నారు – ఏదైనా ఆభరణాల యొక్క సెక్యూరిటీ అర్చకులు, అక్కడి కార్య నిర్వాహణ అధికారుల మీద ఎక్కువ ఉంటుంది. వాళ్లని రెస్పాన్సిబుల్

చేయాలని చెప్పారు. వెంటనే స్పందించారు. వెంటనే చర్యలు తీసుకోవాలనే విషయంలో the Government cannot go back అని వారు చెప్పారు. తర్వాత తిరుపతి దేవస్థానం వారు కూడా వెంటనే చర్య తీసుకుని మంచి కార్యక్రమాలు నిర్వహించారనే మాట మనవి చేస్తున్నాను.

తిరుమల తిరుపతి దేవస్థానంలో ఈ నగలకు సేఫ్టీ ఏమిటని వారు మీడియాల ప్రశ్నించారు. నేను అనేది టిటిడిలో హుండీలోని లెక్కలను గురించి ఆలోచించినట్లయితే, పరకామణి పద్ధతిలో బంగారం గాని, వెండి గాని, డబ్బు గాని అన్నీ డివైడ్ చేయడం జరుగుతుంది. ఎప్పుడైతే బంగారం వస్తువులు వున్నాయో వాటిని అన్నింటినీ దేవాలయంలోనే సేఫ్ గార్డు చేసేటటువంటి పెట్టె వుంటుంది. దానిలో పెట్టేస్తారని మనవి చేస్తున్నాను. అట్లాగే భక్తులు ఇచ్చిన కానుకలు మహాద్వారం ద్వారా ఇచ్చినవి కూడా, అక్కడే హుండీ పక్కనే గల పెట్టెలో దానిలో భద్రపరుస్తారు. దానికి తగిన విధంగా పోలీసు సెక్యూరిటీ వంటివి పకడ్బందీగా వుంటాయని మనవి చేస్తున్నాను. ఏవైతే వస్తువులు వున్నాయో వాటిని అన్నింటినీ రిజిస్టర్ చేయడం జరుగుతుంది, at every stage మహాద్వారం వద్ద, అట్లాగే ఇక్కడకు వచ్చే వస్తువులను రిజిస్టర్ చేయడం జరుగుతుంది. లెక్కలు, పత్రాలు లేవనే మాట అంటే, నేను ఒక్క విషయం మనవి చేయాల్సిన అవసరం ఉంది. నేను చెప్పేది ఇంతకు ముందే ముఖ్యమంత్రి గారు వచ్చారు. A decision has been taken by the Government. ఈ రాష్ట్రంలో 36 వేల దేవాలయాలున్నాయి, చిన్నవి గాని, పెద్దవి గాని. వీటి ఆస్తులన్ని ప్రజలకు తెలియాలి, పారదర్శకంగా వుండాలి అనే వుద్దేశంతో అక్టోబరు 2వ తేదీ లోపల ఒక వెబ్‌సైటును కూడా పెట్టాలని నిర్ణయించాము. హైకోర్టు డెసిషన్ నిన్న వచ్చింది. అందువల్ల - the major decision that is taken by the Government పారదర్శకంగా వుండాలి, ప్రజలకు తెలియాలి, ఈ ఆస్తులు, భూములు ఎన్ని ఎకరాలు ఉన్నాయి, ఎంత బంగారం, ఎంత వెండి వుంది, కౌలుదార్లు ఏ విధంగా వున్నారు, అది ఏ విధంగా నడుస్తోంది అనే పద్ధతి తెలియడం కోసం మేము ఒక మేజర్ డెసిషన్ తీసుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను.

రెండవ మేజర్ డెసిషన్ ఏమిటంటే, దేవాలయాలు 36 వేలు కాక, మిగతా ఈ రాష్ట్రంలో 15,20 వేల దేవాలయాలకు ఆస్తులు లేవు. నైవేద్యం లేదు. అర్చకులకు కార్యక్రమాలు లేవు. అందుకనే, రాజశేఖర రెడ్డి గారు దైవ భక్తి ఎక్కువ కల వారు గాబట్టి, ఈ రాష్ట్రంలో ప్రజలు సుఖంగా, క్షేమంగా వుండాలంటే దేవాలయాలలో పూజలు, నైవేద్యాలు జరగాలనే అభిప్రాయంతో పోయిన సంవత్సరం నుంచి ఆయన ముఖ్యమంత్రిగా ప్రతి దేవాలయానికి ధూపదీప నైవేద్యాల నిమిత్తం రూ.2500 ఇవ్వడం జరుగుతోంది. అర్చకులకు సంబంధించి రూ.1500, మెయింటెనెన్సుకు సంబంధించి రూ.1000 ఇవ్వడం జరుగుతోందని మనవి చేస్తున్నాను. ఇప్పటికీ 3159 దేవాలయాలలో ప్రతి నెలా రూ.2500 చొప్పున సౌకర్యం కల్పిస్తున్నామని మనవి చేస్తున్నాను. వచ్చే కాలంలో కూడా ఎక్కడైతే ఆస్తులు లేకుండా వున్నాయో ఆ దేవాలయాలలో కూడా క్రమేణా ఫేజ్డ్ మేనర్‌లో ఈ సౌకర్యాలు కల్పించాలని ప్రయత్నం చేస్తున్నాము.

మ.12.50

మరి సభ్యులందరూ మాట్లాడుతూ భక్తుల్లో భక్తిభావం సన్నగిల్లుతోందని, ఇటువంటి కార్యక్రమాల వల్ల దేవుడి మీద భక్తి పోతున్నదనే మాట చెప్పారు. అది సరైంది కాదు. రాను రాను భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఈనాడు లక్షలాది మంది భక్తులు వస్తున్నారు. కాబట్టి అంత ఆషామాషీగా సభ్యులు మాట్లాడకూడదు. హుండి ఆదాయం పెరుగుతోంది. భక్తి లేకపోతే దేవుడి మీద విశ్వాసం లేకపోతే, పాలకమండలి మీద విశ్వాసం లేకపోతే, ప్రభుత్వం మీద విశ్వాసం లేకపోతే ఇంత సంఖ్యలో భక్తులు అక్కడకు రారు. కాబట్టి తప్పుడు ప్రచారం చేసినట్లయితే భక్తుల

సంఖ్య పెరగదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. దేవుడి మీద ఏ మాత్రం విశ్వాసం సన్నగిల్లలేదనే విషయాన్ని ఈ సందర్భంగా నేను స్పష్టం చేయదలచుకున్నాను.

తర్వాత బంగారు ఆభరణాల విషయంలో రెండు, మూడు ఆరోపణలు వచ్చాయి. ప్రధానమైన ఆరోపణ ఏమిటంటే, డాలరు శేషాద్రి మీద ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంలో రమణకుమార్ ఇచ్చిన రిపోర్టును ఒకసారి చూసినట్లయితే, వెంకటా చలపతి మరియు శేషాద్రి అనే ఈ ఇద్దరు దీనికి సంబంధించిన కార్యక్రమాలు చూస్తుంటారు. ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సిబిసిఐడి ఎంక్వయిరీ వేయగా, 300 డాలర్లు మిస్ అయినట్లుగా నివేదించడం జరిగింది. దాని మీద ఎంక్వయిరీ వేయడం జరిగింది. అయితే ఆ ఎంక్వయిరీని వెంకటా చలపతి వరకు పరిమితం చేసి, అతని మీద ఛార్జ్‌షీట్ కూడా ఫైల్ చేయడం జరిగింది. దాంట్లో ఏమన్నారంటే, ఈ విషయంలో ఇతరులకు కూడా సంబంధం ఉంది అనే మాట అన్నప్పుడు, అప్పటి ఇ.ఓ.గారు వెంటనే ఎంక్వయిరీ వేసి, కొంత మందిని సస్పెండ్ చేయడం జరిగింది. తర్వాత, బోర్డు ఏమి చేసిందంటే, వారి సస్పెన్షన్‌ను రివోక్ చేస్తూ, వారిని ఓ.ఎస్.డి.గా వేస్తూ ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. The Board has reported this matter to the Government. గవర్నమెంట్‌కు రిపోర్టు చేసినపుడు, చర్య తీసుకోవడం జరిగింది. డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ కూడా వేశాము. ఇందులో గవర్నమెంట్ ఎటువంటి అలసత్వం చేయలేదు. సుప్రీంకోర్టు జడ్జి అయిన జగన్నాథరావుగారి ఆధ్వర్యంలో – He is a prominent Judge and Learned Judge with all fame and name. డాలర్లు విషయంలో ఎంక్వయిరీ వేయడం జరిగింది. రెండవది జ్యుయలరీని ఏ విధంగా రక్షించాలనే విషయం మీద కూడా మేము సజేషన్స్ అడుగుతున్నాము. ఆ కమీషన్ ప్రస్తుతం నడుస్తోంది. వారు కూడా – the Commission has invited suggestions from the public. Even the M.L.Cs., and M.L.As. can also give their suggestions to the Commission. The Commission is prepared to take those suggestions into consideration. అనే ఆలోచన ఉందనే మాట మీకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

రమణకుమార్ నివేదిక విషయంలో గాని, ఇంకొక విషయంలో గాని ప్రభుత్వం కాని, టిటిడి గాని ఏదీ దాచే పరిస్థితి లేదు. ఇంకొక మాట కూడా గౌ.సభ్యులన్నారు. పాలక మండలని రద్దు చేయాలన్నారు. ఎందుకు చేయాలి? కారణం ఏమిటి? ఏ కారణం లేకుండా ఎందుకు రద్దు చేయాలి? పేపర్లో ప్రతి రోజూ రకరకాల కథనాలు వస్తున్నాయి. వాటికి సమాధానం చెప్పవలసిన బాధ్యత మా మీద కూడా ఉంది. కాదనను. కాని నిరాధారమైన వార్తల్ని పేపర్లో వ్రాస్తున్నారు. వాటన్నింటి మీద స్పందించి, చర్య తీసుకునే స్థితిలో ప్రభుత్వం లేదు. ఉదాహరణకు చెపుతాను ––నిన్నటి పేపర్లో తిరుపతిలోని హథిరామ్‌జీ మఠానికి సంబంధించి రూ.20 కోట్లు స్వాహా అని వ్రాశారు. ఈవేళ పేపర్లన్నీ ఏమి వ్రాశాయి –– అన్నీ బాగానే ఉన్నాయి, స్వాహా కాలేదని వ్రాశాయి. అందుకే నేనేమంటున్నాను అంటే If there is any prima facie case then we will definitely consider the wild allegations coming in the Press and we will definitely take those allegations into consideration and action will be taken. అంతే గాని, పేపర్లో వచ్చినవన్నీ నిజం కాదు. బంగారం లెక్కలు సరిగా లేవని, తినేస్తున్నారనే వాదన సమంజసమైన వాదన కాదు. ఈ వార్తల వల్ల భక్తుల్లో విశ్వాసం పోతుంది. మేజర్‌గా ఈ ఇష్యూలన్నింటిని మేము డీల్ చేస్తున్నాము. భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఇవ్వాలని సభ్యులు చెప్పారు. నేను ఇంతకు ముందే చెప్పినట్లుగా టిటిడికి అనుబంధంగా 28 విద్యా సంస్థలున్నాయి. వాటన్నింటిని టిటిడి నిర్వహిస్తోంది. అదే విధంగా మూడు, నాలుగు పెద్ద పెద్ద హాస్పిటల్స్‌ను నిర్వహిస్తోంది. ప్రధానంగా సభ్యులు చెపుతున్నది ఏమిటంటే, హిందూ మత ప్రచారానికి ఏమేమి చేస్తున్నారని అడిగారు. హిందూ మత ప్రచారానికి సంబంధించినంత వరకు బాగా విస్తృతంగా పుస్తకాల్ని పబ్లిష్ చేస్తున్నాము. రేడియోల ద్వారా, నాటకాల ద్వారా ప్రచారం కల్పిస్తున్నాము. అదే విధంగా భజన మండళ్లు ఏర్పాటు చేసి భజనల ద్వారా చేస్తున్నాము. అంతేకాకుండా

ఇటీవల ఎస్.వి. భక్తి ఛానల్‌ను స్వంతంగా నిర్వహిస్తూ, విస్తృత ప్రచారం కల్పించి, ప్రజల్లో భక్తి భావాన్ని పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాము. కాబట్టి ప్రభుత్వం కాని, దేవస్థానం కాని మా ప్రధానమైన అజెండా ఏమిటంటే, హిందూ ధర్మ రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నాము.

అదే విధంగా, మిత్రులు ఎవరో కొన్ని సలహాలిచ్చారు. టిటిడి నిధుల్ని ఎందుకు ఇతర పనులకు, ఇతర ప్రాంతాలకు ఉపయోగించకూడదనే పద్ధతిలో మాట్లాడారు. యాక్ట్‌లో మనకు ప్రొవిజన్ ఉంది. దాని ప్రకారం టిటిడి నిధుల్ని ఏ లక్ష్యాల కోసం ఖర్చు చేయాలని ఉందో, దానికే ఉపయోగించాలి. ఇష్టం వచ్చినట్లు ఉపయోగించడానికి మనకు హక్కు లేదు. దేని దేనికి ఖర్చు చేయాలో చట్టంలో అన్నీ క్రోడీకరించాము. ప్రభుత్వానికి ఉన్న పవర్స్ ఏమిటి, టిటిడికి ఉన్న పవర్స్ ఏమిటి అనే దాన్ని చట్టంలో క్రోడీకరించామనే మాటను మీ ద్వారా మనవి చేస్తున్నాను. కాబట్టి ఈనాడు పేపర్లో ఏవో వచ్చాయి, దాని వల్ల భక్తులు ఆందోళన చెందుతున్నారనే ఆలోచన తప్పు అనే మాట ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. పాలక మండలిలో ఏవో వ్యక్తుల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నంత మాత్రాన మొత్తం పాలక మండలినే రద్దు చేయమని అనడం సమంజసం కాదనే మాటను మనవి చేస్తున్నాను. మోహన్‌రెడ్డిగారు ఒక మాట చెప్పారు. మరి మా పరిస్థితి ఏమిటయ్యా ఎమ్.ఎల్.ఏ.లు, ఎమ్.ఎల్.సి.ల పరిస్థితి ఏమటని అడిగారు.....

శ్రీ బి. మోహన్ రెడ్డి : నేను ఒకడినే అడగలేదు. చాలా మంది సభ్యులు చెప్పారు.

శ్రీ గాదె వెంకట రెడ్డి : ఉండవయ్యా ! Because of shortage of time, I am not going into the details of individual cases. Other wise, I would have come out with all the details here.

దీని విషయంలో, గతంలో నేను ప్రివిలేజెస్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు తిరుపతికి వెళ్లినపుడు, ఇ.ఓ., మిగతా అధికారులందరితో సమావేశమై ప్రజాప్రతినిధులకు ఇవ్వవలసిన గౌరవం వారికి ఇవ్వాలని అంటే, వారంతా అంగీకరించారు. అలాగే ప్రజాప్రతినిధులు ఇచ్చే ఒకటి, అర లెటర్స్‌ను గౌరవించాలని అంటే, దానికి కూడా వారు అంగీకరించారు. They are all incorporated in the form of Government Order. ఆ సందర్భంగానే how the Government should function and what should be the attitude of the Officers అనే దానికి ఆఫీసర్స్ యొక్క యాటిట్యూడ్ ఎలా ఉండాలో కూడా మేము చాల ఎలబరేటెడ్‌గా ప్రివిలేజ్ కమిటీ ఇచ్చిన రిపోర్టులో రికమెండ్ చేయడం జరిగింది. దాని మీదట, 2006 సంవత్సరంలో ఒక జి.ఓ. విడుదలయింది. కాబట్టి ప్రజాప్రతినిధులు అనుకునే వాళ్లకు తగిన గౌరవం ఉంటుంది, మీరు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. అయితే, ఊరికే, 10,20 50 లెటర్లు అంగీకరించమంటే అది సాధ్యమయ్యేది కాదు. ముఖ్యమంత్రిగారు కూడా సాధారణ భక్తులకు ఎక్కువ సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతోనే ఉన్నారు. రెండవది, వీలైనంత వరకు విఐపి దర్శనాల్ని తగ్గించాలని, మూడవది, ఏ కార్యక్రమం చేపట్టినా, ఏ చర్య తీసుకున్నా దేవాలయాలకు సంబంధించి రిలీజియస్ సెంటిమెంట్స్ అడ్డు వస్తుంటాయి. The religious sentiments should not be affected. రిలీజియస్ సెంటిమెంట్స్ వల్ల కొన్ని సందర్భాల్లో చాలా కష్టమైపోతున్నది. కాబట్టి రిలీజియస్ సెంటిమెంట్స్‌ను దృష్టిలో పెట్టుకుని ఆ కార్యక్రమం కూడా చేస్తున్నాము. That is the intention of our Chief Minister. ఈ సందర్భంగా ఇంకొకటి కూడా మనవి చేయదలచుకున్నాను. ఎందుకు ఇదంతా నేను చెపుతున్నాను అంటే our Government is transparent Government with credibility and efficiency. అనే మాట మనవి చేస్తున్నాను. కాబట్టి ఎంత పెద్ద వాళ్లైన సరే, ఎవరు తప్పు చేసినా ఈ ప్రభుత్వం సహించి ఊరుకోదు. పెద్ద వాడైనా,

చిన్న వాడైనా తప్పకుండా చర్య తీసుకుంటుంది. అదే ముఖ్యమంత్రిగారి పాలసీ. తప్పకుండా ఈ విషయంలో గాని, ఇంకా వేరే ఏ విషయంలో అయినా గాని ఎక్కడైనా తప్పులు జరిగినట్లుగా మీరు స్పెసిఫిక్‌గా మా దృష్టికి తీసుకుని రండి, వాటి మీద తప్పకుండా చర్య తీసుకుంటాము. దీంట్లో దాచి పెట్టే పరిస్థితి లేదు.

అదే విధంగా గౌ.సభ్యులు ఇంకొక మాట కూడా చెప్పారు, దేవస్థానానికి చాలా విలువైన భూములున్నాయని, కాబట్టి కౌలుదారి విషయంలో మార్పులు తీసుకుని రావాలన్నారు. ఆ విధంగానే చట్టంలో మార్పులు తీసుకుని రావాలని ప్రభుత్వం కూడా ఆలోచిస్తోంది. కొన్ని చోట్ల విలువైన భూములుండి కూడా చాలా తక్కువ ఆదాయం వస్తోంది. అదే విధంగా దేవాలయానికి దాదాపు 30 వేల ఎకరాలు విలువైన భూములున్నాయి. అయితే కొన్ని భూముల విషయంలో కోర్టులో కేసులున్నాయి. వాటిని డీల్ చేయడానికి రాష్ట్ర స్థాయిలో ఒక ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడానికి జి.ఓ. ఇష్యూ చేశాము. అదే విధంగా ఏదయితే ప్రధానమైన ఆరోపణ చేశారో, I think that I have given reply for that. టైమ్ ఫ్యాక్టర్ వల్ల నేను ప్రతి ఒక్కరు చెప్పిన దానికి డిటేల్డ్‌గా చెప్పలేకపోతున్నాను. అందుకే నేను డిటేల్డ్‌గా ఒక నోట్ సర్క్యులేట్ చేశాను. క్రోనలాజికల్ ఆర్డర్‌లో విషయాలన్నీ చెప్పడం జరిగింది. దేవస్థానం తరపున జరిగే అభివృద్ధి కార్యక్రమాల గురించి కానివ్వండి, దేవస్థానం కల్పిస్తున్న మెడికల్ ఫెసిలీటిస్ విషయంలో గాని, విద్యా సౌకర్యాలు ఏ విధంగా కల్పిస్తున్నాం, కళ్యాణమస్తు కార్యక్రమం ఎలా జరుగుతున్నది, అన్నదానం కింద ఏమేమి చేస్తున్నాం అనే విషయాలన్నింటి గురించి ఆ నోట్‌లో చెప్పడం జరిగింది. Various developmental activities and social activities have been taken up by the Tirumala Tirupati Devasthanams. A detailed note was circulated to all the Members of the House. అందువల్ల నేను మనవి చేసేది నోట్‌లోని విషయాలన్నీ బాగా చదవండి. చదువుకుంటే, అందరికీ బాగా తెలుస్తుంది. I request all the Members to go through the note so that they will not get any doubt about any aspect.

మ.1.00

మీరు కనుక చదివితే ఆ డౌట్స్ రావని మనవి చేస్తున్నాను. ఇక్కడ పెద్దలు, గౌరవనీయులు, విజ్ఞులు చాలా మంది వున్నారు. మీరు చెప్పిన సలహాలు ఏవైతే వున్నాయో, వాటిని పరిగణనలోకి తీసుకుని చట్ట పరిధిలో అన్ని కార్యక్రమాలూ చేస్తామని హామీ ఇస్తున్నాను. జగన్నాధరావు కమిషన్‌కు సంబంధించినంత వరకూ ఇక్కడ ఎవరో కొద్ది మంది తప్ప మిగతా అందరూ దైవభక్తి వున్న వారమే కాబట్టి ఆస్థుల పరిరక్షణ విషయంలో కాని, మిగతా అన్నిటిలోనూ ఖచ్చితమైన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, హైకోర్టు వారు నగల లిస్ట్ ఇవ్వమని అడిగారు. అక్టోబరు 30 వరకూ కాని లేక నవంబరు వరకూ కాని టైమ్ ఇచ్చారు. ఆభరణాలను వెయింగ్ చేయాలంటే మాకు టైమ్ చాలదు, 3 నెలల టైమ్ కావాలని టెంపుల్ అడ్వొకేటు హైకోర్టు వారిని రిక్వస్ట్ చేసారు. అయితే ప్రతి చిన్న టెంపుల్‌లోనూ ఆభరణాల లిస్టు వుంటుంది. అందులో మెజర్‌మెంట్ కూడా వుంటుంది. హైకోర్టు వారు అడగగానే ఒక్క రోజులో సమర్పించవలసిన లిస్టు. అంత అవెయిలబుల్‌గా వున్న లిస్టును మీరు ఎందుకు సమర్పించలేకపోయారు ?

లేక ఆ లిస్టు మీ దగ్గర లేకుండానే ఇన్నాళ్లూ గడిపేసారా? ఇప్పుడు వెయింగ్ చేయడం, కొలతలు తీసుకోవడం, నగల లిస్ట్ తయారు చేయడం వంటివి ఎందుకు చేస్తున్నారు? ఆ లాప్స్‌కు గల కారణాలేమిటో మంత్రి గారు తెలియజేయాలి.

ఇక ఆంజనేయ రెడ్డి గారి కమిటీ రిపోర్టులో అసలు ఫైనాన్స్, ప్లానింగ్, ఆడిట్ అనే మూడు డిపార్ట్‌మెంట్లను పెట్టాలి, అట్లా పెట్టకపోవడం వల్ల చాలా ఇబ్బందిగా వుంది, ఎఫ్ అండ్ సిఒ పోస్ట్ కూడా ఖాళీగా వుంది, వున్న వారు వెళ్లిపోయారు, ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ సక్రమంగా జరగడం లేదు, మూడు డిపార్టుమెంట్లుగా డివైడ్ చేయాలని ఒక ఇంపార్టెంట్ సజెషన్ కూడా ఇవ్వడం జరిగింది. దానిని ఎందుకు ఇంప్లిమెంట్ చేయలేదు? జస్టిస్ బిక్షపతి కమిటీ తన నివేదికలో క్రిస్టియన్ మత ప్రచారం తిరుమల తిరుపతి దేవస్థానంలో ఎక్కువగా వుంది, దానిని అరికట్టాలని రికమండ్ చేసారు. దాని మీద ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం ః దాని మీద చర్చ జరిగింది, ఎంక్వైరీ జరిగింది, నిరూపణ కాలేదు.

SRI DADI VEERABHADRA RAO: I don’t want your reply. Let the Hon’ble Minister give his reply. ఇదొక అలవాటైపోయింది. నేను మంత్రి గారిని అడిగాను. మంత్రి గారు సమాధానం చెబుతారు.

నేను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను, తిరుమల తిరుపతి దేవస్థానంలో, ఈ మధ్య కాలంలో టిక్కెట్ల విషయంలో చాలా అక్రమాలు జరుగుతున్నాయి. నేనే ఒకసారి వెళితే, జెఇఒ గారి దగ్గరకు అందరి దగ్గరకూ అనవసరంగా వెళ్లడమెందుకు, రూ.500 బ్రేక్ దర్శన్ టిక్కెట్ మీద ఇంకొక రూ.500 అదనంగా ఇస్తే మీకు ఎన్ని టిక్కెట్లయినా తెస్తామని చెప్పారు. ఓపెన్‌గా అమ్ముతున్నారు. ఈ రకంగా బ్రేక్ దర్శన్ టిక్కెట్లు కాని సేవా టిక్కెట్లు కాని, సినిమా టిక్కెట్లు బ్లాకులో అమ్ముతున్నట్లుగా, అమ్మడం జరుగుతోంది. సుమారు 10 లక్షల టిక్కెట్లు బోర్డు మెంబర్స్ నుంచే వస్తున్నాయి. కాబట్టి ఈ బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారు? సేవా టిక్కెట్లు ఒక పద్ధతిలో ఇవ్వడానికి చర్యలు తీసుకుంటారా ?

తరువాత అతిథి గృహాలకు సంబంధించి, మొన్న సిఎం గారు ఒక ఫౌండేషన్ వేసినట్లుగా పత్రికలలో వార్త వచ్చింది. మంత్రి గారు ఇచ్చిన నోట్‌లో 43,100 మందికి తిరుమలలో అకామడేషన్ వుందని చెప్పారు. అక్కడకు ప్రతి రోజూ లక్ష మంది జనాభా వెళతారు. ఈ రోజు వెళ్లిన వారు మరుసటి రోజు కూడా వుంటారు. అంటే అక్కడ 2 లక్షల మందికి అకామడేషన్ కావాలి. ఇప్పుడు కేవలం 43000 మందికే అకామడేషన్ వుంది.

దీనినిబట్టి చూస్తే, అకామడేషన్‌ను ఇంకా పెంచాల్సిన అవసరం వుంది. వెళ్లిన వెంటనే వారికి అకామడేషన్ దొరకక రోడ్ల మీద వుండి చాలా అవస్తలు పడుతున్నారు. కాబట్టి అకామడేషన్‌ను పెంచడానికి చర్యలు తీసుకోవాలి. మీరు గెస్ట్‌హౌజ్‌లను ఎంకరేజ్ చేస్తున్నారు. కాని సాధారణ ప్రజలకు సింగిల్ రూమ్స్ కావాలి కాబట్టి వారు ఫామిలీతో వుండడానికి వీలుగా గదుల నిర్మాణం చేయడానికి అవసరమైన నిధులు ఇచ్చే ప్రయత్నం చేస్తారా?

తరువాత గెస్ట్‌హౌజెస్ తాలూకు పరిస్థితి కూడా చూస్తే, అక్కడ నిర్మాణం చేపట్టడం కోసం పెద్ద వారికి ప్లేసెస్ ఇస్తున్నారు. ముఖేష్ అంబానీకి, అనిల్ అంబానీకి, ఇంకా చాలా పెద్ద వారికి ఇస్తున్నారు. గెస్ట్ హౌజెస్ ఊరికే ఇచ్చుకుంటూ పోతుండడం వల్ల పెద్దలకు ఉపయోగపడుతుంది అక్కడ రూ.5000, రూ.10000 కాస్ట్ వుంటుంది. దానిని ఆపు చేస్తారా ? కరుణాకర రెడ్డి గారు వున్నపుడు దానిని ఆపు చేయడం జరిగింది. కొత్త ఛైర్మన్ గారు వచ్చిన తరువాత మళ్లీ స్టార్ట్ చేసారు. అందువల్ల ప్రభుత్వం జోక్యం చేసుకుని, తక్కువ అకామడేషన్ వుండే గెస్ట్ హౌజెస్ నిర్మాణం ఆపేసి పెద్ద పెద్ద కాంప్లెక్సుల నిర్మాణం చేపడతారా?

ఇక తలనీలాల మీద సేల్స్ టాక్స్ అని కొత్తగా వింటున్నాము. ఇంతకు ముందు ఎప్పుడూ తలనీలాలపై సేల్స్ టాక్స్ లేదు. ఈ మధ్యే దానిపై సేల్స్ టాక్స్ వసూలు చేస్తున్నారని చెప్పారు. అది ఎంత వరకూ నిజమో క్లారిఫికేషను ఇవ్వండి. ఆ విధంగా కలెక్ట్ చేస్తున్నట్లయితే దానిని ఎగ్జెంప్ట్ చేస్తారా?

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు దేముని ఆదాయం బాగుందని అన్నారు. అట్లాగే దేముని వస్తువులు కూడా బాగున్నాయని అన్నారు. కాని ఎంప్లాయీస్ జీతాలు బాగోలేవు. అర్చకులు, ఇతర సిబ్బంది జీతాలను పెంచే ఆలోచన చేస్తారా?

( అంతరాయం )

శ్రీ గాదె వెంకటరెడ్డి : అర్చకులకు సంబంధించినంత వరకూ ఈ ప్రభుత్వం వారి జీతాలు పెంచాలి, ఇతర సౌకర్యాలనూ కలుగజేయాలనే ఆలోచనలో వుంది. డా.వైఎస్ రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాతనే, సుప్రీం కోర్టు డెసిషన్ ప్రకారం అర్చకుల వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేయడం జరిగింది. అర్చకులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఏమైనా వుంది అంటే, అది డా.వైఎస్ రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వమే. అర్చకులకు మేము మంచి జీతాలను ఇస్తున్నాము. వారి సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి వుంది. We are not going back on that issue. అర్చకులు లేకపోతే దేవాలయాలు లేవు.

ముఖ్యమంత్రి గారు ఆ ఉద్దేశ్యంలో వున్నారు. సౌందర్ రాజన్ గారు కాని, మరొకరు కాని ఈ రోజున నన్ను కలిసారు. మన ముఖ్యమంత్రి గారు చేసిన కార్యక్రమాలను గురించి చెప్పడం జరిగింది. గత ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను కూడా చెప్పమంటే చెబుతాను, కాని మీరు రెయిజ్ చేయలేదు కాబట్టి చెప్పడం లేదు. అర్చకుల వెల్ఫేర్ ఫండ్‌కు సంబంధించినంత వరకూ సుప్రీం కోర్టుకు వెళ్లి స్టే వెకేట్ చేయమని చెప్పిన గవర్నమెంట్ మనది. అర్చకుల వెల్ఫేర్ ఫండ్‌కు సంబంధించినంత వరకూ we are committed for that. అనేది మనవి చేస్తున్నాను.

తరువాత ఆస్థుల వివరాలు మీ దగ్గర ఎందుకు లేవని వీరభద్రరావు గారు అడిగారు. నేను లా చదువుకున్నాను కాబట్టి చెబుతున్నాను, the matter is sub judice and the matter is pending before the High Court. కాబట్టి ఆస్థుల వివరాలు కాని, ఆభరణాల వివరాలు కాని, టిటిడి వారు చూసుకుంటారు, వారు కౌంటర్ ఫైల్ చేస్తారు.

శ్రీ దాడి వీరభద్ర రావు : ఆస్థుల వివరాలు మీ దగ్గర ఎందుకు లేవని అడుగుతున్నాను.

SRI GADE VENKAT REDDY: A Public Interest Litigation was filed in the High Court and the Hon'ble High Court gave a direction to submit the details of all the properties such as gold, silver or any other property. Here the point for consideration is that inventory is going on and we are going to submit the list to the High Court along with the cost of the jewellery. It is not desirable on my part or anybody's part to go into further details at this stage.

(INTERRUPTIONS)

The Hon'ble High Court has given permission to submit the list by 31st October. This is the decision given by the High Court and we cannot make amendment to it.

MR. CHAIRMAN: When the matter is sub judice this House cannot discuss it. There are established parliamentary practices that the House cannot debate the subjects, which are under enquiry by the court. Here the High Court has taken notice of the matter.

మ.1.10

శ్రీ దాడి వీరభద్రరావుః హైకోర్ట్‌కి దీనికి సంబంధం లేదు.

MR. CHAIRMAN: The matter is under enquiry.

SRI GADE VENKAT REDDY: I have to give reply in the other House and I may be permitted to complete my reply.

శ్రీ దాడి వీరభద్రరావుః వారు ఎందుకు తయారుచేయలేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ఇంతవరకూ ఇన్వెంటరీ లేదనేది ఆక్సెప్ట్ చేస్తున్నారు. ఈ రోజు వరకూ లేదంటే, ప్రభుత్వం ఎంత బాగా నడుస్తుందో తెలుస్తుంది.

SRI GADE VENKAT REDDY: The inventory register is already there. We are preparing the list and the T.T.D., will submit the list to the High Court. Until that I cannot reveal here.

తలనీలాల విషయంలో సేల్స్‌టాక్స్ గురించి మాట్లాడారు. This matter is already examined by the Government and there is no question of collecting sales tax from T.T.D. నేను ఇందాక చెప్పడం మరచిపోయాను. ఇంతకుముందు రూ.3,000 ఉంటే, ఇప్పుడు రూ.10,000 అర్చకులకి ఇస్తున్నాము. సేవా టికెట్ల గురించి మాట్లాడారు. స్పెసిఫిక్‌గా సేవా టికెట్లు దుర్వినియోగం జరిగిందని చెబితే we are prepared to take action against anybody.

శ్రీ బి. మోహన్‌రెడ్డిః తలనీలాలు 24 గంటలూ తీయిడానికి అవకాశం కల్పించమనండి.

శ్రీ గాదె వెంకటరెడ్డిః ఇది బోర్డ్ డిసీషన్ తీసుకోవలసి ఉంది. నేను టిటిడి వారికి తెలియచేస్తాను.

శ్రీ దాడి వీరభద్రరావుః ఛైర్మన్ పేషీలో టికెట్లు బ్లాక్‌లో అమ్ముతున్నారు. దేశం అంతా తెలిసినదే. ఆ విషయం చెప్పమనండి.

శ్రీ బి. మోహన్‌రెడ్డిః దర్శనం విషయంలో మమ్మల్ని అక్కడ ఎవరూ పట్టించుకోరు. ముఖ్యమంత్రిగారు చెప్పారు......

( అంతరాయం )

మేము వెళుతూ ఉంటాము. ఎంఎల్ఏ., ఎంఎల్‌సి,లకు ఇంపార్టెన్స్ ఇవ్వరా? తమరికి కూడా అక్కడ ఇంపార్టెన్స్ ఇవ్వ లేదు. ఇక మాకు ఎవరు ఇస్తారు?

( అంతరాయం )

పద్ధతి ప్రకారంగా పోవాలి, పద్ధతి తప్పి పోతామంటే ఎలా? కావాలంటే ఒకసారి మంత్రిగారి వెంట వెళతాము. వారిని చూడమనండి. వెనక సెక్యూరిటి ఎవరూ అవసరం లేదు. మామూలుగా వెళదాము.

( అంతరాయం )

శ్రీ గాదె వెంకటరెడ్డి : మోహన్‌రెడ్డిగారు చెప్పిన విషయం గురించి అంటే 24 గంటలూ తలనీలాలు తీసేందుకు వీలుగా ఉండే సౌకర్యం కల్పించాలని అన్నారు. ఆ విషయం టిటిడి బోర్డ్‌వారికి తెలియచేస్తాము. వారు నిర్ణయం తీసుకుంటారు. దాని గురించి అనుమానపడవలసిన అవసరం లేదు.

( అంతరాయం )

గౌరవ శాసనసభ్యులు ఎన్ని సూచనలు చేశారో, వాటి సాధ్యాసాధ్యాలు విచారించి వాటిని తీసుకోవడానికిగాను ప్రభుత్వం, టిటిడి బోర్డ్ వెనుకాడదు. ఇక సేవా టికెట్ల విషయం, గెస్ట్‌హౌజ్‌ల విషయం, తలనీలాల విషయం చెప్పారు. సేవా టికెట్ల విషయంలో if any specific instance is brought to my notice or to the notice of T.T.D. Board then we are prepared to take action. Previously we have taken action against those who have misused these tickets.

శ్రీ దాడి వీరభద్రరావు: బ్లాక్‌లో భవిష్యత్తులో అమ్మకుండా ఉండడానికి చర్యలు తీసుకుంటామని చెప్పమనండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి: ఇదివరకూ చేసిన వారిని శిక్షించాము. వారిని సస్పెండ్ చేశాము. Do you mean to say that T.T.D. Board will keep quiet on that aspect? టిటిడి అకామడేషన్ విషయం గురించి మాట్లాడారు. అదృష్టవశాత్తు ముఖ్యమంత్రిగారితో క్రితం నెల నేను అక్కడకు వెళ్లడం జరిగింది. అక్కడ కాంప్లెక్స్‌లు కట్టడంవల్ల పొల్యూషన్ ఎక్కువ అవుతోంది కాబట్టి there is no question of constructing further buildings on the hill area అనే నిర్ణయం తీసుకున్నాము. ముఖ్యమంత్రిగారి అభిప్రాయాన్ని గౌరవించి T.T.D. Board will not allow any further constructions on the hill area.

శ్రీ దాడి వీరభద్రరావు: గవర్నమెంట్ అకామడేషన్ పెంచాలి.

శ్రీ గాదె వెంకటరెడ్డి: 40,000 మందికి అకామడేషన్ సరిపోతుంది. అంతేకాక కంకణం కడితే ఫలానా టైమ్‌లో దర్శనం దొరుకుతుందని భక్తులకు తెలుసు. భక్తులకు సంబంధించినంతవరకూ అసౌకర్యం ప్రశ్న తలెత్తదు. వారు సంతోషంగా ఉన్నారు. కాళహస్తి, కాణిపాకం, టిటిడి.,క్రింద ఉన్న అమ్మవారిని భక్తులంతా దర్శించుకుంటున్నారు. ఇబ్బంది ఏమీ వారికి లేదు. దేశంలో చాలా దేవాలయాలున్నాయి. ఈ దేవాలయ పాలకమండలి, దేవాలయాన్ని మెయిన్‌టెనెన్స్ చేసే విధానం చరిత్రలో ఎక్కడా, ఏ దేశంలోనూ లేదు. వెంకటేశ్వరస్వామివారంటే భక్తి ఎక్కువ అయింది. అమెరికాలో చికాగో మొదలైన చాలా చోట్ల స్వామివారి దేవాలయాలు కడుతున్నారు. ముఖ్యమంత్రిగారు కూడా ఇది చాలా పరిశుభ్రమైన దేవాలయమని చెబుతున్నారు. నేను వారు చెప్పిన దానికి ఏకీభవిస్తున్నాను. అందుకే ఇక్కడ కూడా చెబుతున్నాను. ఈ దేవాలయం హిందూ ధర్మ ప్రబోధానికి కట్టుబడి ఉంది. ఈ విషయంలో వెనుకకుపోయే సమస్య లేదు. అర్చకుల వరకూ సంబంధించి చూస్తే వారికి సౌకర్యాలు కలుగచేస్తే

వారు బాగుంటారు. మొన్ననే టి.విలలో రమణ దీక్షితులను చూశాము. వారు చేసింది నేరాలే. . టి.విలోచూ శాము. చర్య తీసుకోవల్సిందే. It is a heinous crime and we are going to take action against him. That is a different matter. The Government is committed to provide all facilities including the house loans, marriage loans etc., to the Archakas. All these issues will be covered under the welfare fund for Archakas.

శ్రీ బొమ్మిడి నారాయణరావు: సేవా టికెట్ల దర్శనానికి రేట్లు పెంచారు. తగ్గించే ఆలోచన చేయమనండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి: పేపర్లో వచ్చే విషయంలో కానివ్వండి..

(అంతరాయం)

నారాయణరావుగారు నిన్న బ్రహ్మాండంగా మాట్లాడారు. పద్యాలు చెప్పారు. నన్ను ఇప్పుడు సమాధానాన్ని చెప్పని వ్వమనండి. వారు చెబుతున్న విషయం కాగితం మీద వ్రాసి ఇవ్వమనండి. విచారణ జిరిపిస్తాము. తప్పు జరిగితే this Government and the T.T.D. Board will not keep quiet and severe action will be taken against the persons who have committed such mistake or crime అనే విషయం కూడా తెలియచేస్తు న్నాను.

మ.1.20

శ్రీ బొమ్మిడి నారాయణ రావు: అధ్యక్షా, టీటీడి వాళ్లే రూ.50 వేలకు టికెట్ అమ్ముతున్నారు. దీనిని ఏమైనా పరిశీలించారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి : అధ్యక్షా, ఆ విషయం వేరు. సేవా టికెట్ల గురించి ఆలోచించాలి. తొందర పడి ప్రయోజనము ఏముంది? ప్రజలందరికీ సకల సౌకర్యాలు కలుగచేస్తాం. 'సర్వేజనా సుఖినోభవంతు' అనే సిద్ధాంతానికి కట్టుబడినటువంటిది ఈ డిపార్ట్‌మెంట్ అనే మాటను మీ అందరికి మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : (వెంకటరెడ్డి గారు సభ నుండి బయటకు వెళుతున్న సందర్భంలో) వెంకటరెడ్డి గారూ కూర్చోండి. ఇప్పటివరకు సభ్యులే ప్రశ్నలు అడుగుతున్నారు. ఇప్పుడు నేను ఒక ప్రశ్న అడుగుతాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, భక్తులు చాలా కన్వీనియంటుగా ఉన్నారు, భక్తులకు సౌకర్యాలు చాలా బాగున్నాయని మంత్రి గారు చెపుతున్నారు. పోలీసు బందోబస్తు లేకుండా మంత్రి గారిని మమ్ములను ఒకసారి తిరుమలకు తీసుకొని వెళ్లమనండి. వసతి సౌకర్యాలు లేక ఎంతమంది రోడ్ల మీద ఉంటున్నారో చాలా స్పష్టంగా తెలుస్తుంది. ఉన్న అకామిడేషన్ సరిపోతుందని అనడం సరైనది కాదు. వసతి సౌకర్యాలను పెంచాల్సిన అవసరం చాలా ఉంది. ఏదో నిర్ధారణకు వచ్చి ఇక మేము వసతి సౌకర్యాలను పెంచమని చెప్పడం సరైన పద్ధతి కాదు. బ్లాక్‌లో అమ్ముతున్న సేవా టికెట్ల గురించి చెపితే మంత్రిగారు ఇంకా స్పెసిఫిక్‌గా ఇవ్వమంటున్నారు. సేవా టికెట్లన్నింటిని బ్లాక్‌లో అమ్ముతున్నారు. మరో పది సంవత్సరాల వరకు కూడా టికెట్లను రిజర్వ్ చేసి ఉంచారు. భక్తుల సౌకర్యాలకు సంబంధించి సరైన సమాచారం ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైంది. మంత్రి గారి సమాధానంతో మేము సంతృ ప్తిచెందనందున నిరసనగా వాకౌట్ చేస్తున్నాం.

(తెలుగుదేశం సభ్యులు ఏడుకొండల వాడా వెంకటరమణ గోవిందా, గోవిందా అంటూ బయటకు వెళ్లిపోయారు.)

శ్రీ పాలడగు వెంకట్రావు : అధ్యక్షా, మాట్లాడటానికి అనుమతి ఇవ్వండి.

మిస్టర్ చైర్మన్ : దయచేసి అందరూకూర్చొండి. నేను అందరి తరపున ప్రశ్న అడుగుతున్నాను. ప్రభుత్వం ఇచ్చిన నోట్ ప్రకారం రూ.25 కోట్లు బుక్ ప్రింటింగ్, పేపర్ ప్రింటింగ్ కోసం తరువాత రూ.45 కోట్లు భక్తి ఛానల్ కోసం కేటాయించినట్లు ఉంది. ఇటువంటి ఖర్చును నియంత్రించడానికి ప్రభుత్వానికి ఏమైనా కంట్రోల్ ఉందా? ఖర్చును తగ్గించడానికి ప్రభుత్వానికి ఏమైనా హక్కు ఉందా?

SRI GADE VENKAT REDDY: The Government has got all the powers but confining to certain sections only. The Tirumala Tirupati Devasthanams Board can take its own decisions and the Government has got power to review those decisions also. Whenever something goes wrong, the Government will not keep quiet.

SRI CHERUPALLI SITARAMULU: Sir,

MR. CHAIRMAN: I have given enough time for discussion. That is enough now.

(ఈ దశలో తెలుగుదేశం సభ్యులు సభలోకి ప్రవేశించారు.)

<u>సభా కార్యక్రమము</u>

**<u>ప్రోటోకాల్, సౌకర్యాలు, విశేషాధికారాలతో సహా శాసనపరిషత్తు సభుల విధులు, బాధ్యతలపై జరిగిన లఘుచర్చకు ముఖ్యమంత్రి సమాధానం గురించి (కొనసాగింపు)</u>**

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, సభ్యుల డ్యూటీస్, రెస్పాన్సిబిలిటీస్ మీద చర్చ జరిగి రెండు సార్లు వాయిదా పడింది కాబట్టి ఒక అర్ధగంటలో అయిపోతుంది కాబట్టి ముఖ్యమంత్రి గారిని దీని మీద రిప్లయి ఇవ్వవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారికి 1.30 గంటల సమయంలో వేరే ప్రోగ్రామ్స్ ఉన్నాయి.

మిస్టర్ చైర్మన్ : (ముఖ్యమంత్రి గారిని ఉద్దేశించి) ఇక్కడ ఈరోజు వర్కింగ్ లంచ్ ఉంది. సోమవారం నాడు తమరు ఇక్కడకు వస్తానంటే ఆ రోజు ఈ అంశానికి రిప్లయి ఇవ్వ వచ్చు.

శీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, సోమవారానికి వాయిదా వేయండి.

మిస్టర్ చైర్మన్ : సోమవారం రోజు క్వశ్చన్ అవర్ అయిపోయిన తరువాత ముఖ్యమంత్రి గారు సమాధానం ఇస్తారు. Today, I will take up the Government Bills after the lunch break. Now, the House is adjourned for half-an-hour.

(Then the House adjourned at 1.24 p.m., for half-an-hour)

మ.2.00

(The House Re-assembled at 2-00 P.M with The Hon'ble Chairman in the Chair)

MR. CHAIRMAN: Now, we will take up Bills.

ప్రభుత్వ బిల్లులు

**i) 2009, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (రెండవ సవరణ) బిల్లు**

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

SMT. GALLA ARUNA KUMARI (MINISTER FOR ROADS & BUILDINGS, ON BEHALF OF CHIEF MINISTER): Sir, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2009 (As passed by A.P. Legislative Assembly) be taken into consideration."

MR.CHAIRMAN: Motion moved. Minister garu, Can you explain the salient features of the Bill?

శ్రీమతి గల్లా అరుణకుమారి (ముఖ్యమంత్రి తరపున రోడ్ల, భవనాల శాఖామంత్రి) : అధ్యక్షా, ఇది చాలా చిన్నబిల్లు. అందుకని నేను ముందుగా తమ పర్మిషన్ తీసుకోవడం జరిగింది. కొంతమంది పేదవాళ్లకు ఇచ్చేటువంటి వస్తువులకి టాక్స్ తగ్గించడం, పొరుగు రాష్ట్రాలవాళ్లు లాభపడుతున్న తరుణంలో కొన్ని వస్తువులపై కొద్దిగా టాక్స్ వేయడం జరిగింది. అధ్యక్షా, సభ్యులందరూ డిస్కషన్‌లేకుండా ఆమోదిస్తే చాలా ఆనందిస్తాను. 1-4-2005 నుండి ఆంధ్రప్రదేశ్ వ్యాట్ చట్టం 2005 అమలు చేయబడింది. సరుకుల అమ్మకంపై పన్ను విధించి వసూలు చెయ్యడానికి వాణిజ్య పన్నుల శాఖ ఈ చట్టాన్ని అమలు చేస్తున్నది. చట్టం అమలులో ఏర్పడుతున్న ఇబ్బందులను తొలగించవలసి వచ్చినప్పుడు వ్యాట్ చట్టంలో నిబంధనలను సరళతరం చెయ్యడానికి జాతీయస్థాయి రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికార కమిటీ సమావేశాలలో తీసుకున్న నిర్ణయాలను అమలు పరచడానికి డీలర్లు మరింత సులభంగా ఈ నిబంధనలను పాటించేలా చూడడానికి, రాబడి నష్టపోకుండా చూడడానికి, అర్హతగల లావాదేవీలకు తగ్గింపు రేట్లను వర్తింప చెయ్యడానికి, కొన్ని సరుకులవిషయంలో పన్ను రేట్లను పొరుగు రాష్ట్రాలలో ఉన్న రేట్లకు అనుగుణంగా రూపొందించడానికి వీలుగా సవరణలు చెయ్యడం జరుగుతున్నది. ఇందుకు గాను 2005 ఆంధ్రప్రదేశ్ వ్యాట్ చట్టానికి జత చేసిన షెడ్యూలు 1,4,6లకు సవరణలు చెయ్యాలని ప్రతిపాదించడమైనది. షెడ్యూలు లోని నమోదులను వర్తింపచెయ్యడంలో ఎదురవుతున్న వాస్తవ ఇబ్బందులను ఆధారంగా చేసుకొని స్పష్టత కోసం మరియు అస్పష్టతలు తొలగించడానికి షెడ్యూళ్లలో మార్పులు చెయ్యడానికి వాణిజ్య పన్నుల కమీషనర్ యొక్క ప్రతిపాదనలను పరిశీలించడమైనది. తదనుగుణంగా ఈ షెడ్యూలులో మినహాయించబడిన సరుకులను నాలుగవ షెడ్యూలులో చేర్చడమయినది.

మ. 2.10

శ్రీ ఎం.వి.ఎస్.ఎస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) :- అధ్యక్షా, ఈ బిల్లులో ఒక అంశంమీద నాకు అభ్యంతరం ఉంది. దానిని పునరాలోచన చెయ్యాలని కోరుతున్నాము. Financial memorandumలో ఇచ్చారు. గుట్కా, కారా మసాలా టొబాకో ప్రొడక్ట్సుకి సంబంధించి 25 శాతం పన్ను

వర్తించేటటువంటి 6వ షెడ్యూల్ నుంచి 12.5 శాతం వర్తించే 5వ షెడ్యూల్‌కి మార్చాలని ప్రతిపాదించారు. ఇది ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన విషయం. ఇందులో పన్ను తగ్గించడం అంటే ప్రోత్సహించినట్లు అవుతుందని నేను భావిస్తున్నాను. ప్రభుత్వానికి కూడా estimated loss of revenue would be Rs.10 crore ఉంది. ఆ అంశాన్ని కనుక తీసి వేస్తే ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి మరింత శ్రద్ధ ఉన్నదనే అభిప్రాయం కలగడానికి అవకాశం ఉంది.

డా. కె. రాజ్యలక్ష్మి (నామినేటెడ్) :- అధ్యక్షా, శర్మగారు చెప్పినట్లుగా గుట్కా కొన్ని రాష్ట్రాలలో నిషేధించబడినది. మన రాష్ట్రంలో కూడా గుట్కా, జర్దాలు రెండింటిని నిషేధించడం కాకుండా వీటిమీద రేటు తగ్గించే విషయంపై పునఃపరిశీలించాలని కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ :- అధ్యక్షా, మన రాష్ట్రంలో డీజిల్‌పైన దేశంలోనే అత్యధికంగా 33 శాతం వాట్ ఉందని అనుకుంటున్నాను. దీనిని ఎట్‌లీస్ట్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు అనగా రైల్వేలలలో వాడేది చాలా తక్కువ నాకు తెలిసి సుమారు నాలుగు శాతం వాడుతున్నారు. ఇది రైల్వేలలో వాడేటటువంటి డీజిల్‌కు చాలా తక్కువ. ఈ చట్టంలోనయినా దీనిని ఇన్‌క్లూడ్ చేసి పబ్లిక్ ట్రాన్స్‌పోర్టుకైనా మినహాయింపు ఇస్తే ఆర్‌టిసికి కొంత భారం తగ్గుతుంది.

శ్రీమతి గల్లా అరుణ కుమారి :- అధ్యక్షా, ఈ షెడ్యూల్‌లో ఉన్నటువంటి వివిధ వస్తువులపై పన్ను రేట్లు కలవు. ఉదాహరణకు పెట్రోలు, లిక్కర్, డీజిల్, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్, ఏవియేషన్ మోటారు స్పిరిట్ లాంటి వస్తువులు కలవు. ఈ షెడ్యూల్‌లో గుట్కా, జర్దా, కారా మసాలా, మొదలైన పొగాకు ఉత్పత్తులను క్రమసంఖ్య 6 నుండి తొలగిచడమైనది. ప్రస్తుతం వీటి పన్ను రేటు 25 శాతం నుంచి 12.5 శాతానికి తగ్గుతుంది. గతంలో పొగాకు ఉత్పత్తులపై పన్ను రేటు 12.5 శాతం ఉండగా, వీటి వాడకాన్ని నిరుత్సాహపరచడానికి ఈ పన్నును 01-02-2008 నుండి 25 శాతానికి పెంచడం జరిగింది. కానీ ఇతర రాష్ట్రాలలో ఈ ఉత్పత్తులపై పన్ను 12.5 శాతం ఉండడం వలన సెకండ్ లెవెల్ డీలర్లు అక్రమ మార్గాన జీరో బిజినెస్ చేస్తూ ఇతర రాష్ట్రాల నుండి తరలిస్తున్నారు. దీనివలన ఉత్పత్తులపై రావలసిన పన్ను నమోదు కావడం లేదు. దీనివలన పన్ను ఎగవేత అధికంగా ఉండి, ఆదాయం తగ్గిపోవడం, నిజాయితీపరులైన వ్యాపారస్థుల వర్తకం తగ్గిపోవడం జరుగుతోంది. ఈ అక్రమ రవాణాను అరికట్టడానికి, వీటిపై పన్ను ఆదాయం పూర్తి స్థాయిలో పొందడానికి పన్ను రేట్లను తగ్గించాము. గతంలో గుట్కాపై పన్ను రేటు 25 శాతం ఉన్నప్పుడు నెలకు సగటున రూ.99లక్షలు ఆదాయం వచ్చేది. పన్ను రేటును 12.5 శాతానికి తగ్గించిన తరువాత ఆదాయం నెలకు సగటున ఒక కోటి పదిహేడు లక్షల రూపాయలకు చేరుకుంది. దీన్ని బట్టి అక్రమ రవాణా తగ్గిపోయి, స్థానికంగా అమ్మకాలు పెరిగాయని విశదమవుతోంది. ఈ సవరణలవలన ప్రభుత్వానికి సుమారు రూ.28కోట్ల ఆదాయం తగ్గుతుంది. అయినా చిన్న వ్యాపారస్థుల కష్టనష్టాలను దృష్టిలో పెట్టుకుని, మన రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్న వ్యాపారులను ఆపడానికి, స్థానిక వ్యాపారులను పర్యవేక్షించడానికి పన్ను రేటును తగ్గిస్తూ చేపట్టిన ఈ సవరణలను గౌరవ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదిస్తారని ఆశిస్తూ, గౌరవ ఛైర్మన్‌గారిని ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ :- అధ్యక్షా, విమానాలలో ప్రయాణం చేసేవారికి ఏవియేషన్ ఫ్యూయల్‌పైన ఉన్న పన్ను ఎంత? దాని స్థాయికి, కోట్లాది మంది సామాన్యులు ప్రయాణం చేసే ఆర్‌టిసి వాడే డీజిల్‌పైన ఈక్వల్ చేయండి అంటున్నాము. విమాన ఇంధనానికి చాలా తగ్గిస్తారు, ఆర్‌టిసి డీజిల్ సంగతి ఏమిటి అధ్యక్షా?

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు :- అధ్యక్షా, దోమతెరలు, కిటికీ తెరలు మొదలైన వాటిపై 12.5 శాతం మీద 4 శాతం తగ్గిస్తున్నామని చెప్పారు, అది అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది. దానిని అందుబాటులోకి తేవడం వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కానీ 25 శాతం ఉన్న గుట్కా, కారా మసాలా మొదలైన వాటిమీద ఆరోగ్యానికి హానికరంగా ఉండి నిషేధించవలసిన వస్తువుల మీద రేట్లు తగ్గించడం వలన ఆ వస్తువులు ఇంకా అందుబాటులోకి వచ్చి ప్రజల ఆరోగ్యం మరింత పాడవడానికి అవకాశం ఉంటుంది కావున వాటిపై మరొకసారి ఆలోచన చేసి వాటిని నిషేధించవలసిందిగా కోరుతున్నాం.

శ్రీ బి. మోహన్ రెడ్డి :- అధ్యక్షా, గుట్కా మొదలైన వాటిని నిషేధిస్తే బావుంటుంది. కొన్ని రకాల జర్దాలు తింటే మత్తు రావడం కూడా జరుగుతుంది. కాబట్టి వీటిని బాన్ చేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి :- అధ్యక్షా, వీటిని నిషేధించడానికి వీలు లేనటువంటి పరిస్థితి. నా ఉద్దేశ్యం ప్రకారం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనుకున్నప్పుడు 25 శాతం పన్ను రేటును 50 శాతానికి పెంచితే బాగుంటుందేమో ఆలోచించవలసింది. వీటిపై పన్ను రేటు తగ్గించడం వలన వినియోగం పెరిగి, ప్రజల ఆరోగ్యం తెబ్బతింటుంది. కావున మంత్రిగారు మరొకసారి ఆలోచిస్తే బాగుంటుందని కోరుకుంటున్నాను.

శ్రీ టి. భాను ప్రసాద రావు (కరీంనగర్) :- అధ్యక్షా, టొబాకోకు సంబంధించిన బిల్లుపై తగ్గించడం ఎందుకు జరిగిందని ఆలోచించడం జరిగింది. పొరుగు రాష్ట్రాలలో పరిశీలిస్తే జర్దా, గుట్కా మొదలైన వాటిపై టాక్స్ తక్కువగా ఉండడం వల్ల ఆ రాష్ట్రాల నుంచి మన రాష్ట్రానికి ఇల్లీగల్ ట్రాన్స్‌పోర్టు ఎక్కువగా జరుగుతుండడం వలన ఇవన్నీ తక్కువ మొత్తాలలో ఉండడం వలన, ట్రాన్స్‌పోర్టేషన్ ఈజీ కాబట్టి రెవెన్యూ లాస్ అవుతోందన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని కన్పడుతోంది. దీని ద్వారా తప్పకుండా మన రెవెన్యూ పెరుగుతుందనే ఉద్దేశ్యంతో ఈ బిల్లుని సపోర్టు చేస్తున్నాను. ఎయిర్ కండీషన్‌కి సంబంధించిన సిస్టమ్సులో ఉన్నటువంటి వాటికి 12.5 శాతం నుంచి 4 శాతానికి తగ్గించడం జరిగింది. ఫార్మాస్యుటికల్ ఇండస్ట్రీలో, రీసెర్చ్ లాబ్స్‌లో ఈ ఎయిర్ హ్యాండ్లింగ్ సిస్టమ్స్‌ని ఉపయోగించడం జరుగుతుంది. మన రాష్ట్రం ఈ దేశంలోనే ఫార్మాస్యుటికల్ ఇండస్ట్రీలో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది కాబట్టి, ఈ చర్యల వలన చాలా ఉపయోగంగా ఉంటుందని, వీటివలన రీసెర్చ్ ల్యాబ్స్ పెరగడానికి అవకాశం ఉంటుంది. ప్రతి ఫార్మాస్యుటికల్ ఇండస్ట్రీ రీసెర్చ్ ల్యాబ్స్‌ని డెవలప్ చేయడానికి అవకాశం ఉంటుంది కావున ఈ బిల్లుకి పూర్తిగా నా మద్దతును తెలియజేస్తున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వర రావు :- అధ్యక్షా, ప్రక్క రాష్ట్రాలలో వీటి ధరలు తక్కువగా ఉంటున్నాయని, మన ఆదాయం బయటకు పోతోందని ప్రజామోదం పొందినటువంటి ప్రభుత్వం, ప్రజలు అనారోగ్యానికి గురయ్యేటటువంటి గుట్కా తీసుకురావడం చాలా విచారకరం. ఆదాయం వస్తోందంటే ప్రభుత్వం ఏ పనైనా చేస్తుందా! ప్రజామోదం పొందిన ప్రభుత్వం ఆదాయం వస్తోందంటే ప్రజల మీద ఎలాంటి ఇబ్బంది వచ్చినా ఆదాయం చాలనేటటువంటి దానిని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. వీటిమీద పన్ను రేటు తగ్గిస్తున్నారు కరక్టే కానీ అమ్మకాలు పెరుగుతున్నాయి. ప్రక్క రాష్ట్రాల నుంచి మన రాష్ట్రంలోకి infiltrate అవుతుందనే దానికి అడ్డుకట్ట వేసి, రాష్ట్ర ఆదాయాన్ని పెంచడం కోసం ఈ వాట్ టాక్స్ గుట్కా మీద తగ్గిస్తున్నామని చెపుతున్నారు. వాట్ టాక్స్ తగ్గించడం వలన మన సేల్స్ పెరుగుతున్నాయి. సేల్స్ పెరగడం వలన ప్రజలకి ఆరోగ్యమేనా అని అడుగుతున్నాను. అదేవిధంగా ఆదాయం వస్తోందంటే ప్రభుత్వం ఏ పనైనా చేయకూడదు. రాజ్యాంగంలో

directive principles కూడా ఉన్నాయి. దానికి అనుగుణంగా ప్రభుత్వాలు పని చేయవలసినటువంటి అవసరం ఉంది. అధ్యక్షా, గుట్కాని దీని నుంచి మినహాయించవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ము.2.20

శ్రీ ముండ్లు వెంకట శివారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూలు) : అధ్యక్షా, ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ వల్ల ప్రజలపై భారం పడుతోందనేది ఒక వాదన. డైరెక్ట్ టాక్సెస్ వల్ల ప్రజలపై భారం పడటం లేదు. ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ ప్రజల మీద భారం పడటానికి ముఖ్య కారణం, పెట్రోలు పై 33 శాతం, డీజిలుపై 22.5 శాతం వ్యాట్ వసూలు చేస్తున్నారు. అత్యధిక వ్యాట్‌ను వసూలు చేయడంలో, దేశంలో మన రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంది. మిగతా రాష్ట్రాల్లో కరవు వచ్చిందనే ఉద్దేశ్యంతో, పెట్రోలుపై వ్యాట్‌ను 20 శాతం నుండి 15 శాతానికి, డీజిల్‌పై 25 శాతం నుండి 20 శాతానికి తగ్గించాయి. మన రాష్ట్రం కూడా అటువంటి ప్రొవిజన్ ఏమైనా తీసుకుంటోందా? ప్రజలపై భారం పడుతోంది. ధరలు పెరిగిపోతున్నాయి. ట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జీలు పెరుగుతున్నాయి కాబట్టి, ఖచ్చితంగా పెట్రోలు, డీజిలుపై వ్యాట్ తగ్గించడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటోందా?

శ్రీమతి గల్లా అరుణకుమారి : అధ్యక్షా, గుట్కా వల్ల ప్రభుత్వానికి ఎటువంటి లాభం ఉండదని గౌరవ సభ్యులకు ముందే చెప్పడం జరిగింది. మన రాష్ట్రంలో గుట్కాపై 25 శాతం వ్యాట్ ఉంటే, పక్క రాష్ట్రంలో 12.5 శాతం వ్యాట్ ఉంది కాబట్టి అక్కడ నుండి తీసుకువచ్చి ఇక్కడ అక్రమ వ్యాపారం చేస్తు న్నారు. మన రాష్ట్రంలో నిజాయితీగా వ్యాపారం చేస్తున్న వ్యాపారస్థులు దెబ్బ తింటున్నారు. దీని వల్ల మనకు రూ.28 కోట్ల ఆదాయం తగ్గుతోంది. ఆదాయం పెంచుకోవాలని ప్రభుత్వం ఎప్పుడూ అనుకోలేదు. చిన్న వ్యాపారస్థుల కష్ట నష్టాలను, మన రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్న వ్యాపారస్థులను అరికట్టడానికి, స్థానిక వ్యాపారాలను పర్యవేక్షించడానికి పన్ను రేట్లు తగ్గిస్తూ ఈ బిల్లును తీసుకుని రావడం జరిగిందే తప్ప దీని వల్ల ఆదాయం పెంచుకోవాలని మాత్రం బిల్లు తీసుకుని రాలేదని గౌ.సభ్యులకు మరోసారి మనవి చేస్తున్నాను.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, ఆర్టీసి ప్రభుత్వ సంస్థ. కష్టాల్లో ఉంది. కాబట్టి విమానయాన ఇంధనం మీద ఏ విధంగా అయితే ప్రభుత్వం పన్ను రేటును తగ్గించిందో, అదే విధంగా ఆర్టీసి సంస్థను కనీసం ఒక డీలరుగా అయినా గుర్తించి, డీజిల్‌పైన ఉన్న సుంకం తగ్గింపు విషయంలో ఎగ్జంప్షన్ ఇవ్వండి. సోనియా గాంధీగారైతే డీజిల్‌పైన రాష్ట్ర సుంకాన్ని తగ్గించమని కూడా చెప్పారు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నాగేశ్వర్‌గాని, ఇంకా ఇతర సభ్యులెవరైనా కాని ఏమన్నారంటే, డీజిల్ మీద ట్యాక్స్ తగ్గించమని. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం అనేక రకాల కారణాల వల్ల తగ్గింది. అంతర్జాతీయ ఆర్థిక రంగంలో ఏర్పడిన మెల్ డౌన్ కానివ్వండి, ఇతర కారణాల వల్ల కాని తగ్గింది. కొత్త పన్నులేవీ వేయలేదు. పాత పన్ను శాతాన్ని కూడా పెంచలేదు. ఇవన్నీ కూడా ఉన్నాయి. అయినా కూడా కేంద్ర ప్రభుత్వం విమానాయాన ఇంధనంపై పన్నులు తగ్గించమని చెప్పింది. తగ్గిస్తే మనకు ఆదాయం పోతుందని కాదు, మనకు ఒక ఇంటర్నేషనల్ ఏయిర్‌పోర్టు వచ్చింది. అయితే ఆ ఏయిర్ పోర్టులో ఫ్యూయల్ ఫిలప్ చేసుకోకుండా, మనకన్నా తక్కువ రేటుకే ఇంధనం లభిస్తున్న పక్క రాష్ట్రాల్లో ఫిలప్ చేసుకుని వస్తున్నారు. కాబట్టి వాళ్లను అట్రాక్ట్ చేయాలంటే పక్క రాష్ట్రాల్లో ఉన్న మాదిరిగా ట్యాక్స్ రేట్లు ఉండాలి. అది కూడా ఒక శాతం మాత్రమే మనం తగ్గించాం. అదొకటి. రెండవది, వారు చెప్పినట్లుగా డీజిల్ రేట్లు తగ్గించాలని ఉన్నా, we have to wait for better time. ఆర్థికంగా నిలదొక్కుకోవాలి. ఆర్టీసికి ఎక్స్‌క్లూజివ్‌గా చేయాలన్నా, కొన్ని ఇబ్బందులున్నాయి. ఆర్టీసి మీరు అన్నట్లుగా నష్టాల్లో

ఉన్నప్పుడు గాని, ఇబ్బందుల్లో ఉన్నప్పుడు కాని, ఈ ప్రభుత్వం ఎల్లప్పుడు ముందే ఉంటుంది. ఇన్నిసార్లు ఆయిల్ రేటు పెరిగినా కూడా, ఒక పైస కూడా ఛార్జీలు పెంచకుండా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డీజిల్ రేట్లు పెంచేసిది కాబట్టి, ఏం చేస్తాం, పెంచాలి అనే వాదన ఇదివరలో ఉండేది. అలాంటి వాదనే లేకుండా, డీజిల్ రేట్లు పెరుగుతున్నప్పటికీ కూడా ఆర్టీసి నష్టపోకుండా, ఇబ్బంది పడకుండా గవర్నమెంట్ సపోర్టు ఇస్తోంది. మిత్రులు కన్నా లక్ష్మీనారాయణగారు రవాణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఆర్టీసి సంస్థను కాపాడేందుకు రూ. 550 కోట్లు గవర్నమెంట్ ఇచ్చి, చాలా భారాలు మోసి, బండిని పట్టాలెక్కించారు. అందువల్ల సానుభూతి ఉన్నప్పటికీ కూడా, ఆర్టీసే కాదు, రైతులు వాడే డీజిల్ మీద కూడా రేటు తగ్గించాలని ఉన్నా, ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో అది సాధ్యం కాకపోవచ్చు. చూద్దాం. కొంచెం మెరుగైనటువంటి పరిస్థితులు వస్తే, తప్పకుండా మీ ఆలోచనను పరిగణనలోకి తీసుకుంటాం.

MR. CHAIRMAN: Now the question is:

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2009 (As passed by A.P. Legislative Assembly) be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title:**

MR. CHAIRMAN: The question is:

“That Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.”

(PAUSE)

The motion was adopted and the Clauses 2 to 4 and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SMT.GALLA ARUNA KUMARI: Sir, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2009 (As passed by A.P. Legislative Assembly) be passed.

(PAUSE)

MR.CHAIRMAN: Motion moved. The question is :

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2009 (As passed by A.P. Legislative Assembly) be passed.

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

**ii) 2009 ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థల (ప్రవేశ క్రమబద్ధీకరణ మరియు క్యా పిటేషన్ ఫీజు నిషేధ) (సవరణ) బిల్లు**

(ఆంధ్రప్రదేశ్ శాసనసభచే ఆమోదించిన విధంగా)

SRI M.V. RAMANA RAO (MINISTER FOR LAW & COURTS TECHNICAL EDUCATION & INDUSTRIAL TRAINING INSTITUTES) : Sir, I beg to move:

"That the Andhra Pradesh Educational Institutes (Regulation of Admissions and Prohibition of Capitation fee) (Amendment) Bill, 2009 (As passed by A.P. Legislative Assembly) be taken into consideration."

(PAUSE)

MR. CHAIRMAN: Motion moved. Minister Garu, can you explain the salient features of the Bill?

శ్రీ ఎం.వి. రమణారావు : అధ్యక్షా, ఈ బిల్లు యొక్క ప్రధాన ఉద్దేశ్యం, ఈ మధ్య రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినవంటి ఎమ్‌సెట్ ర్యాంకింగు విధానం ప్రకారం, ఇంటర్మీడియేట్ మార్కుల్లో 25 శాతం మార్కులు తీసుకుని, దానికి కూడా వేయిటేజ్ ఇస్తూ పరిగణనలోకి తీసుకోవాలని, అదే విధంగా ఎంసెట్ ఎంట్రెన్స్‌లో వచ్చిన మార్కుల్లో 75 శాతం మార్కులను తీసుకుని, ఆ రెండు మార్కులను కలిపి ఎంసెట్ అభ్యర్థులకు ర్యాంకులు ప్రకటించాలనే విధానాన్ని శ్రీకారం చుట్టి, ఆ సందర్భంగా ఈ బిల్లును సభ ముందు పెట్టడం జరిగింది. విద్యార్థుల యొక్క భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రవేశపెట్టిన ఈ బిల్లు పట్ల సభ్యులందరూ సానుకూలంగా స్పందించి, ఆమోదించవలసిందిగా మీ ద్వారా గౌ.సభ్యులందర్నీ కోరుతున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు : అధ్యక్షా, ఈ బిల్లు ఉద్దేశ్యం ప్రభుత్వం చెపుతున్నట్లుగా బాగానే ఉంది. కాని ప్రయివేటు జూనియర్ కాలేజీలు తామరతంపరగా వచ్చి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జూనియర్ కాలేజీలను ఒకటి రెండు విద్యా సంస్థలు వాటన్నింటిని స్వాధీనం చేసుకుని, వాటి ద్వారానే పరీక్షలు నిర్వహిస్తున్న సందర్భంలో, ప్రభుత్వం వాటిపైన కఠినంగా ఉండి, పరీక్షలు కూడా కఠినంగా జరపకపోతే, మీరు ఇప్పుడు ఇస్తున్న ఈ 25 శాతం మార్కుల వేయిటేజ్ ఏదయితే ఉందో, అది మిస్‌యూజ్ అయ్యే ప్రమాదం ఉంది. ఎందుకంటే, పట్టణ ప్రాంతాల్లో చదువుకుని, ఇంటర్మీడియేట్ పరీక్షలు వ్రాసిన వారికి 90 నుండి 95 శాతం మార్కులు పొందినట్లయితే, రూరల్ బ్యాక్‌గ్రౌండ్ నుండి వచ్చిన విద్యార్థులు, గవర్నమెంట్ కాలేజీల్లో చదివిన విద్యార్థులు పట్టణ స్థాయిలో కార్పొరేట్ కాలేజీల్లో చదువుకున్న విద్యార్థుల స్థాయిలో మార్కులు పొందలేని పరిస్థితి వస్తుంది. అటువంటి పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన జూనియర్ కాలేజీల్లో కట్టుదిట్టంగా పరీక్షలు వ్రాసి వచ్చిన విద్యార్థులు, ప్రయివేటు జూనియర్ కాలేజీల్లో పరీక్షలు వ్రాసి వచ్చిన విద్యార్థులతో పోటీ పడలేని పరిస్థితి వస్తుంది.

మ.2.30

తద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఇంటర్మీడియెట్ చదివిన విద్యార్థులు కొంత నష్టపోయే ప్రమాదం ఉంది. దానిని ప్రభుత్వం ఏ విధంగా కాంపెన్సేట్ చేస్తుంది? దీనిలో తెలియాలి అధ్యక్షా. గ్రామాలలో పేదలు, డబ్బులేక చదువుకునే వెనులుబాటు లేని విద్యార్థుల ఇంట్రెస్టును కూడా ప్రభుత్వం కాపాడవలసిన అవసరం ఉంది. అదే విధంగా ప్రైవేటు ఇంటర్మీడియెట్ కాలేజీలలో వచ్చే మార్కులను, జరిగే పరీక్షలను కూడా ప్రభుత్వం దీని ద్వారా కంట్రోల్ చేయకపోతే

ఈ 25% వెయిటేజ్ కూడా మిస్‌యూజ్ అయ్యే ప్రమాదం ఉంది. దీనిని కాంపెన్సేట్ చేసే క్లాజ్ దీనిలో పెట్టవల సిందిగా కోరుతున్నాను. నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, మంత్రి గారు ప్రవేశ పెట్టిన ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విద్యను, విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించడం కోసం ఈ బిల్లును తీసుకురావడం చాలా మంచిది. అంటే ఇంటర్మీడియెట్ బేస్ వాళ్లకు 25% వెయిటేజి ఇవ్వడం, ఎంసెట్ ర్యాంకింగ్‌లో 75% ఇవ్వడం చాలా హర్షదాయకం. కార్పొరేట్ కళాశాలల్లో చదువుకునే విద్యార్థినీ విద్యార్థుల్లాగా గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత విద్యను పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం మంచి చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా మీ ద్వారా గౌరవ మంత్రి గారికి ఒక మంచి సజెషన్. పక్కనే ఉన్న కర్ణాటకలో ఇంకా ఎక్కువ శాతం రిజర్వేషన్ ఇస్తున్నారు. ఆ విధంగా 25% మాత్రమే కాకుండా మన గ్రామీణ ప్రాంతాల వారికి ఇంకా ఎక్కువ వెయిటేజ్ మార్క్స్‌ను, ఇన్ ఎడిషన్ ఇచ్చే అవకాశం ఉందా? ఉంటే పరిశీలించాలని మనవి. అదే విధంగా మన పక్కనే ఉన్న తమిళనాడులో ఎంసెట్ అనే కాన్సెప్ట్ లేదు. ప్యూర్లీ ఇంటర్మీడియెట్‌ను బేసిస్‌గా తీసుకుని ఇస్తున్నారు. ఆ విధంగా తమిళనాడులో మాదిరిగా ఆ పేటరన్‌ను పెట్టే ఆలోచన మంత్రి గారికి ఉందా? గ్రామీణ ప్రాంతాలలో వెనుకబడిన వర్గాల పేద విద్యార్థులను ఎంకరేజ్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను.

శ్రీ బి. మోహనరెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. గ్రామాల విద్యార్థులకు పట్టణ విద్యార్థులకు తెలివిలో తేడా వుంటుంది. పట్టణాలలో చదివే వాళ్లు ఫాస్టుగా వుంటారు. పల్లెటూళ్లలో చదివే వాళ్ల నాలెడ్జి తక్కువ ఉండే అవకాశం ఉంది అని నమ్మే వాళ్లల్లో నేను ఒకడిని. నేను పల్లెటూరి నుంచి వచ్చిన వాడిని.

గతంలో 25% ఉండేది. మల్టీపర్పస్‌లో చదువుకునేటప్పుడు టీచర్స్ వేసే మార్కులు, పబ్లిక్ పరీక్షలలో వచ్చే మార్కులు రెండూ కలిపి రిజల్టు ఇచ్చే పరిస్థితి వుండేది. ఇది మిస్‌యూజ్ అవుతోందని, 12 వ తరగతి వరకూ వున్న మల్టీపర్పస్‌లో టీచర్లు, పిల్లల తల్లిదండ్రులు కలిసి, టీచర్సు డబ్బులు తీసుకుని, ఏదో ట్యూషన్సు వస్తాయన్న ఆశతో, మిస్యూజ్ చేస్తున్నారని ఆ 25%ని రద్దు చేయడం జరిగింది. మనం మళ్లీ ఆ సిస్టంలోకి నెట్టివేయబడ్డాము. గ్రామాలలో చదువుకుంటున్న విద్యార్థులు రెండు సంవత్సరాలు చదువు కుంటూ లెక్చరర్లకు భయపడి మార్కులు తెచ్చుకుంటూ, 25% కలుస్తాయని భయ భక్తులతో చదువుతారు. ఇందులో రెండవ అభిప్రాయం లేదు. ఇది మంచిది. విద్యార్థులకు దీని వల్ల న్యాయం జరుగుతుంది కాబట్టి దీనిని నేను సమర్థిస్తున్నాను. మిస్‌యూజ్ కాకుండా చూడాలి.

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఈ విధానాన్ని నూటికి నూరు పాళ్లూ కేవలం ప్లస్ టూ మార్కులతోనే తమిళనాడు అమలు చేస్తోంది. దీని మీద మద్రాసు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌తో తమిళనాడు ప్రభుత్వం ఒక పరిశీలన జరిపించింది, ఎంసెట్ ఉన్నపుడు, లేనపుడు ఏ రకమైన రిజల్టు వచ్చిందీ అనేది. అది ఆనందవర్ధన్ కమిటీ. ఆయన ఇచ్చిన రిమార్క్స్‌లో తమిళ మీడియంలో చదువుతున్న పిల్లలు గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ మంది ఎంసెట్ రద్దు చేసినందువల్ల ఇంజనీరింగ్, మెడికల్‌కు పోగలుగుతున్నారు. ఇది రద్దు చేయడం వల్ల చాలా మేలు జరిగిందన్నది ఆ రిపోర్టు సారాంశం. కర్ణాటకలో కూడా 50% చేసినట్టున్నారు. వాళ్లు కూడా కాస్త అటూ ఇటూలో ఇదే రీడింగులో వున్నారు. అయితే తమిళనాడులో జరిగింది కాబట్టి ఆంధ్రాలో జరుగుతుందని చెప్ప లేము. తమిళనాడులో 82% పిల్లలకు ప్రభుత్వ రంగంలోనే పదవ తరగతికి అనుబంధంగా ప్లస్ టూ విధానం ఇంకా అక్కడుంది. అన్ని హైస్కూళ్లలో కాదు, మెజారిటీ హైస్కూళ్లలో ప్లస్ టూ వుంది. అందువల్ల ఎక్కువ మంది

గ్రామీణ విద్యార్థులు ఆ ప్లస్ టూ కి పోతున్నారు. రిజల్టు కూడా బాగానే వుంది. పదవ తరగతికి వచ్చిన వాళ్లల్లో 60 శాతం మంది ఇంటర్మీడియెట్‌కు వెళ్లగలుగుతున్నారు. తమిళనాడులో ప్లస్ టూ ప్రభుత్వ రంగంలో చాలా బలంగా వుండటం వల్ల చాలా ఎక్కువ మంచి తమిళ మీడియంలో చదివే వాళ్లు ఉన్నారు కాబట్టి, అక్కడ ఎంసెట్ తీసేసినప్ప టికీ గ్రామీణ విద్యార్థులకు ఎక్కువ లాభం కలుగుతోంది. కర్ణాటక సంగతి ఇంకా చూడాలి. ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేస రికి గురుకుల పాఠశాల్ని తీసివేస్తే ప్లస్‌టూ, అంటే గవర్నమెంట్ జూనియర్ కాలేజీల నుంచి ఇంటర్మీడియెట్ పాసై బయటకు వచ్చే పిల్లలు కేవలం 42 వేలు. ఈ సంవత్సరం లెక్క చూస్తే 42 వేలు. కాని మొత్తం సెకండియర్ రాస్తు న్న పిల్లల సంఖ్య దాదాపు 6 లక్షలు ఉంటుంది. కాని పాసైన వాళ్ల సంఖ్య 4.5 లక్షలు. కాని గ్రామీణ ప్రాంతా లలో తెలుగు మీడియం లాంటి చదువులు చదువుతున్న వారి సంఖ్య మరి ఇంత తక్కువగా వున్నపుడు వీళ్లకు ఎంసెట్ తీసివేసినందు వల్ల వచ్చే బెనిఫిట్ ఎంత వుంటుంది మన రాష్ట్రంలో అనేది ఖచ్చితంగా మనం ఆలోచించా ల్సిన అవసరం ఉంది.

రెండవది, మొత్తం ఇంటర్మీడియెట్ విద్య కార్పొరేట్ సెక్టారుకు అంకితం అయిపోయింది ఆంధ్రదేశంలో. వాళ్లు ఆడింది ఆట, పాడింది పాట. నిన్న వాళ్ల సమావేశానికి వెడితే, నాకే భయం వేసింది వాళ్లను చూస్తే. ఆ పరిస్థి తులలో వాళ్ల పిల్లలకు కాకుండా వేరే పిల్లలకు ఎంసెట్ తీసేసినందు వల్ల ఎంతమంది అదనంగా ఇంజనీరింగు లోకి, మెడిసిన్ లోకి వాళ్లంతటవాళ్లే రాగలరు అనేది మనం పరిశీలించాలి. తమిళనాడులో పెట్టారని ఇక్కడ పెడితే, కుదిరే వ్యవహారం అయితే కాదు. చాలా ఇబ్బంది కరమైన పరిస్థితి.

తర్వాత విషయము. ఇంటర్మీడియెట్ బోర్డు పరీక్షలు నిర్వహించడానికి సంబంధించి, ముఖ్యంగా ప్రాక్టికల్ ఎగ్జామ్సుకు సంబంధించినం త వరకూ మన కార్పొరేట్ కాలేజీల వాళ్లకు ఏ నిబంధనలూ లేవు. 25 కి 25 మార్కులూ వాళ్లు వేసేస్తున్నారు. గవర్నమెంటు కాలేజీలకు వచ్చేసరికి కొసరి కొసరి 12 మార్కులు వేస్తున్నారు. మిగతా విషయాలు ఎలా వున్నా ఈ కార్పొరేట్ కాలేజీల వాళ్లు కేవలం ప్రాక్టికల్ మార్క్సుతో వీళ్లందరినీ ఓవర్‌త్రో చేసి పారేస్తారు. అప్పుడు ఎట్లా? మనకు ఈ కాలేజీల మీద నియంత్రణ లేదు. వాళ్ల మెడ మీద కత్తి పెట్టి నడవమని గట్టిగా చెప్పగలిగిన శక్తి లేదు. ఇంటర్మీడియెట్ సమావేశం జరిగినపుడు మమ్మల్ని కూడా పిలిస్తే, ఇంటర్మీడియెట్ బోర్డు సెక్రటరీ, కమిషనరు కేటగారికల్‌గా చెప్పేశారు.

మ.2.40

మాకు వారి మీద ఏ రకమైన అదుపు లేదు, మేము వారిని ఏమీ చేయలేము, మా దగ్గర అంత శక్తి లేదు, మమ్మల్ని వదలివేయండని ఓపెన్‌గా చెప్పే పరిస్థితి ఉన్నప్పుడు, ఇది ఎక్కడకు దారి తీస్తుందో ఆలోచించమని కోరుతున్నాను. అలా చేయదలచుకున్నట్లయితే ఖచ్చితంగా ఇంటర్మీడియేట్ పరీక్షా విధానంలో మార్పులు తీసుకుని రావాలి. ముఖ్యంగా కార్పొరేట్ కాలేజీల మీద తీవ్రమైన ఆంక్షలు పెట్టవలసిందే. వాళ్ల పిల్లలు గవర్నమెంట్ కాలేజీల్లో పరీక్షలు వ్రాసేటట్లు జంబ్లింగ్ చేయవలసిందే. ఆ విధంగా పరీక్షా విధానం పెట్టకపోతే, ఇప్పుడున్న ఫలితాలు కూడా రాని ప్రమాదం ఉంది. ఈనాడు ఎంసెట్ భూతం అనేది రాను రాను వికృత రూపంలోకి మారిపోయింది. ఇంటర్మీడియేట్ విద్య యొక్క స్వరూప స్వభావాల్ని పూర్తిగా మార్చేసింది. ఇంటర్మీడియేట్ పాఠాలు చెప్పడం పోయింది, సబ్జెక్ట్సు చెప్పడం పోయింది. ఆఖరకు పరీక్షలకు తయారుచేసే విధంగా ఇది తయారయింది. ఎంసెట్ వల్లనే ఈ పరిస్థితి వచ్చింది. ఆఖరకు ఎంసెట్ ఓరియంటేషన్ అనేది ఒకటి ఉండబట్టే, ఈనాడు విద్యార్థులు కార్పొరేట్ కాలేజీలకు పోతున్నారు. అది లేకపోతే, ప్రభుత్వ కాలేజీలకే పోవలసిందే. ఎంసెట్ వ్యవహారం ఎత్తివేస్తే, అందరూ తప్పనిసరిగా ఇంటర్మీడియేట్ సబ్జెక్టులు చెప్పే పరిస్థితి వస్తుంది. మేము ఫీల్

అవుతున్నాము--గవర్నమెంట్ కాలేజీల్లో ఆ మేరకు సబ్జెక్టులు చెప్పితే, ఇంటర్మీడియేట్ విద్య వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. కాని ఈనాడు ఇంటర్మీడియేట్ విద్యకు, వీళ్ల ఇచ్చిన నిర్వచనం మొత్తం కూడా ఈ ఎంసెట్ చుట్టే తిరుగుతున్నది. ఎంసెట్ పోయిన తర్వాత వారి బండారం బయట పడే పరిస్థితి వస్తుంది. దాంట్లో ఆ ప్లస్ పాయింటు కూడా ఉంది. ఏమైనా ఒకటి వాస్తవం. ఆల్‌రెడీ మనకు రెండు లక్షల ఇంజనీరింగు సీట్లు వచ్చేశాయి. మన పిల్లలు పరీక్షలు వ్రాసి satisfy అయిన వారందరూ కూడా అందులో చేరడం లేదు. 30, 40 వేల సీట్లు మిగిలిపోయే పరిస్థితి ఈ రోజు కనపడుతున్నది. ఆ రకంగా ఉన్నప్పుడు ఎంసెటి పెట్టి , మళ్లీ వీళ్లను వడపోసి, పిల్లలను లేకుండా చేసే పరిస్థితి కూడా సాధ్యమయ్యేటట్లు లేదు. ఇంజనీరింగు కాలేజీలు కూడా పిల్లలందర్నీ పంపించండయ్య, మాకు లేనిపోనివి ఎందుకు పెడతారు అని అడిగే పరిస్థితి వచ్చింది. కాబట్టి మేము ఫీల్ అయ్యేది ఎంసెట్ ఎత్తివేయండి అని హిస్టరీ చెప్పే రోజు వచ్చింది. అయితే మీరు జాగ్రత్తలు తీసుకోకపోతే, తీవ్రంగా మిస్‌యూజ్ అయ్యే పరిస్థితి వస్తుంది. తెలుగుమీడియం, గవర్నమెంట్ జూనియర్ కళాశాలల పిల్లలు అన్యాయం అయ్యే ప్రమాదం ఉందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, కాలేజీల్లో అడ్మిషన్ల పద్ధతుల మీద మేము అధ్యయనం చేసినపుడు, శాస్త్రీయంగా చూస్తే ఎంట్రన్స్ విధానం అన్నదే సరైంది కాదు ఎందుకంటే, it is only a filtering process కాని మన వాస్తవిక పరిస్థితులను చూస్తే, ఇందాక మిత్రులు బాలసుబ్రమ్మణగం గారు చెప్పారు సీరియస్ స్టాండర్డ్స్ ఇన్‌ఈక్విలాటీస్ ఉన్నాయని. ఇంటర్మీడియేట్ పరీక్షా పత్రాలను ఏ విధంగా దిద్దుతున్నారు, ఇంటర్మీడియేట్ విద్యా ప్రమాణాలు ఏ విధంగా పడిపోతున్నాయో మనమందరం చూస్తూనే ఉన్నాము. పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్. అలాంటి పరిస్థితులు ఉన్నప్పుడు, ఈ 25 శాతం వేయిటేజ్ ఏరకంగా సరైంది? నేను ఒకటి సజెస్టు చేస్తాను. ఇప్పుడు ఉన్న ఎగ్జామినేషన్స్ స్క్వాడ్స్ సరిపోవు. వాటిని పెంచాలి. అదే విధంగా ఎగ్జామినేషన్ స్టాండర్డ్స్ స్ట్రిక్ట్‌గా మేయిన్‌టేయిన్ చేయండి. అప్పుడే ఈ 25 పర్సేంటేజ్ స్ఫూర్తి పనిచేస్తుంది. రెండవది, ఇంటర్మీడియేట్ ఎగ్జామినేషన్ పద్ధతి చూస్తూంటే, ఈవేళ అయిదు చాప్టర్లు చదివినా ఇంటర్మీడియేట్ వ్రాసి పాస్ కావొచ్చు. నేను కూడా ఇంజనీరింగ్ ఎంట్రన్స్ పరీక్ష వ్రాసినవాడినే. ఆసలు ఈ ఎంసెట్ పరీక్షా విధానాన్నే మార్చాలి. ఎందుకంటే ఐఐటికి ప్రిపేర్ అయినాడికి ఏఐఇఇఇ రాదు, ఏఐఇఇఇ కు ప్రిపేర్ అయిన వాడికి ఎంసెట్ ర్యాంకు రాదు. చాలా విచిత్రంగా ఉంది. ఐఐటిలో టాప్ ర్యాంకర్స్‌ను మీరు ఒకసారి చూడండి ఎంసెట్‌లో మంచి ర్యాంకులు సంపాదించుకోలేకపోయారు. కాబట్టి ఎంసెట్ పరీక్షా విధానాన్ని మార్చండి. ఇంటర్మీడియేట్ పరీక్షా విధానాన్ని మార్చండి. ఎవాల్యుయేషన్ ప్రొసీజర్స్ మార్చండి. ఎగ్జామినేషన్ స్టాండర్డ్స్‌ను పెంచే ప్రయత్నం చేయండి. ఇవన్నీ చేసినపుడే 25 శాతం అన్న దానికి న్యాయం వస్తుంది. యూనిఫామ్ స్టాండర్డ్స్, యూనిఫామ్ మానిటరింగ్ లేకుండా, యూనిఫామ్ ఎగ్జామినేషన్ రిజల్టు ఉండదు. ఎంసెట్ మంచో చెడో, ఒక యూనిఫామ్ ఎగ్జామినేషన్. బాగానే ఉంది. అందరూ అదే ఎగ్జామినేషన్ వ్రాస్తారు, ఎంసెట్‌లో కాపీ కొట్టినట్లుగా మనం ఎక్కడా ఇంతవరకు పేపర్లో చూడలేదు. కాపీ కొడితే ఎంసెట్ రాదు. స్వంతంగా వ్రాయాలి. కాపీ కొట్టడానికి టైమ్ ఉండదు. కాపీ కొట్టిన వాడు గ్యారంటీగా ఎగిరి పోతాడు. కాబట్టి ఎంసెట్ ఆఖరికి అశాస్త్రీయమైనా, అదొక మంచి విధానము అని జనం నమ్మే పరిస్థితి వచ్చింది. మీరు కనుక ఇది చేయకపోతే, కేవలం రూరల్ ఏరియాల్లో ఉన్న కొన్ని సబ్ స్టాండర్డ్ ఇంజనీరింగు కాలేజీలకు అడ్మిషన్లు లేకపోవడం వల్ల 80 వేల మంది ఇంజనీరింగ్ కౌన్సిలింగుకు రాలేదు, కాబట్టి వారికి సీట్లు నింపుకోవడానికి ఉపయోగపడుతుంది తప్ప . స్టాండర్డ్స్ పెంచడానికి ఉపయోగపడదు. మీరు ఇవన్నీ చేసి, 25 శాతం పెంచితే కొంత మేలు జరుగుతుంది.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, ఈ సవరణను నేను బలపరుస్తున్నాను. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి విద్యార్థులకు ఎంసెట్ ర్యాంక్ రాకపోయినా, ఈ వేయిటేజ్ లేకపోతే అప్పుడు బలవంతంగా వారందరూ కార్పొరేట్ కాలేజీలకు రూ.40 వేలు కట్టి చదువుకోవలసిన పరిస్థితి వస్తుంది తెలివి గల పిల్లలు కూడా. కనీస తెలివి కల్గిన పిల్లలు నాకు ఉన్న నాలెడ్జితో నేను పరీక్ష వ్రాయగలను అన్న నమ్మకం కల్గినపుడు కొంత మందికి అయినా బెనిఫిట్ అయ్యే అవకాశం ఉంది. ఇది తీసేస్తే, అందర్నీ కార్పొరేట్ కాలేజీలకు తోలే పరిస్థితి ఉంటుంది. ఈ రాష్ట్రంలో ఎంసెట్ రాకపూర్వం కార్పొరేట్ వ్యవస్థ లేదు. ఎంసెట్ తర్వాతనే కార్పొరేట్ ప్రవేశించాయి. మేము మొదటి నుండీ చూస్తున్నాము. కార్పొరేట్ కాలేజీలు రాకముందు ట్యుటోరియల్స్ ఉండేవి. అవే తర్వాత కార్పొరేట్ కాలేజీలుగా మారాయి. కారణం ఎంసెట్. కాబట్టి ఎంసెట్ విధానాన్ని రద్దు చేయండి. ఇందాక మిత్రులు చెప్పినట్లు, ప్రయివేటు కాలేజీల్లో ఎగ్జామినేషన్స్ సెంటర్స్ తీసేసి, హైస్కూల్‌లో ఏ విధంగా అయితే జంబ్లింగ్ విధానం అమలుపరుస్తున్నారో అటువంటి విధానం ప్రవేశపెట్టి, పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తే గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు అన్యాయం జరగదు. ఖచ్చితంగా ఈ బిల్లు సద్వినియోగమవుతుంది.

శ్రీ పి. సుధాకర్ రెడ్డి : ఈ బిల్లు ప్రయివేటు యాజమాన్యాలకు ఊతం ఇచ్చినట్లుగా ఉందని నేను భావిస్తున్నాను ఎందుకంటే, ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో ఉండేటటువంటి ఇంటర్మీడియేట్ కళాశాలలు లెక్చరర్లు లేకుండా నిర్వహించబడుతున్నాయి. ఈ కళాశాలల్లో సుమారు 4500 లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ విధంగా లెక్చరర్ల పోస్టులు ఖాళీగా ఉన్నప్పుడు గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ప్రత్యేకంగా ఎంపిసి, బైపిసి గ్రూపుల విద్యార్థులకు సరైన ఫలితాలు వచ్చే అవకాశం లేదు. తద్వారా పట్టణ ప్రాంతాల్లో ఉండేటటువంటి విద్యార్థులు ఆ సీట్లను కైవసం చేసుకునే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఆ విషయాన్ని బాగా ఆలోచించవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. రెండవది, పరీక్షల నిర్వహణ కూడా సక్రమంగా లేదు. ఈవేళ గ్రామీణ ప్రాంతాల్లో ఉండేటటువంటి వారికి పట్టణ ప్రాంతాల్లో సెంటర్లు ఉండటం వల్ల వారికి సరైన పరీక్షలు వ్రాయడానికి అవకాశం లేదు. అదే కార్పొరేట్ కళాశాలల్లో చదివే వారికి అదే కళాశాలల్లో పరీక్షలు నిర్వహించబడుతున్నాయి. కాబట్టి వారు సరిగా వ్రాసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి 25 శాతం అనేది చాలా మోసపూరితమైన అంశం. కాబట్టి ప్రయివేటు కళాశాలలో ఉండి చదువుకునే పిల్లలకు మాత్రమే ఇది ఉపయుక్తంగా ఉంటుంది తప్ప, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు, ప్రభుత్వ కళాశాలల్లో చదివే వారికి ఏ విధంగానూ ఉపయుక్తంగా ఉండదు. కాబట్టి దీన్ని పునరాలోచించవలసిందిగా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే గతంలో కూడా మన బాగా చూశాము. ఎంసెట్ లేనప్పుడు తప్పనిసరిగా ఇంటర్మీడియేట్ మార్కులనే ప్రాతిపదికగా తీసుకునేవారు. ఆ విధంగానే మనం సెలక్టు అవుతూ వచ్చాము. ఎంసెట్ వచ్చిన తర్వాత అందరం దానికి అలవాటు పడ్డాము. అయితే ఈవేళ పక్క దోవ పట్టించే విధంగా ఈ 25 per centage ను ప్రాతిపదికగా తీసుకుంటే, దాని ద్వారా ప్రయివేటు యాజమాన్యాలను ప్రోత్సహించినట్లవుతుంది. కాబట్టి ఈ బిల్లును పునరాలోచించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, నేను ఈ బిల్లును సమర్థిస్తున్నాను. పరీక్షల విధానంలో సంస్కరణలు తెస్తే తప్ప, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మేలు జరగదు. దాని గురించి ప్రభుత్వం ఆలోచన చేయమని చెపుతూ ఈ బిల్లును సంపూర్ణంగా సమర్థిస్తూ, విరమిస్తున్నాను.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, the Hon'ble High Court of Andhra Pradesh in W.P.No.13241/2009 on the grounds of the provisions of Andhra Pradesh Educational

Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act 1983 మీద ఏదో తప్పు పట్టింది కాబట్టి ఈ బిల్లును తీసుకుని రావలసి వస్తోందని చెప్పారు. బహుశా ఈ మధ్య కాలంలో మనం తీసుకుని వచ్చిన చట్టాలన్నింటిని కూడా చూసినట్లయితే, దాదాపుగా, subject to the correction, 50 శాతం కోర్టు తప్పు పట్టినందువల్లనే మేము చట్టాలు తీసుకుని వచ్చామని అంటున్నారు. ఇది ఎంతవరకు సమంజసం అధ్యక్షా?

మ.2.50

కోర్టులు తప్పు పట్టకుండా మనం ముందుగానే చట్టాలు చేయలేమా? చిన్న క్లాజు ఒకటి ఇరికిస్తూ ముందుగానే చట్టం చేసేస్తే ఈ ఇబ్బంది వచ్చేదా? ముందుగానే మనం ఆర్డినెన్సును ఇచ్చేసి వుంటే ఈ ఇబ్బంది వచ్చేదా? ఇవన్నీ చెప్పుకోడానికి నా మటుకు నాకు కొంత ఇబ్బంది గానే వుంది. ఇందులో 6 వున్నాయి. అందులో రెండింటిని కోర్టు తప్పు పట్టిందని అన్నారు. ఇంతకు ముందు తీసుకొచ్చిన 10, 15 బిల్లులో కూడా కోర్టు తప్పు పట్టిందని అన్నారు. మొన్న మెడికల్ ఎంట్రెన్స్ టెస్ట్‌లో కూడా కోర్టు తప్పు పట్టినందువల్ల మేనేజ్‌మెంట్ కోటాకు ఇచ్చామని అంటున్నారు.

అందుచేత అధికారులు కొంత ఎక్సర్‌సైజ్ చేసినట్లయితే కోర్టు దాకా పోవలసిన అవసరం వుండదని మనవి చేస్తున్నాను. రెండోది, మోహన్‌రెడ్డి గారు చెప్పేటపుడు ఒక మంచి మాట చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆర్థిక పరిస్థితి తక్కువగా వున్నందువల్ల అడ్మిషన్స్ అప్పుడు వారి పిల్లలను గవర్నమెంటు స్కూల్స్‌కు పంపిస్తున్నారు, కాన్‌సెప్ట్ స్కూల్స్‌కు, కార్పొరేటు కాలేజీలకూ పంపించుకోలేక పోతున్నారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో వున్న ప్రజలకు ఆర్థిక పరిస్థితి అంతగా లేదనే మాటను నేను కూడా నమ్ముతున్నాను.

ఐఐఐటిలో రూరల్ బ్యాక్‌గ్రౌండ్ వున్న వారికి వెయిటేజ్ ఇచ్చి అడ్మిషన్లు తీసుకుంటున్నారు. అన్ పార్ విత్ ఐఐఐటి మన అడ్మిషన్లలో కూడా రూరల్ బ్యాక్‌గ్రౌండ్‌లో వున్న వారికి వెయిటేజ్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని తెలియజేసుకుంటున్నాను. ఈ చట్టంలో వున్న regulation of admission into education అనే దాని మీద 75 శాతం, 25 శాతం కలిపిన దానికి 25 శాతం వెయిటేజ్ ఇచ్చినందువల్ల రూరల్ బ్యాక్‌గ్రౌండ్ వున్న విద్యార్థులు కార్పొరేటు కళాశాలలకు పరుగెత్తకుండా వుండే అవకాశం వుంటుందని రామిరెడ్డి గారు చెప్పిన మాటతో నేను కూడా ఏకీభవిస్తూ ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను.

తరువాత మేనేజ్‌మెంట్ కోటా వుంది. దీనికి సంబంధం లేదని నేను అనుకుంటున్నాను. మేనేజ్‌మెంట్ కోటాకు కూడా మెరిట్‌లో అడ్మిషన్లు తీసుకోవాలని కోరుతున్నాను. మొన్న ఎడ్యుకేషన్ పాలసీ మీద మాట్లాడినపుడు కూడా నేను చెప్పడం జరిగింది. కన్వీనర్ కోటా క్రింద 25 శాతం సీట్లు భర్తీ అవుతాయి. మెడిసిన్‌లో వారు రూ.50000 కాని, రూ.60000 కాని కడతారు. అట్లాగే క్యాటగిరీ బి క్రింద రూ.2 లక్షల చిల్లర కడతారు. కాని క్యాటగిరీ సి క్రింద మేనేజ్‌మెంట్ కోటా సీట్లను భర్తీ చేసినపుడు లైఫ్ సైన్సెస్‌కు సంబంధించిన మెషినరీ అండ్ ఎక్విప్‌మెంట్ కాస్ట్ ఎక్కువయినందువల్ల కాలేజీలను నడపడం చాలా కష్టమవుతున్నది.

ప్రైవేటు అన్‌ఎయిడెడ్ కాలేజీలకు డబ్బులు కావాలి. కాబట్టి గవర్నమెంటే రూ.10 లక్షలను ఫిక్స్ చేసి, మెరిట్ మీదనే వారిని కూడా తీసుకుంటే బాగుంటుంది. క్యాటగిరీ సి క్రింద మేనేజ్‌మెంట్ కోటాలో meritorious students should be honored. డబ్బులు వుండే వారు పేరిస్ కాని, లండన్ కాని వెళ్లి చదువుకుంటాడు. ఇక్కడ మన సీట్లు భర్తీ అవుతాయి. Management quota category–C should be filled with

meritorious students on merit through EAMCET convener but not by the Management quota itself. క్యాటగిరీ బి క్రింద ఎట్లాగూ గవర్నమెంటే భర్తీ చేస్తున్నది. అట్లాగే సి క్యాటగిరీ క్రింద కూడా ప్రభుత్వమే భర్తీ చేస్తే బాగుంటుంది.

రూ.50000 కోట్లు భారతదేశానికి సంబంధించింది ఇతర దేశాలకు వెళ్లిపోతున్నది. ఇక కోటీశ్వరులు ఇతర దేశాలకు వెళ్లి చదువుకుంటే మనకు నష్టమేమున్నది ? బీద వారిలో అర్హత వున్న వారికి స్థానం కల్పించాలని కోరుకుంటున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, ఈ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. ఒక విద్యార్థి ఇంటర్మీడియట్ స్థాయికి వచ్చిన తరువాత రెండు సంవత్సరాల పాటు అహోరాత్రులు కష్టపడి శ్రద్ధాశక్తులతో చదువుకున్న తరువాత, పెట్టే ఎంసెట్ పరీక్షలో ఒక్క రోజులో అతని పెర్‌ఫార్మెన్స్ మీద అతని తెలివితేటలను అంచనా వేసి సీటు ఇవ్వడమనేది తప్పని నేను భావిస్తున్నాను.

ఈ రోజు ప్రభుత్వం చేసే ఆలోచన, ఇంటర్మీడియట్‌లో వున్న మార్కులను కూడా పరిగణనలోకి తీసుకుని, సీటివ్వడం పూర్తిగా సమంజసమైన విషయంగా నేను భావిస్తున్నాను. ఒకసారి క్రికెటర్ సచిన్ టెండూల్కర్‌ను అతను ఆడే ఆటను గురించి అడిగినపుడు, నేను ఎంత మంచి ఆటగాడినైనా, ఆ పర్టిక్యులర్ రోజున నేను ఏమి ఆడాను, ఎట్లా ఆడాను అనే దాని మీద నా పెర్ఫార్మెన్స్ ఆధారపడి వుంటుంది, ఆ రోజున నేను బాగా ఆడితే బాగా ఆడానంటారు, బాగా ఆడకపోతే ఆడలేదంటారు అని సమాధానం చెప్పడం జరిగింది.

కాబట్టి స్టూడెంట్ ఎంత బాగా చదువుకున్నా, ఎన్ని మార్కులు తెచ్చుకున్నా, ఎంసెట్ పరీక్ష వ్రాసే రోజున అతని మానసిక పరిస్థితి మీద కాని, ప్రశ్నలకు జవాబులు స్ఫురించడం మీద కాని ఆధారపడి వుంటుంది. కేవలం ఆ సమయంలో అతని జవాబులు చూసి అతని ప్రతిభను పరిగణనలోకి తీసుకోవడం కరెక్టు కాదని భావిస్తూ, ఇంటర్మీడియట్‌లో వెయిటేజ్ 25 శాతం కాకుండా 50 శాతం ఇచ్చినా తప్పు లేదని నేను మనవి చేసుకుంటున్నాను.

డా. పి.వి. రంగారావు (నామినేటెడ్) : అధ్యక్షా, దాదాపు 35 సంవత్సరాల క్రింద ఎంసెట్ విధానాన్ని ప్రవేశపెట్టడానికి నేను కూడా కారకుడిని. ఆ రోజులలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సిండికేట్ మెంబర్‌గా, విద్యార్థుల తరపున ఎన్నికయ్యాను.

అధ్యక్షా, ఈ విద్యా విధానంలో ఏ విశ్వవిద్యాలయంలోనూ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌కు కాని, సిండికేటుకు కాని, ఎన్నికలంటూ లేవు. అది అలా వుంచితే, ఈ ఎంసెట్ విధానం ఎందుకు వచ్చిందంటే, ఆ రోజులలో రెండు ఉద్యమాలు వచ్చాయి. ఆ ఉద్యమాల సందర్భంగా విద్యార్థి లోకంలో ఒక విచిత్రమైన పరిస్థితి వచ్చింది. మాస్ కాపీయింగ్ జరిగింది. పరీక్షా పత్రాలను దిద్దే వారు ఎవరిని పాస్ చేయాలి, ఎవరిని ఫెయిల్ చేయాలి అనే ఒక విచిత్రమైన ఆలోచన వచ్చింది. మాస్ కాపీయింగ్‌లో అందరి ఆన్సర్లు ఒకే రకంగా వుంటాయి కాబట్టి ఎవరిని పాస్ చేయాలి, ఎవరిని ఫెయిల్ చేయాలని సందిగ్ధంలో పడి, పరీక్షా విధానంలో లోపం వుందని భావించి బాగా ఆలోచించిన తరువాత ఎంసెట్ లాంటి పరీక్షా విధానాన్ని ప్రవేశపెట్టడానికి మేము కూడా దోహదమయ్యాము.

కాని మేము ఇచ్చిన రికమండేషన్లలో ఇంటర్మీడియట్ పరీక్షకు 50 శాతం వెయిట్, ఎంసెట్‌కు 50 శాతం వెయిట్ ఇవ్వాలని మేము ఏర్పాటు చేస్తే, ఆ 50 శాతం ఇంటర్మీడియట్ వెయిటేజ్‌ను మరచిపోయి, 100 శాతం ఎంసెట్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఆ తరువాత అనేక సభలలో చెప్పడం జరిగింది. ఇంటర్మీడియట్ మార్కులకు వెయిట్ లేకపోతే ఇక ఇంటర్మీడియట్ ఎందుకు, ఆ పరీక్షా విధానాన్ని మనం గుర్తించాలి, మొత్తం ఎంసెట్ పెట్టేస్తే మొత్తం వాతావరణమే మారిపోతుంది సమాజంలో అని చెప్పడం కూడా జరిగింది.

అనేక ప్రభుత్వాలు పట్టించుకోలేదు. హై కోర్టు ఆదేశాల మేరకు ఇటువంటి మంచి విధానాన్ని తీసుకొచ్చినందుకు చాలా సంతోషం . నా ఉద్దేశ్యంలో ఇంటర్మీడియట్‌కు 25 శాతం కాకుండా 50 శాతం ఇచ్చి వుంటే బాగుండేదని మనవి చేసుకుంటూ, మంచి అమెండ్‌మెంట్‌ను తీసుకొచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మ.3.00

శ్రీ కె.వి.వి. సత్యనారాయణ రాజు (తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి) : విద్యారంగంలో రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఒక చారిత్రక అంశం గత సంవత్సరం ఇంజనీరింగ్, అగ్రికల్చర్, మెడికల్, ఫార్మసీ, నర్సింగ్, ఎంబిఏ., ఎంసిఏ., విద్యార్థులకు బిసి,ఎస్‌సి,ఎస్‌టి, మైనారిటి, ఫిజికలీ హ్యాండిక్యాప్డ్ విద్యార్థులకు ఫీజు రీఇంబర్స్‌మెంట్ 2008వ విద్యా సంవత్సరంలో చారిత్రాత్మక అంశమయితే, ఈ సంవత్సరం లక్ష రూపాయలవరకూ ఆదాయం లోపల ఉన్న కుటుంబాల విద్యార్థినీ విద్యార్థులకు అంటే ఇబిసిలను ఇన్‌క్లూడ్ చేయడం చారిత్రాత్మక అంశంగా తెలియచేస్తున్నాను. ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ మార్క్సుని 25శాతం ఎంసెట్ వెటేజ్‌లో పెట్టడం ఒక మంచి ఉద్దేశ్యం. దీనిపై ఇంటర్మీడియట్ విద్యామండలిలో ఒక సమావేశం ఏర్పాటు చేశారు. ఫీజు రెగ్యులారిటి కమీషన్ కోసం రెకమెండ్ చేశారు. అటువంటి పరిస్థితిలో ఇక్కడ ఒక విషయం, పెద్దల దగ్గర మాట్లాడే అవకాశం కలిగినందుకు ఇంటర్మీడియట్ ఎగ్జామినేషన్ సిస్టం ఈ రోజు కార్పొరేట్ కళాశాలల్లో ఈ రాష్ట్రంలో నియంత్రణ కొనసాగిస్తున్నాయో, వారిని అదుపు చేయాలంటే, ప్రభుత్వ మంచి విధానం, ఈ ఆలోచన మంచి పరిణామంగా సంభవించాలంటే ఖచ్చితంగా జంబ్లింగ్ సిస్టం ఎస్ఎస్‌సిలో పెడుతున్నామో, ఆ జంబ్లింగ్ సిస్టం ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌కి ప్రాక్టికల్స్, థియరీ రెండిటికి ఖచ్చితంగా పక్క కళాశాలలకు పంపించి విద్యార్థుల మార్క్సు ఎవల్యూషన్ చేస్తే బాగుంటుంది. మొన్న కూడా శాసనమండలిలో ఒక సబ్జక్ట్ మీద ఎంసెట్‌లో ఏ, బి, క్యాటగిరి మీద ఎంసెట్ కన్వీనర్ ద్వారా ఏ క్యాటగిరిలో సీట్స్ భర్తీ చేస్తూన్నామో అన్ని స్కీమ్స్‌కి, ఎంబిఏ., ఎంసెట్ చేస్తున్నామో, అలాగే బి క్యాటగిరికి కూడా ప్రభుత్వం టేకప్ చేస్తే చాలా మంచి పరిణామాలు ఈ రాష్ట్రంలో ఉంటుందని ఈ బిల్లుని ఆల్‌రెడి ఇంటర్మీడియట్ ఎంసెట్ వేటేజ్ క్రింద పెడుతున్నారు. అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. 25 శాతం వచ్చే విద్యాసంవత్సరానికి 2011 నుండి 50 శాతం ఇంట్మీడియట్ మార్క్సు వేటేజ్ ఇవ్వాలని ప్రతిపాదిస్తూ ఈ బిల్లుని పూర్తిగా సమర్థిస్తూ నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీమతి పుల్లా పద్మావతి (అసెంబ్లి) : ఈ బిల్లుని పూర్తిగా సమర్థిస్తూ, పెద్దలు చెప్పినదానితో ఏకీభవిస్తున్నాను. మనం ఎంసెట్ ఎంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్నామో అందరికి తెలుసు. ప్రపంచంలో మన ఇంజనీర్స్, డాక్టర్స్‌కి మంచి పేరు ఉంది. అందరికి తెలుసు. 25 శాతం ఇప్పుడు వేటేజ్‌అని అన్నారు. ఇప్పుడున్న ఇంటర్మీడియట్ వ్యవస్థలో కార్పొరేట్ కాలేజ్‌లు ఎంత నియంతలుగా వ్యవహరిస్తున్నాయో అందరికి తెలుసు. 25 శాతం కేవలం రూరల్ విద్యార్థులకు సంబంధించినట్లుగా, ఈ బిల్లును విధంగా సవరించాలనికోరుతూ, ఈ బిల్లుని సమర్థిస్తూ ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం.వి. రమణా రావు : అధ్యక్షా, ఎంసెట్ ర్యాంకింగ్ విధానంలో ఇంటర్మీడియట్ మార్క్స్ వేటేజ్ ఇస్తూ ప్రవేశపెట్టిన ఈ బిల్లు గురించి గౌరవసభ్యులు అనేక మంది ముఖ్యంగా, విద్యా రంగం నుండి ఎన్నిక కాబడిన, ఆ రంగంలో ఉన్న పెద్దలు అనేక రకాల సలహాలు, సూచనలు ఇచ్చారు. ప్రధానంగా 2004లో ఈ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌కి సంబంధించి కార్పొరేట్ సెక్టార్ కాలేజ్‌ల ప్రాధాన్యత పెరిగిపోతూ ఇంటర్మీడియట్‌లో జాయిన్ అయిన ప్రతీ విద్యార్థి జాయిన్ అయిన మరుసటి రోజునుండే ఏ క్లాస్‌లో చేరామో ఆ క్లాసె ప్రాధాన్యతను తగ్గిస్తూ, చేరిన రెండు మూడు రోజుల నుండి రెండు సంవత్సరాల తరువాత జరగవలసిన ఈ ఎంసెట్ కౌన్సిలింగ్‌కి సంబంధించి ఆ రోజు నుండే క్లాసెస్‌లో ప్రెషర్ పెట్టే పరిస్థితి ఉంది. చేరడం, ఇంటర్మీడియట్‌లో చేరుతున్నారు. నామ్‌కేవాస్తే, ఏదో పరీక్ష వ్రాయడం, పాస్ అయ్యేవరకూ ప్రాధాన్యత ఇస్తున్నా మిగిలిన సంవత్సరం అంతా ముందు రానున్న ఎంసెట్‌కి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇంటర్మీడియట్ మనుగడ కాపాడాలి, ప్రాధాన్యత పెరగాలి, ఎంసెటే కాదు, బేసిక్‌గా ఒక విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తు పునాది ఇంటర్మీడియట్ విద్యారంగం మీద ఆధారపడి ఉంది. ఇక్కడ ఏదైనా పొరపాటు జరిగితే విద్యారంగంలో అనేక విధాలుగా నష్టపోయే పరిస్థితి ఉంది. ఈ పరిస్థితులను ప్రభుత్వం గుర్తించి ఆ నాడే విద్యారంగంలో ఎంతో అనుభవం గడించిన పెద్దలు ప్రొఫెసర్ దయారత్నం అప్పటికే వారు విసిగా ఉన్నారు. వారి అధ్యక్షతన ప్రొఫెసర్ శ్యాంసుందర్, ఎన్‌టిఆర్., యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్‌గా చేశారు. డా. ఐ.వి. సుబ్బారావుగారు, ఎన్‌జి రంగా అగ్రికల్చర్ యూనివర్సిటి వైస్ ఛాన్సిలర్‌గా చేశారు. వెంకారెడ్డిగారు డైరెక్టర్, స్కూల్ ఎడ్యుకేషన్‌గా చేశారు. సిస్టర్ రవెలా ఫ్రాన్సిస్ అందరితో ఒక కమిటి ఏర్పాటు చేసి ఇంటర్మీడియట్ విద్యలో వేటేజ్ మార్క్స్ ప్రవేశపెట్టాలంటే ఏ విధంగా ఆలోచన చేయాలి. టోటల్ ఇంటర్మీడియట్ విద్యారంగాన్ని స్ట్రెంగ్తెన్ చేస్తూ, ఎం సెట్ ర్యాంకింగ్‌తోబాటు ఇంటర్మీడియట్‌లో ప్రాధాన్యత పెంచాలనే ఉద్దేశ్యంతో ఆ రోజు ఆ కమిటి అనేక ప్రాంతాలలో పర్యటించి విద్యార్థులవైపు నుండి, విద్యారంగంలో అనుభవం ఉన్న పెద్దల వైపు నుండి వారి సలహాలు, సూచనలు తీసుకొని తప్పకుండా ఇంటర్మీడియట్‌లో కొంత వేటేజ్ సిస్టం ప్రవేశపెట్టాలని ప్రభుత్వపరంగా ఆ రోజు సదరు కమిటి నిర్ణయం చేయడం దాని ప్రకారంగా 25 శాతం వేటేజ్ ఎంసెట్‌లో ప్రవేశపెట్టాలని ప్రభుత్వానికి 2007లో ఈ రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. ఆ రోజు నుండి 2009-10లో ఎంసెట్ ర్యాంకింగ్ విధానంలో ఇంటర్మీడియట్ వేటేజ్ మార్క్స్ ఉంటాయి. 25 శాతం ఫిక్స్ చేశామని, రెండు సంవత్సరాల క్రింద విద్యార్థిలోకానికి తెలియచేయడం జరిగింది. దానికి అనుగుణంగా గడచిన రెండు సంవత్సరాలు ఇంటర్మీడియట్ వైపు నుండి ఎంసెట్ ర్యాంకింగ్ విధానంలో 25 శాతం కలుస్తున్నాయి. కాబట్టి తప్పకుండా కొంచెం ఇంటర్మీడియట్‌లో కష్టపడి పాస్ అయితే సరిపోదు, మంచి మార్క్స్ తెచ్చుకోవాలని, కొంత పర్సంటేజ్ ఆలోచనతో విద్యార్థులు కష్టపడి చదువుకునే పరిస్థితులు వచ్చాయి. దానిని దృష్టిలో పెట్టుకొని ఈ రోజు ప్రభుత్వం వేటేజ్ మార్క్స్ పెట్టాలని 25 శాతం ఈ సంవత్సరం నుండి కొనసాగించే విధానం ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బిల్లుకి సంబంధించి మాట్లాడిన పెద్దలు నాగేశ్వరరావుగారు గ్రామీణ వ్యవస్థలో ఉన్న ప్రభుత్వ సెక్టార్‌లో చేపడుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థుల స్థితిగతులు కార్పొరేట్ రంగంలో చదువుతున్న ఇంటర్మీడియట్‌లో చదువేవారి కాంపిటీషన్ చూస్తే, ప్రభుత్వ సెక్టార్, కార్పొరేట్ సెక్టార్ ఈ రెండు రంగాల్లో ఉన్న పోటీని దృష్టిలో పెట్టుకొని ఎక్కువ ప్రాధాన్యత కార్పొరేట్ విద్యాసంస్థలో చదివే విద్యార్థులకు లభించే పరిస్థితి ఉంది. ప్రభుత్వ సెక్టార్‌వరకూ ఇబ్బంది కలిగే పరిస్థితి ఉంది. ప్రభుత్వ సెక్టార్ గ్రామీణ ప్రాంతంలో చదివే విద్యార్థులకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి కాబట్టి దీనిని కొంతఆలోచన చేస్తే బాగుంటుందని సూచనలు చేయడం జరిగింది. దానితోబాటు కార్పొరేట్ సెక్టార్‌లో ఇంటర్మీడియట్ వేటేజ్ పెట్టడంపట్ల 25 శాతం కార్పొరేట్ సెక్టార్ కాలేజీలో కొంతవరకూ మిస్‌యూజ్ జరిగే అవకాశం ఉందని నాగేశ్వరరావు గారు అన్నారు. గౌరవసభ్యులు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో వేటేజ్ విధానం 25 శాతం వేటేజ్ ఇస్తూనే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు కొంత పర్సంటేజ్ అడిషనల్‌గా కలిపితే బాగుంటుందనే విధానం పరిశీలించాలని ఒక సూచన చేశారు. ఆ దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోంది. గౌరవసభ్యులు

మోహన్‌రెడ్డిగారుమాట్లాడుతూ, బిల్లు మంచిదే, దుర్వినియోగం కాకుండా చూడమనండిఅని మంచి సూచన చేయడం జరిగింది. వారితోబాటు సుబ్రహ్మణ్యం గారుమాట్లాడుతూ, గౌరవసభ్యులు గిడుగు రుద్రరాజు తెలియచేసినట్లుగా తమిళనాడులో ఎంసెట్ ఎంట్రన్స్‌కి సంబంధించి ఎంసెట్ లేకుండా ఇంటర్మీడియట్‌లో వచ్చిన మెరిట్ మార్క్స్ బేస్ చేసుకొని ఇంజనీరింగ్ సీట్లు ఎలా భర్తీ చేస్తున్నారో ఆ దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందాఅని అడి గారు.

మ.3.10

కర్నాటక రాష్ట్రంలో 50 శాతం వెయిటేజీ ఇస్తున్నారని గౌరవసభ్యులు రుద్రరాజు గారు వ్యక్తపరచిన దానికి భిన్నంగా తమిళనాడులో ఇంటర్మీడియట్ విద్యకు సంబంధించి దాదాపు 80 శాతం కాలేజీలు ప్రభుత్వ రంగంలో ఉంటే, ప్రయివేట్ రంగంలోని కార్పోరేట్ సెక్టార్‌కు మన రాష్ట్రంలో అత్యధిక ప్రాధాన్యం ఉంది కనుక అక్కడికి, ఇక్కడికి పరిస్థితుల్లో కొద్దిగా తేడాలున్నాయి కాబట్టి పరిశీలన చేయాల్సిందిగా గౌరవ సభ్యులు సుబ్రహ్మణ్యం గారు సూచించారు. దానితోపాటు , ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ విధానంలో ముఖ్యంగా ఎగ్జామినేషన్ విధానంలో చాలా లోటుపాట్లు ఉన్నాయి కాబట్టి ఆ లోటుపాట్లను సరిదిద్దాలని గౌరవ సభ్యులు కోరడం జరిగింది.

అధ్యక్షా, గౌరవ సభ్యులు డా. కె. నాగేశ్వర్ గారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యా విధానంలో కొన్ని స్టాండర్డ్సును పాటించాలని, విద్యా విధానంలో చాలా లోటుపాట్లున్నాయని, బేసిక్ యునిక్యు స్టాండర్డ్స్‌ను మెయిన్‌టేయిన్ చేయాలని సూచించడం జరిగింది. దానితోపాటు సర్వశ్రీ రామిరెడ్డి, సుధాకర రెడ్డి, చెంగల్‌రాయుడు, లక్ష్మీదుర్గేష్ ప్రసాద్, పి.వి. రంగారావు, శ్రీమతి పద్మావతి గార్లు ఇంకా అనేకమంది గౌరవ సభ్యులు ఇంటర్మీడియట్ విద్యా విధానంలో ఉన్నటువంటి లోటుపాట్లను గురించి మాట్లాడుతూ వెయిటేజీ విధానమనే మంచి విధానాన్ని ప్రవేశపెట్టారని ప్రశంసించారు. మరికొంతమంది గౌరవసభ్యులు మాట్లాడుతూ 50 శాతం వెయిటేజీ విధానాన్ని ప్రవేశపెడితే ఇంకా బాగుంటుంద నే సూచనను కూడా చేశారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొంటాము. గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు రాష్ట్రంలో పూర్వం నుండి వస్తున్నటువంటి విద్యా విధానంలో కొన్ని మార్పులు చేయాలనే ఉద్దేశంతో ఉన్నారు. ఇప్పటికే, కేంద్రప్రభుత్వం నియమించినటువంటి యశ్‌పాల్ కమిటీ ఇచ్చిన సూచనల మేరకు అలాగే, శ్యాం పిట్రోడ గారి అధ్యక్షత ఏర్పడినటువంటి నేషనల్ నాలెడ్జ్ కమీషన్ ఇచ్చిన సూచనలను మేరకు జాతీయస్థాయిలోనే విద్యా విధానంలో మార్పులు, చేర్పులు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బేసిక్‌గా ఇంటర్మీడియట్ నుండి డిగ్రీ, ఇంజనీరింగ్ విద్య వరకు అనేక మార్పులు, చేర్పులు చేయాలని విద్యా వేత్తలు ఇప్పటికే అనేక సలహాలు, సూచనలు చేయడం జరిగింది. యశ్‌పాల్ కమిటీ సూచనల మేరకు, రాష్ట్ర స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని మార్పులు చేయడానికి ఇప్పటికే ప్రభుత్వపరంగా కొన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయని గౌరవసభ్యులకు మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఇంకా గౌరవ సభ్యులు వ్యక్తపర చిన అభిప్రాయాలలో, ముఖ్యంగా 25 శాతం వెయిటేజీని ప్రవేశపెట్టడం వల్ల ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థినీ, విద్యార్థులు నష్టపోయే పరిస్థితులున్నాయని కామన్‌గా వెలిబుచ్చడం జరిగింది. ఈ విషయంలో ఎలాంటి అపోహలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. కష్టపడి చదివే ప్రతి విద్యార్థి కూడా గ్రామీణ ప్రాంతం కానివ్వండి, పట్టణ ప్రాంతం కానివ్వండి ఎవరికైనా ఈ వెయిటేజీ విధానం వల్ల మంచే జరుగుతుంది కాని చెడు జరగదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కార్పోరేట్ కాలేజీలు ఈ వెయిటేజీ విధానాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని గౌరవ సభ్యులు వ్యక్తపరచిన అభిప్రాయానికి వస్తే, కార్పోరేట్ సెక్టార్ కానివ్వండి, ప్రభుత్వ సెక్టార్ కానివ్వండి యూనిఫాం గా విద్యార్థి లోకానికి మేలు జరగాలనే ఆలోచనతో ప్రవేశపెట్టబడినటువంటి ఈ వెయిటేజీ విధానాన్ని అవసరాన్ని బట్టి, పరిస్థితులను బట్టి తగ్గించాలా పెంచాలా అనేది ప్రభుత్వం ఆలోచన చేస్తుందని

మనవి చేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్నటువంటి విద్యార్థినీ, విద్యార్థులకు ఈ 25 శాతం వెయిటేజీతో సంబంధం లేకుండా ర్యాంకింగ్ విధానంలో కొంత అదనంగా వెయిటేజీని ఇవ్వాలని కొంతమంది గౌరవసభ్యులు సూచనలు చేసిన దానికి, ఈ దిశగా ఇప్పటికే ఇతర రాష్ట్రాలలోని గ్రామీణ ప్రాంతాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు అదనంగా ఏమైనా వెయిటేజీ ఇచ్చే విధానం ఉందా అని పరిశీలన చేయవలసిందిగా గౌరవ ముఖ్యమంత్రి గారు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. త్వరలోనే ఇతర రాష్ట్రాలలోని గ్రామీణ ప్రాంతాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థుల యొక్క వెయిటేజీ విధానాన్ని పరిశీలన చేసి మన రాష్ట్ర విద్యార్థి లోకానికి మేలు జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఇంజనీరింగ్ విద్యా విధానంలో రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే కొన్ని మార్పులు తెచ్చింది. వెబ్ బేస్డ్ కౌన్సిల్ విధానాన్ని , ఎంసెట్‌లో 25 శాతం వెయిటేజీ విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా కొన్ని మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ఈ ప్రయత్నంలో భాగంగానే ఈ బిల్లును ఆమోదం కోసం గౌరవ సభలో ప్రవేశపెట్టడం జరిగిందని తెలియచేస్తూ, విద్యార్థి లోకం యొక్క భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టినటువంటి ఈ బిల్లును గౌరవసభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(ట్రెజరీబెంచెస్ నుండి హర్షధ్వానాలు)

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, కార్పోరేట్ కాలేజీలలో ప్రాక్టికల్స్‌లో జంబ్లింగ్ విధానం గురించి మంత్రి గారు చెప్పలేదు. జంబ్లింగ్ విధానం లేకపోవడం వల్ల కార్పోరేట్ కాలేజీ వాళ్లు ప్రాక్టికల్స్‌లో నూటికి నూరు దొంగ మార్కులు వేసుకుంటున్నారు కాబట్టి దీనిని నివారించడానికి జంబ్లింగ్ విధానం ప్రవేశపెడతారా అని అడుగుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, ఈ బిల్లు సీరియస్ అకడమిక్ విధానం గురించి సభ ఆమోదం కోసం పెట్టారు. రాష్ట్రంలో శాసనసభ ఉన్నా కూడా ఇలాంటి బిల్లుల మీద చాలా లోతుగా పునరాలోచన చేసేందుకే శాసనమండలిని పెట్టారు. త్వరత్వరగా బిల్లులను ఆమోదించి పంపియడానికి కాదు కదా మీరు ఈ సభను తీసుకువచ్చింది? ఈ బిల్లు వల్ల లాభాలున్నాయి, నష్టాలున్నాయి కాబట్టి మంత్రి గారిని అడిగేది ఏమిటంటే, ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రసిద్ధి గాంచిన ఎంఐటి లో ఎంట్రన్స్ విధానం ఎందుకుంది? అలానే, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)లో ప్లస్ 2 విధానం కాకుండా ఎంట్రన్స్ ఎందుకు పెట్టారు? బిట్స్ పిలానీ వాళ్లు గతంలో ఇంటర్‌లో వచ్చిన మార్కుల ప్రాతిపదికగా మెరిట్‌లో వచ్చిన వాళ్లకు సీట్లు ఇచ్చేవాళ్లు. ఇప్పుడు వాళ్లు కూడా బిట్‌శాట్ అని ఎందుకు పెట్టారు? యశ్‌పాల్ కమిటీ రిపోర్టులో ఏ పేజీలో ఎంట్రన్స్ విధానం గురించి చెప్పారు? నేషనల్ నాలెడ్జ్ కమీషన్ రిపోర్టులో ఏ పేజీలో ఈ వెయిటేజీ / ఎంట్రన్స్ విధానం గురించి వివరించారో తెలియచేయండి. మేము కూడా ఇది అన్-సైంటిఫిక్ ఎంట్రన్స్ విధానమని అంటున్నాం కాని ఈ రోజున ఇంటర్మీడియట్ ఎగ్జామినేషన్‌ను యూనిఫాం గా నిర్వహించలేని పరిస్థితి ఉంది కాబట్టి ఎంసెట్ అనేది ఏదో ఒక రూపంలో స్టాండర్డైజేషన్ తెస్తుంది. దీనిలో కొన్ని లోపాలున్నాయి కాదనడం లేదు. లక్షల మంది విద్యార్థుల జీవితాలకు సంబంధించిన అంశం కాబట్టి దీని మీద లోతుగా అధ్యయనం చేయవలసి ఉన్నందున బిల్లును డిఫర్ చేయాలని ప్రతిపాదిస్తున్నాను. బిల్లును మరింత లోతుగా పరిశీలన చేసేందుకు వీలుగా కొంతమంది నిపుణులతో అధ్యయనం చేయించిన తరువాత సభలో తిరిగి లోతుగా చర్చించడానికి ప్రవేశపెట్టాలని నేను ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ పి. సుధాకర రెడ్డి : అధ్యక్షా, నేను ఇంతకు ముందే చెప్పినట్లు డా. కె. నాగేశ్వర్ గారి అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాం. తొందరపడి ఈ బిల్లును ఆమోదించడానికి వీలు లేదు. ఎందుకంటె, ఇది చాలా క్రూషియల్ అంశం. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలకు సంబంధించిన అంశం. ఈరోజు ఎన్నో విద్యా సంస్థలు ఎంసెట్ ర్యాంక్ ప్రాతిపదిక మీదే సీట్లు కేటాయిస్తున్నాయి. ఎంసెట్ ర్యాంకు ప్రాతిపదికపైననే మన పిల్లలందరిని పెద్ద పెద్ద ఇనిస్టిట్యూషన్లలో చేర్పిస్తున్నాం. అది కాదని, ఇప్పుడు ఎంసెట్‌లో 25 శాతం వెయిటేజీ విధానాన్ని ప్రవేశపెట్టారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు సరైన విద్యా అవకాశాలు కాని, సరైన కళాశాలలు కాని, సరైనా పరీక్షలను కాని నిర్వహించలేనప్పుడు ఇప్పటికిప్పుడు బిల్లును తీసుకువచ్చి చట్టం తీసుకువస్తామంటే ఎంతవరకు సమంజసం? కాబట్టి దీని మీద క్షుణ్ణంగా అధ్యయనం చేసేంతవరకు ఈ బిల్లును ఆమోదించడానికి వీలులేదని, వాయిదా వేయవలసిందిగా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం.వి. రమణారావు : అధ్యక్షా, ఇప్పటికే అడ్మిషన్ల ప్రక్రియ మొదలైంది.

(ప్రతిపక్ష సభ్యుల అంతరాయం)

శ్రీ పి. సుధాకర రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు అడ్మిషన్లు జరుగుతున్నాయంటున్నారు. చట్టం లేకుండా అడ్మిషన్ల ప్రక్రియను ఎట్లా ప్రారంభించారు? అడ్మిషన్ల ప్రక్రియ మొదలైన తరువాత బిల్లును ఆమోదం కోసం తెచ్చారు. కోర్టు మొట్టికాయ కొడితే కాని ప్రభుత్వానికి ఆనలేదు. ఇది చాలా అన్యాయం.

(ప్రతిపక్ష సభ్యుల అంతరాయం)

మిస్టర్ చైర్మన్ : సుధాకర రెడ్డి గారూ, దయచేసి కూర్చోండి.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, అడ్మిషన్లు అయిపోతే బిల్లు పెట్టేవారు కాదు.

MR. CHAIRMAN: Nageshwr Garu, you have said it. There are other Members, who want to seek their clarifications. Please take your seat. ఒకచోట ఆమోదం పొందింది. మరొకచోట ఆమోదం పొందవలసి ఉంది.

శ్రీ జూపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, ఎంసెట్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు కూడా చాలా చక్కగా ఇంజనీరింగ్‌లో చేరడానికి అర్హత సాధిస్తూ ఇంజనీరింగ్ పట్టా పుచ్చుకుంటున్నారు. అయితే ఇప్పుడు ప్రవేశపెట్టే 25 శాతం వెయిటేజీ విధానం వల్ల, గ్రామీణ ప్రాంతాల్లో తెలుగు మీడియంలో చదువుకొంటున్నటువంటి విద్యార్థులు, హాస్టళ్లలో నివసించే విద్యార్థులు చాలా నష్టపోతారు. కార్పోరేట్ కాలేజీలలో ఉన్నటువంటి విద్యా విధానం వల్ల మార్క్స్ కాపీయింగ్‌తో వచ్చే పెర్సెంటేజీతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు పోటీ పడలేరు. ఏపీపీఎస్సీ నిర్వహిస్తోన్న గ్రూప్-1 ప్రిలిమనరీ ఎగ్జామినేషన్‌కు కూడా వెయిటేజ్ మార్కులు ఉండవు. అదే విధంగా, ఇంటర్మీడియట్ తరువాత చేసే ఐఐటీకి కాని, యూపీఎస్సీ నిర్వహించే సివిల్స్‌కు సంబంధించి ప్రిలిమనరీ ఎగ్జామ్స్‌లో వెయిటేజీ విధానమనేది లేదు కాబట్టి ఈ 25 శాతం వెయిటేజీ విధానాన్ని ప్రక్కన పెట్టవలసిందిగా కోరుతున్నాను. గౌరవ సభ్యులు డా. నాగేశ్వర్ గారు చెప్పినట్లు, పెద్ద పెద్ద విద్యా సంస్థలు చాలా సవరణలు జరిగిన తరువాత కంప్యూటరైజేషన్ ద్వారా ఎంట్రన్స్‌ను నిర్వహించి వచ్చిన ర్యాకింగ్ ఆధారంతో ఇంజనీరింగ్‌లో ప్రవేశాలు

కల్పిస్తున్నాయి కాబట్టి ప్రభుత్వం కూడా ఎంసెట్‌ను యధావిధిగా జరిపితే గ్రామీణ ప్రాంత విద్యార్థులకే కాక పట్టణ ప్రాంత విద్యార్థులకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని తెలియచేస్తున్నాను.

మ.3.20

ఎంసెట్ యధావిధిగా ఉండగలిగితే గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి విద్యార్థులు, అలాగే పట్టణ ప్రాంతాలలో అంతకుముందు సరిగ్గా చదవనటువంటి విద్యార్థులు కూడా ఎంసెట్‌లో ప్రూవ్ చేసుకునే అవకాశముంటుంది. కార్పొరేట్ కళాశాలలో కొన్నిచోట్ల విద్యార్థులు ప్రాక్టికల్స్‌కు హాజరవకుండానే పాస్ చేసే విధానం ఉంటోంది. కాబట్టి దీనిని తిరిగి ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఉన్నది. విద్యార్థిలోకం విజృంభించి స్ట్రైక్‌లకు వెళ్లి ధర్నాలు చేస్తేనే మనం మార్చుకునేటట్లు కాకుండా ఈ సభలో మేధావుల సూచించిన విధంగా ఈ బిల్లులో కొన్ని సవరణలు చేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : వెయిటేజి ఖచ్చితంగా ఉండాలి అనేది నా భావన. పర్టిక్యులర్ రోజున విద్యార్థికి జ్వరం వస్తే పరీక్ష రాయలేకపోతాడు......

MR. CHAIRMAN : Don't repeat what you have said already.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్: అధ్యక్షా, మాట్లాడడానికి అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు. శాసన సభ, శాసనమండలి చట్టసభలు. చట్టాలు చేసేటప్పుడు మనకు ఆదుర్దా ఎందుకు, anxiety ఎందుకు? చట్టాలమీద చర్చకు తావులేకుండా ఉదయం బిల్లు పెట్టి సాయంత్రం పాస్‌చేసే సాంప్రదాయం ఏమిటి? మాకు స్టడీ చేయడానికి అవకాశమివ్వాలి. పబ్లిక్‌లో హ్యూ అండ్ క్రై ఉన్నది. ఈ చట్టంమీద వ్యతిరేకత ఉంది. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాలి. అంత ఆదుర్దాగా ఈ చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఏమిటి? దీనిపై చర్చించడానికి సభ్యులకు అవకాశం ఇవ్వాలి. ఉదయం బిల్లు పెట్టి సాయంత్రం పాసు చేసుకోవడానికి చట్టసభలు ఎందుకు?

శ్రీ ఎం.వి. రమణారావు : అధ్యక్షా, వెయిటేజ్ విధానం ప్రవేశపెట్టడం వల్ల విద్యార్థులకు నష్టం కలుగుతుందిని, మరీ ముఖ్యగ్గా గ్రామీణ విద్యార్థులు నష్టపోతారని, కార్పొరేట్ సెక్టారులో ఉన్న విద్యార్థులకు మేలు జరుగుతుందనే అభిప్రాయాన్ని కొందరు సభ్యులు వెలిబుచ్చారు. ఇది ఇప్పటికిప్పుడు ప్రవేశపెట్టిన బిల్లు కాదు. రాష్ట్రంలో రానున్న రోజులలో ఇంటర్మీడియట్ విద్యావ్యవస్థ యొక్క మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉన్నదని, కార్పొరేట్ సెక్టార్ యొక్క కాంపిటీషన్ వల్ల ఇంటర్మీడియట్ విద్యావిధానాన్ని తప్పనిసరిగా స్ట్రెంగ్తెన్ చెయ్యాలి అనే ఆలోచనతో 2004వ సంవత్సరంలో ఒక కమిటీని ఫామ్ చెయ్యడం జరిగింది. రాష్ట్రం మొత్తం మీద విద్యారంగంలో ఎంతో అనుభవం ఉన్న పెద్దలతో కమిటీని ఏర్పాటుచేసి, అన్ని ప్రాంతాలను పర్యటించి విద్యార్థులనుండి, ఉపాధ్యాయులనుండి సలహాలు, సూచనల మేరకు ఎంసెట్‌లో వెయిటేజి మార్కుల విధానాన్ని ప్రవేశపెట్టడానికి రూపకల్పన చేయడం జరిగింది. 2007వ సంవత్సరంలో ఈ కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి 25% వెయిటేజీ మార్కులను ప్రవేశపెట్టడం కొరకు నివేదికను సమర్పించినది. 2009-10 విద్యాసంవత్సరం నుండి ఎంసెట్ కౌన్సిలింగ్‌కు హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులకు ఇంటర్మీడియట్‌నుండి 25% వెయిటేజి మార్కులు ఇవ్వడం జరుగుతుందనే నిర్ణయం 2007లోనే తీసుకోవడం జరిగిందని గౌరవ సభ్యులకు మరొకసారి మనవి చేస్తున్నాను. ఇది ఇప్పటికిప్పుడు ఆలోచన చేసినది కాదు. గౌరవ సభ్యులు శ్రీ డి. రామిరెడ్డిగారు ఇంటర్మీడియట్ పరీక్షా విధానంలో జంబ్లింగ్ సిస్టమ్ ప్రవేశపెట్టాలని తెలియచేశారు. వాస్తవంగా కొన్ని ప్రైవేటు కోర్సులకు సబంధించి కొన్ని

కాలేజీలలో పదవ తరగతి వరకు జంబ్లింగ్ విధానం వల్ల మాల్ ప్రాక్టీసెస్ అదుపులో ఉన్నట్లు మనకు అనుభవపూర్వకంగా తెలిసింది. అదేవిధంగా గౌరవసభ్యులు చేసిన సూచన చాలా మంచిది. రాబోయే రోజులలో ఇంటర్మీడియట్ పరీక్షా విధానంలో జంబ్లింగ్ సిస్టమ్ ప్రవేశపెట్టడానికి ప్రభుత్వ పరంగా పరిశీలన చేస్తామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. డా. కె. నాగేశ్వర్ మాట్లాడినట్లు, ఎంసెట్, ఇంటర్ వెయిటేజి మార్కుల గురించి యస్పాల్ కమిటీ, నాలెడ్జ్ కమిటీలలో ఏ పేజీలో చెప్పారో చూపించమని అన్నారు. ఫలానా పేజీ, ఫలానా లైనులో వారు చెప్పారని నేను అనలేదు. జాతీయస్థాయిలో విద్యారంగంలో కొన్ని మార్పులు చేయాలనే ఆలోచనతో ఆయా కమిటీలవారు అనేక రకాల సలహాలు సూచనలు చేశారు కాబట్టి ప్రభుత్వపరంగా వాటిని పరిగణనలోకి తీసుకొని మన రాష్ట్ర పరిధిలో ఉన్నటువంటి నిబంధనలకు అనుగుణంగా అడ్మినిస్ట్రేటివ్ లాప్సెస్‌ను ప్రక్షాళన చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఆ దిశగా పరిశీలన చేస్తోందని నేను తెలియచేశాను. గౌరవసభ్యులు సుధాకర్‌రెడ్డి గారు మాట్లాడుతూ ఈ బిల్లు ప్రవేశపెట్టడం వల్ల చాలా నష్టం జరుగుతుంది, దీనిని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, ఇప్పటికిప్పుడు బిల్లు ప్రవేశపెడితే కుదిరే విషయం కాదని అన్నారు. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా ఈ విషయంపై 2007లోనే ప్రభుత్వం పరిశీలన చేసి ఒక నిర్ణయానికి వచ్చిందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. సభ్యులు శ్రీ జూపూడి ప్రభాకరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు, మరీముఖ్యంగా తెలుగుమీడియంలో చదువుకున్న పిల్లలు కార్పొరేట్‌సెక్టార్‌లో చదువుతున్న పిల్లలతో పోటీ పడలేరు కాబట్టి, వారు నష్టపోయే పరిస్థితి ఉందని అన్నారు. కానీ, వెయిటేజీ మార్కులు ప్రవేశపెట్టడంవల్ల ఎవరూ నష్టపోయే పరిస్థితి లేదు. ఈ ప్రభుత్వం విద్యారంగానికి సంబంధించి విద్యార్థి లోకానికి సంబంధించి మంచి నిర్ణయాలు తీసుకుంటుందని, వారి భవిష్యత్తు పునాదులు సక్రమంగా నిర్మించడానికి ఈ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందడుగు వేస్తుందని తెలియచేస్తున్నాను. అదేవిధంగా గౌరవసభ్యులు సూచించిన సలహాలను పరిగణనలోకి తీసుకుని పరిశీలిస్తామని మనవి చేస్తూ, ఇందులో ఏమైనా మార్పులు చేర్పులు చేయవలసి ఉంటే ప్రభుత్వ పరంగా ఆలోచన చేసి ఆ విధమైననిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలియచేస్తూ ఈబిల్లును unanimous గా అంగీకరిస్తారని ఆశిస్తున్నాను.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, చట్టాన్ని ప్రభుత్వం మారుస్తుందా అని మంత్రిగారిని అడుగుతున్నాను. (మైక్ లేదు)

MR. CHAIRMAN: You cannot argue like this. The House will decide it. Please take your seat.

శ్రీ ఎం.వి. రమణారావు : మారుస్తామని అనలేదు, పరిశీలన చేస్తామని చెబుతున్నాము.

శ్రీ బి. మోహన్‌రెడ్డి : మంత్రిగారి వాదనతో ఏకీభవిస్తున్నాను. మంత్రిగారికి ఒకటే సూచన. జంబ్లింగ్ విధానం కన్నా 25% వెయిటేజ్ మార్కులు ఇస్తున్నప్పుడు కార్పొరేట్ కాలేజీలలో సెంటర్లు పెట్టకండి. దానివల్ల ఎంతో నష్టం జరుగుతున్నది. ఈ విషయంలో మేము మునిగితేలాము. అందుకని నేను మంత్రిగారికి చెప్పేదేమంటే కొన్ని ప్రభుత్వ కాలేజీలకు ప్రహరీ గోడలు లేవు, వాటిని కట్టించండి, పరీక్షలు పెట్టడానికి అనుకూలంగా ప్రభుత్వ కళాశాలలను తయారు చేయించండి. ఆ విధంగా చేస్తే ఈ బిల్లు సక్సెస్ అవుతుంది, విద్యార్థులకు న్యాయం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

(గౌరవ సభ్యులు డా. కె. నాగేశ్వర్ వైపునుండి అంతరాయం)

MR. CHAIRMAN: Nageshwar Garu, what for you are arguing? The Hon'ble Minister has already replied to it. What more do you want?

Now, the question is:

"That the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) (Amendment) Bill, 2009 (As passed by A.P. Legislative Assembly) be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**Clauses 2, 3 and Clause 1, Enacting Formula and Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clause 2, 3 and Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and the Clauses 2, 3 and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI M.V. RAMANA RAO: Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) (Amendment) Bill, 2009 (As passed by A.P. Legislative Assembly) be passed."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) (Amendment) Bill, 2009 (As passed by A.P. Legislative Assembly) be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

**iii) 2009, ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల (వ్యవసాయ కమతాలపై గరిష్ఠ పరిమితి) (సవరణ) బిల్లు**

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

SRI D. PRASADA RAO (MINISTER FOR REVENUE) : Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Amendment) Bill, 2009 (As passed by the A.P. Legislative Assembly) be taken into consideration."

MR. CHAIRMAN: Motion moved. Now, the Minister for Revenue may explain the salient features of the Bill.

మ. 3.30

శ్రీ డి. ప్రసాదరావు :- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో 1973లో Agricultural holdings మీద ఒక సీలింగ్ చట్టం వచ్చింది. ఆ చట్టంలో సరెండర్ చేసిన surplus lands ఉపయోగించుకోవడానికి చట్టంలో కొన్ని అవకాశాలున్నాయి. రాష్ట్రంలో మారినటువంటి పరిస్థితుల నేపథ్యంలో పరిశ్రమలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులు, పరిశ్రమలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించే పరిస్థితి నేడు వచ్చింది. ఇలాంటి సందర్భాలలో భూములు కేటాయించినప్పుడు ఆ ప్రయోజనాల కోసం సీలింగ్ లాండ్స్‌ని ఉపయోగించడానికి ఈ చట్టంలో clause-3ని, sub-section (6), Section 14 క్రింద ఒక చిన్న ప్రొవిజన్ చేర్చడం జరిగింది. దీని ద్వారా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు, పరిశ్రమలకు ఇతరత్రా పబ్లిక్ ప్రయోజనాల కోసం సర్‌ప్లస్‌భూమిని ఇవ్వవలసి వచ్చినప్పుడు ఈ అమెండ్‌మెంట్ ద్వారా అవకాశం ఏర్పడుతుంది. ఇది రాష్ట్ర విశాల ప్రయోజనాల కోసం చేసినటువంటి చిన్న మార్పు. దీనిని సభ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను. చాలామంది ఇది భూములు అమ్మే కార్యక్రమం అనుకుంటున్నారు. దయచేసి అదేమి కాదు. ఉదాహరణకు ఒక గ్రామీణ ప్రాంతంలో పర్టిక్యులర్ ప్రాజెక్టు కోసం సుమారు 500 ఎకరాలో, 600 ఎకరాలో ఇవ్వవలసి వచ్చిందనుకుంటే వీటి మధ్యలో చిన్న చిన్న సర్‌ప్లస్ లాండ్ ఉంటే ఇంతవరకు మనం లీజ్ తప్ప ఈ చట్టంలో alienable rights ఇవ్వడానికి లేదు. ఈ రైట్స్ ఇస్తేనే తప్ప financial institution investors అప్పు ఇచ్చేటటువంటి పరిస్థితి లేదు. అప్పు ఇస్తే తప్ప ఇటువంటి ఇండస్ట్రీస్, వచ్చేటటువంటి పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో క్లాజ్-3ని, సబ్ సెక్షన్ 6 లో సెక్షన్ 14లో 1973 చట్టానికి ఈ అమెండ్‌మెంట్ 2009వ సంవత్సరంలో తీసుకురావడం జరిగింది.

శ్రీ పాలడుగు వెంకట్రావు :- అధ్యక్షా, సీలింగ్ యాక్ట్ ప్రకారం సర్‌ప్లస్ లాండ్ గవర్నమెంట్ ఎప్పుడైనా తీసుకోవచ్చు. అభ్యంతరం పెట్టే మనిషిగానీ, చట్టంగానీ లేవు. ఈ చట్టానికి సంబంధించి ఈ అమెండ్‌మెంట్ అవసరం దేనికి వచ్చింది ఒక చిన్న బిట్ మధ్యలో ఉంటే అది ఎలాగూ గవర్నమెంట్ తీసుకుంది. మీకు ఏ విధంగా అభ్యంతరం వస్తుంది. దానివలన మీకు అభ్యంతరం రాదు. దీనిలో విశాల ప్రయోజనం అన్నారు. ఈ చట్టంలోని పర్పస్ ఏమిటో నాకు అర్థం కాలేదు. నా పర్సనల్ అభిప్రాయాలు కొన్ని ఉన్నాయి. ఉదాహరణకు ఒక వ్యక్తి లాండ్‌కి సంబంధించిన విషయంపై అక్కడ నేను ఒక ఫ్యాక్టరీ పెట్టదలచుకుంటే ఆ లాండ్ సీలింగ్ కావలసి వచ్చింది. గత 30 సంవత్సరములలో దీనికి సంబంధించింది ఏమీ జరగలేదు. కొంతకాలం తరువాత అతను ఆ స్థలాన్ని ఎకరం రూ.2లక్షల చొప్పున సుమారు 100 ఎకరాలు అమ్మేశాడు. రెండు లక్షలకు కొన్న పెద్ద మనిషి దానిని తిరిగి రూ.10లక్షలకు మరొకరికి అమ్మడానికి ప్రయత్నించాడు. ఆ స్థలం కొనబోయే వ్యక్తి నా దగ్గరకి వచ్చి దానిని కొనవచ్చా అని అడిగారు. అందుకు నేను నాకు తెలిసి ఈ చట్టం అడ్డు వస్తుంది, మీరు కొనలేరని చెప్పాను. ఆయన నన్ను కాదని ఆంధ్ర రాష్ట్రంలో పెద్ద పెద్ద వాళ్ళందరి చుట్టూ తిరిగారు. చివరకు నేను చెప్పిందే కరెక్టయి ఆ స్థలం కొనడం అనవసరం అనుకుని తిరిగి కోట్ల రూపాయల డబ్బు హోల్డింగ్ పర్పస్ క్రింద చూపించి వెనక్కి తీసుకున్నాడు. ఇప్పుడు ఆ లాండ్ గవర్నమెంట్‌కు ఉంటుందా, లేకపోతే హోల్డింగ్‌కు వెడుతుందా! అంతకు ముందు చేసిన చట్టం ఏదైతే ఉందో దానిలో ఏ రకమైన అమెండ్‌మెంట్స్ రావలసినటువంటి అవసరం నాకు కనపడడం లేదు. ఇందులో ఏ రకంగానూ గవర్నమెంట్‌కి అడ్డొచ్చే క్లాజ్ లేనే లేదు. ప్రైవేటుగా వచ్చే అవసరం ఏమి ఉందో నాకు అర్థం కాలేదు. ఇప్పటికే సుమారు రెండు లక్షల ఎకరాలు సీలింగ్ లాండ్ రావాలని చెప్పారు. దానిని తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. అలాంటప్పుడు ఈ క్లాజ్ ఎవరికి ఉపయోగపడుతుంది? నాకు తెలిసినంతవరకు గవర్నమెంట్‌కు ఏ విధంగా ఈ క్లాజ్ ఉపయోగపడుతుందో చెప్పవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు :- అధ్యక్షా, ఈ బిల్లు గతంలో ఇదివరకు రూరల్ ఏరియాలకు సంబంధించినటువంటి లాండ్ సీలింగ్ గురించి చర్చకు వచ్చింది. అప్పుడు మేము అర్బన్ ప్రయోజనాల కోసం అబ్జక్ట్ చేయడం జరిగింది. ఇప్పుడు స్టేట్ అంతా విస్తరిస్తోంది. శ్రీ వెంకటరావు వంటి పెద్దలతో రెవెన్యూ మంత్రిగారు కూర్చుంటే ఈ బిల్లు తెచ్చి ఉండేవారు కాదు. Basically, this is a ceiling on Agricultural holdings. ఎవరికైతే వ్యవసాయ భూములు సర్‌ప్లస్‌గా ఉంటాయో, వారి భూముల వినియోగం ఎలా చెయ్యాలనేదానిమీద పెట్టినటువంటి బిల్లు. ఆ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీ పి.వి.నరసింహారావుగారి హయాంలో దీనిని తీసుకువచ్చి రాష్ట్ర రైతుల తాలూకు ప్రయోజనాల కోసం దీనిని పెట్టడం జరిగింది. వ్యవసాయం నిమిత్తం దీనిని వాడాలి. అది రైతుల స్వంత ప్రయోజనాల కోసం వాడుకోవచ్చునేటటువంటిది బేసికల్ ఆబ్జెక్ట్. ఈరోజు the intention of the legislation is being defeated. ఈ బిల్లు వలన వ్యవసాయ భూములు పూర్తిగా అంతరించిపోయేటటువంటి పరిస్థితి ఉంది. రెండవది అమ్ముకునే హక్కు ప్రభుత్వం తీసుకుంటోంది. ప్రజా ప్రయోజనాల కోసం మీరు ఏదన్నా దానిని ఉపయోగించుకోవాలనుకుంటే, ఉపయోగించుకునే హక్కు ప్రభుత్వానికి ఎలాగూ ఉంది. కానీ దానిని అమ్ముకునే హక్కు ఇంతవరకూ లేదు. ఈ బిల్లు ద్వారా దానిని అమ్మడానికి కావలసిన హక్కుని ప్రభుత్వం వారు పొందుతున్నారు. దీనిని మేము వ్యతిరేకిస్తున్నాం.

మ.3.40

ఇప్పటికే వ్యవసాయ భూములు రాష్ట్రంలో అంతరించిపోతున్నాయనేది మా తాలూకు ఆవేదన. మళ్లీ ఈ బిల్లును తీసుకుని రావడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ మిగులు భూముల్ని కూడా అమ్ముకునేందుకు చేస్తున్న ఈ ప్రయత్నాన్ని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. కాబట్టి ఈ బిల్లును వెనక్కి తీసుకోవలసిందిగా మేము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

శ్రీ జల్లి విల్సన్ : అధ్యక్షా, ఈ సవరణ అనేది భూసంస్కరణల చట్టం యొక్క స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం. దీన్ని మేము వ్యతిరేకించడం జరుగుతోంది. ఒక విషయం చెప్పాలి. భూసంస్కరణల చట్టానికి త్యాగాలతో కూడిన చరిత్ర ఉంది. ఆనాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీగారి మద్ధతుతో మన రాష్ట్రంలో పి.వి. నరసింహారావుగారు ముఖ్యమంత్రిగా ఉండి భూసంస్కరణల చట్టాన్ని తీసుకుని వచ్చారు. 1973 సంవత్సరంలో ఆ చట్టాన్ని తీసుకుని వచ్చినా, 1975 సంవత్సరం నుండి దాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నారు. అయితే ఈ చట్టం ద్వారా వచ్చినటువంటి భూముల్ని సాగుభూముల కోసం కాని, ఇళ్ల స్థలాల కోసం పంపిణీ చేయడం కోసం కాని, ఇతర సామాజిక అవసరాలకు మాత్రమే కేటాయించాలని ఆ చట్టంలో ఉంది. కాని అలాంటి స్ఫూర్తిని కాదని చెప్పి, ఇప్పుడు ఈ సవరణ బిల్లు ద్వారా వ్యవసాయ మిగులు భూముల్ని కూడా అమ్ముకోవడం అనేది సరైంది కాదు. దీని వల్ల మన రాష్ట్రంలో పారిశ్రామిక వేత్తలకు, భూస్వాములకు తలుపులు మళ్లా బార్లా తెరిచినట్లవుతుంది. ఇంకా రెండు మూడు నెలల్లో వివిధ కోర్టుల్లో ఉన్న కేసులు పరిష్కారం అయిన తర్వాత మరో రెండు లక్షల ఎకరాలు బయటకు రాబోతున్నది. ఈ రెండు లక్షల ఎకరాలు మీద వీళ్లందర్నీ కన్ను ఉంది. రకరకాలుగా ఈ భూమిని కొనుగోలు చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. మనం రెండవ భూసంస్కరణల చట్టంగా చెప్పుకుంటున్న కోనేరు రంగారావు కమిటీలో కూడా ఈ విధంగా భూములు అమ్మాలని ఎక్కడా తమ నివేదికలో చెప్పలేదు. ఈ రాష్ట్రంలో బ్రహ్మాండంగా 40, 50 లక్షల ఎకరాల భూమి ఉంది, పేద వాళ్లు ఉన్నారు, ప్రతి కుటుంబానికి ఒక ఎకరం చొప్పున ఇవ్వొచ్చుని ఆ రిపోర్టులో చెప్పడం జరిగింది. అలాంటి సిఫార్సులను ఆమోదిస్తామని, అమలుచేస్తామని ప్రభుత్వం చెపుతోంది. కాబట్టి ఈ తరుణంలో ఇటువంటి సవరణ బిల్లును తీసుకుని రావడం సరైంది కాదు. మేము దీన్ని తప్పకుండా వ్యతిరేకించడం జరుగుతుంది. మరొక ప్రమాదం ఏమిటంటే, చట్టానికి ఇప్పుడు అంటే 2009

సంవత్సరంలో సవరణ తీసుకుని వస్తూ, 2004 సంవత్సరం నుండి అది అమల్లోకి వస్తుందని ఇందులో చెప్పడం జరిగింది. అంటే ఇంకొక అయిదేళ్లు వెనక్కి వెళ్లి అప్పటి నుండి అమల్లోకి తీసుకుని రావడం అంటే ఎవరి ప్రయోజనాల్ని కాపాడటం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా చేస్తోంది? ఈ బిల్లును సిపిఐ పార్టీ పరంగా వ్యతిరేకిస్తున్నాం. బిల్లును ఉపసంహరించుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : మిత్రులు చాలా విషయాలు చెప్పారు. భూసంస్కరణల చట్టం తేవడంలోని ప్రధాన ఉద్దేశ్యం ఎక్కువ పొలం కొంత మంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా, పెద్దల యొక్క పొలాల్ని అవసరమైనటువంటి పేదలకు ఇవ్వాలని. అదనంగా వచ్చిన పొలాల్ని ఇంతవరకు అటువంటి ప్రయోజనాల కోసం అంటే పేద వాళ్లకు ఇళ్ల స్థలాల కోసం ఇవ్వడం, లేకపోతే భూమి లేని వారికి భూమిని పంచాలనే ఉద్దేశ్యంతో ఆనాడు ఆ చట్టాన్ని తీసుకుని రావడం జరిగింది. అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ పెట్టినపుడు, టౌన్లో ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునే హక్కు లేదు కాబట్టి ఆనాడు ఆ చట్టాన్ని తీసుకుని రావడం జరిగింది. ఇప్పుడు కూడా అసలు పెట్టకుండా ఉంటే మంచిది అనేది ఒక అభిప్రాయం. సరే, పెట్టారు. అమ్ముకోవచ్చును అనే పదాన్ని తీసేయండి. మనమే ఎందుకు అమ్ముకోవాలి? వాడే అమ్ముకుంటాడు కదా ! మనమెందుకు ప్రత్యేకంగా కొనుగోలు చేసి, తిరిగి దాన్ని అమ్ముకోవాలి? అంటే పెద్దోడు పరిశ్రమ పెడతానంటే, వాళ్లకు మనం భూమిని కొని ఇవ్వడమా? మనమెందుకు మధ్యదళారీలుగా వ్యవహరించాలి? అందువల్ల మొత్తం మన ఉద్దేశ్యమే డీవియేట్ అయిపోతుంది. కాబట్టి, అమ్ముకోవచ్చును అనే దాన్ని తీసేయండి. తక్కినది మీరు ఎన్ని వ్యాక్యాలు వ్రాసుకున్నా మాకేమి అభ్యంతరం లేదు. "అమ్మవచ్చును" అనే పదాన్ని మేము వ్యతిరేకిస్తున్నాం.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : సార్, విద్యా విధానానికి సంబంధించి సవరణ బిల్లును తీసుకుని వస్తే, కార్పొరేట్ విద్యా సంస్థలు లాభపడతాయి, భూసంస్కరణల చట్టానికి సవరణ చేస్తూ బిల్లును తీసుకుని వస్తే, బడా బడా పారిశ్రామిక వేత్తలు లాభపడతారు. ఎందుకు సార్ ఈ సంస్కరణలన్నీ? ఎవరి కోసం చేస్తున్నారు? Ultimately, what is the intention of the Government? పరిశ్రమల ఏర్పాటు పేరుతో, సెజ్‌ల పేరుతో మీరు ఎంత మందికైతే భూములు ఇచ్చారో ఇప్పుడు వారంతా ఏమి చేస్తున్నారు? కమర్షియల్ యాక్టివిటీస్ చేస్తున్నారు. ఒక్క ఎంప్లాయిమెంట్ అయినా జనరేట్ అయిందా? వారంతా చతికలబడి ఎంప్లాయిమెంట్ ఇవ్వలేక, కమర్షియల్ యాక్టివిటీస్ వైపు ఫోకస్ అయ్యారు. ఏ ఒక్క సెజ్ కూడా డెవలప్ కాలేదు. ఈ రోజు మీరు తీసుకుని వచ్చిన ఈ సవరణ బిల్లు ద్వారా కలిగే ప్రయోజనం ప్రభుత్వానికి కాదు, బడా పారిశ్రామిక వేత్తలకు ఉద్దేశించినవిగా మేము భావిస్తున్నాం. అందుకే అన్ని పార్టీలు కూడా సవరణను ప్రతిపాదించాయి. దాన్ని ఆమోదించి, మీరు తీసుకుని వచ్చిన ఈ సవరణ బిల్లును ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాము.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, Section 14 of the Land Reforms Act ఏమి మాట్లాడుతున్నది అంటే, ఈ చట్టం ద్వారా పెద్దల దగ్గర నుండి ప్రభుత్వం దగ్గరకు భూమి వస్తుంది. ఈమధ్యనే నేను ఒక క్వశ్చన్ వేశాను, దానికి రిప్లయ్ రాలేదు. ఎక్కడైనా ఫ్యాక్టరీలు పెట్టుకోవాలంటే ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆస్తుల్ని మార్టగేజ్ చేయమని అడుగుతాయి. మార్టగేజ్ చేయాలంటే టైటిల్ డీడ్ ఉండాలి. టైటిల్ డీడ్ లేకపోతే వారు మార్టగేజ్ చేయడం లేదు. కొంత మంది పారిశ్రామిక వేత్తలు తమ వద్ద డబ్బులు లేకపోవడం వల్ల ఆ పరిశ్రమలన్నీ మూతపడుతున్నాయి. ఈ సెక్షన్‌లోని అంశాల్ని ఒకటొకటి మీ దృష్టికి తీసుకుని వస్తాను. ఏదైనా ఒక చట్టాన్ని తీసుకుని వచ్చినపుడు అందులో కొంత మంచి ఉండాలి, కొంత చెడూ ఉండాలి. మంచి శాతం ఎక్కువగా ఉన్న

దాన్ని మనం తీసుకుని, చెడును వదిలివేస్తే, అది జన బాహుళ్యానికి బాగా ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతోనే ఈ నాలుగు ముక్కలు మీ ముందు ఉంచుతున్నాను అధ్యక్షా.

ఎక్సప్లనేషన్‌లో ఏముందంటే, గవర్నమెంట్ దగ్గరకు వచ్చిన పొలం నుండి 50 శాతం ఎస్సీ, ఎస్టీలకు, మిగిలిన 50 శాతంలో 2/3 బి.సి.లకు ఇవ్వాలి, మిగిలిన 1/3 మిగిలిన వారికి ఇవ్వాలి. దేని కోసమండీ? హౌజ్ సైట్స్ కొరకు, వీకర్ సెక్షన్స్ హౌజింగు కొరకు లేదా ఏదైనా ఆర్టిజాన్ డెవలప్‌మెంట్ కోసం, పబ్లిక్ పర్పస్ కోసం తీసుకోవడానికి. రేటు కూడా ఫిక్స్ చేశారు. దాని ప్రకారం హెక్టారు డ్రై ల్యాండ్ కు రూ. 375 లు, వెట్ ల్యాండ్‌కు రూ. 1250 అంటూ రేటు కూడా ఫిక్స్ చేశారు. వాటన్నింటికి కూడా నామినల్ ఫీజు తీసుకుని, ఒకవేళ ఆ డబ్బు కూడా కట్టలేని పరిస్థితి ఉంటే, 20 సంవత్సరాల వరకు కూడా అప్పు ఇచ్చి సంవత్సరానికి అయిదు, పది రూపాయలు చొప్పున వసూలు చేసి, ఈ రకంగా వీకర్ సెక్షన్స్‌ను డెవలప్ చేయాలనే ఉద్దేశ్యంతో బిల్లును తీసుకుని వచ్చారు. చాలా పెద్ద ఆశయంతో తీసుకుని వచ్చిన బిల్లు ఇది. సభ్యులు కొన్ని సూచనలు కూడా చేశారు. The condition is that the land shall not be alienated by transfer, by way of sale, gift, mortgage, lease or in any manner whatsoever or otherwise. అని కొన్ని తీసుకుని వచ్చారు. దాంట్లో క్లాజ్ VI లో " Notwithstanding anything contained in the section, the Government may lease out any such land vesting in them under the Act for such purposes and on such terms and conditions as may be specified or reserve such land for any common use or benefit of the community." అని తీసుకుంటే, ఇండస్ట్రీస్‌ను అట్రాక్ట్ చేయడానికి, సేల్ అనే ఒక పదం కనుక పెట్టకపోతే, the very meaning of community purpose will lose its meaning. మనం కనుక మార్టగేజ్ చేయకపోతే ఏ బ్యాంకులు ముందుకు వస్తున్నాయి? టైటిల్ డీడ్ పెట్టందే డబ్బులు ఎక్కడ నుండి వస్తాయి? పెద్ద పెద్ద పరిశ్రమలు రావాలని పండిట్ నెహ్రూ కన్న కలల్ని ఈ రాష్ట్రంలో నెరవేర్చేందుకు తీసుకుని వచ్చే దానికి ముఖ్యమంత్రిగారు పెద్ద ప్రయత్నం చేస్తూ ఉంటే, ఈ బిల్లులో Sale అనే చిన్న పదం గురించి ఇంత రాద్ధాంతం చేస్తున్నారు. దయ ఉంచి ఈ Sale అనే పదాన్ని అలాగే ఉంచి, పరిశ్రమలు డెవలప్ చేయడం కోసం ఈ బిల్లును ఆహ్వానించాలని గౌ.సభ్యుల్ని కోరుతున్నాను. ఈ సవరణకు నేను పూర్తిగా మద్ధతు తెలుపుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

మ.3.50

శ్రీ డి. ప్రసాద రావు : అధ్యక్షా, చెంగల్రాయుడు గారే నా రిప్లయి అంతా చెప్పేశారు. పెద్దలు వెంకట్రావు గారు అడిగేరు, లీజు ఉంది కదా, అధికారంలో ఉన్నపుడు ఎందుకు తేవాల్సిన అవసరం వచ్చిందని అడిగేరు. పారిశ్రామికంగా మన రాష్ట్రంలో ఇండస్ట్రియల్ యాక్టివిటీ వైపు వెళదామా లేదా అని పొలిటికల్ పార్టీలు ఒక డెసిషన్‌కు రావాలి. ప్రపంచం అంతా ఇండస్ట్రియల్ యాక్టివిటీ ప్రమోట్ చేసుకునే పనిలో ఉన్నారు. మన దేశంలో కూడా ఇండస్ట్రీస్‌ను ఎట్రాక్ట్ చేయడానికి ఫారెన్ ఇన్వెస్టిమెంట్సును తెచ్చుకోడానికి, దేశంలో నుంచి కూడా ఇన్వెస్ట్‌మెంట్సును తెచ్చుకోడానికి ఏ స్టేట్‌కి ఆ స్టేట్ పోటీ పడుతూ వుంటాము. ఆ విషయంలో ఆంధ్రప్రదేశ్ కూడా గడచిన 5 సంవత్సరాలలో చేసిన ప్రయత్నం వల్ల గుజరాత్ తర్వాత పెద్ద ఎత్తున నిధులను ఎట్రాక్ట్ చేసిన వాళ్లంగా నిలుస్తాము. వ్యవసాయం తర్వాత ఇండస్ట్రీని కూడా తీసుకుంటే తప్ప మన రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో చదువుకున్నవాళ్లకు ఉద్యోగ అవకాశాలు రావడం గాని, రెవిన్యూ పెరిగే అవకాశం లేదని మనందరం అంగీకరించే, గడచిన 5 సంవత్సరాలలో అటువంటి ఎన్విరాన్‌మెంటుని ఆంధ్రప్రదేశ్‌లో సృష్టించాము. అందులో భాగంగానే చిన్న చిన్న మార్పులు. sell అంటే భూమి అమ్ముకోడానికి కాదని మనవి చేస్తున్నాము. sell అనే పదానికి తెలుగులో అమ్మడం, sale అనగానే మీరు ఆందోళన చెందుతున్నట్టున్నారు. దీనిని అమ్మేసి ఆ ధనాన్ని దుర్వినియోగం చేయాలనే ఆలోచన కాదు.

ఏదైనా ఒక పర్టిక్యులర్ ఎక్స్‌టెంటును కేటాయించినపుడు అగ్రికల్చర్ ల్యాండు సీలింగు సర్‌ప్లస్ ల్యాండు కొద్దోగొప్పో ఉంటే, అది ప్రమోటర్సుకి, ఇందాకా చెంగల్రాయుడు గారు చెప్పినట్లు, ఫైనాన్సు ఇచ్చే అవకాశం లేదు. హర్డిల్సు న్నాయి. లీజు ఉంది. పెద్దలు తెచ్చిన 73 చట్టంలోనే లీజు మీద ప్రొవిజన్ ఉంది. ఇదే చట్టాన్ని మనం విశాల భావంతో తెచ్చిన ఈ పర్పస్ కోసం ఉపయోగించడానికి ఇప్పటికే మనం ఇచ్చాం. డిఫరెంట్ డిపార్టుమెంట్సుకి 18 వేల ఎకరాల భూమి ఇచ్చాం. ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్సుకి 4,700 ఎకరాలు, ఇండస్ట్రీస్‌కు కూడా పెద్ద ఎత్తున భూమి లీజుగా ఇచ్చాం. ఇప్పుడు వచ్చిన సమస్య ఏమిటంటే, కొన్ని ప్రాజెక్టులు చేసినపుడు ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూ షన్సుకు వెడతాం. ఈ ప్రొవిజన్ లేదు కనుక లీజుతో వాళ్లు అంగీకరించడం లేదు. అలాంటి సందర్భాలలో ఇవ్వాల్సి వస్తుంది. ఇంతకు ముందు పెద్దలు వీరభద్రరావు గారు చెప్పినట్లు అర్బన్ ప్రాంతాలలో తీసుకువచ్చాం. రూరల్ ప్రాంతాలకు ఇండస్ట్రీస్ తరలి వెడుతున్నాయి. అందువల్ల ఈ ప్రాబ్లెం వచ్చింది. దాని కోసం ఈ సవరణ కు రావడం జరిగింది. దీనిలో అమ్మకం చేయడానికి, లక్ష్యం డీవియేట్ చేయడానికి కాదని మనవి చేస్తున్నాను. విశాల మైన ప్రయోజనాల కోసం ఇది చేయకపోతే రాష్ట్రానికి ఇన్వెస్ట్‌మెంటును ఎట్రాక్ట్ చేయడంలో వెనకబడిపోతాం. ఎవరూ రారు. ఇది ఒక పెద్ద హర్డిల్ అయిపోతుంది. ఉదాహరణకు మన 8 లైన్స్ అవుటర్ రింగు రోడ్డు విష యంలో ఇటువంటివి వస్తే ఆనాడు తీసుకురావడం జరిగింది. రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ ఎందుకోసం తెచ్చారంటే , అందు కోసమే. 2004 నుంచి టేకప్ చేసిన ప్రాజెక్టు అన్నింటికీ ఈ సమస్య ఉంది కాబట్టి రెట్రాస్పెక్టివ్ వెళ్లాల్సి వచ్చింది. మన సభ్యులు విల్సన్ గారు అడిగేరు. రెట్రాస్పెక్టివ్ ఎందుకు అని. రాష్ట్ర ప్రయోజనాల కోసం చేస్తున్నాం కాబట్టి, సహృదయంతో దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రి గారు మమ్మల్ని కన్విన్సు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ విధానాన్ని మేము వ్యతిరేకిస్తున్నాము. ఎందుకంటే పరిశ్రమలకు వ్యతిరేకం అని కాదు. పరిశ్రమలకు చాలా భూములు ఇచ్చారు. ఉన్న పరిశ్రమలనే నెలకొల్పే పరిస్థితి లేదు. తిరిగి వెనక్కు తీసుకోడానికి నోటీసులు ఇచ్చిన పుడు వాళ్లు హైకోర్టుకు వెళ్లడం జరిగింది టైము ఇవ్వాలని. హైకోర్టు కూడా ఇచ్చిన టైములో ఎందుకు పూర్తి చేయ లేదని అక్షింతలు వేయడం జరిగింది. ఇటువంటివన్నీ జరుగుతున్న నేపథ్యంలో మళ్లీ రూరల్ ఏరియాలలో వుండే వ్యవసాయ భూములను పరిశ్రమలకు మార్చడం సబబు కాదు. రైతుల ప్రయోజనాల కోసం ఈ sale అనే పదాన్ని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాం. నోటీసు కూడా ఇవ్వడం జరిగింది. చిన్న విషయం కాబట్టి దీనిని మార్చడం అంత కష్టం కాదు. చిన్న పదం కాబట్టి దానిని తీసివేస్తే బాగుంటుంది. ఇది small amendment. దానిని డెలిట్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. ప్రసాద రావు : ఈ ఎమెండ్‌మెంటు తీసుకువచ్చిన ఉద్దేశ్యమే, ఇండస్ట్రీస్‌ను గ్రామీణ ప్రాంతాలలో ప్రమోట్ చేయడానికి ఆటంకం ఏర్పడినపుడు తీసుకురావడం జరిగింది. ఈ భూములను ఇతర ప్రయోజనాల కోసం అమ్మడం కోసం కానే కాదు. భారీ పరిశ్రమలను తీసుకువచ్చే దిశలో గ్రామీణ ప్రాంతాలలో యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో రాష్ట్ర ప్రభుత్వ రెవిన్యూను, ప్రజల జీవన ప్రమాణాలను పెంచే దిశలో జరుగు తున్న ఒక పెద్ద ప్రయత్నం ఇది. దీనిని ఉపసంహరించుకుంటే ద్రోహం చేసిన వారం అవుతాము. అటువంటి ద్రోహా నికి పాల్పడ వద్దని నేను కోరుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : మంత్రి గారు మాకు చెడు ఉద్దేశ్యం లేదన్నారు. బాగానే వుంది. పారిశ్రామిక విధానంలో ఎవరైనా పరిశ్రమ పెట్టాలంటే వాళ్లే కొనుక్కోవాలి తప్ప మేము కొని వాళ్లకు ఇవ్వము అని చెప్పిన మాట యదార్థమేనా? అది యదార్థమైతే ఈ బిల్లు అవసరం లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు : 2004 నుంచి ఈవేళ్టి వరకు ఈ భూములు కొనుక్కున్నవారెవరైనా వుంటే అక్ర మంగా కొనుక్కున్నట్టు లెక్క. దానిని మీరు ఈ యాక్టు ద్వారా, ఎమెండ్‌మెంట్ ద్వారా రెగ్యులరైజ్ చేస్తున్నారు. కాబట్టి ఈ బిల్లును ఆమోదించకపోతే, ఆ అక్రమంగా కొనుక్కున్న వారికి ద్రోహం చేసినట్టే అని మంత్రి గారన్నారు.

శ్రీ డి. ప్రసాద రావు : ఈ ఎమెండుమెంటు తీసుకువచ్చింది గ్రామీణ ప్రాంతాలలో ప్రమోట్ చేయడం కోసం. ఈ కొనుక్కోవడం అనేది ప్రైవేటు పీపుల్‌కి వర్తించేది కాదు. ఇది ప్రభుత్వానికి సంక్రమిస్తుంది. ఎక్సెస్ ల్యాండు వచ్చాక ఎక్సెస్ ల్యాండ్ అంతా ప్రభుత్వానికి దఖలు పడుతుంది. ప్రభుత్వం డిఫరెంట్ పర్పస్‌లకు ఇచ్చిన పుడు ప్రభుత్వానికి ఈ చట్టం ద్వారా పవర్ వస్తుంది తప్ప, ఇది అందరూ ఉపయోగించుకోవడానికి వీలు లేదు. మిస్‌అండర్‌స్టాండింగ్ చేసుకునే అవకాశం లేదు.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ స్టాండ్ అవుతుందా?

శ్రీ డి. ప్రసాద రావు : రెట్రాస్పెక్టివ్ వుంటుంది. ఇదేమీ ఇండివిడ్యువల్ ప్రయోజనం కోసం కాదు. రాష్ట్ర ప్రజల ప్రయోజనం కోసం. విశాలమైన ప్రయోజనాల కోసం. అందువల్ల ఖచ్చితంగా నిలబడుతుంది. ఎవరూ అను మానించవలసిన అవసరం లేదు.

శ్రీ దాడి వీరభద్ర రావు : మా ఎమెండుమెంటును అంగీకరించలేదు కాబట్టి, నిరసనగా మేము వాకవుట్ చేస్తున్నాము.

(తెలుగుదేశంకు చెందిన గౌరవ సభ్యులు సభ నుంచి వాకవుట్ చేశారు.)

MR. CHAIRMAN: The question is :

"That the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Amendment) Bill, 2009 (As passed by the A.P. Legislative Assembly) be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**Non-Official Amendment to Clause 2:**

SRI CHERUPALLI SITARAMULU: Chairman Sir, I beg to move:

" That in Clause 2 for the words 'utilize/sell' **substitute** 'utilize' "

MR. CHAIRMAN: Non-Official amendment moved. The question is:

" That in Clause 2 for the words 'utilize/sell' **substitute** 'utilize' "

(PAUSE)

The motion was negatived and the non-official amendment was lost.

**Clause – 2:**

MR. CHAIRMAN: The question is:

"That Clause 2 do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and the Clause 2 was added to the Bill.

**CLAUSES 3, 1, ENACTING FORMULA AND LONG TITLE:**

MR. CHAIRMAN: The question is :

" That Clauses 3, 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and the Clauses 3, 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI D. PRASADA RAO: Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Amendment) Bill, 2009 (As passed by the A.P. Legislative Assembly) be passed."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Amendment) Bill, 2009 (As passed by the A.P. Legislative Assembly) be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

**iv) 2009, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘముల (తాత్కాలిక నింబంధనలు) (సవరణ) బిల్లు**

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

SRI R. VENKAT REDDY (MINISTER FOR CO-OPERATION): Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Rural Electric Cooperative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2009 (As passed by the A.P. Legislative Assembly) be taken into consideration."

MR. CHAIRMAN: Motion moved. Now I request the Minister to explain the salient features of the Bill.

సా. 4.00

శ్రీ పి. సుధాకర్ రెడ్డి : సార్, మినిస్టర్‌గారిని బిల్లు ఉద్దేశ్యాలు చెప్పమనండి. రెండు మంచి మాటలు చెప్పితే, బిల్లును సమర్థించాలా, వ్యతిరేకించాలా చెపుతాము.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : సార్, బిల్లును ఇప్పుడే మాకు ఇచ్చారు. మాకు చదువుకోవడానికి కూడా అవకాశం ఇవ్వలేదు. కాబట్టి మంత్రిగారిని బిల్లు ఉద్దేశ్యాలు చెప్పమనండి.

శ్రీ ఆర్. వెంకటరెడ్డి : అధ్యక్షా, ఇది చాలా చిన్న బిల్లు. అధ్యక్షా, ప్రభుత్వం విద్యుత్ రంగం యొక్క పునర్నిర్మాణమును చేపట్టి ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి సంస్కరణల చట్టాన్ని 1998 సంవత్సరంలో తీసుకుని రావడమయింది. విద్యుచ్ఛక్తి సంస్కరణల ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. రాష్ట్రంలోని గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘాలు, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘం చట్టము 1964 యొక్క నిబంధనల కింద ఎన్నికైన కమిటీల నిర్వహణ కింద ఉన్నాయి. సదరు కమిటీల యొక్క కాల వ్యవధి ముగిసింది. గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘాలకు సంబంధించి ప్రభుత్వం యోచిస్తున్న సంస్కరణల ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘములను స్వతంత్ర సంస్థలుగా కొనసాగించాలా, లేక ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కోలో విలీనం చేయాలా అను విషయమును గూర్చి నిర్ణయం తీసుకోవడానికీ, అందుకు సంబంధించి అనుసరించవలసిన పద్ధతులను గూర్చి అంతిమ నిర్ణయం తీసుకోవడానికి మరి కొంత సమయం పడుతుంది. అందువల్ల ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘముల చట్టం, 1998ని చేసింది. సదరు చట్టము, ఎన్నికలు నిర్వహించబడుతున్నంత వరకు లేక సంస్కరణలు కార్య రూపం దాల్చే వరకు, సదరు సంఘములకు అనధికార పర్సన్స్ ఇన్‌ఛార్జ్ కమిటీలను నియమించడానికి ప్రభుత్వమునకు అధికారం కల్పిస్తోంది. తదనుసారంగా ఎన్నుకోబడిన కమిటీల యొక్క కాల వ్యవధి ముగిసిన మీదట, ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘముల సవరణ చట్టము, 1998 యొక్క రెండవ సెక్షన్ ను సవరించడం ద్వారా అనధికార పర్సన్ ఇన్‌ఛార్జ్ కమిటీలను నియమించి, ఆ కమిటీల కాల వ్యవధిని ఎప్పటికప్పుడు పొడగిస్తూ, వస్తోంది. చివరగా పొడగించబడిన కాల వ్యవధి 31-3-2009 తో ముగియనున్నందున, కమిటీల కాల వ్యవధిని ఇంకొక సంవత్సరం వరకు అనగా, 31-10-2010 వరకు పొడిగించుటకు, వీలుగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘముల సవరణ చట్టం, 1998 యొక్క రెండవ సెక్షన్‌ను సవరించాలని సహకార శాఖ కమీషనర్ మరియు సహకార సంఘాల రిజిస్ట్రారు ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ప్రస్తుతం ఉన్న అనధికార పర్సన్ ఇన్‌ఛార్జ్ కమిటీల కాల వ్యవధిని 31-3-2010 వరకు లేక విలీన ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఇందులో ఏది ముందు జరుగునో అంతవరకు పొడిగించుటకు నిర్ణయించడమయినది. రాష్ట్ర శాసనసభ మరియు శాసనమండలి సమావేశాల్లో లేని కారణంగా, 2009. మార్చి 2వ తేదీన గవర్నర్‌గారు ఆర్డినెన్స్‌ను జారీ చేశారు. కాబట్టి ఈ బిల్లును అందరూ ఏకగ్రీవంగా ఆమోదించి , పాస్ చేయవలసిందిగా గౌ.సభ్యుల్ని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, చాలా మంచి ఉద్దేశ్యాలతో రాష్ట్రంలో రెస్కోలను ప్రారంభించడం జరిగింది. అయితే చాలా సంవత్సరాలుగా ఎన్నికలు జరగలేదు ఈ సొసైటీలకు. గతంలో కొన్నాళ్లు జిల్లా కలెక్టర్లను పర్సన్ ఇన్‌ఛార్జ్‌గా వేయడం జరిగింది. తరువాత అందులో డి.సి.ఓ.లు, ఇతర అధికారులు సభ్యులుగా ఉండేవారు. ఇప్పుడు అలా కాకుండా, నాన్ అఫీషియల్స్‌తో కంటిన్యూ చేస్తున్నారు. అయితే ప్రతి సంవత్సరం ఈ చట్టాన్ని అమెండ్ చేసుకుంటూ వస్తున్నారు. దీని వల్ల అవినీతి బాగా పెరిగిపోతున్నది. ఈ రెస్కోలు సహకార సంఘాల ఉద్దేశ్యాల్ని, లక్ష్యాల్ని పాటించకుండా, వాటికి వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడుతున్నాయి. అనకాపల్లి సొసైటీలో

నిధుల దుర్వినియోగం జరుగుతున్నది. అనేక కంప్లయింట్స్ కూడా ఇవ్వడం జరిగింది. రిజిస్ట్రార్ యొక్క అనుమతి లేకుండా ఖర్చు పెడుతున్నారు. సొసైటీల తాలూకు ఆశయాలకు వ్యతిరేకంగా, చట్టానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నాయి. ఇప్పుడు మేము ప్రభుత్వాన్ని అడిగేది –– ఈ సొసైటీలను కంటిన్యూ చేయదలచుకుంటే, అసలు ఎన్నికలు నిర్వహిస్తారా లేదా? మొన్న మంత్రిగారు ప్లానింగు బోర్డు సమావేశంలో వివరణ ఇచ్చారు. వీటిని వీలైనంత త్వరలో ట్రాన్స్‌కోలో విలీనం చేస్తామని చెప్పారు. ఆ విధంగా క్యాబినెట్ డెసిషన్ తీసుకుందని చెప్పారు. కాబట్టి ప్రభుత్వం యొక్క స్పందన ఏమిటో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ (భారీ పరిశ్రమల శాఖామంత్రి) : మంత్రిగారు చెప్పారండీ.

శ్రీ ఆర్. వెంకటరెడ్డి : అనకాపల్లి సొసైటీ బాగా లాభాల బాటలో నడుస్తోందండీ.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లును అందరం సమర్థిస్తున్నాము, తక్షణమే ఆమోదానికి పెట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. పద్మరాజు : అధ్యక్షా, గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘాలకు సంబంధించి బిల్లును నేను మన:స్ఫూర్తిగా సపోర్టు చేస్తూ, ఒకటి, రెండు క్లారిఫికేషన్స్ మీ దృష్టికి తీసుకుని రాదలిచాను.

అధ్యక్షా, మీకు తెలుసు విద్యుత్ రంగంలో అనేక చారిత్రాత్మకమైన పునర్నిర్మాణ కార్యక్రమాలు చేపట్టి, 1998లో ఒక చట్టాన్ని తీసుకుని రావడం జరిగింది. ఆ చట్టానికి అనుబంధంగా 1964 కోఆపరేటివ్ సొసైటీలకు సంబంధించి గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘాలు పనిచేస్తున్నాయి. ఇప్పుడే దాడివీరభద్రరావుగారు ఈ సంఘాల్లో అక్కడక్కడ కొన్ని అవకతవకలు జరుగుతుండటం, అక్కడ ఉన్నటువంటి కమిటీలు సరిగా పనిచేయకపోవడం వల్ల గాని స్వార్థ చింతనతో గాని పనిచేయడం వల్ల అవినీతి చోటు చేసుకుంటున్నదని ఎక్స్‌ప్రెస్ చేశారు. నేను మీ ద్వారా గా.మంత్రిగారికి తెలియచేసేదేమిటంటే, ఈ సొసైటీలకు ఉన్న పర్సన్ ఇన్‌ఛార్జ్ పదవీ కాలాన్ని ఇంకా ఎంత కాలం ఇలా పొడిగిస్తారు? దీనికి ఎన్నికలు జరపడమా? లేకపోతే ట్రాన్స్‌కోలో విలీనం చేయడమా రెండే రెండు ఆప్షన్స్ ఉన్నాయి. ఈ స్థితిలో ఈ త్వరితగతిన ఈ నిర్ణయం తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. వీలైనంతవరకు త్వరగా ట్రాన్స్‌కోలో విలీనం చేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి :అధ్యక్షా, మా నియోజకవర్గంలోని కుప్పంలో రెస్కో ఒకటి ఉంది. మేము గత పది సంవత్సరాలుగా అక్కడకు వెళ్లినపుడు అక్కడి ఇన్‌ఛార్జ్ అడుగుతూ ఉండేవాళ్లము. సంస్థ ఎలా నడుస్తోందని విచారించినపుడు, ఆయన ఒకటే బాధపడుతూ చెప్పాడు. రైతుల దగ్గర నుండి మేము విద్యుత్ బకాయిలు వసూలు చేయలేకపోతున్నాము, మాకు ఉన్న శక్తి చాలడం లేదు,అందువల్ల నష్టం వస్తోందని చెప్పాడు. సరే, మీరు ఇంకొక పద్ధతిలో చేసి, లాభాసాటిగా నడిపిస్తే మాకేమి అభ్యంతరం లేదు. మీరు సహకార వ్యవసాయం అన్నారు. అది సెపరేట్ ఇష్యూ. దానికి సంబంధించి భూ హక్కులు అవీ ఉంటాయి. అయితే రెస్కోల విషయానికి వస్తే, రాష్ట్రమంతటా ఉన్న రెస్కోలను మీరు ట్రాన్స్‌కోలో విలీనం చేసి బలోపేతం చేయాలనుకుంటే, కుప్పంలో ఉన్న దాన్ని కూడా ఈ సిస్టమ్‌లోకి తీసుకునిరండి. చెల్లాచెదురుగా అక్కడక్కడ చేయవలసిన అవసరం లేదు. ఆ విధంగా

కాకుండా రాష్ట్రమంతటా ఉన్న రెస్కోలన్నింటిని ట్రాన్స్‌కోలో విలీనం చేయదలచుకుంటే, ఈ బిల్లును వ్యతిరేకించవలసిన పని లేదు.

సా.4.10

శ్రీ ఆర్. వెంకటరెడ్డి : అధ్యక్షా, 9-3-2009 నాడు, 30-6-2009 నాడు జరిగిన రాష్ట్ర క్యాబినెట్ మీటింగుల్లో 'రెస్కో'లను సంబంధిత 4 డిస్కమ్‌లలో విలీనం చేయాలని నిర్ణయించడం జరిగింది. ఇట్టి విలీనం డిసెంబరు 2009 నాటికి పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. అదే విధంగా విలీనం ప్రక్రియ పూర్తయ్యే వరకూ పర్సన్ ఇన్‌ఛార్జ్‌ల నియామకానికి ఆంధ్రప్రదేశ్ రూరల్ ఎలక్ట్రిక్ కోపరేటివ్ సొసైటీల చట్టం 1998, (1998 లోని 32వ చట్టం) 2వ పరిచ్ఛేదమును సవరించడం జరుగుతున్నది. పర్సన్ ఇన్‌ఛార్జ్‌ల గడువును 2009 ఆర్డినెన్స్ 1 ద్వారా 31-3-2010 వరకూ పొడిగించడం జరుగుతున్నది.

ఇక గౌరవ సభ్యులు కుప్పం గురించి అడిగారు. 1995 నుంచి 1999 వరకూ, 1999 నుంచి 2004 వరకూ, 2006 నుంచి నేటి వరకూ అనధికార పిఐసి కమిటీలు వుండగా ఈ మధ్య సంవత్సరాలలో చిత్తూరు జిల్లా కలెక్టరు మరియు జిల్లా ఇతర అధికారులు పిఐసి ఛైర్మన్లుగా పనిచేసారు. ఈ రెస్కో పనితీరు అనధికార పిఐసిల ఆద్వర్యంలో చాలా వెనుకబడి వుంది. 1995 నాటికి రూ.284.58 లక్షలు లాభాలలో వుండగా, 2009 నాటికి రూ.1173 లక్షలు లాభాలలో వున్నాయి. అదే విధంగా ఈ రెస్కోకు రూ.39.72 కోట్ల ఆస్తులు వుండగా చెల్లించవలసిన మొత్తాలను చెల్లిస్తున్నారు. రూ.47 లక్షల వాటా ధనాన్ని పూర్తిగా చెల్లించారు.

SRI KAPILAVAI DILEEP KUMAR: If he is having statistics I want to know the position of Siricilla.

MR. CHAIRMAN: The question is;

"That the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2009 (As passed by A.P. Legislative Assembly) be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI R. VENKAT REDDY: Sir, I beg to move:

"That the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2009, (As passed by A.P. Legislative Assembly) be passed."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2009, (As passed by A .P. Legislative Assembly) be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

**v) 2009, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల (సవరణ) బిల్లు**

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

SRI ANAM RAMANARAYANA REDDY (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2009. (As passed by A. P. Legislative Assembly) be taken into consideration."

MR. CHAIRMAN: Motion moved. Minister Garu, can you explain the salient features of the Bill?

శ్రీ పి. యాదగిరి : అధ్యక్షా, ఈ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తూనే 1, 2 విషయాలను మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తాను. ముఖ్యంగా ఇది మునిసిపాలిటీలలో రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు. సామాజిక న్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మహిళలకు ఆయా ప్రాంతాలలో పట్టణాలలో రిజర్వేషన్లు కల్పించే ఉద్దేశ్యానికి కాస్త మార్పు తీసుకొచ్చి ఈ బిల్లును మళ్లీ పెట్టారు. దీంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఎందుకంటే ఇది చాలా మంచి బిల్లు.

1985 లోనే ఆనాడు స్వర్గీయ ఎన్‌టి రామారావు గారు ప్రవేశపెట్టారు. సామాజిక న్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని ఆ చట్టాన్ని చేయడం జరిగింది. అయితే ఎన్నికల ప్రక్రియకు వచ్చిన తరువాత మునిసిపాలిటీలలో ఆనాడు మునిసిపల్ చైర్మన్‌లకు ప్రత్యక్ష ఎన్నికలు వుండేవి. అయితే ఈనాడు పరోక్ష ఎన్నికలను పెట్టారు. అంటే కౌన్సిలర్లను ఎన్నుకుంటే, కౌన్సిలర్లు చైర్మన్‌ను ఎన్నుకుంటారు. దీనిని నేను వ్యతిరేకిస్తున్నాను. ఏదైనా సాధ్యాసాధ్యాలను దృష్టిలో పెట్టుకుని, అందులో మార్పు తీసుకురాగలిగితే బాగుంటుంది. ఎందుకంటే ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు నేరుగా తమ నాయకుడిని ఎన్నుకునే అవకాశం ప్రత్యక్ష ఎన్నికలలో కనపడుతుంది. ప్రజలు తమ ఓటు హక్కును సంపూర్ణంగా వినియోగించుకోడానికి అవకాశం వుంటుంది. నా చైర్మన్‌ను నేను ఎన్నుకున్నాననే తృప్తి వారికి వుంటుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు ఆ అవకాశాన్ని కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వాల మీద వుంది.

ఎవరి హయాంలో అయినా, ఎవరు అధికారంలో వున్నా, ఏ ప్రభుత్వాలైనా మంచి చెడ్డలు చూసి మంచిని ప్రవేశపెట్టినపుడు మనం హర్షిస్తాము. ఆ రోజున ప్రత్యక్ష ఎన్నికలు వున్నాయి. వాటిని రద్దు చేసి ఈ రోజున ఇన్‌డైరక్ట్ ఎలక్షన్లు జరుపుతున్నారు. అందువల్ల వాటిని మారిస్తే బాగుంటుందని నేను సూచిస్తున్నాను.

ఇక కోఆప్షన్ మెంబర్లున్నారు. ప్రజా ప్రతినిధులు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు కూడా అందులో వుంటారు. వారు కూడా చైర్మన్ గారిని ఎన్నుకోడానికి ఓటు హక్కు వుంది. అది ఎందుకు ? అవసరమా ? వారు ప్రజా

ప్రతినిధులు. వారు సమావేశాలలో పాల్గొనవచ్చు. వారు నియోజక వర్గాలలో అమూల్యమైన సందేశాలను ఇవ్వవచ్చు. కాని వారు ఓటింగులో పాల్గొనే విధంగా వుంటే చాలా ఇబ్బంది కరంగా వుంటుంది.

ప్రజాస్వామ్య వ్యవస్థలో కరెక్టుగా ఎన్నికలు జరగాలని, తమ నాయకులను ప్రజలు తామే నేరుగా ఎన్నుకుంటే బాగుంటుంది కాని, పరోక్ష ఎన్నికలలో కౌన్సిలర్లంతా కాంపులు పెట్టుకుని మళ్లీ వచ్చి నాయకుడిని ఎన్నుకుంటే అది ఆరోగ్యకరమైన ఎన్నికలు కావని మనవి చేస్తున్నాను. పరోక్ష ఎన్నికలకు తోడు, ప్రజా ప్రతినిధులకు కూడా ఓటు హక్కు కల్పించి దానిని ఇంకా కలుషితం చేస్తున్నారు. కాబట్టి నేను ఈ ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే, ఏమైనా అవకాశం వుంటే మళ్లీ పునరాలోచించి సాధ్యాసాధ్యాలను దృష్టిలో వుంచుకుని, ప్రజాస్వామ్య పద్ధతిని గౌరవించి ఆ విధమైన ఎన్నికలను కల్పించండి.

సామాజిక న్యాయం కావాలి. అటువంటి వారికి మనం అవకాశం కల్పించాలి. రాజకీయ న్యాయం జరగాలి. రాజకీయ అవకాశం కల్పించాలి. అంటే ఎస్సి, ఎస్టి, బిసి మహిళలకు న్యాయం జరగాలంటే ఇష్టం వచ్చినట్లుగా ఎన్నికలు పెట్టుకుంటే ఎట్లా ? మీరు డైరక్ట్ ఎలక్షన్లు పెట్టుకుంటే వచ్చే రిజల్ట్ ఒక రకంగా వుంటుంది, ఇన్ డైరక్ట్ ఎలక్షన్ పెట్టుకుంటే వచ్చే రిజల్ట్ మరొక రకంగా వుంటుంది కో ఆప్షన్ మెంబర్లను పెట్టుకుంటే ఒక రకమైన రిజల్టు వుంటుంది.

సా. 4.20

అధ్యక్షా, దానికి దీనికి సంబంధం లేదంటే ఎందుకు లేదు. ఉంది. ఏదయితే, రిజర్వేషన్ మనం కేటాయి స్తున్నామో, దానిని బలపరుస్తున్నాము. ఆ రిజర్వేషన్‌కి ఈ ఎన్నికలకి అవినాభావ సంబంధం ఉందని మనవిచేస్తు న్నాను. నా ఉద్దేశ్యం, ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. తమరు ఆలోచించండి. తమరికే వదలుతున్నాను. మిగతా బిల్లు విషయంలో రిజర్వేషన్ విషయంలో పూర్తిగా ఏకీభవిస్తున్నాని తెలుపుతూ నాకు ఇచ్చిన ఈ అవకాశానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డిః కేంద్ర ప్రభుత్వం డాక్టర్ మన్‌మోహన్‌సింగ్‌గారు ప్రధానమంత్రిగా నూరు రోజు లలో మహిళలకు సముచితమైన ప్రాధాన్యతను ఇస్తామని 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మొన్ననే క్యాబినెట్‌లో ఆమోదించినట్లు గుర్తించడం, ఈ రోజు పత్రికలలో కూడ రావడం జరిగింది. బిల్లునెంః4లో మూడవ వంతుకు తగ్గకుండా మహిళలకు ప్రత్యేకించాలని వ్రాసుకున్నాము. ఇది మాడిఫై చేసి 50 శాతం మహిళలకు చేయాలి. అక్కడ పార్లమెంట్‌లో క్యాబినెట్ ఆమోదం అయితే ఆర్డినెన్స్ వస్తుందని నేను భావిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం దీనిని మొట్టమొదటగా ఇంప్లిమెంట్ చేస్తే బాగుంటుందని చెబుతూ దీనిని బలపరుస్తున్నాను.

శ్రీ బి. మోహన్‌రెడ్డిః ప్రభుత్వం తమ పరిపాలనలో ప్రజలకు ఏ విధమైన న్యాయం జరుగుతుందనే ఆలోచన చేసే ఆ విధంగానే చట్టాలు చేస్తుంది. అందులో భాగంగా, ఈ చట్టాన్ని నేను పూర్తిగా సమర్ధిస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావుః ఈ రిజర్వేషన్‌లో చిన్న సూచన. మైనారిటీస్‌ని ఇన్‌క్లూడ్ చేశాము. వారిని చేర్చడంవల్ల మున్సిపల్ కౌన్సిల్‌లో ఛైర్మన్‌గా వచ్చినప్పుడు మైనారిటీస్ కలిపి రిజర్వేషన్ గ్రూప్‌వైజ్ రాకుండా టోటల్‌గా బి.సిఅని వస్తుంది. మైనారిటి నిలబడినా గెలవడానికి అవకాశాలు తక్కువగా ఉంటాయి. జనరల్ గా

బి.సిలు ఎక్కువగా ఉంటే మైనారిటి తక్కువ ఉన్న పరిస్థితిలో, ప్రభుత్వం అవకాశం కల్పించే విధంగా పర్టికులర్‌గా మైనారిటిస్‌ని సెపరేట్ చేసి గ్రూప్‌వైజ్ రిజర్వేషన్ పెట్టడానికి ఆలోచన చేస్తారా?

శ్రీ కందుల లక్ష్మీదుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, ఈ బిల్లును సంపూర్ణంగా సమర్ధిస్తూ 73-74 రాజ్యాంగ సవరణ ద్వారా దేశం మొత్తానికి స్థానిక సంస్థలలో మహిళలకు వెనకబడిన వర్గాలకు ఈ రిజర్వేషన్ కల్పించిన ఘనత రాష్ట్రంలో పి.వి. నరసింహారావుగారికి, మా నాయకుడు రాజీవ్‌గాంధిగారికి దక్కుతుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. వారు చేసిన కార్యక్రమాలవల్ల ఈ రోజు మనం ఈ రకమైన చట్ట సభలో కాకపోయినా స్థానికసంస్థలలో ఈ రిజర్వేషన్ పొందగలుగుతున్నాము. ముఖ్యంగా ఇప్పటికే అమలులో ఉన్న ఈ విధానానికి చట్టబద్ధత తీసుకురావడానికి తెచ్చిన ఈ బిల్లుని సంపూర్ణంగా బలపరుస్తున్నాను.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి (గుంటూరు) : 2005లో ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను బలపరచేందుకు ప్రవేశపెట్టిన ఈ చట్ట సవరణను మనస్ఫూర్తిగా సమర్ధిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకుగాను ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ ఆనం రాంనారాయణరెడ్డి : గౌరవసభ్యులు యాదగిరిరెడ్డి, పోచింరెడ్డి సుబ్బారెడ్డి, దాడివీరభద్రరావు, దుర్గేష్ ప్రసాద్, కృష్ణారెడ్డిగార్లు బిల్లు వరకూ ఎటువంటి అభ్యంతరం లేదని దీనిని బలపరుస్తున్నామని చెప్పినందుకు వారందరికి తమ ద్వారా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ బిల్లులో పెద్దలు చెప్పినట్లు 2005లో చట్టాన్ని సవరించాము. తరువాత ఎన్నికలు జరిగాయి. ఎన్నికలు జరిగే సందర్భంలో ఎన్నిక కావలసిన మున్సిపల్ ఛైర్మన్ రిజర్వేషన్ ప్రతిపాదిక ఏ విధంగా ఉండాలనేదాని మీద 18.8.2005లో ఉత్తర్వు నెం:759, పరిపాలన మరియు పట్టణాభివృద్ధి ఎలక్షన్స్ II విడుదల చేయడం జరిగింది. దాని వల్ల ఈ రాష్ట్రంలో ఉన్న పురపాలక సంఘాలకు రిజర్వేషన్ ఏర్పాటు చేసి ఆ ప్రక్రియద్వారా ఈ రోజు ఎసి.సి, ఎస్.టి., బి.సి, వుమెన్ రిజర్వేషన్స్ అమలు చేస్తున్నాము. మరొక సంవత్సరంలో ఎన్నికలు రాబోతున్నాయి. స్థానిక సంస్థలకు ముఖ్యంగా పురపాలక సంఘాలకు 2010 ఆగష్టుకి టర్మ్ అయిపోతుంది. ఈ ఉత్తర్వు ప్రతిపాదన 1/3వవంతు రిజర్వేషన్ చట్టప్రకారంగా చేస్తూ, చట్ట పరిధిలో రిజర్వేషన్ ఉంటే బాగుంటుందనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం బిల్లులో అమెండ్‌మెంట్ తీసుకురావడానికి ప్రయత్నం చేసింది. శాసనమండలిలో ప్రవేశపెట్టడం వారి అనుమతి కోరడం జరిగింది. మిగతావి బిల్లుకి సంబంధించినవి చాలా చెప్పారు. డైరెక్ట్‌గా ఎలక్షన్స్ గురించి చెప్పారు. డైరెక్ట్ ఎలక్షన్స్ మన రాష్ట్రంలో లేదు. ఇన్‌డైరెక్ట్ ఎలక్షన్స్ జరుగుతున్నాయి. డైరెక్ట్ ఎలక్షన్స్, కేవలం ఒక మున్సిపాలిటి, జిల్లా పరిషత్తులకే కాదు. డైరెక్ట్ ఎలక్షన్స్ ఈ రోజు ముఖ్యమంత్రి, రాష్ట్రపతికి కావాలంటే అది ముఖ్య ఉద్దేశ్యమే. దేశవ్యాప్తంగా చర్చలు జరగాలి. ఆ విధానంలో వస్తే బాగుంటుంది గౌరవసభ్యులను కోరేదేమంటే, ఈ రోజు ప్రవేశపెట్టిన అమెండ్‌మెంట్స్‌ని అందరూ బలపరచినందుకుగాను మరొక్కసారి ధన్యవాదాలు తెలియచేస్తూ బిల్లును పాస్ చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

MR.CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2009. (As passed by A.P. Legislative Assembly) be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**Clause 2, Clause 1, Enacting Formula and Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clause 2 and Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clause 2 and Clause 1, Ennacting Formula and Long Title were added to the Bill.

SRI ANAM RAMANARAYANA REDDY: Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2009. (As passed by A. P. Legislative Assembly) be passed."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2009. (As passed by A. P. Legislative Assembly) be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

**vi) 2009, ఆంధ్రప్రదేశ్ జల వనరుల క్రమబద్ధీకరణ కమీషన్ బిల్లు**

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

SRI PONNALA LAKSHMAIAH, (MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION): Sir, I beg to move:

"That the Andhra Pradesh Water Resources Regulatory Commission Bill, 2009, (As passed by A.P. Legislative Assembly ) be taken into consideration."

MR. CHAIRMAN: Motion moved. Minister Garu, can you explain the salient features of the Bill?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: దీని గురించి చెప్పమంటే చెబుతాను. అధ్యక్షా, నీరుఅనే సహజవనరుల గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. చాలా అవసరమ్మైనది. ప్రైస్ లెస్ కమాడిటి, న్యాచురల్ రిసోర్సెస్, దీనిని సమర్ధవంతంగా ఉపయోగించుకోవడానికి అన్ని వాడకాలలో ఉపయోగాన్ని దృష్టిలో పెట్టుకొని సమర్ధవంతంగా తీసుకురావడం కాకుండా వాటర్ యూజ్ ఎఫీషియన్సీని పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం దీని మీద నిపుణులు అదే విధంగా శాస్త్రజ్ఞులతో అనేక కోణాలలో ఆలోచించాక నీటి ఉపయోగాన్ని పెంచడమేకాకుండా సమర్ధవంతంగా వాడుకోవడమేకాకుండా చట్టపరమ్మైన అంశాలను జోడించి వాడుకునేందుకు ప్రయత్నించాలని ఈ బిల్లుని తీసుకువచ్చింది.

సా. 4.30

ముఖ్యంగా రైతు శ్రేయస్సును, రైతు సంక్షేమాన్ని ప్రాధాన్యతగా తీసుకొని రాష్ట్రప్రభుత్వం ఈ బిల్లును తీసుకువచ్చిందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను. గతంలోనే వాటర్ పాలసీ యాక్ట్ తీసుకురావడం జరిగింది. నీటి వినియోగ విషయంలో ప్రాధాన్యతను గుర్తించిన దానికి అనుగుణంగా నీటి వాడుకలో వచ్చే ఇబ్బందులను తొలగించడానికి వినియోగదారులందరికి న్యాయం చేయడానికి , చివరి ఆయకట్టు భూములకు కూడా ప్రాజెక్టుల పరిధిలో నీటిని సరఫరా చేసే దానికి చేసే ప్రయత్నంలో ఈ బిల్లు ఉపయోగపడుతుంది. బాధ్యతాయుతంగా ప్రభుత్వాలు మెలగడానికి, పనులు చేయడానికి ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేసి ఈ కమీషన్‌ను ఏర్పాటుచేయడానికి నిర్ణయించింది. ఇది కేవలం ఒక్క రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనే కాదు. 1992 వ సంవత్సరం నుండి ఈ విధానాల మీద కేంద్రప్రభుత్వం తన పరిధిలో డ్రాఫ్ట్ బిల్లులను తయారుచేసి దేశంలో అన్ని రాష్ట్రాలను అమలుచేయమని కోరుతూ వచ్చింది. ముఖ్యంగా, 1992 వ సంవత్సరంలోనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో వాటర్ పాలసీ బిల్లును తీసుకురావలసిందిగా, ఆమోదించవలసిందిగా చెప్పిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సంస్కరణలతో నీటి వినియోగాన్ని సమర్ధవంతంగా చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం 1997 లోనే పార్టిసిపేటరీ ఇరిగేషన్ మేనేజ్‌మెంట్ చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చింది. ఆ విధంగా 1997 లో అమలులోకి తీసుకువచ్చిన చట్టం ద్వారా వినియోగదారులను భాగస్వాములుగా చేసి నీటిని సమర్ధవంతంగా వినియోగించుకోవడానికి ప్రయత్నం మొదలుపెట్టిందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని కూడా గౌరవ సభ్యులను కోరుతున్నాను. 10వ పంచవర్ష ప్రణాళికా మధ్యంతర సమీక్షలో వాటర్ రెగ్యులేటరీ కమీషన్‌ను కాని, అథారిటీ కాని ఏర్పాటుచేయాలని 2007 వ సంవత్సరంలోనే కేంద్రప్రభుత్వం సూచన చేసిందన్న విషయాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. అదే విధంగా, నేషనల్ యాక్షన్ ప్లాన్ ఆన్ క్లైమేట్ చేంజ్ కాంప్రహెన్సివ్ మిషన్ డాక్యుమెంట్‌లో కేంద్ర జలవనరుల శాఖ ఈ అంశాన్ని ప్రస్తావించి రాష్ట్రాలలో జల నియంత్రణ సంస్థలను ఏర్పాటుచేయవలసిందిగా కోరిన దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు వాటర్ రెగ్యులేటరీ కమీషన్‌ను చట్టపరంగా తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్న విషయాన్ని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యంగా ఈ కమీషన్ ద్వారా నీటి వినియోగ సామర్ధ్యాన్ని పెంచడమనేది మొదటి అంశం, రెండవది, నీటి వినియోగ విషయంలో త్రాగు నీరు, సాగు నీరు, జల విద్యుత్పాదన, పరిశ్రమలు ఇతర అవసరాలకు కావలసిన నీరు అని నాలుగు రకాలుగా వినియోగదారులను కేటగిరైజేషన్ చేసి ఆయా జలాశయాలలో ఉన్న నీటి పరిమాణాన్ని ఏ రకంగా పంపకాలు చేయాలి, ఏ రకంగా వినియోగించాలనే విషయాన్ని ఈ కమీషన్ నిర్ధారిస్తుందనే విషయాన్ని ఈ బిల్లులో తీసుకురావడం జరిగింది. రైతులకైతే, చివరి ఆయకట్టు వరకు నీరు వచ్చే విధంగా చేయడంలో విధి విధానాలను రూపొందించే అంశం కూడా ఈ కమీషన్ పరిధిలో ఉంటుందని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

కేవలం నీటి వినియోగం, పంపిణీ బాధ్యతలే కాక, ఈ నీటి వినియోగానికి, పంపిణీకి సంబంధించిన మరమ్మతులను చేయడానికి కావలసిన వ్యవస్థ విషయంలో ప్రభుత్వం తీసుకోవలసిన బాధ్యతల గురించి ప్రభుత్వానికి సూటిగా తెలియచెప్పేదానికి కమీషన్‌కు బాధ్యత ఉందని ఇందులో జోడించబడింది.

ఈ బిల్లులో లేని ఒక అంశాన్ని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. వాటర్ రెగ్యులేటరీ కమీషన్‌కు టారిఫ్‌ను నిర్ణయించే అధికారం లేదని, ప్రస్తుతం ఉన్న నీటి తీరువాను పెంచే ప్రసక్తే లేదని బాధ్యాతాయుతంగా, విధానపరంగా, ప్రభుత్వపరంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఇంతకుముందే ప్రకటించిన

విషయాన్ని దృష్టిలో పెట్టుకోమని కోరుతున్నాను. దీని మీద వచ్చే అనుమానాలకు, అపోహలకు తావు లేకుండా ముందే ప్రభుత్వ నిర్ణయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

నీటి నాణ్యత విషయంలో, ఎవరైతే నీటిని వాడుతున్నారో వాటర్ క్వాలిటీ బై యూజర్స్ గురించి కూడా ఈ బిల్లులో ఒక అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించడం జరిగింది. నీటిని కలుషితం చేయకుండా ఉంచాల్సిన బాధ్యత అందరికి ఉంది. ఎవరైతే నీటిని కలుషితం చేస్తారో వారి మీదనే పూర్తి స్థాయిలో నాణ్యతగా ఉంచాల్సిన బాధ్యత వారి మీదనే ఉందనే అంశాన్ని కూడా ఈ బిల్లులో తీసుకువస్తున్నాం.

పారదర్శకత ఉండే విధంగా, జలాశయాలలోని నీటిని ఏ విధంగా వాడుతున్నామనే విషయాన్ని పరిగణలోకి తీసుకొని బేరీజు వేసి, నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే విధంగా చేసే ప్రక్రియను ఆడిటింగ్ అంటాం. ఈ ఆడిటింగ్ బాధ్యతను కూడా ఈ కమీషన్‌కు అప్పగించడం జరిగింది. దీనితో the Government itself is subjecting to the scrutiny of an individual organization. So that the Government can act on it. ఇప్పటివరకు అంతర్గతంగా చేసిన విషయాలకే కాకుండా స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థ యొక్క అధ్యయనం చేత నీటి వినియోగాన్ని, వినియోగ సామర్థ్యాన్ని పరిశీలింప చేసే బాధ్యతను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం కూడా ఈ కమీషన్‌కు అందచేయబడిందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. సంస్కరణల దిశలో పయనిస్తున్న మన సమాజం, మన ప్రభుత్వాలు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశలో సంస్కరణల పరంగా చేసే కార్యక్రమం తప్ప మరొకటి కాదనే విషయాన్ని తెలియచేస్తున్నాను.

కేంద్ర ప్రభుత్వమే వాటర్ రెగ్యులేటరీ కమీషన్ ఏర్పాటు విషయంలో విధి విధానాలను సూచిస్తున్నందున దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వాలు ముందడుగు వేయాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగా, దేశంలో మన రాష్ట్రంలోనే జలయజ్ఞం కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతున్న నేపథ్యంలో కేంద్రప్రభుత్వం నుండి ఎక్కువ నిధులను తీసుకురావడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వ సూచనలను రాష్ట్ర ప్రభుత్వం గౌరవించడమే కాకుండా, ఆచరించే పద్ధతులలో అడుగులు వేస్తున్న సందర్భంలో తీసుకువచ్చిన ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులందరినీ కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, మేము అడిగే ప్రశ్నలకు క్లారిఫై చేసిన తరువాత ఆమోదిస్తాం. ఈ బిల్లు తీసుకురాకముందున్న అధికారాలు కాని, జీవోలు కాని ప్రభుత్వం చెప్పిన ఆశయాలు నెరవేర్చడానికి ఏమైన ఆటంకాలుగా తయారయినవా? ఇప్పుడు ఈ కమీషన్ లేకపోతే ముందుకు పోలేమనే పరిస్థితి ఏమైనా ఉందా? కమీషన్ యొక్క మోటివ్ ఏమిటో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ముండ్ల వెంకట శివా రెడ్డి : అధ్యక్షా, వాటర్ రెగ్యులేటరీ కమీషన్ ఏర్పాటుకు సంబంధించి ఈ బిల్లు సభ ఆమోదానికి ప్రవేశపెట్టబడిందని మంత్రి గారు తెలియచేయడం జరిగింది. ఇరిగేషన్‌కు సంబంధించి మేజర్, మైనర్, మీడియం అలాగే అగ్రికల్చర్ మొదలైన విభాగాలకు సమర్థంగా పనిచేస్తున్న మంత్రులున్నారు. అలాగే, సమర్థవంతంగా పనిచేస్తున్న ఆయా డిపార్ట్‌మెంట్లున్నాయి. రూరల్ వాటర్ సప్లయికి కూడా ఒక పోర్ట్‌పోలియో ఉంది. ఇన్ని డిపార్ట్‌మెంట్లు కలిసి సక్రమంగా పనిచేస్తున్నప్పుడు ఈ వాటర్ రెగ్యులేటరీ కమీషన్ వ్యవస్థ అనేది ఈ సమయంలో ప్రపంచ బ్యాంకు నిబంధనలకు అనుగుణంగా పెడుతున్నారా? లేక ఈ డిపార్టుమెంట్లన్నీ సక్రమంగా పనిచేయడం లేదనే ఉద్దేశంతో రెగ్యులేటరీ కమీషన్‌ను తీసుకువస్తున్నారా? లేక అన్ని డిపార్ట్‌మెంట్లను రెగ్యులేట్

చేయవలసిన ఆవశ్యకత ఉందనే ఉద్దేశంతో రెగ్యులేటరీ కమీషన్‌ను ఏర్పాటు చేస్తున్నారా అనేది తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. ఒక్కొక్క శాఖకు ఒక్కొక్క రెగ్యులేటరీ కమీషన్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరం లేదు. ఒక్కొక్క శాఖలో అనేకమంది ఆయా రంగాల్లో నిపుణులున్నారు. ఇంకా ఏమైనా ప్రాబ్లమ్ వస్తే త్రాగునీటి గురించి రావాలి. ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించి త్రాగునీటి కోసం ఒక మంత్రిత్వ శాఖను కొత్తగా పెడితే ప్రజలకు ఖచ్చితంగా ఉపయోగపడే అవకాశం ఉంది. ప్రతి దానికి మినిస్టరీ ఉంది. రూరల్ వాటర్ సప్లయి కోసం ప్రత్యేకంగా ఒక మంత్రి ఉన్నారు. టోటల్‌గా త్రాగునీటి కోసమే ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేస్తే ఖచ్చితంగా ప్రజలకు అది ఉపయోగపడుతోందని మరొకసారి ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. కమీషన్ ఏర్పాటు చేయడం కంటే ప్రత్యేకంగా త్రాగు నీటి శాఖను ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపయోగపడుతుంది. కొత్తగా ఇప్పుడు ట్యాక్సులు లేవు అంటున్నారు కాని ఈ విషయంలో ప్రజలలో అనుమానం ఉంది. రెగ్యులేటరీ కమీషన్ వచ్చిన తరువాత ముందు నిర్వహణను చూస్తున్నారంటారు తరువాత డెవలప్‌మెంట్ చేస్తున్నామంటారు. డెవలప్ చేసిన తరువాత నిర్వహణ కోసం ట్యాక్సులు వేయవద్దా అని ప్రభుత్వం అంటుందనే అనుమానం ప్రజలలో ఉంది. రోడ్డు వేసిన తరువాత టోల్ ట్యాక్స్ వసూలు చేసిన విధంగానే వాటర్ వినియోగంలో కూడా ట్యాక్సులు వేస్తారని ప్రజలకు ఖచ్చితంగా అనుమానం వస్తోంది. మిగతా అన్ని శాఖలకు కమీషన్ బదులు మంత్రులున్నారు. అలాగే, ఇరిగేషన్ డిపార్టుమెంట్, గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్లున్నాయి. మైనర్ ఇరిగేషన్ వ్యవస్థను బలోపేతం చేసి చిన్న చిన్న చెరువులని నిర్మించి నీటిని నిల్వ ఉంచితే పరిసర ప్రాంతాల్లో గ్రౌండ్ వాటర్ లెవల్ పెరుగుతోంది. అలాగే, పొల్యూషన్ బోర్డు కూడా సపరేట్‌గా ఉంది. వాళ్ల వాళ్ల డిపార్ట్‌మెంట్లనే రెగ్యులేట్ చేయలేక ఇబ్బందులు పడుతుంటే మరల ప్రత్యేకంగా రెగ్యులేటరీ కమీషన్ యొక్క ఆవశ్యకత గురించి క్లియర్‌గా ప్రజల దృష్టికి తీసుకుపోవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలియచేసుకుంటూ ముగిస్తున్నాను.

సా.4.40

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ జలవనరుల క్రమబద్ధీకరణ కమీషన్‌ను నేను సమర్థిస్తున్నాను. ఇందులో నాకు ఉన్న అనుమానాన్ని తీర్చవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. దీనికి ఛైర్మన్‌గా ఛీఫ్ సెక్రటరీగారిని పెట్టారు. ఆయన చాలా బిజీగా ఉంటారు, ఎక్కువ టైం స్పేర్ చెయ్యలేరు. ఇకపోతే మెంబర్లుగా ఫైనాన్స్ సెక్రటరీగారిని పెట్టారు. ఆయన ఎప్పుడూ మీటింగ్స్‌లో ఉంటారు, అసలు దొరకరు. ఇటువంటి వాళ్లను తీసుకువచ్చి మెంబర్లను చేస్తే ఎలా? మరెవరినైనా ఈ కమీషన్‌లో మెంబర్లుగా పెడితే బాగుంటుంది. శుభ్రమైన మంచినీళ్లు దొరకక ప్రజలకు చాలా ఇబ్బందవుతోంది. మినరల్ వాటర్‌కూడా శుభ్రంగా దొరకడం లేదని గతంలో పేపర్లలో చూశాము. త్రాగునీరు, సాగునీరు ఈ కమీషన్ ద్వారా రెగ్యులేట్ అయి ప్రజలకు అందుబాటులోకి వస్తే బాగుంటుందని తెలియచేస్తూ దీనిని నేను సమర్థిస్తున్నాను.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, తమద్వారా మంత్రిగారిని చిన్న క్లారిఫికేషన్ అడుగుతున్నాను. వరల్డ్‌బ్యాంకు వెబ్‌సైట్‌లో చూసిన విషయంపై మంత్రిగారిని అడుగుతున్నాను. డ్రింకింగ్ వాటర్ అండ్ శానిటేషన్ ప్రాజెక్టును మన రాష్ట్రం ప్రపంచబ్యాంకుతో కుదుర్చుకున్నదా? దాంట్లో సెక్టోరల్ విజన్ స్టేట్‌మెంట్ రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసిందని ఉన్నది. అందులో సెక్టోరల్ రిఫామ్స్ కాంపోనెంట్ కూడా ఉందని తెలియచేయబడింది. డ్రింకింగ్‌వాటర్ శానిటేషన్ ప్రాజెక్టులోని సెక్టోరల్ విజన్ స్టేట్‌మెంట్‌ను సభముందు ఉంచాలని కోరుతున్నాను. సెక్టోరల్ రిఫామ్స్ కాంపోనెంట్ ఏమిటో తెలుపవలసిందిగా కోరుతున్నాను. దానికి ఈ వాటర్ రెగ్యులేటరీ కమీషన్‌కు ఏమైనా సంబంధం ఉన్నదా? వీటిపై వివరాలు తెలిస్తే, మాకు ఈ బిల్లుపై ఒక నిర్ణయం తీసుకోవడానికి, అవగాహన రావడానికి ఉపయోగపడుతుంది. వీటిని తెలియచేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : వాటర్ రిసోర్సెస్ రెగ్యులేటరీ కమీషన్ statement of objects and reasons లో it has been accordingly decided to have a Water Resource Regulatory Commission to make recommendations to the Water management Committee. So, it is a recommendatory Committee అనే అర్థం వచ్చేలాగా ఇచ్చారు. కానీ ఛాప్టర్ 3 లో powers, functions and duties of the Commission అని ఇచ్చారు. రికమండేటరీ కమిటీ అయినప్పుడు దానికిచ్చిన పవర్స్ చూస్తే absolute in character అని ఉంది. అసలు ఏ రంగానికి ఎన్ని నీళ్లివ్వాలని వీళ్లు determine చేస్తారు? రికమెండ్ చెయ్యరు. The words used in the Act, the words stated in the statement of the objects they do not go together. అంటే ఉద్దేశాలు ఒకటి చెప్పి, ఆచరణలో మరొకటి చెయ్యడం అనేది ఈ చట్టంలో కనబడుతోంది. It is not proper. To determine the water requirement and to determine the requirement of the irrigation water and to determine the adequate operation and maintenance cost and providing guidelines procedures modalities and monitoring మొత్తం ఛాప్టర్ 3లో ఉన్న పదాలు అన్నీ they give absolute powers to the Committee. ఛాప్టర్ 2 లో the Commission established under sub-section(1) shall be a body corporate by the name aforesaid, having perpetual succession and a common seal, with power to contract, acquire, hold and dispose of property, both movable and immovable, and to do all things necessary for the purposes of this Act, and may sue or be sued by its corporate names.
అంటే నీటి మీద యాజమాన్యాన్ని ఈ కమీషన్‌కు అప్పచెప్పుతున్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం నీటి నిర్వహణ మీద తన బాధ్యతను ఈ కమిటీకి అప్పజెప్పుతున్నది. It is absolving its responsibilities. ప్రజలకు సహజవనరులపై ఉన్న హక్కును ఒక కార్పొరేట్ సంస్థను ఏర్పాటు చేసి దానికి అప్పజెపుతున్నారు. ఇందులో ఉన్న పదాల ప్రకారం దీని సారాంశం నీటిని వ్యాపారం చెయ్యడమే. మరి ఈ పదాలకు వేరే ప్రత్యేకమైన అర్థం ఉన్నదా అనే విషయాన్ని మంత్రిగారు చెప్పాలి.

ఇందులో రెండు ప్రమాదకరమైన అంశాలున్నాయి. ఛాప్టర్ 3 e లో ఒక పదం వాడారు supporting and aiding enhancement and preservation of water quality అని చెబుతూ and in doing so following the principle that "the person who pollutes shall pay", అన్నారు. ఎవరు కాలుష్యానికి కారకులవుతారో వారు చెల్లిస్తారు అని అంటున్నారు. అంటే ఈ చట్టం ఏం చెబుతోందంటే కాలుష్యం చెయ్యవచ్చు, దానికి డబ్బులు చెల్లిస్తే చాలు. The person who pollutes shall be prosecuted అని ఉండాలి. దానికి లీగల్ అవకాశం కల్పిస్తున్నారు. అంటే పరిశ్రమలలో నీటి కాలుష్యం చేసి వాటిని తరువాత కిందకి వదలివేసేవారు డబ్బులు చెల్లిస్తే సరిపోతుంది. మేము వారి పాపాన్ని క్షమిస్తామని ఈ చట్టం చెబుతోంది. ఇది చాలా దుర్మార్గం . It is not proper. The person who pollutes, has no right to pollute and if he pays, this gives a legal sanction for such a pollution. ఇంతకంటే అన్యాయం మరొకటి ఉండదని నేను భావిస్తున్నాను.

ఇంకొక అంశం ఛాప్టర్ 3 A లో ఒక పదం చదివిన తరువాత నాకు తెలుగు, ఇంగ్లీషు భాషలు రావేమో అన్న అనుమానం వచ్చింది. ఇక్కడ ఉన్న పెద్దలలాగా నేను అంతగా చదువుకోలేదు. I am only a graduate. 3 A లో Providing guidelines/Procedures/Modalities for plough back of operation & maintenance amount అని Englishలో ఉంది. తెలుగులో plough back అనే మాటకు అర్థం ఏమిటో తెలుసుకుందామని చూస్తే "సేవల ప్రమాణాలతోబాటు, సాగునీటి వ్యవస్థల కార్యవర్తన మరియు నిర్వహణ కొరకు రైతుల సంస్థలకు కార్యవర్తన మరియు నిర్వహణకు మొత్తాన్ని చేకూర్చుట కొరకైన మార్గదర్శకాలు / ప్రక్రియలు / నమూనాలు ఏర్పాటు చేయుట'' అని ఉన్నది. plough back కు అర్థం ఇందులో ఉన్నదా లేదా అనేది మంత్రిగారు

చెప్పాలి. లేదంటే improper translation తో ఈ బిల్లును ప్రవేశపెట్టడం it shows that they are not very serious about the enactment. ఇది మంచి పద్ధతి కాదు. ట్రాన్స్‌లేషన్ సమర్థవంతంగా లేదు. ఈ విధంగానే ఉంచి ఇలాగే చట్టరూపంలోకి తీసుకువస్తే దానికి విలువ ఉండదు. ప్రజలు మనలను హర్షించరని నేను భావిస్తున్నాను. నీరు ప్రజల ఆస్థి. ఈ ప్రభుత్వం అందరికీ నీరందిస్తాము, tail end pointలకు నీరందిస్తామని చెప్పి ఒక కార్పొరేట్ లక్షణాలుగల సంస్థను పెట్టారు. వాళ్లే రేట్లను నిర్ణయిస్తారు. వాళ్లే దాని నిర్వహణకు ఆదేశాలిస్తారని చెప్పిన తరువాత రాష్ట్ర ప్రభుత్వంలో ఇరిగేషన్ శాఖ రాష్ట్రప్రభుత్వానికి లోబడి ఉంటుందా? ఈ కమిటీకి లోబడి ఉంటుందా? Who is its boss అనేటువంటి ప్రశ్న వస్తుంది. చారిత్రకంగా దేశంలో ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ ఆధీనంలో నడుస్తోంది. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ బయట ఎక్స్‌పర్ట్స్ ఉన్నారు వాళ్లను తీసుకువచ్చి పెడతామనేదాంట్లో అర్థం లేదు. ఇరిగేషన్ శాఖలోని మాజీ అధికారులను తీసుకువచ్చి పెట్టాలి గానీ, బయటనుండి ఎక్కడనుండి తీసుకువస్తారు? మన ఇరిగేషన్ ఇంజనీర్లకంటే ఎక్స్‌పర్ట్స్ ఎక్కడా లేరు. వరల్డ్ బ్యాంకు 3 అప్పులు ఇచ్చింది. సాగర్ ఆయకట్టు ఆధునికీకరణకు ఒక అప్పు. చెరువుల మరమ్మత్తుకు ఇంకొక అప్పు. త్రాగునీరు, పారిశుధ్యానికి మరొక అప్పు ఇచ్చారు. ఈ అప్పులకు సంబంధించి వరల్డ్‌బ్యాంకు వారు పెట్టిన కొన్ని షరతులకు మేము లోబడి ఉండమని గౌరవ ముఖ్యమంత్రిగారు గతంలో అన్నారు గానీ వరల్డ్‌బ్యాంకు వారు పెట్టిన షరతులకు లోబడి ఉండమని కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వంపై వత్తిడి తీసుకువస్తోంది.

సా. 4.50

మనం ఎంత తొందరగా లోబడితే అంత తొందరగా డబ్బులు వస్తాయన్న ఆశ మంత్రిగారికి ఉన్నట్లుంది. మంచిదే. ఈ విధంగా ప్రపంచ బ్యాంకు షరతులకు లోబడి ఈ కమీషన్ విధించడం, withdrawal of the State from its basic responsibility and giving up right over the water ఇది చాలా అన్యాయం, దీనిని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. ఇందులో కార్పొరేట్ తాలూకు సారాంశం ఏమిటంటే ఇప్పటి వరకూ 20 యేళ్ళ గ్లోబలైజేషన్ అనుభవంతో ఒకసారి రెగ్యులేటరీ కమీషన్ పెట్టిన తరువాత ధరల్ని పెంచడం, ప్రజలను బాధించడం తప్ప subsidize చేసేటటువంటి ప్రశ్న ఉత్పన్నం కాదు. నీటి వ్యాపారాన్ని హోల్‌సేల్‌గా ఈ రాష్ట్రంలో పెద్ద ఎత్తున సమర్థవంతంగా నిర్వహించడానికి చేస్తున్న సూచనలు ఇవి. గ్రామాలలో RWS departmentని తీసి మినరల్ వాటర్ అందిస్తామని చెపుతున్నారు in the name of good service. గతంలో వేరే ప్రభుత్వం ఉంది. వాళ్ళు కూడా in the name of good service, electricity regulatory authority పెట్టారు. అప్పుడు ప్రభుత్వంలో ఉండి పోట్లాడిన వారు ఇప్పుడు ప్రభుత్వంలో ఉండి వాటర్ రెగ్యులేటరీ తీసుకువస్తున్నారు. ఇవన్నీ sleeping impact ప్రజలమీద కలిగించేవి, వాటి నష్టాలు కూడా సీరియస్‌గా ఉంటాయి. అసలు వరల్డ్ బ్యాంక్ కండీషన్స్ అమలు జరిపిన దేశాలన్నింటిలో పొరపాటని వాళ్ళు అనుకుంటున్న సమయంలో మనం తాపత్రయపడి ఆ కండీషన్స్‌ని అమలు జరపవలసిన అవసరం లేదు. కాబట్టి ఈ చట్టాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తూ, దీనిని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాం.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ :- అధ్యక్షా, నేను అలకాపురి మున్సిపల్ కార్పొరేషన్ అవుట్ స్కర్ట్స్‌లో ఉంటున్నాను. సంవత్సరానికి రూ.150లు బిల్లు వచ్చేది. మెట్రో వాటర్ బోర్డు వచ్చిన తరువాత 24 గంటలు వాటర్ సప్లై చేస్తారు, ప్రతి రోజూ నీరు అందిస్తారు, చాలా నాణ్యమైన నీటిని సప్లై చేస్తారని అనుకున్నాం. కానీ అప్పుడు రోజూ వచ్చే నీరు ఇప్పుడు ఆల్టర్‌నేటివ్ డేస్‌లో నీటిని విడుదల చేస్తున్నారు. అప్పుడు సంవత్సరానికి రూ.150లు కడితే, ఇప్పుడు నెలకు రూ.200లు కడుతున్నాం. ఇదంతా కట్టినా సంవత్సరానికి రూ.3,000లు ఏరియా బిల్లు తెచ్చి ఇచ్చారు. అప్పుడు మా యింటికి చాలా మంది ప్రజలు వచ్చే వారు. ఎం.ఎల్.సి. అయిన

తరువాత తగ్గిపోయారు. కరంటుకు సంబంధించిన మీటర్లు కూడా చైనా మీటర్లని క్రొత్తవి పెట్టారు. వాటివలన నెలకు రూ.1500లు కరెంటు బిల్లు కడుతున్నాను. మా ఇంట్లో అతిథుల సంఖ్య, ఫ్యామిలీ మెంబర్సు సంఖ్యా తగ్గింది. అధ్యక్షా, రెగ్యులేషన్ పేరు మీద ఏ ప్రక్రియ చేపట్టినా సామాన్యుల మీద, రైతుల మీద భారం పెరుగుతోంది. అటువంటి apprehension ఉందని నేను ప్రాక్టికల్ ఎక్స్‌పీరియన్స్‌గా చెబుతున్నాను. ఇక్కడ కూడా మీరు how can a regulatory Commission acquire, hold and dispose of property? When you are calling a Regulatory Commission how can they do Sir? We are unable to understand. I request the Hon'ble Minister to kindly throw some light on this. అధ్యక్షా, మాకున్న తక్కువ సమయంలో మేముఅర్థం చేసుకున్నదేమంటే, they will say that they will fix stipulated quality standards for management of water resources by various water users departments and recommend action against violation. This is okay. Then they will also stipulate quality standards and dispose of waste water by various water resources. ఇది రెగ్యులేటరీ బాడీ లాగా కన్పడడం లేదు. మొత్తం ప్రాసిక్యూటింగ్ అథారిటీ లాగా కన్పిస్తోంది. త్రాగునీరు, సాగు నీటి రంగాలలో ప్రజలకు, ప్రజా ప్రాతినిధ్య సంస్థలకు జవాబుదారీతనం లేకుండా చేయడానికి, ప్రభుత్వం తనమీదున్న బాధ్యతను తప్పించుకోవడానికి ఈ బాడీని ఏర్పాటు చేసి ప్రపంచ బ్యాంకు ఇంపోజ్ చేసిన షరతులకు లోబడే ఈ చట్టాన్ని తీసుకు వస్తుంది తప్ప వేరే ఉద్దేశ్యం కనపడడం లేదు. ఇప్పటివరకూ మనకున్న చట్టాలు సరిపోవడం లేదనా, మీ అజమాయిషీలో ఈ రోజు నీరు లేదనా, లేక మీకున్నటువంటి పవర్స్ ఏవి సరిపోవడం లేదని, ఈ కమీషన్‌ను క్రొత్తగా తీసుకువచ్చి ప్రజల మీద రుద్దుతున్నారు? క్రొత్త మీటర్లు ఏర్పాటు చేసి, కమీషన్‌కి బిల్లులు ఇవ్వకపోయినా మీరు ఎవరికో రికమెండ్ చేయించి వాళ్ళ ద్వారా బిల్లులు వేస్తారనే విషయం అర్థం కాకుండా ఉంది కాబట్టి దయచేసి ఈ బిల్లును డ్రాప్ చేసుకోవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి మేము రిక్వెస్ట్ చేస్తున్నాము. This is a very serious Bill. This is not useful to the people and we are opposing this Bill Sir.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (అసెంబ్లి) :- అధ్యక్షా, జాతి సంపద, ప్రకృతి సంపద అయినటువంటి ఈ జల వనరుల క్రమబద్ధీకరణ కమీషను need of the hour. ఇది మరొక brain child of Sri.Y.S. Rajasekhara Reddy, నేను అర్థం చేసుకున్నదేమంటే ఈ బిల్లులో ఉద్దేశ్యాలు, కారణాలు చెప్పడం జరిగింది. మన రాష్ట్రంలో సమర్థవంతంగా, పటిష్టంగా ఉన్నటువంటి వనరులను ఉపయోగించుకోవాలి. ఒకవైపు ప్రాంతాల సమస్య, మరోవైపు ఆయా జిల్లాల మధ్య సమస్య, ప్రాజెక్టుకి ప్రాజెక్టుకి మధ్య సమస్య, త్రాగు నీరు సమస్యలు, చిన్న చిన్న డిస్ప్యూట్లు, ఇసుక కట్టలు అడ్డం వేయడం, శ్రీ రాం సాగర్ ప్రాజెక్టు నుంచి నీరు క్రిందకి వెడుతుంటే అడ్డం వేయడం మొదలైనవి ఎన్నో ఈ రాష్ట్రంలో జరుగుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ విషయమై కొంతమంది గౌరవ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. ముఖ్యమంత్రి డా. రాజశేఖర్ రెడ్డి గారు ప్రపంచ బ్యాంకుకు రాష్ట్రాన్ని కుదవ పెట్టినట్లు కొందరంటున్నారు. అయితే రాజశేఖర్ రెడ్డి గారు దమ్మున్న ముఖ్యమంత్రి. ఆయన రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టరు. ఈ సభ ద్వారా నేను చెపుతున్నాను, ఇది వెల్ఫేర్ స్టేట్, సంక్షేమ ప్రభుత్వం. కాబట్టి క్రమబద్ధీకరణకు ఇన్ని అర్థాలు పెట్టి, డ్రింకింగ్ వాటర్, సాగు నీరుకు ప్రాంతాల మధ్య కానీ, జిల్లాల మధ్య కానీ, వ్యత్యాసాలు, ఇబ్బందులు లేకుండా డిపార్టుమెంట్లను సమన్వయపరచే రెగ్యులేటరీ సిస్టమును ఆరోగ్యకరమైన వాతావరణంలో చేయడం కొరకు వస్తున్నటువంటి ఈ బిల్లును కూడా భూతద్దం పెట్టి చూపించడం చాలా శోచనీయం. ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తూ, మీద్వారా దీనిని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి మజ్జి శారద (నామినేటెడ్) :- అధ్యక్షా, ఇది Water Resources Regulatory Commission. ప్రస్తుతం ఏర్పడిన ఈ drought situation scant rainfall depleting water resources. ఈ

సమస్యలన్నింటిలో నీటి వృథాని అరికట్టడానికి, వినియోగదారులందరికీ సమానంగా నీరు అందేలాగా చర్యలు తీసుకోవాలి. పూర్వం రోజులలో నీరు ఎక్కువగా వ్యవసాయానికే వినియోగించేవారు. ప్రస్తుతం జనాభా పెరిగింది, అవసరాలు పెరిగాయి. నీరు ఎక్కువగా పరిశ్రమలకు, విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి, వ్యవసాయానికి ఉపయోగిస్తున్నారు. నీరు లేనిదే ఏ రంగం లేదన్న స్థితిలో ఉంది. ఈ సందర్భంగా నీటిని వేస్టేజి నుండి అరికట్టాలంటే ఖచ్చితంగా ఈ రెగ్యులేటరీ కమీషన్ అవసరం. అయితే వర్షపు నీరు కూడా ఎక్కువ వేస్టేజి అవుతోంది. ఎన్నో వేల క్యూసెక్కుల నీరు వృథాగా పోతోంది. ఇవన్నీ కూడా ఈ కమీషన్‌లోకి అందుబాటులోకి వస్తాయి. నీటన్నింటిని రెగ్యులేట్ చేయడానికి ఈ కమీషన్‌కి అధికారం ఉంటుంది. అంతేకాకుండా డొమెస్టిక్ పర్పసెస్‌లో ఉపయోగిస్తున్న నీరు మాత్రం చాలా ఇనార్డినేట్ వేస్టేజ్ జరుగుతోంది. ఆ వేస్టేజిని అరికట్టాలంటే మనమీద మనం వేసుకున్న self imposing discipline లాంటి ఉద్దేశ్యమే తప్పించి, ఏదేదో ఊహించుకుంటున్నట్లుగా ఇందులో భయపడాల్సిన అవసరం ఉండదని నేను భావిస్తున్నాను. ఇది need of the hour. అన్ని విధాలుగా అందరికీ కూడా ఉపయోగపడుతుందని నేను అనుకుంటున్నాను. Water Resources Regulatory Commission effective and better utilization and better management of water resourcesకి చాలా అవసరం. దీనికి నేను హోల్ హార్టెడ్‌గా స్వాగతం పలుకుతున్నాను. ఈ బిల్లుకు నేను పూర్తిగా సపోర్టు చేస్తున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకరరావు :- అధ్యక్షా, రాబోయే కాలంలో యుద్ధాలంటూ జరిగితే నీటిమీద యుద్ధాలు జరగవచ్చని చదువుతున్నాం. అదే క్రమంలో భారతదేశంలో వెనుకబడినటువంటి దేశాలలో అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చి చూసినప్పుడు నీటిమీద సరియైన అవగాహన లేనటువంటి దేశాలు ఉన్నాయి. ఆ క్రమంలో చూసినప్పుడు మనం బయటకు వెడితే, కొంచెం ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే చాలామంది వ్యక్తులు రూ.12లు పెట్టి మినరల్ వాటర్ బాటిల్‌ని కొనుక్కుని త్రాగుతున్నారు. ఇళ్ళల్లో మంచినీరు లేక అవస్థలు పడుతున్నప్పటికీ, సరిగ్గా దానిని మేనేజ్ చేసుకునే విధానం కొరవడింది. ఈ రాష్ట్రంలో సుధాకర్ రెడ్డి గారు చెప్పినట్లుగా జిల్లాల మధ్య, ప్రాంతాల మధ్య జరుగుతున్నటువంటి పోరాటాలు ఉన్నాయి. సైంటిస్టులు చెప్పినట్లుగా బాత్రూముల్లో టాయ్‌లెట్లకు పోయిన తరువాత ఫ్లష్ అవుట్ చేస్తే 12 లీటర్ల నీరు వృథా అవుతోంది.

సా. 5.00

గ్రామాల్లో ఎవరైనా చెంబు పట్టుకుని బయటకు వెళ్లితే అర లీటరు నీళ్లు ఖర్చవుతున్నాయి. ఇది ఒక అమెరికన్ సైంటిస్టు దేశం మొత్తం తిరిగి చేసిన సర్వే. విలువైన నీటి మీద చర్చను మనం ఇప్పుడు చేసుకుంటున్నాము. ఆ నీటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలో తెలిపే విధంగా ఒక రెగ్యులేటరీ కమీషన్‌ను ఈ బిల్లు ద్వారా మనం ఏర్పాటు చేసుకుంటున్నాం.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అట్లాయితే, బాత్‌రూమ్‌ల్లో కూడా చెంబులే పెట్టించండి.

SRI JUPUDI PRABHAKARA RAO: It is a fact whether you accept it or not. I do not mind. కారేసుకుని మీరు మీ ఊరు దాటి బయటకు వెళ్లితే, రోడ్ల పక్కన కూర్చొనే వాళ్లు కన్పిస్తారు. We have to admit it.

(అంతరాయం)

ఇది చాలా ముఖ్యమైన బిల్లుగా నేను భావిస్తున్నాను. అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా మన భారతదేశం కూడా అభివృద్ధి చెందాలని కోరుకునే వాళ్లం. రాబోయే కాలంలో నీటి కొరత సమస్యను ఖచ్చితంగా తగ్గించడం కోసం ఇప్పటి నుండే మనం వాటర్ మేనేజ్‌మెంట్‌ను జాగ్రత్తగా చూసుకోవలసిన అవసరం ఉంది. అయితే ఈ మేనేజ్‌మెంట్ చేసుకునే క్రమంలో ఈ బిల్లులోని 5వ పేజీలో పొందుపరిచినట్లుగా, రెగ్యులేటరీ కమీషన్ బోర్డులో ఉన్నటువంటి స్పెషల్ ఇన్‌వైట్సీలో the experts who are having adequate knowledge, experience or proved capacity in dealing with the problems relating to engineering, agriculture, drinking water, industry, law, economics, commerce, finance or management for assisting the Commission in taking policy decisions. ఇక్కడ నేను చెప్పేదేమిటంటే, దీంట్లో ఇంకొక ఇద్దరినీ కూడా చేరిస్తే బాగుంటుంది. Geologists experts నుండి ఒకర్ని, environmental సైంటిస్టుల నుండి మరొకరిని ఇందులో చేరిస్తే బాగుంటుందని నా సలహా. రెండవది, పేజి నంబరు 10 లో ఫంక్షన్స్ గురించి చెప్పడం జరిగింది. ఈ ఫంక్షన్స్‌లో " to educate " అని పెడితే బాగుంటుంది. Because we do not have any education over water. వాటర్ గురించి మనం నేర్చుకోవలసింది చాలా ఉంది. నేర్చుకోవడానికి మనం సిద్ధ పడితే, we can accept. కాని మనం as it is గా ఉండాలంటే, అది కష్టమవుతుంది. కాబట్టి ఈ word కూడా చేరిస్తే బాగుంటుంది అనేది నా యొక్క అభిప్రాయం. మూడవది, పేజి నంబరు 16 లో (ఇంగ్లీష్ వర్షన్‌లో) Disputes Resolution and Mechanism అనే దాంట్లో డిస్‌ప్యూట్స్ అనేది స్టేట్ వరకే పరిమితమయింది. అయితే మన దగ్గర ఇంటర్ డిస్ట్రిక్ట్ డిస్‌ప్యూట్స్ ప్రారంభమయ్యాయి. ఇందాక సుధాకర్‌రెడ్డిగారు బాగా పాయింటవుట్ చేయడం జరిగింది. ఈ ఇంటర్ డిస్ట్రిక్ట్ డిస్‌ప్యూట్‌ను కూడా ఇందులో యాడ్ చేయాలని కోరుకుంటున్నాను. రెగ్యులేటరీ కమీషన్ తప్పకుండా ఉండాలని కోరుతూ, ఈ బిల్లును సమర్థిస్తున్నాను.

శ్రీ టి. భాను ప్రసాదరావు : అధ్యక్షా, ఈ వాటర్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్ అనేది ఈ రాష్ట్రంలో చాలా ముఖ్యమైన అంశం. ప్రధానంగా మా జిల్లాలో ఎప్పుడు కరవు వచ్చినా మేము గత కొంత కాలంగా చూస్తున్నాము, మాకు, గౌరవ మంత్రిగారికి మధ్య ఎప్పుడూ గొడవ జరుగుతుంటుంది. ఎస్ఆర్ఎస్‌పి వాటర్ ఏదయితే ఉందో, పైన ఉన్న మేము మా అవసరాలు తీరాకే వరంగల్ జిల్లాకు తరలించాలని చెప్పడం, లేదు లేదూ మా జిల్లాకు రావాలని మంత్రిగారు కోరడం ఇది ఎప్పుడూ ఉన్న సమస్యే. గత నెలలో జరిగిన జిల్లాపరిషత్ సమావేశంలో కూడా దీని మీద పెద్ద చర్చ జరిగింది. వరంగల్ కు నీళ్లు ఇవ్వకూడదని మా జిల్లా వాళ్లు చెప్పడం జరిగింది. ఈ విధమైన అంతర్ జిల్లా సమస్యల్ని సమర్థవంతంగా పరిష్కరించడానికి వాటర్ రిసోర్సెస్ రెగ్యులేటరీ కమీషన్ యొక్క ఆవశ్యకత చాలా ఉంది. ఒక వైపున Drinking Water Management, రెండో వైపున, Agricultural Water Management, Industrial Water Management తోపాటు, Waste Water Management ను కూడా ఇంపార్టెంట్ ఇష్యూగా తీసుకొని చేయవలసిన అవసరం ఉంది. అలాగే, వాటర్ మేనేజ్‌మెంట్‌ను వయలేట్ చేస్తున్న వారి మీద స్ట్రిక్ట్‌గా చర్య తీసుకోవలసిన అవసరం కూడా ఉంది. ప్రధానంగా టేయిల్ ఎండ్ కాన్సెప్ట్ ఏదయితే ఉందో అది చాలా మంచి కాన్సెప్ట్. ఎందుకంటే నీటి పరివాహక ప్రాంతానికి దూరంగా ఉండే రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రాజక్టుకు సమీపంలో ఉన్న వారికి నీళ్లు అందుతుంటాయి. కాని ప్రాజక్టు క్రింద టేయిల్ ఎండ్ దగ్గర ఉన్న రైతులకు నీరు అందదు. ప్రాజక్టుకు దగ్గరగా ఉన్న వాళ్లు ఎప్పటికప్పుడు నీటిని డైవర్ట్ చేయడం వల్ల కింద ఉన్న వాళ్లకు సక్రమంగా నీరు అందకుండా ఉంది, కాబట్టి ఇటువంటి రెగ్యులేటరీ కమీషన్ను కనుక వేసినట్లయితే, తప్పనిసరిగా వాటర్ మొత్తం రెగ్యులేట్ చేస్తూ అందరికీ సమానంగా అన్ని ప్రాంతాలకు సమానంగా రావడానికి అవకాశాలు ఉంటాయని చెపుతూ, ఇందులో ఒక చిన్న కరెక్షన్ ప్రతిపాదిస్తున్నాను. బిల్లులో పొందుపరిచినట్లుగా వాటర్ రెగ్యులేటరీ కమీషన్ ఛైర్‌పర్సన్‌గా " the Chair Person shall be the person who is or who was of the rank of Chief Secretary to the State or equivalent. " అని చెప్పడం

జరిగింది. అయితే చీఫ్ సెక్రటరీ అని కాకుండా, నీటిపారుదల రంగంలో ఎంత మంది నిపుణులు ఉన్నారు. ఇరిగేషన్‌లో ఇఎన్‌సిలు గా పనిచేసి రిటైర్ అయిన వాళ్లు ఎంతో మంది ఉన్నారు. వారిలో నుండి ఒకరిని ఛైర్‌పర్సన్ కావడానికి ఎలిజిబుల్ చేసినట్లయితే బాగుంటుంది. చీఫ్ సెక్రటరీ గా ఉన్న వ్యక్తుల కంటే కూడా, నీటి వనరుల విభాగంలో బాగా అనుభవం గడించిన వారిని పెట్టినట్లయితే వారికి పూర్తి అవగాహన ఉంటుంది. కాబట్టి అటువంటి వారిని ఛైర్‌పర్సన్‌గా పెడితే బాగుంటుందని తెలియచేస్తూ, ఆంధ్రప్రదేశ్ వాటర్ రిసోర్సెస్ రెగ్యులేటరీ కమీషన్ యాక్ట్, 2009 ను సమర్థిస్తూ, నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఈ బిల్లు మీద పది మంది గౌ.సభ్యులు మాట్లాడారు. గౌ.సభ్యులు రామిరెడ్డిగారు, శివారెడ్డిగారు, మోహన్ రెడ్డిగారు, నాగేశ్వర్‌గారు, శర్మగారు, దిలీప్ కుమార్‌గారు, సుధాకర్ రెడ్డిగారు, శ్రీమతి శారదమ్మగారు, భానుప్రసాదరావుగారు మాట్లాడారు. రామిరెడ్డిగారు మాట్లాడుతూ, ఏదో మోటివ్ ఉందని సూక్ష్మంగా ఒక అనుమానం వ్యక్తం చేసి కూర్చొన్నారు. ఈ అనుమానాలు పెనుభూతాలు, దీని వెనక ఏ మోటివ్ లేదూ, ఒకటే మోటివ్ -- రైతు శ్రేయస్సు, రైతు సంక్షేమం, నీటి వినియోగం, సమర్థవంతంగా, ఎక్కువగా ఉపయోగపడేటట్లుగా చేసే ప్రయత్నమే ఇది తప్ప ఇంకొకటి లేదు.....

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అదే విధంగా శివారెడ్డిగారు మాట్లాడుతూ, efficient departments ఎన్నో ఉన్నాయి కదా అనే అనుమానం వ్యక్తం చేశారు. ఆ అనుమానం ఏదైనా, దీని యొక్క ఫంక్షన్స్ అన్నీ కూడా స్పష్టంగా బిల్లులో ప్రస్తావించడం జరిగింది. అందుకోసమని ఆ అనుమానాలు అక్కర్లేదు. ఎన్ని డిపార్టుమెంట్లు ఉన్నా, ఏయే వినయోగదారుడికి ఎంతెంత నీటిని ఇవ్వాలి, దేనికి ప్రాధాన్యత ఇవ్వాలి, ఆ ప్రాధాన్యతలకు అనుగుణంగా ఆ వినియోగంలో ఉన్న వారందరికీ సమానంగా నీళ్లు చేరుతున్నాయా లేదా, చేరడానికి కావలసిన ప్రయత్నాలు ప్రభుత్వం చేస్తున్నదా లేదా, ప్రభుత్వం ఏ విధంగా చేయాలన్నది కూడా అంటే O & M ని కూడా నిర్ధారించి, ఆ నిర్ణయాన్ని ప్రభుత్వానికి తెలియచేసే విధంగా ఒక Independent Recommendatory Authority ని ఏర్పాటు చేస్తున్న వాస్తవాన్ని అందరూ గమనించవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా వరల్డ్ బ్యాంక్ కండిషన్ అని అన్నారు. I will come to that at the end. ఎందుకంటే, మిత్రులు శర్మగారు కాస్త వివరంగా అడిగారు. వరల్డ్ బ్యాంక్ కండిషన్ కానే కాదు. దాని గురించి అనుమానం పడవలసిన అవసరం లేదు. వారు అడిగిన దానికి ఇండివిడ్యుయల్‌గా చెప్పేటప్పుడు సమాధానం చెపుతాను. తర్వాత, మోహన్‌రెడ్డిగారు ఛైర్మన్ నియామకంలో చీఫ్ సెక్రటరీ అన్నారు. దాని గురించి వారు పొరపాటుగా అర్థం చేసుకున్నట్లుగా కనపడుతోంది. కమీషన్ ఛైర్మన్ మరియు సభ్యుల్ని నియమించడానికి ఏర్పాటు చేసే కమిటీలోనే ఛీఫ్ సెక్రటరీ, ఫైనాన్స్ సెక్రటరీలు ఉంటారు తప్ప, కమీషన్‌లో ఉండరనే విషయాన్ని గమనించవలసిందిగా కోరుతున్నాను.

సా.5.10

నాగేశ్వర్ గారు వరల్డు బ్యాంకు వెబ్‌సైట్‌లో సెక్టొరెల్ రిఫారమ్స్, డ్రింకింగ్ వాటర్ కాంపొనెంటు గురించి అడిగేరు. దానికీ దీనికీ ఏదైనా రిలేషన్‌షిప్ ఉందా అన్నారు. వాస్తవంగా లేనేలేదని, - In the first place, there is no sectoral reforms document of Government of Andhra Pradesh for the World Bank.

డా. కె. నాగేశ్వర్ : వెబ్‌సైటు చూడండి. ( మైకు లేదు.)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : మీరు చెప్పింది అర్థం చేసుకోడానికి ప్రయత్నం చేస్తున్నాను. మీరు చూసింది వరల్డుబ్యాంకు వెబ్‌సైట్. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైబ్‌సైటులో ఇటువంటిదేమైనా వుంటే కంపేరిజన్ చేసుకోడానికి అవకాశం ఉంది. నేను చెప్పేదేమంటే, there is no sectoral reforms document for the Government of Andhra Pradesh with the World Bank.

డా. కె. నాగేశ్వర్ : వరల్డు బ్యాంకుకు రిప్లయి ఇవ్వండి, లేనిది ఇలా ఎందుకు రాశారని.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఓకె. మీరు చెప్పింది తప్పనిసరిగా పరిగణన లోకి తీసుకుంటాను. అలాగే శర్మ గారు నాలుగైదు అంశాలు ప్రస్తావించారు. 4E గురించి మాట్లాడేరు. 4E లో చాలా స్పష్టంగా వుంది. 3A గురించి అడిగేరు. ఇంతకుముందే తెచ్చిన చట్టంలో పార్టిసిపేటరీ ఇరిగేషన్ మేనేజ్‌మెంట్ సిస్టం 1997లో తీసుకువచ్చారు. ఆనాటి ప్రభుత్వం సంస్కరణలలో భాగంగా మొదలు పెట్టిన ఈ చట్టం, దానిలో భాగంగా నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు మాత్రమే చూసి ఊరుకునేది. ఈ ప్రభుత్వం వచ్చేక డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, అదే విధంగా ప్రాజెక్టు కమిటీలు – నీటి ఎన్నికలు జరిపి, వాటర్ సెస్ ప్రభుత్వం తరపున వసూలు చేయబోతున్నదో, ఆ వాటర్ సెస్ మొత్తం ప్రభుత్వం వాడకుండా కేవలం నీటి వినియోగ సంఘాల ద్వారా అది వచ్చిన పూర్తి సొమ్మును పూర్తి స్థాయిలో మరమ్మతుకు వాడే విధంగా చట్టంలో భాగంగా వుంది ప్లోబాక్ అనే మాట తప్ప వేరేది కాదు. అదే విధంగా ఈ టెయిలెండ్ నిర్ణయం వారు చేస్తున్నారని, అవుట్‌సైడ్ ఎక్స్‌పర్ట్స్ అన్నది వాస్తవం కాదు. ఉన్న ఎక్స్‌పర్ట్సు అవుట్ సైడు గాని, ఇన్‌సైడు గాని సెలక్షన్ ప్రాధాన్యతల కండిషన్సులో చాలా స్పష్టంగా ఉంది. దానిలో పొరబాటు గాని అనుమానం గాని వుండాల్సిన అవసరం లేదు.

నీటి వ్యాపారం చేయడానికి అని ఆరోపణ చేశారు. నీటి వ్యాపారం చేసే పరిస్థితి గాని, అవసరం గాని ఈ ప్రభుత్వం ఎన్నడూ చేయదు. ఈ ప్రభుత్వం ప్రజల సంక్షేమం దృష్టిలో ప్రజల అవసరాలను గుర్తించడమే కాకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా సరఫరా చేయడానికి చేసే పద్ధతిలో ప్రభుత్వానికి పారదర్శకంగా ఒక స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సూచించే సంస్థను మాత్రమే ఏర్పాటు చేస్తున్నదని మీరు గుర్తుంచుకోవాలి. అప్పుడదే పోరాటం చేశామని అన్నారు. అప్పటి పోరాటం ప్రపంచ బ్యాంకు షరతులకు అనుగుణంగా చేసే ప్రయత్నాన్ని అడ్డుకునే విధంగా చేశాము. ఇప్పుడు కూడా ప్రపంచ బ్యాంకు షరతులకు లోబడి చేసే ప్రయత్నం కానే కాదు ఈ చట్టం అని చాలా స్పష్టంగా తెలియజేస్తున్నాను.

తర్వాత వరల్డు బ్యాంకు కోసం మైనర్ ఇరిగేషన్ డబ్బు తీసుకుంటున్నారని చెప్పారు. త్రాగునీటి అవసరాలకు తీసుకుంటున్నారు, నాగార్జునసాగరు ఆధునికీకరణ కోసం తీసుకుపోయే ప్రయత్నంలో ఇది చేస్తున్నారు అని స్పష్టంగా చెప్పారు. చిన్న నీటివనరుల అభివృద్ధి కొరకు ఇప్పటికే ప్రపంచ బ్యాంకు నిధులు తీసుకుని పూర్తి చేస్తున్న తరుణంలో ఆ కండిషన్ ఇప్పుడు అమలు పరచవలసిన అవసరం ఎందుకని ఒకటి. అదే విధంగా త్రాగునీటి అవసరాలకు పూర్తి స్థాయిలో ఒప్పందాలు జరిగాయని దృష్టిలో పెట్టుకుంటే ఆ కండిషన్సుకు అనుగుణంగా చేసింది కాదు అని కూడా స్పష్టం చేస్తున్నాను. మూడవది, ప్రపంచబ్యాంకు నిధులతో నాగార్జున సాగరు ఆధునికీకరణ కార్యక్రమాలకు వారి వత్తిళ్లకు లొగ్గి ఇది చేస్తున్నారని సభ్యులు ప్రస్తావించారు. కాని ఒకటి – ప్రస్తుతం ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వాడుకోడానికి డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా జలయజ్ఞం ఒక అంశం. రెండవది, ఉన్న నీటి వనరులను, జలాశయాలను పూర్తి సామర్థ్యంతో ఆ నీటిని వాడుకోవడం. దానికి అనుగుణంగా రాష్ట్రంలో ఇప్పుడున్న జలాశయాలను, ఆయకట్టును సుమారు 14,500 కోట్ల రూపాయలతో ఆధునికీకరించే కార్యక్రమం చేపట్టడం. ఒక్క నాగార్జున సాగరు ఆయకట్టుకు మాత్రమే ఆధునికీకరణ కార్యక్రమాలకు

4444 కోట్ల రూపాయలతో అంచనా వేసి, కార్యక్రమాలు మొదలు పెడితే ప్రపంచబ్యాంకు 46 శాతం అంటే దాదాపు రూ.2,300 కోట్ల పైచిలుకు రుణం ఇచ్చే అభిప్రాయం వెలిబుచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జలయజ్ఞంలో భాగంగా సుమారు రూ.1 లక్షా 76 వేల కోట్ల ఖర్చుతో ఈ కార్యక్రమాలు చేస్తున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వమే ఈ 5 సంవత్సరాల కాలంలో ఈనాటి వరకూ తన బడ్జెట్ కేటాయింపుల ద్వారా రూ.46 వేల కోట్లు స్వయంగా మనం ఖర్చు పెట్టిన నేపథ్యంలో, కేవలం రూ.2,300 కోట్లతో ఈ ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు షరతులకు ఒగ్గడం గాని, వొంగి నమస్కారం చేయడం గాని జరుగుతుందనే ఆలోచనలు మీకు కలగకూడదు. దయచేసి సభ్యులకు మనవి చేసేది, ఈ ప్రభుత్వం ఎవరికీ తలవొగ్గే సమస్య లేదు. ఈ ప్రభుత్వం ఎవరికీ తాకట్టు పెట్టేది లేదు. ఈ ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా చిత్తశుద్ధితో పట్టుదలతో పని చేసే ప్రభుత్వంగా కేవలం రూ.2000 కోట్లు, లక్ష కోట్ల పైచిలుకు బడ్జెట్ కలిగిన రాష్ట్ర ప్రభుత్వం ఏ ప్రభుత్వానికి గాని, సంస్థకు గాని మోకరిల్లి, దేహీ అని అడిగే పరిస్థితి లేనే లేదని తెలియజేస్తున్నాను.

తర్వాత, దిలీప్ కుమార్ గారు వయొలేషన్సు, స్టిప్యులేషన్సు అంటూ అన్నారు. మళ్లీ రీయిటరేట్ చేస్తున్నాను. This is an independent authority and it is only recommendatory in nature. Independent and recommendatory for the reasons that it is a guiding principle for the Government to do what it suggests as an independent agency. తర్వాత సుధాకర రెడ్డి గారు, శారదమ్మ గారు సపోర్టు చేశారు. ప్రభాకర రావు గారు 'ఎడ్యుకేట్' అనే పదం వాడితే బాగుంటుందన్నారు. ఎడ్యుకేట్ అనేది ఇప్పటికే పార్టిసిపేటరీ ఇరిగేషన్ మేనేజ్‌మెంట్ చట్టం లోపల నీటి వినియోగ సంఘాలు రైతులకు ఎడ్యుకేషన్ చేసే సిస్టం చాలా స్పష్టంగా ఉంది. ఇప్పటి వరకూ పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని జరుగుతున్న అంశాన్ని సభ దృష్టికి తెస్తున్నాను.

ఇంకొక విషయం డిస్‌ప్యూట్, ఇంటర్ డిస్‌ప్యూట్ అన్నారు. A dispute is a dispute. It can be inter district, inter village or inter state. Please do not have any apprehension that it is confined to inter-district disputes' only.

తర్వాత మన ప్రసాద్ గారు టెయిలెండ్, డ్రింకింగ్ వాటర్ ఎలైన్‌మెంట్సు విషయాలలో కొన్ని సూచనలు చేశారు. ముఖ్యంగా ఇందులో ENC వంటి ఎక్స్‌పర్టులను సభ్యులుగా తీసుకునే విషయంలో ఇప్పటికే అవకాశం కల్పించాము కాబట్టి రెగ్యులేటరి కమిషన్ ఛైర్మన్ ఒక ఉన్నత స్థాయిలో ఉంటే కొంత విలువ ఉంటుందని మాత్రమే చూశాం తప్ప వేరే ఉద్దేశ్యాలు ఏమీ లేవు. దీనిని అమలు చేయడానికి అధికార యంత్రాంగంలో మాజీ అధికారుల నేతృత్వంలో ఇవ్వబడ్డ అభిప్రాయాలు గాని, రికమెండేషన్సు గాని మరింత త్వరితగతిన అమలు చేయడానికి ఆస్కారం ఉంటుంది కాబట్టి బాధ్యతపెరుగుతుంది కాబట్టి, జవాబు రావడానికి చేసే ప్రయత్నంలో ఇది చేయడానికి సంకల్పించామని దృష్టిలో పెట్టుకోమని కోరుతున్నాం. ఇది ఒక సత్సంకల్పం.

ఇందులో 2-3 అంశాలు చెప్పవలసిన అవసరం ఉంది. ఇప్పటి వరకూ నీటి తీరువా సెస్ రూ.30 కోట్లు, 60 కోట్లు మాత్రమే వచ్చింది. అసలు ఇంకా చాలా రావాలి. రాష్ట్ర ప్రభుత్వం నీటి నిర్వహణకు గాను, నీరు చివరి ఆయకట్టు వరకూ వచ్చే విధంగా చూడాలి . మరమ్మత్తుల విషయంలో ప్రత్యేకంగా గత సంవత్సరం రూ.300 కోట్లు, మొట్ట మొదటిసారిగా ఇంత పెద్ద మొత్తం పెట్టి ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతోంది. ఇండిపెండెంట్ అథారిటీ ఏదైతే సూచిస్తుందో దానికి కావలసిన నీటి సరఫరా విషయంలో గాని, కావలసిన మరమ్మతులకు గాని, నిర్వహణకు గాని ఏమాత్రం నిధులు కావలసినా, ఆ నిధులు రాష్ట్ర ప్రభుత్వమే భరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సూచించే విధంగా ఈ సంస్థ తన రికమెండేషన్సులో ఉంటుంది కాబట్టి, అదే విధంగా ప్రభుత్వపరంగా అనుమానాలకు

ఆస్కారం లేదు. నీటి తీరువాను పెంచే ప్రసక్తే లేదు. ఈ సంస్థ ద్వారా మీటర్లు పెట్టడం గాని, టారిఫ్ నిర్ణయిస్తారని అనుమానం గాని వద్దని దయచేసి సభ్యుల్ని కోరుతూ దీనికి మద్దతు పలకాలని కోరుతున్నాను.

సా. 5.20

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, చాలా సుదీర్ఘంగా నీటి ప్రాధాన్యత గురించి మంత్రిగారు చెప్పారు. చాలా సంతోషం. ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను. అయితే ఒక అనుమానాన్ని నివృత్తి చేసుకోవడానికి అడుగుతున్నాను. రెగ్యులేటరీ కమీషన్ రికమండేటరీ అని, ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకుని వచ్చేది కాని, ప్రభుత్వ నిర్ణయమే ఫైనల్‌గా ఉంటుందని చెప్పారు. అయితే చాలా మంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏమిటంటే, ఈ మధ్య పేపర్లో ప్రకటనలు వస్తున్నాయి. మంచి నీటి శుద్ధి కర్మాగారాలు ఏర్పాటు చేసి, వాటిని కూడా ఈ రెగ్యులేటరీ కమీషన్ పరిధిలోకి తీసుకుని వచ్చి, వాటి ద్వారా రెండు రూ.లకు ఒక వాటర్ బాటిల్ అమ్మిస్తారని. అటువంటి ఆలోచన ఇన్నర్‌గా ఏదైనా ప్రభుత్వానికి ఉందా? ప్రజల్లో అనుమానం ఉంది. ప్రజల్లో ఉంది అంటే, మనం చెప్పితేనే వచ్చేది. వాటర్‌ను అమ్ముకుంటారనే అనుమానం ప్రజల్లో కల్గుతోంది. కాబట్టి దాన్ని నివృత్తి చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కపిలాయి దిలీప్ కుమార్ :సార్, బిల్లులోని సెక్షన్ 4 నాకు అర్థం కావడం లేదు. ఛైర్‌పర్సన్ అపాయింట్‌మెంట్‌కు సంబంధించి, The Chairperson shall be a person who is or who was of the rank of Chief Secretary అని అన్నారు. కాని సెలక్షన్ కమిటీలోనే చీఫ్ సెక్రటరీ ఉంటారని మీరు చెపుతున్నారు.

సెక్షన్ 5 లో సెలక్షన్ కమిటీ గురించి ఉంది. అందులో చీఫ్ సెక్రటరీ అంటున్నారు. సెక్షన్ 4 లో rank of the C.S. అని అంటున్నారు. ఈ విషయంలో క్లారిటీ కావాలి. మీరు రెగ్యులేటరీ కమీషన్ అని అంటున్నారు. కాని movable and immovable properties ను అక్వయిర్ చేయవచ్చు, హోల్డ్ చేయవచ్చు , డిస్పోజ్ చేయవచ్చు అని అంటున్నారు. రెగ్యులేటరీ కమీషన్‌కు ఈ పనులు చేసే అవసరం ఏముంది?

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఈ బిల్లు వస్తున్నది అంటే ఏవో కొన్ని సజేషన్స్ చేద్దామనుకున్నాము. లేకపోతే జాయింట్ సెలక్టు కమిటీకి రిఫర్ చేయమని చెప్పుదామనుకున్నాము. కాని ఆ అవసరం లేకుండానే మంత్రిగారు చాలా బాగా చెప్పారు. అయితే ప్రపంచ బ్యాంకుకు పుట్టిన పెద్ద పులి ఈ బిల్లు. ఈ పులిని కనుక మనం రాష్ట్రం మీద వదిలితే ప్రజల్ని నంజుకుతింటుంది. అందులో ఏ మాత్రం సందేహం లేదు. అంత ప్రమాదకరమైన బిల్లు ఇది. దీని మీద సూచనలు చేయడానికి గాని, ఇంకొక దానికి కాని అవసరం లేదు. దీన్ని వెంటనే విత్‌డ్రా చేసుకుంటే, ఆ పులి ఎవర్నీ మింగకుండా ఉంటుంది. సుధాకర్‌రెడ్డిగారు ఇందాక బాగా చెప్పారు ఇది సి.ఎం.గారి తాలూకు బ్రేయిన్ ఛైల్డ్ అని. సి.ఎం.గారి బ్రేయిన్ ఛైల్డ్ ఇది కాదు. ఇది లక్ష్మయ్యగారి బ్రేయిన్ ఛైల్డ్. సి.ఎం.గారి తాలూకు బ్రేయిన్ ఛైల్డ్ జలయజ్ఞం. అందులో బాగా చేస్తున్నారు, మేము వాటిని అభినందిస్తున్నాము. అయితే ఈ బిల్లు the need of the hour కాదు. ఇప్పటి అవసరం ఏమిటంటే, ఇంటర్ స్టేట్ వాటర్ రెగ్యులేటరీ కమీషన్ మనకు కావాలి. దాని మీద దృష్టి పెట్టడం మంచిది. ఎందుకంటే మహారాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సా రాష్ట్రాల నుండి ప్రాజక్టుల విషయంలో మనకు సమస్యలు ఎదురవుతున్నాయి. మన ప్రాజక్టుల నిర్మాణం ఆగిపోయే పరిస్థితులున్నాయి. మనం ఖర్చు పెడుతున్న వేలాది కోట్ల రూపాయలు సద్వినియోగం కావాలంటే, వాటి మీద దృష్టి పెట్టండి. కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకుని వచ్చి, దాన్ని సాధిస్తే మన తాలూకు సమస్యలు పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుంది. అంతే తప్ప, ఈ బిల్లు పెట్టడం వల్ల ఏమి ప్రయోజనం

లేదు. సాగునీటి మీద, మంచి నీటి మీద, చివరకు పంచాయితీరాజ్, మున్సిపాల్టీలను, అన్ని శాఖల మీద అజమాయిషీ చలాయించే కమీషన్ అవుతుంది ఇది. మంచి నీటి మీద పూర్తి యాజమాన్యం పొందే పరిస్థితి వస్తుంది. ఇక మనకు మిగిలింది ఏయిర్ రెగ్యులేటరీ అథారిటీ. గాలిని ఎలా నియంత్రించాలి, మనం గాలి ఎవరికి ఇవ్వాలి, ఎవరికి ఇవ్వకూడదు, ఇవ్వకుండా ఎలా చేయాలి అనే దాని మీద ఇక ప్రభుత్వం ఆలోచన చేస్తారేమో ! ఈ బిల్లును ఏ మాత్రం కూడా ఈ రాష్ట్ర ప్రజలు హర్షించరు. ఇప్పటికే అందరూ సందేహంగా ఉన్నారు. మంత్రిగారు చెప్పినట్లుగా ఈ రెగ్యులేటరీ కమీషన్ వల్ల ప్రజలకు ఏ మాత్రం ఉపయోగకరంగా ఉండదు. మంత్రిగారు ఇందాక చెపుతూ, సాగునీటి సంఘాలకు ఫండ్స్ ఇచ్చామంటున్నారు. అయిదేళ్ల నుండి ఎక్కడ ఇచ్చారు మీరు? సాగునీటి సంఘాలు కలెక్టు చేసిన డబ్బు అంతా తాహశీల్దార్ల దగ్గరే ఉన్నాయి. ఆ డబ్బుని తిరిగి సాగునీటి సంఘాలకు రీఇంబర్స్ చేయలేదు.

పనులన్నీ ఆగిపోయాయి. ఏ సంఘం వారికి కూడా చెరువుల్ని తవ్వుకోవడానికి పది రూపాయలు కూడా వచ్చే పరిస్థితి లేదు. అటువంటి పరిస్థితుల్లో మీరు ఏదో రైతులకు, సాగునీటి సంఘాలకు ఇచ్చేస్తున్నామంటున్నారు. మీరు డబ్బు కలెక్టు చేస్తారు, వాటర్ సెస్ కలెక్టు చేస్తారు, మంచి నీటికి మీటర్లు పెడతారు, సాగునీటికి మీటర్లు పెడతారు, బిందు సేద్యానికి మీటర్లు పెడతారు, ఆఖరకు మోటార్లకు మీటర్లు పెడతారు. చివరకు మీ ప్రభుత్వానికే మీటర్లు పెట్టే పరిస్థితి రాబోతున్నది. కాబట్టి మీరు ఈ విషయంలో ముఖ్యమంత్రిగారిని ఒప్పిస్తారో, ఏం చేస్తారో తెలియదు, ఈ బిల్లును మాత్రం రాష్ట్ర ప్రజల మీద బలవంతంగా రుద్ద వద్దని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఈ బిల్లును వెంటనే ఉపసంహరించుకోండి. ఉపసంహరించుకుని పెద్ద పులి బారి నుండి రాష్ట్ర ప్రజల్ని కాపాడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, సుబ్బారెడ్డిగారు మళ్లా ఏదో అనుమానం వ్యక్తం చేశారు. ఆర్ఓఆర్ ప్లాంట్లు పెట్టి, ఈ రెగ్యులేటరీ కమీషన్ ద్వారా అమ్మిస్తారనే విషయం గురించి చెప్పారు ..........

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : మంచినీటి శుద్ధి కర్మాగారాలు ఏర్పాటు చేసి, వాటిని కూడా ఈ రెగ్యులేటరీ కమీషన్ పరిధిలోకి తీసుకుని వచ్చి నీటి వ్యాపారం చేస్తారనే విషయం పత్రికల్లో వస్తోంది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అది వాస్తవం కాదు. దానికి, ఈ కమీషన్‌కు సంబంధం లేదు. తర్వాత దిలీప్‌కుమార్ గారు మాట్లాడుతూ, movable, immovable properties అనే ప్రస్థావన తెచ్చారు. అయితే రెగ్యులేటరీ కమీషన్ ఏర్పడిన తర్వాత, ప్రభుత్వ పరంగా దానికి సంక్రమించే ఆస్తుల్ని మేనేజ్ చేసే విషయమై దానికి అధికారాలివ్వడం జరుగుతుంది. అదొక స్వతంత్ర సంస్థ కాబట్టి, దానికి సంబంధించిన ఆస్తుల విషయంలో ఏవైనా మార్పులు చేర్పులు చేయాలనుకున్నప్పుడు, ప్రభుత్వం దగ్గరకు వచ్చి, చట్టాన్ని మళ్లీ సవరించకుండా ఉండేందుకే ఆ విధంగా అధికారాలివ్వడం జరిగింది. కాబట్టి ఈ విషయంలో అనుమానాలు పడవలసిన అవసరం లేదు. మిత్రులు వీరభద్రరావుగారు మాట్లాడుతూ మళ్లీ వరల్డ్ బ్యాంక్ కండిషన్ అని అన్నారు. నేను చాలా స్పష్టంగా చెప్పాను. అయినా వారి కోణం వారిది. రాజకీయ కోణం. దానికి నేనేమి చేస్తాను? పెద్ద పులి లేదు ఏమీ లేదు. తీసుకునిపోయేది లేదు.

ఇకపోతే రిఫామ్స్ గురించి నేను వారికి చెప్పడం హాస్యాస్పదం. సంస్కరణల గురించి చాలా పెద్దఎత్తున ఈ రాష్ట్రంలో ఎవరు మాట్లాడారో అందరికీ తెలుసు. వారికి నేను చెప్పే అవసరం ఈ వేదిక మీద వస్తుందని నేను అనుకోలేదు. 1992 సంవత్సరం నుండి కేంద్రంలో వచ్చిన ప్రభుత్వాలన్నీ కూడా రాజకీయాలకు అతీతంగా ఈ

విధంగా ఒక రెగ్యులేటరీ కమీషన్ ఉంటే బాగుంటుందని చెప్పి సలహాలు, సూచనలు ఇస్తున్న సందర్భంలో రాష్ట్రంలో దీనిని అమలుచేయాలనే ఉద్దేశ్యంతో తీసుకుని వచ్చిన ఈ బిల్లును అపహాస్యం చేసే పద్ధతి వద్దు.

సా.5.30

సర్, రాజకీయ కోణం వేరు. I respect your political angle, which is debatable. తరువాత ఇంకొక మంచి మాట చెప్పారు. ఇంటర్ స్టేట్ వాటర్ రెగ్యులేటరీ కమిషన్ లాంటిది ఒకటుంటే బాగుంటుందని చెప్పారు. అంతర్రాష్ట్ర జల వివాదాల విషయంలో వస్తున్న ఇబ్బందులను కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు, మన రాష్ట్రమే కాదు, ఇతర రాష్ట్రాలు కూడా ఇప్పటికే నివేదించాయి. ఈ అంశాన్ని కేంద్ర జల వనరుల శాఖామంత్రి గారు పార్లమెంటులో ప్రస్తావించారు, కొన్ని సూచనలూ చేసారు. ఆ దిశలో కూడా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది.

అంతర్రాష్ట్ర జల వివాదాలకు సంబంధించి, కేంద్ర ప్రభుత్వం తీసుకోవలసిన అంశాల మీద, నీరు రాష్ట్రాల పరిధిలో వున్న నేపద్యంలో, దానిని కేంద్రానికి ఆపాదించే వచ్చే అవకాశాలను కూడా చూడమని కోరాము. అందుకు వారు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటారనే ఆశాభావం మాకుంది.

వారు చెబుతున్న దానికీ, దీనికీ పొంతన లేదు. ఇది వేరే అవసరాలకు సంబంధించి వున్నదని నేను గౌరవ సభకూ, గౌరవ సభ్యులకూ మనవి చేస్తున్నాను.

మా దురదృష్టం ఏమిటంటే, జలయజ్ఞం మొదలు పెట్టినప్పటి నుంచి అన్నీ విఘ్నాలే వస్తున్నాయి. కొంత సమయం పడుతుంది. దయచేసి దీనిని అర్థం చేసుకుని, సహకరించి, సమర్థించమని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, ఈ కమీషన్‌కు పూర్తిగా అమ్మేసే హక్కు వుంది. చాలా ఎక్కువ హక్కులు వున్నాయి. తరువాత వారు ఏమైనా చేయవచ్చు అనే అధికారం కూడా వారికుంది. సర్వహక్కులూ ఈ కమీషన్‌కు వున్నాయి. మీరు బ్రహ్మాండంగా రూ.2 లక్షల కోట్ల రూపాయలతో ప్రాజక్టులను కట్టిన తరువాత ఆ కమీషన్‌కు మనం సంక్రమింపజేసిన హక్కులతో అన్నిటినీ అమ్మేసుకోవచ్చు, ప్రైవేటీకరణ చేయవచ్చు.

మంత్రి గారు ఈ పెద్ద పులిని బయటకు రాకుండా బందిఖానాలో పెట్టడానికి అంగీకరించలేదు కాబట్టి వారి వైఖరికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

( తెలుగుదేశం సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసారు )

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, ప్రభుత్వ వైఖరికి నిరసనగా మేము కూడా వాకౌట్ చేస్తున్నాము.

( టిఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసారు )

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Water Resources Regulatory Commission Bill, 2009 (As passed by A. P. Legislative Assembly) be taken into consideration. "

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**Clauses 2-25, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2-25, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and the Clauses 2-25, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI PONNALA LAKSHMAIAH: Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Water Resources Regulatory Commission Bill, 2009 (As passed by the A.P. Legislative Assembly) be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Water Resources Regulatory Commission Bill, 2009 (As passed by the A.P. Legislative Assembly) be passed.

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

MR. CHAIRMAN: I really thank all the Hon'ble Members for their cooperation. Now the House is adjourned to meet at 10.00 a.m., on Monday, the 31st August, 2009.

(Then the House adjourned at 5.34 p.m., to meet again at 10.00 a.m., on Monday, the 31st August, 2009)